

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+12 వెల: ₹ 5.50

సంపుటి: 17
సంచిక: 48

శుక్రవారం 10-5-2024

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+12 వెల: ₹ 5.50

సంపుటి: 17 సంచిక: 48

'గ్రామాల్లో సంపద పెరగాలి. పెరిగిన సంపద గ్రామీణ ప్రజలకే చెందాలి'

శుక్రవారం 10-5-2024

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సోనోవిజన్‌లో కొనుగోలుదారుల సందడి


అన్ని పెద్ద కంపెనీల నుండి ఎ.సి, రిఫ్రిజిరేటర్స్, ఎల్.ఇ.డి, వాషింగ్ మెషీన్స్ ఈ సంవత్సరంలో ఎప్పుడూ లేనంత ఎక్కువ డిస్కౌంట్‌తో లభిస్తున్నాయి. 10% వరకు లభించే క్యాష్‌బ్యాక్ పట్ల కొనుగోలుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోజు అక్షయతృతీయ సందర్భంగా 10గ్రా॥ సిల్వర్ కాయిన్ అదనపు ఆకర్షణగా ఉంది.





అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్‌తో...
సోనోవిజన్ సమ్మర్ మేళా
LG 5Star & 3Star Dual Inverter A.C Flexi EMI : 1999/-
LLOYD 5Star & 3Star Inverter A.C Starting EMI : 2875/-
BLUE STAR 5Star & 3Star Inverter A.C Flexi EMI : 2080/-
DAIKIN 5Star & 3Star Inverter A.C Flexi EMI : 1999/-
VOLTAS 5Star & 3Star Inverter A.C Flexi EMI : 2888/-
HITACHI 5Star & 3Star DC Inverter A.C Flexi EMI : 2929/-
Haier 5Star & 3Star DC Inverter A.C Flexi EMI : 1994/-
SAMSUNG 5Star & 3Star Digital Inverter A.C Flexi EMI : 1990/-
Carrier 5Star & 3Star Hybridjet Inverter A.C Flexi EMI : 2899/-
IFB 5Star & 3Star ECO Inverter A.C Flexi EMI : 1922/-
Conditions Apply
LG Side by Side 694 Litres Refrigerator EMI : 11750/-
SAMSUNG Side by Side 700 Litres Refrigerator EMI : 6416/-
Whirlpool Frost Free Double Door 260 Litres Refrigerator EMI : 1875/-
LG Frost Free Double Door 240 Litres Refrigerator Flexi EMI : 999/-
Haier 256 Litres BMR Refrigerator Flexi EMI : 994/-
Godrej Frost Free Double Door 233 Litres Refrigerator Flexi EMI : 2525/-
Haier Side by Side 682 Litres Refrigerator EMI : 4583/-
LLOYD Side by Side 590 Litres Refrigerator EMI : 4583/-
SAMSUNG Frost Free Double Door 253 Litres Refrigerator Flexi EMI : 1290/-
Godrej Direct Cool Single Door 330 Litres Refrigerator Flexi EMI : 2525/-
LG Direct Cool Single Door 190 Litres Refrigerator EMI : 1416/-
Haier Direct Cool Single Door 190 Litres Refrigerator EMI : 916/-
Chest Freezer 230 Litres EMI: 1705/-
VOLTAS Air Cooler 72 Litres EMI : 767/-
BAJAJ Air Cooler 67 Litres EMI : 734/-
Crompton Air Cooler 55 Litres EMI : 667/-
orient Air Cooler 50 Litres EMI : 730/-
Symphony Jumbo Air Cooler 56 Litres EMI : 717/-
LG Front Load Automatic Washing Machine 11 KGS EMI : 4000/-
SAMSUNG Front Load Automatic Washing Machine 9 KGS EMI : 3500/-
BOSCH Front Load Automatic Washing Machine 6.5 KGS EMI : 2625/-
IFB Top Load Automatic Washing Machine 6.5 KGS EMI : 1625/-
Whirlpool Top Load Automatic Washing Machine 7.5 KGS EMI : 1292/-
Panasonic Top Load Automatic Washing Machine 6.5 KGS EMI : 1292/-
LLOYD Semi Automatic Washing Machine 6.5 KGS EMI : 734/-
LG 208 Cm (86") 4K OLED Flexi EMI : 6999/-
SAMSUNG 189 Cm (75") LED 4K Ultra UHD Flexi EMI : 3990/-
SONY 164 Cm (65") LED 4K Ultra HD Smart Flexi EMI : 6500/-
Panasonic 108 Cm (43") LED 4K HD EMI : 2959/-
Haier 139 Cm (55") LED 4K HD Smart Flexi EMI : 1994/-
TCL 108 Cm (43") 4K Ultra LED EMI : 2273/-
4 Burner Glass Cooktop Rs:5000/- Onwards
Air Chimney Rs:8100/- Onwards
Microwave Oven Rs:6500/- Onwards
Water Dispenser Rs:8200/- Onwards
Water Purifier RO Rs:12800/- Onwards
Water Geyser Rs:3350/- Onwards
Wet Grinder Rs:3800/- Onwards
Rice Cooker Rs:1600/- Onwards
Mixer Grinder 3 Jar 750 Watts Rs:2900/- Onwards
Juicer
Air Fryer
Kettle
Iron Box
Blender
T & C Apply
LG SAMSUNG SONY LLOYD Whirlpool Panasonic Haier DAIKIN HITACHI VOLTAS VOLTAS beko IFB BOSCH Carrier BLUE STAR
TCL EUREKA FORBES KENT pureit Sunflame Preethi Butterfly FABER KAFF V-GUARD KEELINE AO Smith UNISTAB Crompton MAHARAJA HAVELLS morphy richards BAJAJ
MOBILES
SAMSUNG vivo oppo iPhone ONEPLUS realme mi
LAPTOPS
hp DELL ASUS Lenovo MacBook
ACCESERIES
boAt noise
అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్‌తో అందరి అభిమానం పొందిన షోరూం సోనోవిజన్
విశాఖపట్నం
డైమండ్‌పార్క్ - 1 ద్వారకా నగర్, వైజాగ్ 8333924946
డైమండ్‌పార్క్ - 2 ద్వారకా నగర్, వైజాగ్ 9246667474, 8333924929
ద్వారకానగర్ 2వ లైన్, పోలక్స్‌స్కూల్ ఎదురు, వైజాగ్. 8712635857, 858, 859.
శ్రీకన్య థియేటర్ ఎదురు, గాజువాక 9246667575, 9154281127
న్యూ గాజువాక జంక్షన్,గాజువాక. 9440804187, 9100991705
న్యూ సుకన్య థియేటర్,గోపాలపట్నం 9100991704, 9154281129
కార్‌షెడ్ జంక్షన్, మధురవాడ. 9246666214, 9390006613
తూర్పు గోదావరి
కోటిపల్లి బస్టాండ్, రాజమండ్రి. 9246662288, 9246666212
జె.యన్.రోడ్, రాజమండ్రి. 9100991700, 9154281119
సాయికృష్ణ థియేటర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి. 9154281197, 98, 99
రామయ్య స్ట్రీట్, కాకినాడ. 9246665511, 9246666201
యన్.సి.సి.బోట్ క్లబ్ ఎదురు, సర్పవరం జంక్షన్, కాకినాడ. 7331149376, 77, 78
శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా
చెన్నయ్ బస్టాండ్ దగ్గర, నెల్లూరు. 9246666206, 9154279913
ముత్తుకూరు గేట్, మిని బైపాస్ రోడ్, నెల్లూరు.- 8712600519, 20, 21
పశ్చిమ గోదావరి
జువ్వల పాలెం రోడ్, భీమవరం. 8333924936, 9154281175
బడేటి పార్క్ ఎదురు, ఏలూరు. 9246666205, 9154281172
అశోక్ నగర్, ఏలూరు. 9390006620, 9154281112
అంజనాదేవి టెంపుల్, వత్రంపాడు, ఏలూరు - 8712635838, 839
పైడిపర్రు రోడ్, తణుకు. 8333924938, 9154281115
తాడేపల్లిగూడెం
గొల్లగూడెం సెంటర్, తాడేపల్లిగూడెం. 8712635854, 55, 56
విజయనగరం
3 లాంతర్ల సెంటర్. 9246666208, 9390006630
బస్ ఫ్యాక్టరి జంక్షన్. 8712600523, 8712600535
శ్రీకాకుళం
రామలక్ష్మణ్ జంక్షన్, జి.టి.రోడ్, శ్రీకాకుళం. - 9154281140, 41
విజయవాడ ఎన్.టి.ఆర్. జిల్లా, కృష్ణా జిల్లా
రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ. 9440804182, 9246666202
కంట్రోల్ రూమ్ దగ్గర, యం.జి.రోడ్, విజయవాడ. 9440804183, 9246666209
ఆల్ ఇండియా రేడియో ఎదురు, యం.జి.రోడ్, విజయవాడ. 9246666203, 9154281640
మోహన్‌దాస్ థియేటర్ దగ్గర, పటమట, విజయవాడ. 9246661616, 9100991702
శ్రీనగర్ కాలని, రింగ్ రోడ్, విజయవాడ. 8712600531, 532, 533
విజయప్లాజా (విజయటాకీస్) ఏలూరు రోడ్, విజయవాడ. 9154281648, 649, 650.
ప్రియదర్శిని థియేటర్ బిల్డింగ్, అరండల్‌పేట, విజయవాడ. 9100991701, 9246666664
ఎనికేపాడు, విజయవాడ. 9100991703, 9154281626
ఆంధ్రహాస్పిటల్ బిల్డింగ్, గొల్లపూడి, విజయవాడ. 8333924930, 9154281628
కానూరు, యం.జి.రోడ్, విజయవాడ. 8712600536, 8712600537
మెయిన్ రోడ్ సెంటర్, పోరంకి 9154281645, 46, 47
గుడివాడ
ఏలూరు రోడ్, గుడివాడ. 9100991708, 9154281178, 79
మచిలీపట్నం
మునిసిపల్ పార్క్ ఎదురు, రామనాయుడుపేట, కోనేరు సెంటర్, మచిలీపట్నం - 7331149379, 80, 81
గుంటూరు జిల్లా
జిన్నాటవర్ సెంటర్, గుంటూరు. 9154279910, 9440804185
లక్ష్మీపురం, మెయిన్ రోడ్, గుంటూరు. 9246667373, 9154867822, 23, 24
లక్ష్మీపురం, గుంటూరు. 9246666204, 9154279905
బ్రాడీపేట్, గుంటూరు. 9246666215, 9100991706
రత్నాటాకీస్ దగ్గర, తెనాలి. 8333924937, 9154279903
టౌన్ చర్చ్ ఎదురు, బోస్ రోడ్, తెనాలి. 9246666211, 9154279901
మునిసిపల్ ఆఫీస్ ఎదురు, రేపల్లె. 9390006609, 9154281200
కనకదుర్గమ్మ వారధి దగ్గర, తాడేపల్లి - 7331149366, 367, 368
ఒంగోలు
బాపూజి మార్కెట్, ఒంగోలు. 9246666329, 9154279918
రాయలసీమ
న్యూ బాలాజి కాలని, ఎయిర్ బైపాస్ రోడ్, తిరుపతి - 7331149370, 371, 372
అలిపిరి రోడ్, లీలామహల్ జంక్షన్, తిరుపతి - 9100991707, 9154279918
నేతాజి రోడ్, తిరుపతి. 9440804186, 9154279916
ఎగ్జిబిషన్ గ్రౌండ్ ఎదురు, పార్క్ రోడ్, కర్నూలు - 9154281642, 43,
అమ్మా హాస్పిటల్ సెంటర్, సి-క్యాంప్ ఆఫీస్, కర్నూలు - 8333924947, 48
హెచ్.పి.పెట్రోల్ బంక్ ప్రక్కన, సుభాష్ రోడ్, అనంతపురం - 9154281191, 92
రాజీవ్ గాంధి పార్క్ రోడ్, యస్.ఆర్.రాజీవ్ పార్క్ కడప - 9154281194, 96
పలమనేరు రోడ్, దర్గా ఎదురు, చిత్తూరు. 8712600528, 8712600530
టి.టి.డి. కళ్యాణ మండపం ఎదురు, శ్రీనివాస నగర్ నంద్యాల - 8712600525, 526, 527
ఖమ్మం
కస్బాబజార్, ఖమ్మం. 9246666319, 9154281634
వైరా రోడ్, ఖమ్మం. 9100991709, 9154281635
వర్ధశాల ఎదురు, వైరారోడ్, ఖమ్మం. 8333924931, 9154281637, 38
కొత్తగూడెం
కొత్తగూడెం, భద్రాచలం రోడ్. 9154867825, 26, 27
మా నూతన షోరూం సందర్శించండి మహబూబ్‌నగర్
గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర. మెట్టుగడ్డ - 8712635851, 52, 53
మా నూతన షోరూం సందర్శించండి మిర్యాలగూడ
ఆర్&బి సాగర్ రోడ్, వైష్ణవిగ్రాండ్ దగ్గర 8712635848
హైదరాబాద్
పంజాగుట్ట, హైదరాబాద్. 9246663535, 9440804181
మెట్రోస్టేషన్ దగ్గర, కూకట్‌పల్లి. 9154281180, 9154281181
హైదర్ నగర్, హైదరాబాద్. 7331149363, 364, 365
మలక్‌పేట్, హైదరాబాద్. 8333924932 / 933
ఎల్.బి.నగర్, డి-మార్ట్ ఎదురు. 8333924943, 9154281188
కరీంనగర్
వి. పార్క్ ఎదురుగా, జగిత్యాల రోడ్ 8712635843, 44, 45
వేములవాడ రోడ్, మంకమ్మతోట 8712635841, 42

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16+12 వెల: ₹ 5.50
సంపుటి: 17
సంచిక: 48
శుక్రవారం 10-5-2024


'సంక్షేమ పథకాల అమలే సర్కారు పని తీరుకు కొలమానం'



బెంగళూరు జోరు
వరుసగా నాలుగో విజయం.. మెరిసిన కోహ్లి.. పంజాబ్ కింగ్స్ అవుట్ - 11లో



మార్కెట్‌కు ఎన్నికల కలవరం
సెన్సెక్స్ 1,062 పాయింట్లు క్రాష్.. రూ.7.34 లక్షల కోట్ల నష్టం - 11లో

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



అది ప్రాథమిక హక్కు కాదు
ఎన్నికల్లో ప్రచారం చేయడం ప్రాథమిక హక్కు కాదని.. కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇవ్వొద్దని సుప్రీంకోర్టును ఈడీ కోరింది.
వివరాలు 6లో ▸



బీజేపీ నేతలే సంతకాలు పెట్టించారు
టీఎంసీ నేతలు వేధింపులకు పాల్పడలేదని.. బీజేపీ నేతలే తెల్లకాగితాలపై సంతకాలు పెట్టించారని సందేశ్‌ఖాలీ మహిళలు చెప్పారు.
వివరాలు 6లో ▸



బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు
తమిళనాడు రాష్ట్రం శివకాశీలోని బాణసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించి 9 మంది మరణించగా.. 10 మంది గాయపడ్డారు.
వివరాలు 6లో ▸



భారత్ ఎన్నికల్లో అమెరికా జోక్యం
భారత అంతర్గత విషయాలు, సార్వత్రిక ఎన్నికల్లో అమెరికా దురుద్దేశంతో కలుగజేసుకుంటోందని రష్యా ఆరోపణలు చేసింది.
వివరాలు 6లో ▸

మధ్యాహ్నం 1.50 గంటలకు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచార సభకు ఎండను సైతం లెక్క చేయకుండా హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం



అది పెత్తందార్ల కూటమి

కర్నూలు, కళ్యాణదుర్గం, రాజంపేట ఎన్నికల సభల్లో సీఎం జగన్ ధ్వజం

- దుష్ట చతుష్టయానికి ఏం కావాలో మోదీ, అమిత్‌షా అదే మాట్లాడుతున్నారు
- పదేళ్ల క్రితం హామీ ఇచ్చిన ప్రత్యేక హోదాపై ప్రకటన చేస్తారని అందరూ ఆశించారు
- ప్రజలకు తీవ్ర నిరాశ మిగిల్చి.. మనపై నాలుగు రాళ్లేసి వెళ్లారు
- చంద్రబాబు అంత అవినీతిపరుడు దేశ చరిత్రలోనే లేడన్న నోటితోనే పొగడ్తలా?
- మీ రాకతో రైతులు, అక్కచెల్లెమ్మలు, అవ్వాతాతలకు, పిల్లలు, సామాజిక వర్గాలకు ఏమైనా ఒరిగిందా?.. పెత్తందారీ భావజాలంతో ఓట్లు అడుగుతున్నారు..
- రూపం మార్చుకున్న అంటరానితనంపై యుద్ధం ఇంకా మిగిలే ఉంది..
- ఇదే ముగ్గురి ఫొటోలతో 2014లో మేనిఫెస్టో.. హామీలిచ్చి విస్మరించడమే ఆనవాయితీ
- మీరు ఇక్కడ నొక్కే బటన్ సౌండ్ ఢిల్లీ దాకా వినిపించాలి.. ఆరునూరైనా ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కొనసాగి తీరాల్సిందే
- వాటిని మత ప్రాతిపదికన ఇవ్వలేదు.. వెనకబాటుతనం ఆధారంగానే ఇచ్చారు
- ఎన్ఆర్‌సీ, సీఏఏతో పాటు మైనార్టీల ఇజ్జత్, ఇమాన్‌కు అండగా నిలబడతా
- 7 అసెంబ్లీ సీట్లు మైనార్టీలకు ఇచ్చి పొలిటికల్ రిజర్వేషన్లు సైతం కల్పించిన ఏకైక పార్టీ మీ బిడ్డదే
- మైనార్టీలకు మంచి చేసిన చరిత్ర బాబుకు ఉందా? ఎన్ని జన్మలకైనా వస్తుందా?

7 లో

ముఖ్యమంత్రి అనే వ్యక్తి ఆప్యాయత చూపిస్తేనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుంది. గుండెల్లో పెట్టుకుని ప్రేమ చూపిస్తే గ్రామాలు, రాష్ట్రంలో వారికిచ్చే గౌరవం పెరుగుతుంది. వారి ఆత్మగౌరవం ఇనుమడిస్తుంది.

“ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెబుతున్న బీజేపీతో చంద్రబాబు కొనసాగుతున్నారు. ఆరు నూరైనా ముస్లిం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు కొనసాగాల్సిందే. ప్రధాని మోదీ సమక్షంలో ఇలా మాట్లాడే ధైర్యం చంద్రబాబుకు ఉందా? ఒక్క రిజర్వేషన్లే కాదు.. ఎన్ఆర్‌సీ, సీఏఏతో పాటు ఏ అంశంమైనా సరే ముస్లిం మైనార్టీల మనోభావాలకు, ఇజ్జత్, ఇమాన్‌కు అండగా నిలబడతాం. 175 అసెంబ్లీ సీట్లకుగానూ 4 శాతం అంటే ఏడు అసెంబ్లీ సీట్లు ముస్లింలకు ఇచ్చి పొలిటికల్ రిజర్వేషన్లు కూడా కల్పించిన ఏకైక పార్టీ మీ బిడ్డది మాత్రమే. మైనార్టీలకు ఏనాడైనా మంచి చేసిన చరిత్ర చంద్రబాబుకు ఉందా? ఎన్ని జన్మలకైనా వస్తుందా? చంద్రబాబుది ఊసరవెల్లి రాజకీయం. ఆయన బాగా ముదిరిపోయిన తొండ.

\- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

చంద్రబాబు కుట్రలకు
హైకోర్టు బ్రేక్

అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి డబ్బులు పడకుండా బాబు కుట్ర

రైతుల ఇన్‌పుట్ సబ్సిడీ, విద్యార్థుల విద్యాదీవెనకూ మోకాలడ్డు

ఎన్నికల కమిషన్‌పై ఒత్తిడి తెచ్చి.. నిధులను నిలిపేసిన బాబు

రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించటంతో ఊరట

10వ తేదీన నిధుల పంపిణీకి వెసులుబాటు ఇచ్చిన న్యాయస్థానం

నిధులు పంపిణీ చేయొద్దన్న ఈసీ ఉత్తర్వులు 10 వరకూ నిలుపుదల

11 నుంచి 13 వరకు మాత్రం నిధులు పంపిణీ చేయొద్దని స్పష్టీకరణ

నిధుల పంపిణీ అంశాన్ని ప్రచారం చేయడానికి వీల్లేదని కూడా ఆదేశం

ఆర్భాటాలు, సంబరాలు, రాజకీయ నాయకుల ప్రమేయం ఉండకూడదు

న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ మధ్యంతర ఉత్తర్వులు

పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వానికి, ఈసీకి ఆదేశం

తదుపరి విచారణ జూన్ 27కి వాయిదా



సాక్షి, అమరావతి: సంక్షేమ పథకాల కింద రైతులు, మహిళలు, విద్యార్థులకు దక్కాల్సిన నిధులను అడ్డుకుంటూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పన్నిన కుట్రలను హైకోర్టు పటాపంచలు చేసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏతో పొత్తు పెట్టుకుని... కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా నిధుల పంపిణీని అడ్డుకునేందుకు చంద్రబాబు ముఠా కొద్దిరోజులుగా ప్రయత్నిస్తోంది. అవన్నీ ఐదేళ్లుగా కొనసాగుతున్న పథకాలని, లబ్ధిదారులు కూడా పాతవారేనని అలాంటప్పుడు దానికి ఎన్నికల కోడ్ అడ్డంకి కాదని ఎన్నికల కమిషన్‌కు వైఎస్సార్‌సీపీ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని వినతులు పంపినా... చంద్రబాబు ఒత్తిడితో ఈసీ వాటిని పట్టించుకోలేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు జోక్యంతో బాబు కుట్రలు భగ్నమయ్యాయి. ఇన్‌పుట్ సబ్సిడీ, విద్యాదీవెనతో పాటు మహిళలకు ఆసరా, చేయూత, ఈబీసీ నేస్తం కింద రూ.14,165 కోట్ల నిధులను లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతిని నిరాకరిస్తూ ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు ఈ నెల 10వ తేదీ వరకు తాత్కాలికంగా నిలుపుదల (అబయన్స్) చేసింది. అయితే 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు మాత్రం సంక్షేమ పథకాల నిధులను పంపిణీ చేయడం గానీ, బదలాయించడం గానీ చేయరాదని ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో 10వ తేదీన

మిగతా 10వ పేజీలో ▶

నిషా ఎక్కించు.. మీట నొక్కించు

మద్యం మత్తుతో ఓటర్ల చిత్తుకు చంద్రబాబు కుట్ర

పొరుగు రాష్ట్రాల నుంచి భారీగా అక్రమ మద్యం

8 లో

ఇదండీ సంగతి



ప్రపంచం మెచ్చిన
ఏపీ విద్య

విద్యా వ్యవస్థలో అభివృద్ధిని చూసి ఆశ్చర్యపోయాం

- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు గొప్ప ఫలితాలు సాధిస్తారు.. ప్రపంచ అవసరాలకు తగ్గట్టుగా ఏపీ విద్యార్థులు
- ప్రభుత్వ పాఠశాలల్లో టెక్నాలజీ వినియోగం ఆకట్టుకుంది
- ప్రపంచ సమకాలీన సవాళ్లను అధిగమించేలా ఏపీ విద్య
- సీఎం వైఎస్ జగన్ పేద పిల్లల భవిష్యత్‌కు గొప్ప బాటలు వేశారు
- అంతర్జాతీయ మేధావులు, వివిధ సంస్థల ప్రతినిధుల ప్రశంసలు

2 లో



క్యాంపస్ సెలక్షన్స్‌లో టాప్

అద్భుత ఫలితాలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ నైపుణ్య సంస్కరణలు

- చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగాలు సాధిస్తున్న ఏపీ యువత
- ఇంటర్న్‌షిప్, ఫ్యూచర్ స్కిల్స్ రెడీస్‌లోనూ అగ్రగామిగా రాష్ట్రం
- గతేడాది సంప్రదాయ డిగ్రీలో 60 వేల మందికి క్యాంపస్ కొలువులు
- సాంకేతిక విద్యలో ఏకంగా 1.20 లక్షల మందికి పైగా ఉద్యోగాలు
- ఈ ఏడాది 11 వేలకు పైగా డిప్లొమా విద్యార్థులకు జాబ్‌లు
- మైక్రోసాఫ్ట్ వంటి అంతర్జాతీయ సంస్థల ద్వారా శిక్షణ
- ఎడెక్స్‌తో కలిసి 2 వేల అంతర్జాతీయ వర్సిటీ కోర్సులు..
- ఏఐసీటీఈ ద్వారా ఏఐ, పైథాన్, క్లౌడ్ వంటి అంశాల్లో శిక్షణ

2 లో



బీసీ నేత ఆర్.కృష్ణయ్యపై దాడి

రాయి విసిరిన గుర్తు తెలియని దుండగుడు

వీపు భాగంలో తీవ్ర గాయం

ఏర్పేడు బహిరంగ సభలో మాట్లాడుతుండగా ఘటన

నన్ను చంపాలని చూశారు.. ఇది చంద్రబాబు కుట్రే

మండిపడ్డ కృష్ణయ్య


తిరుపతి జిల్లా ఏర్పేడులో దుండగుడు రాయి విసరడంతో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య వీపుకైన గాయం

ఏర్పేడు/రేణిగుంట (తిరుపతి జిల్లా): బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యపై గుర్తు తెలియని వ్యక్తులు రాయితో దాడి చేశారు. ఈ ఘటనలో ఆయన వీపు భాగంలో తీవ్రగాయమైంది. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడులో గురువారం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డికి మద్దతుగా కృష్ణయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో గుర్తు తెలియని దుండగుడు ఆయనపై రాయితో దాడి చేశాడు. రాయి వేగంగా దూసుకొచ్చి ఆయన వీపునకు బలంగా తగిలింది. వెంటనే వాహనంపై ఉన్న మిగిలిన వారు తేరుకుని ఆయన చొక్కాను పైకి లేపి వీపుపైన గాయాన్ని గుర్తించారు. తలను

మిగతా 5వ పేజీలో ▶

రామోజీరావు రూ.2 వేల కోట్లు అడిగారు



- ఆ డబ్బులిస్తే 'ఈనాడు'లో వైఎస్ జగన్‌కు అనుకూలంగా రాస్తానన్నారు
- ప్రమాణం చేసి కాదని చెప్పగలరా?
- రామోజీరావుకు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి సవాల్
- సినిమా టికెట్ కోసం రూ.2 దొంగిలించిన దొంగ బాబు

8 లో

కాపులు, ముస్లింలకు
రిజర్వేషన్లు అక్కర్లేదు

ఓ ఇంగ్లిష్ టీవీ చానల్ ఇంటర్వ్యూలో పవన్ సంచలన వ్యాఖ్యలు



- ఆ రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యమే కాదంటూ వ్యాఖ్య
- వాటి అమలుకన్నా ఉపాధికి ఉపయోగపడే నైపుణ్యాల్లో యువతకు శిక్షణే మేలని వెల్లడి
- ముస్లిం రిజర్వేషన్లపై బీజేపీ పెద్దల ప్రకటనకు జనసేన అధినేత మద్దతు
- వారి ప్రకటనలపై తనకెలాంటి నిరాశ, ఆందోళన లేదన్న పవన్‌కళ్యాణ్

సాక్షి, అమరావతి/వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): రాష్ట్రంలో చాలాకాలంగా డిమాండ్ చేస్తున్న కాపు రిజర్వేషన్లతో పాటు ముస్లిం రిజర్వేషన్లు అసలు అవసరమేలేదంటూ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు ఆ రిజర్వేషన్లనే ఆయన వ్యతిరేకిస్తూ పరోక్షంగా పలు వ్యాఖ్యలు చేశారు. ఓ ఇంగ్లిష్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. ముస్లిం రిజర్వేషన్ల అంశంలో ఇటీవల బీజేపీ జాతీయ నేతలు చేస్తున్న ప్రకటనలకు జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ పూర్తి మద్దతు ప్రకటించడంతో పాటు

మిగతా 8వ పేజీలో ▶

నేడు సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచారం ఇలా..

- ఉదయం 10 గంటలకు మంగళగిరిలో సీఎం జగన్ ప్రచార సభ
- మధ్యాహ్నం 12.30కి పుత్తూరులో.. 3 గంటలకు కడపలో..

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం మూడు నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం 10 గంటలకు గుంటూరు లోక్‌సభ స్థానం పరిధిలోని మంగళగిరిలో ఉన్న పాత బస్టాండ్ సెంటర్‌లో జరిగే ప్రచార సభలో సీఎం జగన్ పాల్గొంటారు. మధ్యాహ్నం 12.30 గంటలకు చిత్తూరు లోక్‌సభ స్థానం పరిధిలోని నగరి నియోజకవర్గం పుత్తూరులో ఉన్న కార్వేటినగరం రోడ్ కాపు వీధి సర్కిల్‌లో జరిగే సభలో సీఎం పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు కడపలోని శ్రీపొట్టి శ్రీరాములు సర్కిల్‌లో జరిగే సభలో సీఎం జగన్ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు.

చల్లని కబురు!

రాష్ట్రంలో పోలింగ్ రోజున వర్షాలు

సాక్షి, విశాఖపట్నం: వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. ఈ నెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ప్రస్తుతం మధ్య మహారాష్ట్ర నుంచి కర్ణాటక వద్ద ఉన్న ఉపరితల ఆవర్తనం మీదుగా సముద్ర మట్టానికి 1.5 కి.మీ. ఎత్తులో ద్రోణి విస్తరించి ఉంది. ఫలితంగా పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే ఆదివారం అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురవనున్నాయి. కాగా, మరో రెండు, మూడు రోజుల్లో ఉపరితల ఆవర్తనం తమిళనాడు పైన, అక్కడ నుంచి రాయలసీమ మీదుగా ద్రోణి పయనించనుంది. వీటి ప్రభావంతో ఈ నెల 13 నుంచి మూడు రోజులపాటు రాష్ట్రంలో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వివరించింది.

ప్రపంచం మెచ్చిన ఏపీ విద్య

- విద్యా వ్యవస్థలో అభివృద్ధిని చూసి ఆశ్చర్యపోయాం
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు గొప్ప ఫలితాలు సాధిస్తారు
- అంతర్జాతీయ మేధావులు, వివిధ సంస్థల ప్రతినిధుల ప్రశంసలు

నానాజీ అంకంరెడ్డి, సాక్షి, అమరావతి:

రాష్ట్రంలో వైఎస్ జగన్ ప్రభుత్వం విద్యారంగంలో అమలు చేస్తున్న విప్లవాత్మక సంస్కరణలు, పథకాలపై అంతర్జాతీయంగా ప్రశంసల వర్షం కురుస్తోంది. 2019లో వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యను అత్యంత ప్రాధాన్యత రంగాల్లో ఒకటిగా గుర్తించింది. ఈ క్రమంలో పాఠశాల విద్యలో దేశ చరిత్రలోనే కనీవినీ ఎరుగని సంస్కరణలకు తెరతీసింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేదింటి పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్య అందిస్తూ ప్రపంచ స్థాయి పౌరులుగా తీర్చిదిద్దుతోంది. ఈ నేపథ్యంలో ఏపీ విద్యాసంస్కరణలపై ప్రపంచవ్యాప్తంగా మేధావులు, వివిధ అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు అభినందనల జల్లు కురిపిస్తున్నారు. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు రాష్ట్రానికి వచ్చి ఇక్కడి విద్యా సంస్కరణలు, పథకాల తీరుతెన్నులను పరిశీలించి వెళ్లారు. తమ దేశాల్లోనూ వాటిని అమలు చేస్తామని చెప్పడం ఏపీ విద్యకు అంతర్జాతీయంగా దక్కిన గుర్తింపునకు నిదర్శనం. ఇలా ఏపీ విద్యా సంస్కరణలకు అంతర్జాతీయంగా ప్రశంసలు లభిస్తుంటే చంద్రబాబు మాత్రం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం విద్యను వారికి దూరం చేయాలని కుట్రలు పన్నుతోంది.

నాణ్యమైన విద్యే మార్గం..

'పేదరికాన్ని జయించాలంటే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ఒక్కటే మార్గం. దీనికి మరో ప్రత్యామ్నాయం లేదు. అన్ని దేశాలు దీన్ని అంగీకరించాలి. దీన్ని ఐదేళ్ల కిందటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేయడం గొప్ప ముందడుగు'.. స్విట్జర్లాండ్ విదేశాంగ మంత్రి ఇగ్నాజియో క్యాసిస్ ఇచ్చిన కితాబు ఇది. గతేడాది ఫిబ్రవరిలో జెనీవాలో 'ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ ఫోరం ఎడ్యుకేషన్ ఫర్ ఫ్యూచర్' అంశంపై మాట్లాడిన ఇగ్నాజియో.. ఏపీలో సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన విద్యా పథకాలు చాలా బాగున్నాయని కొనియాడారు. కోవిడ్ తర్వాత ప్రపంచ దేశాలు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని, ప్రపంచాన్ని ప్రగతి వైపు నడిపించే విద్యా బోధన, సంస్కరణలను ఏపీ అమలు చేయడం గొప్ప ముందడుగని పేర్కొన్నారు. అలాగే కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్, సెంటర్ ఫర్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ జెఫ్రీ సాచ్ ఏపీ విద్యా విధానంపై ప్రశంసల జల్లు కురిపించారు. ఏపీలో గ్లోబల్ విద్యా విధానం అనుసరించడం, పాఠశాల విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం గొప్ప అంశంగా పేర్కొన్నారు. ముఖ్యంగా అమ్మ ఒడి, డిజిటల్ విద్య, ట్యాబ్స్ పంపిణీ, ఇంగ్లిష్ ల్యాబ్స్ ఏర్పాటు, టోఫెల్ శిక్షణ భవిష్యత్ తరాలకు ఎంతో అవసరమన్నారు. తాజాగా పలువురు అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు సాక్షి ప్రతినిధితో తమ అభిప్రాయాలు పంచుకున్నారు.



గత ఏడాది జెనీవాలో జరిగిన అంతర్జాతీయ ఎడ్యుకేషన్ సదస్సులో ఏపీ విద్యా సంస్కరణలను అభినందిస్తున్న స్విట్జర్లాండ్ దేశ అధ్యక్షుడు (ప్రస్తుత విదేశాంగ మంత్రి) ఇగ్నాజియో క్యాసిస్

ప్రపంచ పౌరులుగా పేద విద్యార్థులు..



పేద విద్యార్థులను ప్రపంచ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రయాణాన్ని ప్రారంభించింది. విద్యావ్యవస్థలో అభివృద్ధిని చూసి ఆశ్చర్యపోయాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ సిలబస్ అమలు చేయడం పేద పిల్లలకు దక్కిన గొప్ప గౌరవం. విద్యా సాధనలో అట్టడుగు స్థాయిల్లో ఇలాంటి సంస్కరణలనే కోరుకుంటున్నాం. స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఐక్యరాజ్యసమితి కార్యాలయం అట్టడుగు స్థాయిలో నాణ్యమైన, సమగ్ర విద్యను అందించడానికి కృషి చేస్తున్న ప్రభుత్వాలకు ప్రాధాన్యతనిస్తోంది. ఏపీ ప్రభుత్వం నాడు-నేడు పథకం కింద విద్యకు ఇచ్చిన ప్రాధాన్యతను అభినందిస్తున్నా.

– లిడియా గ్రిగోరెవా, చీఫ్ ఆఫ్ క్యాబినెట్, యూఎన్‌వో డైరెక్టర్ జనరల్ ఆఫీస్, జెనీవా

ప్రపంచ అవసరాలకు తగ్గట్టు ఏపీ విద్యార్థులు



ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థ ప్రత్యేకంగా ఆకర్షించింది. అట్టడుగు వర్గాల విద్యార్థులకు ఫ్యూచర్ స్కిల్స్ అందించినందుకు ఏపీ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఏపీ విద్యార్థులు ప్రపంచ అవసరాలకు తగ్గట్టు మారుతున్నారు. ఇది ప్రపంచాన్ని సరికొత్తగా అర్థం చేసుకునేందుకు, పరస్పరం సహాయానికి, భవిష్యత్‌ను అద్భుతంగా మార్చుకునేందుకు దోహదం చేస్తుంది. బాలికల డ్రాపవుట్లను నియంత్రించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో 10 లక్షల మంది బాలికలకు ఉచిత బ్రాండెడ్ శానిటరీ ప్యాడ్‌లను పంపిణీ చేసింది. అంతేకాకుండా రన్నింగ్ వాటర్ సదుపాయంతో మరుగుదొడ్లను నిర్మించింది. యుక్త వయసు బాలికల సమస్యలను పరిష్కరించిన సీఎం వైఎస్ జగన్‌ను అభినందిస్తున్నాను.

– దివ్యాన్షి వాధ్వా, ప్రపంచ బ్యాంక్ డేటా సైంటిస్ట్, వాషింగ్టన్

కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



నా చిన్నప్పటికి, ఇప్పటికి ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్య చాలా అభివృద్ధి చెందింది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, డిజిటల్ విద్య, విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌లు, ఇంగ్లిష్ మీడియం బోధన వంటివి అందుబాటులోకి వచ్చాయి. ఈ అంశాల్లో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా మారడం గర్వకారణం. ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ సిలబస్ అమలుతో ప్రతిభగల నాణ్యమైన విద్యార్థులను బయటకు తీసుకురావచ్చు. పేద విద్యార్థులకు ఆంగ్లంలో మంచి నాణ్యమైన విద్యను అందించడం ద్వారా వారు అంతర్జాతీయ విద్యాసంస్థల్లో రాణించేందుకు మార్గం సుగమమవుతుంది. పేద విద్యార్థులను ప్రపంచ పౌరులుగా తీర్చిదిద్దుతున్న సీఎం వైఎస్ జగన్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా.

– ఉపేందర్‌రెడ్డి గాదె, విజ్‌డమ్ టెక్ సొల్యూషన్స్ డైరెక్టర్, సిడ్నీ, ఆస్ట్రేలియా

ఏపీ పాఠశాలల్లో మార్పులను చూసి ఆశ్చర్యపోయా



కంపారిటివ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీలో దక్షిణాసియా స్పెషల్ ఇంట్రెస్ట్ గ్రూప్ (ఎస్ఐజీ) చైర్‌గా నేను భారత ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న మార్పులను చూసి ఆశ్చర్యపోయాను. గతేడాది ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన 10 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో కొలంబియా విశ్వవిద్యాలయంలో వ్యక్తిగతంగా మాట్లాడాను. ఏపీలో విద్యావ్యవస్థ, మౌలిక సదుపాయాల గురించి వారు అనర్గళంగా వివరించారు. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా విద్యార్థులతో పోటీపడుతూ మాట్లాడారు. ఐఎఫ్‌పీలు, స్మార్ట్ బోర్డులు, ట్యాబ్‌లతో ప్రభుత్వ పాఠశాలల్లో టెక్నాలజీని వినియోగించడం నన్ను బాగా ఆకట్టుకుంది. ఈ మార్పులతో ఏపీ విద్యార్థులు గొప్ప ఫలితాలు సాధిస్తారు.

– రాధిక అయ్యంగార్, సెంటర్ ఆఫ్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్, కొలంబియా యూనివర్సిటీ, న్యూయార్క్

ఏపీలో విద్యార్థులందరికీ నాణ్యమైన ఉచిత విద్య



ఆకలిని, పేదరికాన్ని జయించాలంటే మొదట విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదే చేస్తోంది. అణగారిన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా విద్యార్థులందరికీ నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తోంది. నైపుణ్య శిక్షణ అనేక మంది పేద విద్యార్థుల జీవితాలను మారుస్తోంది. దీనిద్వారా మెరుగైన ఉద్యోగావకాశాలను, వేతనాలను పొందగలరు. ఆంధ్రప్రదేశ్ విద్యా విధానం సమకాలీన ప్రపంచ సవాళ్లను అధిగమించి అవకాశాలను అందుకునేదిగా ఉంది. ప్రీ-స్కూల్ నుంచి ఉన్నత విద్య వరకు చేసిన మార్పులతో నాణ్యమైన విద్యాభివృద్ధిని సాధిస్తుంది.

– రజనీ ఘోష్, బ్యూరో ఆఫ్ సౌత్ అండ్ సెంట్రల్ ఆసియన్ ఎఫైర్స్ ఇండియా డెస్క్ ఆఫీసర్, అమెరికా ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్‌లోనే ఇంత గొప్ప మార్పు..



ఆంధ్రప్రదేశ్‌లో విద్యా సంస్కరణలను ప్రభుత్వ విద్యార్థులే నేరుగా ఐక్యరాజ్యసమితిలో వివరించారు. దేశ చరిత్రలోనే ఇంత గొప్ప మార్పును ఏపీలో చూస్తున్నామని ప్రపంచ దేశాల ప్రతినిధులు అభినందించారు. కొలంబియా యూనివర్సిటీలో మన విద్యార్థులు అద్భుతమైన ఇంగ్లిష్‌లో మాట్లాడడం చూసి అంతా ఆశ్చర్యపోయారు. స్టాన్‌ఫర్డ్, కొలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, యూనివర్సిటీ ఆఫ్ మసాచుసెట్స్, జెనీవా యూనివర్సిటీ, యునెస్కో, యునైటెడ్ నేషన్స్ గర్ల్ ఎడ్యుకేషన్ ఇనిషియేటివ్, యునైటెడ్ నేషన్స్ గ్లోబల్ స్కూల్స్ ఫోరమ్, ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ ఇన్‌క్లూజన్ వంటి వాటిలో గత ఐదేళ్లుగా ఏపీ విద్య సంస్కరణలపై చర్చ జరుగుతోంది. ప్రతిచోటా ఏపీ విద్యకు ప్రశంసలు లభిస్తున్నాయి.

– ఉన్నవ షకిన్ కుమార్, ఐక్యరాజ్యసమితి స్పెషల్ స్టేటస్ సభ్యుడు

క్యాంపస్ సెలక్షన్స్‌లో ఏపీ టాప్

- అద్భుత ఫలితాలిస్తున్న సీఎం జగన్ ఉద్యోగ నైపుణ్య ఆధారిత విద్యా సంస్కరణలు
- క్యాంపస్ కొలువుల్లో దూసుకుపోతున్న ఆంధ్ర
- చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగాలు సాధిస్తున్న ఏపీ యువత

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఉన్నత విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థినీ గ్లోబల్ ఉద్యోగిగా మార్చాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఉద్యోగ నైపుణ్య ఆధారిత విద్యా సంస్కరణలు అద్భుత ఫలితాలను ఇస్తున్నాయి. విద్యార్థి చదువు సమయంలోనే వృత్తి నైపుణ్యాలను కూడా నేర్చుకోవడం ద్వారా మల్టీ నేషనల్ కంపెనీల్లో సులభంగా ఉద్యోగాలు సాధిస్తున్నారు. క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలకు ఎంపికవుతున్న విద్యార్థుల సంఖ్య ఏటా గణనీయంగా పెరుగుతోంది. ఇంటర్న్‌షిప్, ఫ్యూచర్ స్కిల్స్‌లో రాష్ట్రం దేశంలోనే అగ్ర స్థానంలో నిలిచింది. అత్యధిక ఉద్యోగాలు సాధిస్తున్న యువత కలిగిన అగ్ర రాష్ట్రాల జాబితాలో నిలిచింది. విద్యార్థులు మంచి ఉద్యోగాలు సాధించేలా ఓవైపు ఇంటర్న్‌షిప్, మరోవైపు నైపుణ్య శిక్షణను ప్రభుత్వం తప్పనిసరి చేయడంతో ఇంజనీరింగ్, డిగ్రీలోనే కాకుండా డిప్లొమా విద్యార్థులూ మంచి మంచి ఉద్యోగాలు పొందుతున్నారు. వీటన్నింటికీ తోడు జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పథకాలతో పేదింటి బిడ్డల విద్యకు ఆర్థిక భరోసా లభిస్తోంది. ఇందుకోసం సీఎం జగన్ ఈ ఐదేళ్లలో రూ.18,600 కోట్లకు పైగా ఖర్చు చేశారు.

పెరిగిన క్యాంపస్ కొలువులు

చంద్రబాబు హయాంలో కేవలం 35 వేలుగా ఉన్న క్యాంపస్ కొలువులు సీఎం జగన్ తీసుకొచ్చిన సంస్కరణ ఫలితంగా గణనీయంగా పెరిగాయి. గత ఏడాది (2022-23లో) ఏకంగా 1.80 లక్షల మందికి పైగా ఉన్నత విద్యనభ్యసించిన విద్యార్థులు క్యాంపస్ సెలక్షన్స్‌లో ఉద్యోగాలు సాధించారు. వీరిలో 1.20 లక్షల మందికి పైగా సాంకేతిక విద్యనభ్యసించిన వారు కాగా, సాధారణ డిగ్రీ అభ్యసించి ఉద్యోగాలు పొందిన వారు 60 వేల మంది ఉన్నారు. ఈ ఏడాది ఇప్పటికే క్యాంపస్ సెలక్షన్స్ జోరుగా సాగుతున్నాయి. గత ఏడాది కంటే ఈ ఏడాది మరింత ఎక్కువ మంది క్యాంపస్ ఎంపికల్లో ఉద్యోగాలు పొందే అవకాశం కనిపిస్తోంది. ఈ ఏడాది 11 వేలకు పైగా డిప్లొమా విద్యార్థులు క్యాంపస్ సెలక్షన్స్‌లో ఉద్యోగాలు సాధించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు రూ.8.60 లక్షల వరకు ప్యాకేజీని అందుకున్నారు.

ఇంటర్న్‌షిప్‌తో ఉద్యోగ నైపుణ్యం

ఉన్నత విద్యలో 30కి పైగా గ్లోబల్ సర్వీసు ప్రొవైడర్ల ద్వారా వర్చువల్, మరో 27 వేలకు పైగా పరిశ్రమలతో కళాశాలలను అనుసంధానం చేసి ఎక్స్‌పీరియన్స్ ఇంటర్న్‌షిప్‌లకు వైఎస్ జగన్ ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థుల్లో 52.80 శాతం ఐటీ, 13.43 శాతం అకౌంటింగ్, 8.45 శాతం విద్య, 5.47 శాతం ఫార్మా, 8.68 శాతం మార్కెటింగ్, 4.39 శాతం గవర్నమెంట్ సెక్టర్, 2.01 శాతం ఉత్పత్తి, 1.78 శాతం వ్యవసాయం, 1.36 శాతం ఆతిథ్యం, 0.9 శాతం అడ్వర్టైజింగ్, 0.7 శాతం బయోటెక్నాలజీ రంగంలో పేరు గడించిన సంస్థల్లోనే ఇంటర్న్‌షిప్ చేస్తున్నారు. ఇప్పటి వరకు 10 లక్షలకు పైగా షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ ఇంటర్న్‌షిప్‌లను అందించింది. ఈ ఏడాది సుమారు 40 వేల మంది సంప్రదాయ డిగ్రీ విద్యార్థులకు స్టైఫండ్‌తో కూడిన ఇంటర్న్‌షిప్‌ను అందించింది. తద్వారా చదువు సమయంలోనే విద్యార్థులు సంపాదనను ప్రారంభిస్తున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో ఒక్క ఏడాదిలోనే 1.25 లక్షల మంది విద్యార్థులు మైక్రోసాఫ్ట్ సర్టిఫికేషన్, మరో 1.50 లక్షల మంది ఇతర సర్టిఫికేషన్లు సాధించారు. ఎడెక్స్ ద్వారా అంతర్జాతీయ వర్సిటీ సర్టిఫికేషన్ కోర్సులు పూర్తి చేసి 1.73 లక్షలకుపైగా సర్టిఫికేషన్లు సాధించారు. వీటన్నింటి ఫలితంగా క్యాంపస్ ఇంటర్వ్యూల్లోనూ అద్భుతంగా రాణిస్తున్నారు.

281 మంది ఏయూ విద్యార్థులకు ఉద్యోగాలు

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన 281 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. ఏపీఎండీసీలో రూ 8.4 లక్షల వార్షిక వేతనంతో ఐదుగురు, ప్రధాన్ ఎన్‌జీఓలో రూ.10 లక్షల వార్షిక వేతనంతో పదిమంది, శ్రీ చైతన్య కళాశాలల్లో 60 మంది, ఎంఎస్ఎన్ ల్యాబ్స్‌లో 58 మంది, హెటిరో డ్రగ్స్‌లో 109 మంది, సింధు సంస్థలో 39 మంది మొత్తం 281 మందికి ఉద్యోగాలు లభించాయి. వీరిలో కొంతమందికి వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో నియామక పత్రాలు అందజేసి, వారిని అభినందించారు. విశ్వవిద్యాలయం నుంచి వెళ్లే సమయంలో విద్యార్థి చేతిలో ఉద్యోగ నియామక పత్రం అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని ఈ సందర్భంగా ప్రసాదరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి వి.ఆర్.రెడ్డి పాల్గొన్నారు.


ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో వీసీ ప్రసాదరెడ్డి

నైపుణ్యాన్ని పెంచే సర్టిఫికేషన్

ఏపీ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో ఉద్యోగావకాశాలు పొందేలా ప్రముఖ అంతర్జాతీయ సంస్థ మైక్రోసాఫ్ట్‌తోపాటు తదితర సంస్థల ద్వారా ప్రభుత్వం శిక్షణ ఇప్పిస్తోంది. మైక్రోసాఫ్ట్ అప్ స్కిల్లింగ్‌లో భాగంగా డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా ఎనాలసిస్, నెట్‌వర్కింగ్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి సర్టిఫికేషన్ కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇప్పిస్తోంది. ఇందుకోసం దాదాపు రూ. 37 కోట్లు ప్రభుత్వం వెచ్చించింది. అలాగే అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), పైథాన్, క్లౌడ్, డేటా ఎనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, బిగ్ డేటా, అకౌంటింగ్ అండ్ ఫైనాన్స్, క్యాడ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) అంశాల్లో శిక్షణ అందిస్తోంది.

నాస్కామ్ ఫ్యూచర్ స్కిల్స్ పేరిట

నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్ (నాస్కామ్) ఫ్యూచర్ స్కిల్స్ పేరిట లక్ష మందికి మైక్రోసాఫ్ట్ టెక్నాలజీస్, సిస్కో, సేల్స్‌ఫోర్స్, ఏడబ్ల్యూఎస్ విభాగాల్లో వర్చువల్‌గా ప్రభుత్వం శిక్షణ ఇప్పించింది. అలాగే 'ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ప్రెస్' సంస్థతో 50 వేల మందికి శిక్షణ ఇప్పిస్తోంది. ఐసీఐసీఐ, విప్రో, ఐబీఎం, ఎడెల్‌వీస్, హోండా, మారుతి సుజుకి వంటి కంపెనీల్లో ఫుల్‌స్టేక్, హెచ్‌ఆర్, మార్కెటింగ్, సేల్స్, బిజినెస్ డెవలప్‌మెంట్, బీఎఫ్ఎస్ఐ అనలిస్ట్ తదితర అంశాల్లో శిక్షణ అందించింది. అదేవిధంగా ఎడ్యుస్కిల్స్ ఫౌండేషన్ సంస్థతో వర్చువల్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమానికి ఉన్నత విద్యా మండలి ఒప్పందం కుదుర్చుకుంది. 1.60 లక్షల మంది విద్యార్థులకు ఈ సంస్థ వర్చువల్ ఇంటర్న్‌షిప్ అందించింది.

రూ.16.30 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం వచ్చింది

మా స్వస్థలం ఒంగోలు. నాన్న రైతు. రాష్ట్రంలో సాంకేతిక విద్య కరిక్యులమ్‌లో తెచ్చిన మార్పులు మాకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. చదువు సమయంలోనే ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను క్యాంపస్‌లోనే నేర్చుకున్నాం. సాధారణ పాఠ్యాంశాలతో విషయ పరిజ్ఞానం వస్తుంది. 10 నెలల ఇంటర్న్‌షిప్ ద్వారా ప్రాక్టికల్ నాలెడ్జ్ సంపాదించాం. కంప్యూటర్ సైన్స్ చివరి ఏడాదిలో ఉండగానే నాకు ఉద్యోగం వచ్చింది. డార్విన్‌బాక్స్ డిజిటల్ సొల్యూషన్స్‌లో రూ.16.30 లక్షల ప్యాకేజీతో లభించింది.

– అల్లాడి సంధ్య, జేఎన్‌టీయూ కాకినాడ

మా ఫ్యామిలీ ఫుల్ ఖుష్

మాది విశాఖపట్నం. నాన్న పండ్ల వ్యాపారి. అమ్మ గృహిణి. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన నేను.. ఇప్పుడు థాట్ వర్క్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో రూ.8 లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగం సాధించాను. అక్కడ ఉద్యోగం చేసే వారికి ఉన్నత చదువులకు ఆ కంపెనీ సహకారం అందిస్తుంది. ప్రత్యేకంగా మార్కెట్‌లో జాబ్ ఓరియంటెడ్ స్కిల్స్‌పై మాకు తరగతి గదిలోనే నేర్పించారు. ఇంటర్న్‌షిప్, ఆన్‌లైన్ కోర్సులతో సిలబస్‌ను దాటి చాలా విషయాలు నేర్చుకున్నాం. గడిచిన రెండేళ్లుగా మా కాలేజీలో క్యాంపస్ ఎంపికలు బాగున్నాయి.

– ఆర్.అజయ్, ప్రభుత్వ పాలిటెక్నిక్, అనకాపల్లి

అవకాశవాది, అబద్ధాలకోరు, కుట్రదారు చంద్రబాబే

దళిత ఉద్యమకారుడు, కవి డాక్టర్ కత్తి పద్మారావు



పొన్నూరు: సీఎం వైఎస్ జగన్ ఐదేళ్ల కిందట ప్రవేశపెట్టిన మేనిఫెస్టో బడుగు, బలహీన వర్గాలకు ఆర్థికంగా తోడ్పాటునందించిందని, ఎన్నికలకు ముందు బూటకపు మేనిఫెస్టోలు ప్రకటించడంలో చంద్రబాబు ఘనత సాధించాడని దళిత ఉద్యమకారుడు, కవి డాక్టర్ కత్తి పద్మారావు అన్నారు. సీఎం జగన్ సంక్షేమ పాలన, 14 ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబు పాలనలో ఉన్న వ్యత్యాసంపై పొన్నూరులోని ఆయన నివాసంలో 'సాక్షి'తో మాట్లాడారు. అధికార దాహంతో చంద్రబాబు కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నాడని ఆరోపించారు. అంతటి కుట్రపూరితమైన వ్యక్తి దేశంలో మరొకరు ఉండడని చంద్రబాబు అవలంబిస్తున్న వైఖరే నిరూపిస్తోందన్నారు. నీచ నామవాచకాలలో (విషయుక్తమైన మనిషి, అవకాశవాది, కుతంత్రుడు, అబద్ధాలకోరు, ద్వేషం మూర్తీభవించిన రూపం)లో ఘనత సాధించిన నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమంతో వృద్ధుల్లో మరణాలు తగ్గాయని అభిప్రాయపడ్డారు. ప్రతినెలా 1న ఇంటికి పింఛన్ అందించడం గొప్ప విషయమన్నారు. పచ్చ మీడియా, పెత్తందార్లు కలసి ఉచిత పథకాలపై విష ప్రచారం చేసి వాటిని ఆపాలని చూశారని విమర్శించారు. 14 ఏళ్లు పాలన సాగించిన చంద్రబాబు ఏమీ చేయలేని స్థితిలో, జగన్ పథకాలనే అనుసరిస్తున్నాడనడంలో ఆశ్చర్యం లేదన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన పేదలను గుర్తించి మంజూరు చేసిన సంక్షేమ పథకాలను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోనే నగదు జమ చేస్తున్న ప్రభుత్వ చర్యలతో పేదలు హర్షిస్తున్నారని తెలిపారు. వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టడం ఏపీకి శుభపరిణామమని, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ వైద్యశాలలను అభివృద్ధి చేయడంతోపాటు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో నాణ్యత ప్రమాణాలతో కూడిన వైద్యం ఇంటి వద్దనే అందించడంలో జగన్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడంతో ప్రజలకు ఆరోగ్య భరోసా లభించిందన్నారు. పేదల మనుగడకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని చంద్రబాబు ఉచితమని చెప్పడం అవివేకమని విమర్శించారు. ఎలాగైనా విజయం సాధించాలన్న లక్ష్యంతో చంద్రబాబు కూటమి రెట్టింపు ఉచితాలతో ప్రవేశపెట్టిన మేనిఫెస్టో సరైంది కాదని పేర్కొన్నారు. జనరంజక పాలనతో ప్రజలను మెప్పించి సీఎం కుర్చీ సొంతం చేసుకోవాలిగానీ, సీఎం జగన్‌ను నెట్టేసి చంద్రబాబు ఆ కుర్చీలో కూర్చోవాలనుకోవడం కక్ష పూరిత వైఖరిని ప్రతిబింబిస్తోందని విమర్శించారు. చంద్రబాబు ప్రవర్తన కారణంగా తెలుగువారి జీవన విధానం దెబ్బతింటోందని అన్నారు. సీఎం జగన్ నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని తెలిపారు.


ప్రభుత్వానిది నియంతృత్వ ధోరణి అనడం దుర్మార్గం


ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ చైర్మన్ సూర్యనారాయణ వ్యాఖ్యలపై మండిపడిన ఏపీజీఈఎఫ్ చైర్మన్



సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుపడుతూ ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చైర్మన్ సూర్యనారాయణ చేసిన వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఏపీజీఈఎఫ్) చైర్మన్ కె.వెంకటరామిరెడ్డి ఖండించారు. ప్రభుత్వానిది నియంతృత్వ ధోరణి అనడం, నియంతపాలన అనడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఈ మేరకు వెంకటరామిరెడ్డి గురువారం చేసిన ప్రకటనలో వెంకటరామిరెడ్డి ఇంకా ఏమని పేర్కొన్నారంటే.. 2014-19 మధ్య ఉద్యోగులపై వందల సంఖ్యలో ఏసీబీ ద్వారా డీఏ కేసులు పెట్టడం నిజం కాదా? అందులో మూడు, నాలుగు కులాలకు చెందినవారే 70 శాతానికిపైగా ఉండటం వాస్తవం కాదా? కక్షసాధింపులో భాగంగానే ఈ కేసులన్నీ పెట్టారు కాబట్టి వీటన్నింటినీ రివ్యూ చేయాలని ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చి వాటిమీద కమిటీని వేయించింది గుర్తులేదా? ఈ ఐదేళ్లలో డీఏ కేసులతో ఎవరినైనా వేధించారా? గతంలో ఒక మహిళా ఉద్యోగిని పట్టపగలు జుట్టుపట్టుకుని ఈడ్చుకొడితే కనీసం కేసు పెట్టారా? కరోనా సమయంలో వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారి ఒకరు పని ఒత్తిడిలో ఉద్యోగులను పరుషంగా మాట్లాడితే ఆయన తరఫున ఉద్యోగులకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పడం వాస్తవం కాదా? అసలు గతంలో ఏనాడైనా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలు పెట్టారా? ఇప్పుడు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తున్న సంగతి నిజం కాదా? కళ్లముందు ఇన్ని వాస్తవాలు కనపడుతుంటే సూర్యనారాయణ ఏ ఉద్దేశంతో ఇలా మాట్లాడుతున్నారో ఉద్యోగులు గమనించాలి. సమస్యలపై పోరాటం పేరుతో అబద్ధాల ప్రచారం సరికాదు.


Tech is now badass.
Presenting the all-new, fully loaded Seltos HTK+.
Book now | Call 1800 108 5000 | Visit www.kia.com/in
KIA
Movement that inspires
Seltos HTK+ range starts at
₹14 05 900*
New Seltos
Tech is now badass
Introducing the new fully loaded Seltos HTK+ with next-gen features. Add to that a bold new design and awe-inspiring interiors along with 15 Robust Safety features, the new Seltos HTK+ has everything it takes to be a badass on the road.
Badass. Technology. Redefines the segment, yet again
Dual Pane Panoramic Sunroof
Segment Leading
gives you a mesmerising view.
6 Speed IVT/ AT/ MT Transmission Options
for a seamlessly powerful drive.
R16 - 40.56 cm (16") Hyper Metallic Alloy Wheels
are absolute showstoppers.
Star Map LED DRLs
give it a dazzling road presence.
Fully Automatic Temperature Control
keeps you comfortable in all weathers.
Host of other Badass Features: Ice Cube LED Reading Lamps | Leatherette Wrapped Gear Knob | Sound Mood Lamps | Fully Automatic Air Conditioner | Driver Side Power Window Auto Up/ Down with Safety | Rear Defogger with Rear Wiper and Washer | Cruise Control with Manual Speed Limit Assist | Illuminated Window Buttons (All Doors) | Leatherette Wrapped D-Cut Steering Wheel with Seltos Logo | Projector Fog Lamps | Silver Roof Rack | Paddle Shifters (Automatic only) | Drive Mode Select [Eco/ Normal/ Sport] (Automatic only) | Traction Control Mode [Sand/ Mud/ Snow] (Automatic only)
Kia Service | 3 Years Unlimited kms Warranty | Extended Warranty Up to 5 Years | My Convenience Plus Best-in-Class Cost of Ownership^ | IoT Based Smart Services* | 24x7 | 3 Years Nationwide RSA**
For more information, contact: 1800 108 5000 | 093195 91407
www.kia.com/in | Book Kia Seltos | Look for "Kia India" @
Simha Kia
Vijayawada
Tel: 8688836501
Terms & Conditions Apply. *Ex-showroom price of Seltos G1.5 HTK+ 6MT. The product & feature images shown in this ad is for representation purpose only. Features and specifications as shown may not be part of standard fitment and may vary. The color shown are subject to availability and may not be available across all variants and may differ slightly from those shown in this ad. Segment is defined as Mid SUV whose length lies between 4 220 - 4 390 mm and width between 1 760 - 1 810 mm. ^Computed cumulatively with all benefits from comprehensive coverage. *IoT based workshops for live vehicle tracking for digital experience. **RSA coverage across India except Andaman & Nicobar Islands and Lakshadweep. The specifications and features may vary depending on models/ variants. Kia India Pvt. Ltd. (Formerly known as Kia Motors India Private Limited) reserves the right to make any changes with respect to the trims colors, specifications and other details of any model as mentioned in this ad or to discontinue any model without prior notice. For more details visit your local Kia dealership. Kia India Pvt. Ltd. (Formerly known as Kia Motors India Private Limited) urges you to follow traffic rules these are meant to keep you safe on roads.
Scan to know more


Trusted Since
1864
ఎక్కువ కొనుగోలు చేయండి
ఎక్కువ పొందండి
బంగారు ఆభరణాల మేకింగ్ చార్జీలపై ఫ్లాట్ 50% తగ్గింపు మరియు అదనంగా 10% తగ్గింపు
వజ్ర ఆభరణాల ప్రివిలేజ్ కలెక్షన్‌పై మజూరీ చార్జీలు 100%* వరకు తగ్గింపు.
TBZ GOLD RATE ₹6596
MARKET GOLD RATE ₹6698
ఎలాంటి తరుగు ఉండదు
బంగారు ఆభరణాల మజూరీ చార్జీలు 4.7% నుండి మొదలు
ఏ జ్యువెలర్ వద్ద కొన్నటువంటి పాత బంగారు మార్పిడిపై 100% విలువ పొందండి.
tbz
The original since 1864
*Conditions Apply. Saving per gram may vary. *22kt gold rate as on 09/05/2024 11.00 am
MOGUL'S COURT, BASHEERBAGH HYDERABAD (040 - 29883988)
70 GREENSLAND ROAD, PUNJAGUTTA HYDERABAD (040 - 46037815 / 16)
M. G. ROAD, OPP GATEWAY HOTEL, LABBIPET, VIJAYAWADA (0866 - 2471240 / 7396971972)
ఈ అక్షయ తృతీయ రోజు మా స్టోర్స్ ఉ. 9 గంటలకే తెరవబడును
For franchise inquiry, please call on 9158635000 or please send email on franchisee@tbzoriginal.com
Opening Soon in Jaipur, Bhubaneshwar and Rourkela
UP TO ₹5,000 CASHBACK* SBI card
*Min.Txn.: ₹50,000; Applicable once per credit card account. Validity: 01 May - 10 May 2024. T&C Apply.


Reliance
GRAND LAUNCH GUNTUR: GRAND TRUNK ROAD, BESIDES BARATH PETROLEUM, CHUTTUGUNTA CIRLCE
Reliance digital
PERSONALISING TECHNOLOGY
అక్షయ తృతీయ శుభాకాంక్షలు
టెక్ పై పొందండి గోల్డెన్ డీల్స్
₹15 000 వరకు సత్వర డిస్కౌంట్*
AMERICAN EXPRESS
AXIS BANK
BOBCARD
HDFC BANK
HSBC
ICICI Bank
onecard
TCL Google TV
146CM (58)
₹33990*
*Price after cashback
OLED TV 139CM (55)
LG SAMSUNG SONY
Starting from ₹109990*
*Price after cashback
DIRECT COOL
HAIER 190L ₹14990* EMIs of ₹1249*
SAMSUNG 183L ₹15990* EMIs of ₹1333*
WHIRLPOOL 192L ₹17490* EMIs of ₹1458*
FROST FREE
LG 322L ₹31990* EMIs of ₹2699*
WHIRLPOOL 327L ₹34990* EMIs of ₹2916*
SAMSUNG 385L ₹44490* EMIs of ₹3708*
SIDE BY SIDE
HAIER 630L ₹61490* EMIs of ₹5124*
LG 630L ₹85990* EMIs of ₹7166*
SAMSUNG 633L ₹99990* EMIs of ₹8333*
*PRICES AFTER BANK CASHBACK
UNLIMITED DISCOUNT ON SMALL APPLIANCES
UPI DISCOUNT
₹2000 - ₹4999 5% OFF*
₹5000 - ₹19999 8% OFF*
₹20000 & above 10% OFF*
BPL SMART AI AC 1.5T
Starting from ₹30990*
LLOYD INVERTER AC 1.5T GLS18I5FOGEV
PER DAY EMI STARTING FROM ₹109*
LG INVERTER AC 1.5T TS-Q19CNZE
PER DAY EMI STARTING FROM ₹119*
HAIER INVERTER 1.6T Wi-Fi HSU19K-PYFR5BN
PER DAY EMI STARTING FROM ₹129* FREE INSTALLATION
LG INVERTER AC 1.5T Wi-Fi TS-Q19KWZE
PER DAY EMI STARTING FROM ₹129*
SAMSUNG INVERTER AC 1.5T Wi-Fi AR18CY5AM/ANWK
PER DAY EMI STARTING FROM ₹129* FREE INSTALLATION
₹1000 ADDITIONAL DISCOUNT* + GET FREE ODU STAND WORTH ₹899* ON ACs
VISIT US AT : VIJAYAWADA : ELURU ROAD (OPP. BSNL OFFICE) • PATAMATA • LEPL CENTRO MALL • BHAVANIPURAM • TADEPALLI • ENIKEPADU | GUNTUR : LAXMIPURAM • KOTHAPET • CHUTTUGUNTA CIRCLE (GT ROAD) | NELLORE : DURGAMITTA • LECTURERS COLONY | GUDIVADA | NARSARAOPET | BHIMAVARAM | ELURU | ONGOLE | PIDUGURALLA | TADEPALLIGUDEM | CHIRALA | MACHILIPATANAM | TO LOCATE YOUR NEAREST MY JIO STORE SMS LOCATE <PINCODE> TO 561611
reliancedigital.in
MY JIO STORE
Jio DIGITAL LIFE

రాజకీయాల్లో పవన్ చీడ పురుగు

పార్టీ పెట్టిన పదేళ్లలో రూ.2,000 కోట్ల అక్రమాస్తులు సంపాదించారు



- తనను నమ్ముకున్న నేతలను బలిపశువుల్ని చేశారు
- పవన్ బినామీలపై ఈడీ, సీఐడీలు విచారణ చేపట్టాలి
- ఆయన ముమ్మాటికీ ప్యాకేజీ స్టారే
- వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్ తీవ్ర ఆరోపణలు

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): రాజకీయాల్లో పవన్‌కళ్యాణ్ పెద్ద చీడపురుగని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత పోతిన మహేష్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. జనసేన స్థాపించిన పదేళ్లలో ఆయన సుమారు రూ.15 వందల కోట్ల నుంచి రూ.రెండు వేల కోట్ల వరకు అక్రమంగా సంపాదించారని ఆయన వెల్లడించారు. 2014లో కేవలం ఒక అపార్ట్‌మెంట్‌లో ఉంటూ కారు ఈఎంఐ కూడా చెల్లించలేక పోతున్నానని చెప్పిన పవన్ ఇప్పుడు లగ్జరీ కార్లు, విలాసవంతమైన ఇల్లు, తిరగటానికి హెలికాప్టర్, అనేక ఆస్తులను తొమ్మిదేళ్లలో ఎలా సంపాదించారో చెప్పాలని డిమాండ్ చేశారు. విజయవాడలోని తన కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే.. ఇటీవల కాలంలో పవన్ ఏ సినిమా కూడా అద్భుతమైన విజయం సాధించకపోయినా.. రూ.వందల కోట్ల లాభాలు రాకపోయినా జనసేన పార్టీ పెట్టాకే పవన్‌కు రూ.వేల కోట్ల ఆస్తులు వచ్చాయి. ప్రజారాజ్యం పార్టీని నడపలేక తీసేశారుగానీ.. జనసేన పార్టీని మాత్రం ముందే చంద్రబాబుకి అమ్మేసి డబ్బులు తెచ్చుకున్న దుర్మార్గుడు పవన్. మాలాంటి వాళ్లందర్నీ రాజకీయంగా, ఆర్థికంగా బలిపశువులు చేసి ఆయన మాత్రం అన్ని రకాలుగా బాగుపడ్డారు. కాపులను పెద్దన్న పాత్ర పోషించాలని చెప్పి, బీసీలను మార్పుకోసం పోరాడాలని సూచించి ఆయన మాత్రం చంద్రబాబుకు పాలేరు పాత్ర పోషిస్తున్నారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబుకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా ముందు నుంచే ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలనివ్వను, నేను చంద్రబాబు సేవకుణ్ణి, చంద్రబాబు పాలేరుని అంటూ ప్యాకేజీ తీసుకుని మాలాంటి వాళ్లను పవన్ బలి పశువులని చేసి ఆయన మాత్రం బాగా ఆర్థికంగా బలపడ్డారు. ఈ సమావేశంలో పవన్ అక్రమాస్తులు.. బినామీల పేర్లతో కొనుగోలు చేసిన వాటి వివరాలను పోతిన మహేష్ వెల్లడించారు.

పవన్ అక్రమాస్తుల వివరాలు ఇవి..

- మంగళగిరి పార్టీ ఆఫీస్ పక్కన పవన్ బినామి అయినా నర్రా శ్రీనివాస్ మిత్రుడు పోషడువు వెంకటేశ్వరరావు పేరు మీద రూ.100 కోట్ల విలువైన ఐదెకరాల భూమిని కొనుగోలు చేశారు. ఆధార్ కార్డుపై అనేక అనుమానాలున్నాయి. పోషడువు వెంకటేశ్వరరావు గుంటూరు అయితే చెల్లించిన బ్యాంకు చెల్లింపులు హైదరాబాద్‌లోని ఐసీఐసీఐ బ్యాంకువి. వీటిపై సమాధానం చెప్పాలి. రెండు రిజిస్ట్రేషన్లకి పోషడువు వెంకటేశ్వరరావు హాజరుకాగా.. మరొక రెండు రిజిస్ట్రేషన్లకు నర్రా శ్రీనివాస్ కారు డ్రైవర్ వి. నవీన్‌కుమార్ హాజరయ్యారు. డాక్యుమెంట్ నెంబర్లు : 704/2024, 2244/2024, 2818/2024, 3555/2024, 5002/2014.
- రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలో పవన్ ఫామ్ హౌస్ 14 ఎకరాల్లో ఉందని అఫిడవిట్‌లో చూపించారు. కానీ, అది 45–50 ఎకరాల్లో ఉంది. పాతది 14 ఎకరాలైతే.. 2019 ఎన్నికల తర్వాత పవన్ మరొక 30 ఎకరాలు కొనుగోలు చేశారు. ఒక్కో ఎకరం ఏడున్నర కోట్లు అంటే సుమారు రూ.250 కోట్ల విలువైన ఆస్తిని కొనుగోలు చేశారు. అది కూడా బినామీ పేర్ల మీద పెట్టారు.
- 2019 ఎన్నికల్లో పవన్‌కు ఎన్‌ఆర్‌ఐలు, కాపు సామాజిక వర్గానికి చెందిన కొంతమంది పెద్దలు రూ.125 కోట్ల విరాళాలిచ్చారు. వాటిని వసూలుచేసింది పీవీ రావు, ఆర్‌ఆర్ రామ్మోహన్, చింతల పార్థసారధి, ముత్తంశెట్టి కృష్ణారావు. అందులో 90శాతం నగదు రూపంలో, పది శాతం డీడీల రూపంలో ఇచ్చారు. ఆ డబ్బుల వివరాలు అడిగినందునే వాళ్ల మధ్య వివాదాలు తలెత్తాయి.
- పవన్ నిజస్వరూపం తెలియాలంటే 2018–2024 వరకు చిరంజీవి, ఆయన కుమారుడు రామ్‌చరణ్ తప్ప పవన్ కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలన్నీ బయటపెట్టాలి.
- పవన్ హైదరాబాదులో కొనుగోలు చేసిన 4,200 గజాల విలువ రూ.50 కోట్లుగా చూపించారు. దానిని 2021–2024 మధ్యే కొనుగోలు చేశారు. నిజానికి.. దాని విలువ సుమారు 125 కోట్లుగా ఉంది. మిగిలిన రూ.75 కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలి. సినిమాలు లేకుండా ఈ నగదు ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పాలి.
- పవన్ బ్యాంకుల్లో ఫిక్స్ డిపాజిట్ల కింద రూ.28 కోట్లు ఉన్నాయని చూపించారు. కానీ, బయట వ్యక్తుల దగ్గర రూ.46 కోట్ల అప్పులను కూడా చూపించారు. బ్యాంకులో రూ.28 కోట్లు ఉండగా ఎక్కువ వడ్డీకి ఎవరైనా బయట నుంచి అప్పు తెచ్చుకుంటారా?
- సినీ పరిశ్రమలోను, బయట పవన్ బినామీలున్నారు. వారిలో ప్రధానంగా నర్రా శ్రీనివాస్, త్రివిక్రమ్ శ్రీనివాస్, పీపుల్స్ మీడియా ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్. వీరితోపాటు అమెరికాలోని పవన్ పిన్ని కొడుకు అనిల్, అలాగే, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, తంగేళ్ల సుమన్ వీరంతా కూడా ఆయన బినామీలే.
- ఇక పవన్ కొనుగోలు చేసిన ఆస్తులు కాకుండా అనేక ఆస్తులు అగ్రిమెంట్ మీద స్వాధీనం చేసుకున్నారు. వాటినింకా రిజిస్ట్రేషన్ చేసుకోలేదు. ఎన్నికల తర్వాత కొన్ని సినిమా అడ్వాన్సుల కింద తీసుకున్నట్లు చూపించి ఆపై రిజిస్ట్రేషన్ చేయించుకోనున్నారు. అలాగే, హైదరాబాద్‌లో ఆంధ్రజ్యోతి కార్యాలయం వెనుక నాలుగు నెలలు కిందటి వరకు జనసేన కార్యాలయంగా ఉన్న స్థలం సొంత కార్యాలయంగా మారిపోయింది.
- టీ టైమ్ తంగెళ్ల శ్రీనివాస్‌కు 2,500 టీ దుకాణాలు ఉన్నాయి. పవన్ తన బ్లాక్‌మనీని వైట్ మనీగా మార్చుకునేందుకు ఈ దుకాణాలను మార్గంగా ఎంచుకున్నారు.
- పవన్ తన పిల్లల పేర్లు మీద ఫిక్స్‌డ్ డిపాజిట్లు రద్దుచేశానని చెప్పారుగానీ ఎప్పుడు ఏ బ్యాంకులో ఎంత మొత్తానివి రద్దుచేసి ఏ ఆస్తి కొన్నారో చెప్పాలి.
- జనసేన కార్యాలయాల కోసం కొనుగోలు చేస్తున్న స్థలాలన్నీ కూడా పవన్ పేరు మీద ఎందుకు పెట్టాలి? పార్టీ పేరు మీద ఎందుకు రిజిస్ట్రేషన్ చేయించడంలేదు?
- ప్యాకేజ్ ద్వారా తీసుకున్న డబ్బుల్ని ఫ్లోరిడాలో పెట్టుబడులు పెట్టేందుకే పవన్ విరామాల ముసుగులో అమెరికా వెళ్తున్నారు.
- త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో కలిసి బెంగళూరులో కమర్షియల్ కాంప్లెక్స్ కొనుగోలు చేయడానికి పవన్ యత్నిస్తున్నారు. హాసిని ప్రొడక్షన్స్ ద్వారా ఈ డబ్బులు చెల్లించేందుకు సిద్ధమయ్యారు.
- పవన్‌తో తీసిన సినిమాలు ఫ్లాప్ అయినా, డబ్బులు రాకపోయినా నిర్మాత విశ్వప్రసాద్ పవన్‌తో ఏడు సినిమాలు తీస్తానని చెప్తున్నారు. ఈ చిదంబర రహస్యం ఏంటి?
- పవన్ ప్రధాన బినామి టీజీ విశ్వప్రసాద్‌పై సీబీఐ విచారణ చేయాలి. ఈడీ, సీఐడీలు కేసులు నమోదు చేయాలి. రేణుదేశాయ్‌కు ప్రతినెలా రూ.10 లక్షలు టీజీ విశ్వప్రసాద్ తీసుకెళ్లి ఇస్తున్నారు.
- ప్యాకేజీకి అదనంగా పవన్‌కళ్యాణ్ సీట్లు అమ్ముకున్న మాట ముమ్మాటికి నిజం. జనసేన టికెట్లను తెలుగుదేశం వాళ్లకు ఇచ్చినందుకు ఒక్కో టికెట్‌కు రూ.10 కోట్లు పవన్ వసూలుచేశారు.

విజయవాడ 'పశ్చిమ' సీటును పవన్ రూ.30 కోట్లకు అమ్మేసుకున్నారు

విజయవాడ 'పశ్చిమ' సీటును రూ.30 కోట్లకు పవన్‌కళ్యాణ్ అమ్మేసుకున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత పోతిన్ మహేష్ గురువారం రాత్రి ఒక ప్రకటనలో ఆరోపించారు. ఇప్పుడు తాజాగా జనసేన అధినేత రాజధాని అమరావతి అంటూ కొత్త డ్రామాకు తెరలేపారన్నారు. కాపు రిజర్వేషన్లపై పవన్‌కు సానుకూల దృక్పథం లేదా అని పోతిన సూటిగా ప్రశ్నించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో గురువారం జరిగిన పవన్ బహిరంగ సభ అనంతరం మహేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సభ అట్టర్ ఫ్లాప్ అయిందని తెలిపారు. మూడు పార్టీలు, మూడు జెండాలు కలిసి రూ.300తో జనాన్ని సమీకరించినా సభ కళగా లేదని కూటమి నేతలు ఆందోళన చెందారని ఆయన పేర్కొన్నారు. ఇక పంజా సెంటర్ సాక్షిగా ముస్లింల నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దుచేయడం సబబేనని వ్యాఖ్యానించిన పవన్ ముస్లింల ద్రోహి అని పేర్కొన్నారు. వేదిక మీద ఉన్న ముస్లిం నేతలు జలీల్‌ఖాన్, ఎంఎస్ బేగ్ కనీసం సిగ్గులేకుండా నిలబడ్డారన్నారు. టీడీపీ, బీజేపీ నాయకుల్ని పక్కన పెట్టుకుని జనసైనికులకి క్రమశిక్షణ లేదని అవమానించిన పవన్ నిజస్వరూపాన్ని జనసైనికులు గ్రహించాలన్నారు. ఇక సభలో పవన్ తన పేరు ప్రస్తావించకుండా పదేపదే తన గురించి మాట్లాడారంటే ఇక్కడ తన బలమేంటో నిరూపితమైందని పోతిన మహేష్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అలజడులకు పచ్చమూకల ప్లాన్!

- నెల్లూరులో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసేందుకు టీడీపీ కుట్ర
- 'నారాయణ' ఉద్యోగుల పేరుతో నగరంలో తిష్ట

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు టీడీపీ అభ్యర్థులు డబ్బుల మూటలు కుమ్మరించినా... మద్యం ఏరులై పారించినా... క్షేత్రస్థాయిలో ఘోరంగా పడిపోయిన టీడీపీ గ్రాఫ్ ఏమాత్రం పెరగడం లేదు. సీఎం వైఎస్ జగన్ సంక్షేమ ప్రభుత్వానికి మళ్లీ పట్టం కట్టేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నట్లు టీడీపీ అంతర్గత సర్వేల్లో తేలడంతో దిక్కుతోచని అభ్యర్థులు... ఏకంగా రౌడీమూకల ద్వారా పోలింగ్ బూత్‌లవారీగా అలజడులు సృష్టించి ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయాలని.. ఆ తర్వాత తమకు అనుకూలంగా ఓట్లు వేయించుకోవాలని ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే నెల్లూరు సిటీ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి పొంగూరు నారాయణ ఇతర రాష్ట్రాల నుంచి రౌడీమూకలను రంగంలోకి దింపారనే సమాచారం ఆ పార్టీ వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ అవుతోంది.

కార్యకర్తలను కాదని: గత సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చెందిన నారాయణ నాలుగున్నర ఏళ్లు టీడీపీ క్యాడర్‌కు, నగర వాసులకు కనిపించలేదు. కరోనా లాంటి పెను విపత్తు సమయంలో కూడా అందుబాటులో లేరు. మళ్లీ ఇప్పుడు టీడీపీ తరఫున పోటీ చేస్తున్న ఆయన ఎన్నికలను కూడా కార్పొరేట్ వ్యాపారంగానే భావించి ఆ తరహాలోనే వ్యవహరిస్తున్నారు. స్థానిక టీడీపీ లీడర్లు, కార్యకర్తలను పూర్తిగా విస్మరించి తన సొంత టీం చేతనే ఎన్నికల నిర్వహణ చేయిస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల నిర్వహణ కోసం రెండు వేల మందిని జీతాలిచ్చి రిక్రూట్ చేసుకుని పని చేయించుకుంటున్నారు. వారితోపాటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగుల చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారు. మరోవైపు కర్ణాటక, తెలంగాణలో ఉన్న తమ విద్యాసంస్థల నుంచి 500 మంది ఉద్యోగులను కూడా నెల్లూరుకు రప్పించారు. నగర నియోజకవర్గ పరిధిలోని 56 బూత్‌లకు గాను... ఒక్కొక్క బూత్‌కు ఒక డీన్ స్థాయి ఉద్యోగి, ఇద్దరు ఏజీఎంలు, ఏడుగురు మార్కెటింగ్ టీం సభ్యులను ఎంపిక చేసి వారి చేత పోల్ మేనేజ్‌మెంట్‌కు కసరత్తు చేస్తున్నారు. దీంతో స్థానిక నేతలు తమను విస్మరించారని, నమ్మడం లేదని మండిపడుతున్నారు.

ఉద్యోగుల ముసుగులో రౌడీమూకలు..

నారాయణ బయట ప్రాంతాలకు చెందిన మరో 500మంది రౌడీమూకలను నెల్లూరుకు తీసుకొచ్చారనే ప్రచారం జరుగుతోంది. వైఎస్సార్‌సీపీకి ఆదరణ ఉన్న ప్రాంతాల్లో అలజడులు సృష్టించి ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాల్లో వారంతా ఉన్నారని తెలుస్తోంది.

హోం మంత్రిపై హత్యాయత్నం కేసులో ముగ్గురు టీడీపీ నాయకుల అరెస్టు

నల్లజర్ల: రాష్ట్ర హోం మంత్రి, తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి తానేటి వనితపై మంగళవారం రాత్రి జరిగిన హత్యాయత్నం కేసులో పోలీసులు ముగ్గురు టీడీపీ నాయకులను గురువారం అరెస్టు చేశారు. కొవ్వూరు డీఎస్పీ రామారావు కథనం ప్రకారం.. అరెస్టయిన వారిలో నవలం రామకృష్ణ, మండ సురేష్, కోడూరి నారాయణ ఉన్నారు. అదే రోజున వైఎస్సార్ సీపీ నాయకులు తమపై దాడి చేసినట్లు టీడీపీ వారు ఫిర్యాదు చేశారని, ఆ కేసులో మట్టా నరేష్, ఆరుగొల్లు వెంకటేష్‌ను అరెస్ట్ చేసి తాడేపల్లిగూడెం కోర్టులో హాజరు పరిచామని రామారావు తెలిపారు.

వెంకయ్యనాయుడు బావమరిదిపై దాడికి బీజేపీ అభ్యర్థి అనుచరుల యత్నం

- సత్యకుమార్‌కు వ్యతిరేకంగా మాట్లాడొద్దంటూ భాస్కర్‌నాయుడిపై దౌర్జన్యం
- విలేకరుల సెల్‌ఫోన్‌లూ లాక్కునేందుకు యత్నం



భాస్కర్ నాయుడును బెదిరిస్తున్న సత్యకుమార్ అనుచరులు

ధర్మవరం: మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు బావమరిది భాస్కర్‌నాయుడిపై బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ అనుచరులు దాడికి ప్రయత్నించారు. సత్యకుమార్‌కు వ్యతిరేకంగా మాట్లాడొద్దంటూ బెదిరించారు. అక్కడే ఉన్న విలేకరులపైనా దౌర్జన్యానికి దిగారు. వారి సెల్‌ఫోన్‌లు లాక్కునేందుకు ప్రయత్నించారు. ఈ ఘటన శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో జరిగింది. గురువారం స్థానిక ప్రణవ్ కన్వెన్షన్ హాలులో వెంకయ్యనాయుడు బావమరిది భాస్కర్‌నాయుడు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఇంతలో అక్కడకు చేరుకున్న సత్యకుమార్ అనుచరులు గట్టిగా కేకలు వేస్తూ భాస్కర్‌నాయుడుతో వాగ్వాదానికి దిగారు. 'నేను నిజాలు చెబుతున్నా. అడ్డుకునేందుకు మీరెవ్వరు' అంటూ ఆయన ఎదురుతిరగడంతో.. ఐదుగురు వ్యక్తులు భాస్కర్‌నాయుడిపై దాడికి ప్రయత్నించారు. ఈ దృశ్యాలను చిత్రీకరిస్తున్న విలేకరులపై సైతం దౌర్జన్యానికి దిగి సెల్‌ఫోన్‌లు లాక్కునే ప్రయత్నం చేశారు. ఈ విషయం తెలుసుకున్న పట్టణ సీఐ సుబ్రహ్మణ్యం సిబ్బందితో వచ్చి సత్యకుమార్ అనుచరులను బయటకు పంపించేశారు. దీంతో భాస్కర్‌నాయుడు మీడియా సమావేశం కొనసాగించారు.

రూ.వందల కోట్లు వసూలు చేశాడు..

భాస్కర్‌నాయుడు మాట్లాడుతూ.. 'సత్యకుమార్ దందాలు, అక్రమాలను ఢిల్లీ వేదికగా బట్టబయలు చేస్తా. ఎంతో భవిష్యత్ ఇచ్చిన వెంకయ్యనాయుడికి సత్యకుమార్ వెన్నుపోటు పొడిచాడు. ఆయన రాష్ట్రపతి కాకుండా అడ్డుకున్న దుర్మార్గుడు సత్యకుమార్. తనకు, వెంకయ్యనాయుడి కుటుంబానికి సంబంధాలు లేవని సత్యకుమార్ మీడియాకు చెబుతున్నాడు. కానీ ఇప్పటికీ మా మధ్య మంచి సంబంధాలున్నాయి. ధర్మవరం బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సత్యకుమార్ సొంతూరు ప్రొద్దుటూరుకు ఏం ఒరగబెట్టాడో చెప్పాలి. వరదాపురం సూరికి, పరిటాల శ్రీరామ్‌కు టికెట్లు ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి.. వారికి వెన్నుపోటు పొడిచాడు. బీజేపీ పెద్దలు, మంత్రుల పేర్లు చెబుతూ రూ.వందల కోట్లు వసూలు చేశాడు. పొరపాటున సత్యకుమార్ గెలిస్తే ధర్మవరంలో రౌడీరాజ్యం వస్తుంది. ఇప్పుడే తన అనుచరులను పంపి నాపై దౌర్జన్యం చేయించాడు. సత్యకుమార్‌ను ఘోరంగా ఓడించాలని ధర్మవరం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జగన్‌తోనే ఆర్యవైశ్యులకు ఆత్మగౌరవం

- ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకే మా మద్దతు
- సీఎం జగన్ కృషితోనే అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతికి అధికారిక గుర్తింపు
- ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాధాన్యం ఇచ్చిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ
- ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం



సాక్షి, రాజమహేంద్రవరం: ఆర్యవైశ్యులు ఆత్మగౌరవంతో జీవించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి అనిర్వచనీయం అని ఉమ్మడి రాష్ట్రంలో ఏపీఐఐసీ మాజీ చైర్మన్, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నేత శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులకు అన్ని రంగాల్లో సీఎం జగన్ సముచిత స్థానం కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులందరూ వైఎస్సార్ సీపీకి మద్దతు పలుకుతున్నారని చెప్పారు. ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం ఉద్యమించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగానికి గుర్తింపుగా ఏటా నవంబర్ 1న ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించే వారని చెప్పారు. అయితే చంద్రబాబు హయాంలో అమరజీవిని కించపరిచే విధంగా రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జూన్ 2న నిర్వహించడం దారుణమని తెలిపారు. ఈ విషయాన్ని నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లామని, ఆయన అధికారంలోకి రాగానే తిరిగి నవంబర్ 1న రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. అలాగే ఆర్యవైశ్యుల్ని కించపరిచే విధంగా ఉన్న చింతామణి నాటకంలోని ఓ పాత్రపై అభ్యంతరాన్ని సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే దానిని రద్దు చేశారని చెప్పారు. కన్యకాపరమేశ్వరి ఆలయాల నిర్వహణ బాధ్యతలను దేవదాయ శాఖ నుంచి తొలగించి ఆర్యవైశ్యులకే అప్పగించి సీఎం జగన్ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. సత్రాల నిర్వహణను ఆర్యవైశ్యులకు అప్పగించడమే కాకుండా సత్రాలకు చెందిన భూములను లేదా ఆ భూమికి తగ్గ నిధులను తిరిగి ఇచ్చారని చెప్పారు. ఉదాహరణకు రాజమండ్రిలో ఓ సత్రానికి చెందిన భూమిని ఇంటి పట్టాలకు కేటాయించగా.. ఆ భూమి విలువ రూ. 14.50 కోట్లు సత్రం అకౌంట్లో జమ చేశారని చెప్పారు.

రాజకీయ రంగంలో ప్రాధాన్యం: రాజకీయ రంగంలో ఆర్యవైశ్యులకు సీఎం జగన్ ప్రాధాన్యం కల్పించారని చెప్పారు. 3 అసెంబ్లీ స్థానాలు కేటాయించడమే కాకుండా, ముగ్గురు రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లుగా, ఇద్దరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్లుగా, 94 మంది జెడ్పీటీసీలుగా, 18 మంది మున్సిపల్ చైర్మన్లుగా, 350 మంది కార్పొరేటర్లు, వార్డు మెంబర్లుగా రాజకీయ ప్రస్థానం సాగిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు అసెంబ్లీకి ఒక్క సీటు కూడా ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. పైగా చంద్రబాబు హయాంలో ఆర్యవైశ్యులపై అక్రమ కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. నల్లబెల్లం అమ్ముతున్నారంటూ అనకాపల్లిలో 20 మందిపై అక్రమ కేసులు పెట్టి వేధించారని తెలిపారు. చంద్రబాబును ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్యులు కృషి చేస్తారని చెప్పారు.



బీసీ నేత ఆర్.కృష్ణయ్యపై దాడి

▶ మొదటి పేజీ తరువాయి

లక్ష్యంగా చేసుకుని దాడి చేశారని అయితే రాయి వీపునకు తగిలిందని చెబుతున్నారు. వైఎస్సార్‌సీపీకి లభిస్తున్న ప్రజాస్పందనను తట్టుకోలేకే టీడీపీ నేతలే దాడికి పురికొల్పారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తనపై దాడి జరిగినా కృష్ణయ్య తన ప్రసంగాన్ని కొనసాగించారు. అక్కడ నుంచి ఏర్పేడు పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని సీఐ శ్రీరామ శ్రీనివాసులుకు ఫిర్యాదు అందజేశారు. తర్వాత శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ వైద్య సిబ్బంది కృష్ణయ్య గాయానికి బ్యాండేజ్ వేసి కట్టు కట్టారు. ఆయనకు నీరసంగా ఉండటంతో వైద్యుల సూచనల మేరకు సెలైన్ ఎక్కించారు.



చంద్రబాబు ఆదేశాలతోనే టీడీపీ గూండాల దాడి..

చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుందని కృష్ణయ్య ధ్వజమెత్తారు. బీసీలెవరూ టీడీపీకి ఓట్లేసే పరిస్థితి లేదన్నారు. దీంతో తనను చంపాలని శ్రీకాళహస్తి టీడీపీ అభ్యర్థికి చెప్పి దాడి చేయించారని ఆరోపించారు. ఇది కేవలం తనపై దాడి కాదని.. యావత్ బీసీలందరిపై జరిగిన దాడి అని ధ్వజమెత్తారు. తనను రాయితో కొట్టారని.. బీసీలు, బడుగులు, పేదలు ఓటు అనే ఆయుధంతో టీడీపీని ఈ ఎన్నికల్లో భూస్థాపితం చేయడం ఖాయమని తెలిపారు. బీసీల బాగోగుల గురించి చంద్రబాబు ఏనాడూ ఆలోచించలేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బీసీల అభ్యున్నతికి అనేక చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఆయన వైపే బీసీలు, ఎస్సీ, ఎస్టీలు, అగ్రకులాల్లోని పేదలంతా ఉన్నారని వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ ఖచ్చితంగా వైఎస్సార్‌సీపీ విజయం సాధిస్తుందని తేల్చిచెప్పారు.

బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడింది జగనే

ఒంగోలు: బీసీ ప్రధానిగా ఉన్నంత మాత్రాన బీసీలంతా అభివృద్ధి చెందరని, పరిపాలించే నేతలకు బీసీలు అభివృద్ధి చెందాలనే ఆకాంక్ష అవసరమని కృష్ణయ్య చెప్పారు. ఆయన గురువారం ఒంగోలులో మీడియాతో మాట్లాడారు. చంద్రబాబుకు బీసీలంటే ఓటర్లు మాత్రమే అని, సీఎం జగన్‌కు మాత్రం బీసీలంటే బ్యాక్ బోన్ అని తెలిపారు. అందుకే బీసీల ఆత్మగౌరవాన్ని జగన్ పెంపొందిస్తున్నారని కొనియాడారు. చంద్రబాబు హయాంలో బీసీలకు పనిముట్లు ఇచ్చి.. పదవులు మాత్రం అగ్రవర్ణాలకు కట్టబెట్టేవారని గుర్తు చేశారు. జగన్ పాలనలో బీసీలకు రాజ్యాధికారం కల్పించే దిశగా చట్టసభల్లో అనేక పదవులిచ్చారన్నారు. ఇటీవల 18 ఎమ్మెల్సీ సీట్లను భర్తీ చేస్తే అందులో 11 సీట్లు బీసీలకే ఇచ్చారని తెలిపారు. 23 మంది మంత్రులుంటే వారిలో నలుగురు ఉప ముఖ్యమంత్రులతో పాటు మరో ఏడుగురు మంత్రులుగా బీసీలే ఉన్నారన్నారు. ఇక నామినేటెడ్ పదవుల్లో అయితే 60 శాతం నుంచి 70 శాతం పదవులు బీసీలకే జగన్ ఇచ్చారని గుర్తు చేశారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కావాలంటూ పార్లమెంట్‌లో ప్రైవేటు బిల్లు సైతం ప్రవేశపెట్టిన ఘనత వైఎస్సార్‌సీపీదన్నారు. కాగా దాన్ని అడ్డుకున్న చరిత్ర టీడీపీదని మండిపడ్డారు. తమిళనాడు, కర్ణాటక, మధ్యప్రదేశ్‌లో బీసీలు ముఖ్యమంత్రులుగా ఉన్నా ఆ రాష్ట్రాల కన్నా ఏపీలోనే బీసీల సంక్షేమం, అభివృద్ధి వేగవంతంగా జరుగుతోందన్నారు. ఇది కొనసాగాలంటే జగన్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు.

కృష్ణయ్యపై టీడీపీ గూండాల దాడి హేయం

సాక్షి, హైదరాబాద్: శ్రీకాళహస్తిలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యపై తెలుగుదేశం పార్టీ గూండాలు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు బీసీ సంక్షేమ సంఘం పేర్కొంది. వైఎస్సార్‌సీపీ విజయాన్ని తట్టుకోలేక టీడీపీ కుట్రలకు తెరలేపిందని ఆరోపించింది. అందులో భాగంగానే వైఎస్సార్‌సీపీ నాయకులపై దాడులకు తెగబడుతోందని విమర్శించింది. బీసీలు ఈ ఎన్నికల్లో సత్తా చూపిస్తారని, టీడీపీని చిత్తుగా ఓడిస్తారని జాతీయ బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్, తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ రాజ్కుమార్, తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ ముదిరాజ్ ఒక సంయుక్త ప్రకటనలో స్పష్టం చేశారు.

ఓటమి భయంతోనే టీడీపీ దాడులు

వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కాకుమాను రాజశేఖర్



సాక్షి,అమరావతి: ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో గెలవలేమని చంద్రబాబుకు అర్థమైందని.. అందుకే దాడులకు పాల్పడుతున్నారని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కాకుమాను రాజశేఖర్ దుయ్యబట్టారు. హోంమంత్రి తానేటి వనితపై టీడీపీ నేతలు దాడికి ప్రయత్నించడం దారుణమన్నారు. గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. మహిళలపై దాడులు చేయడం అత్యంత హేయమని ధ్వజమెత్తారు. మహిళలపై టీడీపీ దాడులు చేస్తుంటే ఎన్నికల సంఘం ఏం చేస్తోందని ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పినట్టు చేయటమే ఎన్నికల సంఘం పనిగా పెట్టుకుందా అని నిలదీశారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమపై దాడి చేసినా ఈసీ పట్టించుకోలేదని, విజయవాడలో బోండా ఉమా కూడా మహిళలపై దాడులు చేశారని.. అయినా ఈసీ నిద్ర నటిస్తోందన్నారు.

పచ్చమీడియాకు అభివృద్ధి కనిపించదా!

సీఎం జగన్ రూ.లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు, తద్వారా 3.47 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని చెప్పారు. ఎల్లో మీడియాకు ఇవన్నీ కనిపించవా అని నిలదీశారు. వీటన్నిటినీ యువత, అభివృద్ధి కోరుకునే వారు గమనించాలని కోరారు.

ప్రశాంత పోలింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు

- అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు
- ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యలకు అడ్డుకట్ట వేయండి
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్‌కుమార్ మీనా
- ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలతో సమీక్ష



అమరావతి: పోలింగ్ ప్రశాంతంగా, సక్రమంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్‌కుమార్ మీనా ఆదేశించారు. ఆయన గురువారం డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తాతో కలిసి వెలగపూడిలోని సచివాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలతో నిర్వహించిన సమావేశంలో పోలింగ్‌కు 72 గంటల ముందు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖేశ్‌కుమార్ మీనా మాట్లాడుతూ రానున్న మూడురోజులు అత్యంత కీలకమైనవని చెప్పారు. అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. ఓటర్లను ఎవరూ ఎలాంటి ప్రలోభాలకు గురిచేయకుండా, అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను వెబ్‌కాస్టింగ్ ద్వారా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షించాలని చెప్పారు. షాడో ఏరియాలో పటిష్టమైన సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన హెలికాప్టర్లను సద్వినియోగం చేసుకుని పోలింగ్ శాతం పెరిగేలా చూడాలని కోరారు. ఓటర్లందరికీ స్లిప్పులు అందేలా చూడాలన్నారు. ఈవీఎంలను తరలించే వాహనాలను జీపీఎస్ ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షించాలని చెప్పారు. పోలింగ్ రోజున ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా షామియాలు వేయడంతోపాటు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా తగిన ప్రణాళికలు రూపొందించుకుని పోలింగ్ ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణ సరిహద్దుల్లోని జిల్లాల అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ రోజున వాహనాలు, వ్యక్తుల రాకపోకలపై దృష్టి సారించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఏపీఎస్పీ బెటాలియన్ అదనపు డీజీ అతుల్‌సింగ్, రాష్ట్ర పోలీస్ నోడల్ అధికారి, అదనపు డీజీ శంకబ్రత బాగ్చీ, అదనపు ఈసీవోలు పి.కోటేశ్వరరావు, ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుంది

- అందుకే మహిళలపై టీడీపీ దాడులు
- వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు పోతుల సునీత



సాక్షి, అమరావతి: చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుందని.. అందుకే మహిళలపై దాడులకు పాల్పడుతున్నారని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు పోతుల సునీత పేర్కొన్నారు. గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. దళిత మహిళ అయిన హోంమంత్రి తానేటి వనితపై దాడులకు దిగటం సిగ్గుచేటని అన్నారు. విజయవాడలో బోండా ఉమ అనుచరులు వైఎస్సార్‌సీపీ తరఫున ప్రచారం చేస్తున్న మహిళలపై దాడులకు పాల్పడ్డారని, మాచర్ల నియోజకవర్గంలోని శిరిగిరిపాడులో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమపై దాడి చేయడం దారుణమన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా తన ప్రవర్తన మార్చుకోవాలని, లేకుంటే తగిన మూల్యం చెల్లిస్తారన్నారు. హోంమంత్రి తానేటి వనితపై దాడిని మహిళా లోకం సీరియస్‌గా తీసుకుందని, మహిళలంతా ఏకమై ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. 175 అసెంబ్లీ స్థానాలు, 25 ఎంపీ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించటం ఖాయమని పోతుల సునీత చెప్పారు.

మహిళలపై టీడీపీ దాడులు దుర్మార్గం

- దాడులకు పాల్పడిన టీడీపీ నాయకులపై చర్యలు తీసుకోండి
- ఈసీకి ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మి లేఖ



సాక్షి, అమరావతి: ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే మహిళలపై టీడీపీ కూటమి నేతలు దుర్మార్గంగా దాడులకు పాల్పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి అన్నారు. రాష్ట్రంలోని పలు చోట్ల మహిళలపై దాడులకు పాల్పడిన టీడీపీ నేతలమీద చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఆమె గురువారం లేఖ రాశారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర హోంమంత్రి తానేటి వనితపై దాడికి ప్రయత్నించడంతో దళితులు, మహిళలు భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు. విజయవాడలో టీడీపీ అభ్యర్థి బొండా ఉమా కుమారుడు మహిళలపై దాడి చేయడం దారుణమన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కోడలిపై, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి భార్య రమాదేవిపై టీడీపీ నేతలు దాడులకు దిగడం ఆందోళన కలిగిస్తోందన్నారు.

ఎన్నికల ప్రచారం ప్రాథమిక హక్కు కాదు

అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇవ్వొద్దు

- సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన ఈడీ
- మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై నేడు తీర్పు!



న్యూఢిల్లీ: ఎన్నికల్లో ప్రచారం చేయడం అనేది ప్రాథమిక హక్కు లేదా రాజ్యాంగపరమైన హక్కు కాదని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ స్పష్టం చేసింది. అలాగే అది చట్టపరమైన హక్కు కూడా కాదని తేల్చిచెప్పింది. ఎన్నికల్లో ప్రచారం చేయాలన్న కారణంతో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇవ్వొద్దని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు గురువారం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో అరెస్టయిన అరవింద్ కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం తీర్పు వెలువరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయనకు బెయిల్ ఇవ్వొద్దంటూ ఈడీ అఫిడవిట్ దాఖలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాజకీయ నాయకులు జ్యుడీషియల్ కస్టడీలో ఉంటూ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన సందర్భాలు గతంలో ఉన్నాయని, ప్రచారం చేసుకోవడానికి వారికి కోర్టులు మధ్యంతర బెయిల్ ఇవ్వలేదని ఈడీ తన అఫిడవిట్‌లో ప్రస్తావించింది. ఎన్నికల్లో పోటీ చేయకపోయినా కేవలం ప్రచారం కోసం మధ్యంతర బెయిల్ ఇచ్చిన ఉదంతాలు కూడా లేవని స్పష్టం చేసింది. చట్టం ముందు అందరూ సమానమేనని ఉద్ఘాటించింది. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు ప్రత్యేక మినహాయింపు ఇవ్వడం చట్ట ముందు అందరూ సమానమేనన్న నిబంధనను ఉల్లంఘించినట్లు అవుతుందని వెల్లడించింది. అదేకాకుండా ఇప్పుడు ఆయనకు మధ్యంతర బెయిల్ ఇస్తే భవిష్యత్తులో రాజకీయ నాయకులు ఇలాంటి వెసులుబాటు కోరే అవకాశం ఉందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చింది.

కేజ్రీవాల్‌పై అతి త్వరలో ఈడీ చార్జిషీట్

ఢిల్లీలో ఎక్సయిజ్ విధానంలో అవకతవకల సంబంధ కేసులో ఈడీ అతి త్వరలో ప్రత్యేక మనీ లాండరింగ్ నిరోధక చట్టం(పీఎంఎల్‌ఏ) కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు తెలిసింది. ఈ చార్జిషీట్‌లో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, తెలంగాణకు చెందిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతోపాటు ఇతర నిందితుల పేర్లతో అదనంగా మరిన్ని వివరాలు, ఆస్తుల గురించి ప్రస్తావించే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు గురువారం వెల్లడించాయి. మద్యం కుంభకోణంలో ఈడీ ఇప్పటిదాకా 18 మందిని అరెస్టు చేసింది. ఇప్పటికే ఆరు చార్జిషీట్లు దాఖలు చేసింది. మరో నాలుగైదు రోజుల్లో దాఖలు చేయబోయే చార్జిషీట్ ఏడోది కానుంది.



ఎన్నికల విచిత్రం

ఇది ఎన్నికల స్టంటు కాదు. ఈయన పేరు కుశేశ్వర్ భగత్. గుర్‌గావ్ లోక్‌సభ స్థానం నుంచి ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగారు. ఈ పావ్ భాజి స్టాల్ ఈయనదే. ఇది బిజినెస్ అవర్... అందుకే ఇలా పావ్ భాజీ తయారు చేసి అందిస్తున్నారు.

నేను గెలిస్తే గాంధీలు గెలిచినట్లే

- గాంధీలు నమ్మకంతో నాకీ బాధ్యత అప్పగించారు
- అమేథీ కాంగ్రెస్ అభ్యర్థి కిశోరీ లాల్ శర్మ వ్యాఖ్య


అమేథీలో కాంగ్రెస్ ఇప్పటికే ఓటమిని అంగీకరించిందంటూ బీజేపీ వ్యాఖ్యానించడం ఆ పార్టీ దురహంకారానికి ప్రతీక అని అమేథీ లోక్‌సభ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కిశోరీ లాల్ శర్మ వ్యాఖ్యానించారు. గురువారం పీటీఐతో ప్రత్యేక ముఖాముఖి సందర్భంగా ఆయన ప్రస్తావించిన అంశాలు, వెల్లడించిన అభిప్రాయాలు ఆయన మాటల్లోనే..

నేను సైతం సతీశ్ శర్మలా

'' 1990 దశకంలో గాంధీల సన్నిహితుడు, కాంగ్రెస్ నేత సతీశ్ శర్మ ఇదే అమేథీలో ఎంపీగా గెలిచారు. గాంధీల విజయపరంపరను కొనసాగించారు. తర్వాత తప్పుకుని సోనియాగాంధీ పోటీకి మార్గం సుగమం చేశారు. నేను భవిష్యత్తులో అలాగే చేస్తా. ఇక్కడ గెలిచి పార్టీ తరఫున ప్రాతినిధ్య బాధ్యతలు స్వీకరిస్తా. భవిష్యత్తులో గాంధీలు ఇక్కడి నుంచి పోటీ చేయాల్సి వస్తే అప్పుడు ఇవే ప్రాతినిధ్య బాధ్యతలను వారికి అప్పగిస్తా. అమేథీ నుంచి పోటీచేయకుండా రాహుల్ పారిపోయారని బీజేపీ వ్యాఖ్యానించడం చూస్తుంటే ఆ పార్టీకి గాంధీల చరిత్ర తెలియదని అర్థమవుతోంది. బ్రిటిషర్ల కాలం నుంచీ నెహ్రూ–గాంధీల కుటుంబం బ్రిటిషర్లను ఎదిరించిందేగానీ ఎక్కడికీ పారిపోలేదు. ఇప్పుడూ అంతే. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా యాత్రచేశారు. బీజేపీని తరిమేయడమే ఆయన ధ్యేయం'' అని అన్నారు.

ప్యూన్, క్లర్క్ వ్యాఖ్యలపై..

''గాంధీల కుటుంబానికి ప్యూన్, ప్రియాంక గాంధీకి క్లర్క్ అంటూ నాపై బీజేపీ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు వింటూనే ఉన్నా. బీజేపీ నాయకులకు వారి కుటుంబం నేర్పిన విలువలే అబ్బుతాయి. మా నాన్న నిరక్షరాస్యుడు. అయినా నాకు చక్కటి విద్యాబుద్ధులు, నడవడిక, విలువలు నేర్పించారు. కుటుంబం ఏం నేర్పిస్తే అవే ఆ కుటుంబసభ్యులకు వస్తాయి. నాపై బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలకు నా స్పందన, సమాధానం పొందే స్థాయి, అర్హత వారికి లేవు'' అని వ్యాఖ్యానించారు.



ఇంటర్వ్యూ

నమ్మకాన్ని నిలబెడతా..

' నాపై నమ్మకంతో అమేథీ బాధ్యతలను గాంధీలు నాకు అప్పగించారు. అమేథీపై గాంధీల చెరగని ముద్ర ఉంది. ఆ ముద్ర చెరిగిపోకుండా, శాశ్వతంగా ఉండేందుకు ఇకమీదటా కృషిచేస్తా. 41 సంవత్సరాలుగా ఈ నియోజకవర్గం బాధ్యతల్ని చూసుకుంటున్నా. గెలిచి గాంధీల నమ్మకాన్ని నిలబెడతా'' అని అన్నారు.

కొన్ని పొరపాట్లతో ఓడారు

''కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో యోగి ప్రభుత్వాలు అమేథీలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేశాయి. ప్రభుత్వ అధికారులు, పాలనాయంత్రాంగాన్ని ఈ నియోజకవర్గంలో దుర్వినియోగం చేశాయి. కాంగ్రెస్ సైతం కొన్ని పొరపాట్లు చేసింది. అందుకే గత ఎన్నికల్లో రాహుల్ ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. వాస్తవానికి గత ఎన్నికల్లో ప్రజలు రాహుల్‌ను ఓడించలేదు. ఓడించాలనుకుంటే 3 లక్షల ఓట్ల తేడాతో ఓడించాలి. కానీ రాహుల్‌కు నాలుగు లక్షలకుపైగా ఓట్లు పడ్డాయి. గెలుపునకు కొంత దూరంలో ఆగిపోయారు. ఆయన ఓడిపోయారని అమేథీ ప్రజలపై నేను నిందారోపణలు మోపట్లేను'' అని అన్నారు.

స్మృతి హామీలు తీర్చారా?

'' ఐదేళ్ల క్రితం స్మృతి ఇరానీ అమేథీ ఓటర్లకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చారా? నిరుద్యోగం, ధరలు, వీధి ఆవుల మాటేంటి? సమస్యలు అలాగే ఉన్నాయి కదా? ఎవరు గెలుస్తారని చెప్పట్లేను. ఎవరు గెలవాలో ప్రజలే నిర్ణయించుకోవాలి. నేను గెలిస్తే ఈ విజయం నిస్సందేహంగా గాంధీలదే'' అని అన్నారు. **- అమేథీ**

బీజేపీ నేతలు తెల్లకాగితాలపై సంతకాలు పెట్టించారు

- తృణమూల్ నాయకులపై వారే ఫిర్యాదు చేశారు
- మేము లైంగిక వేధింపులకు గురికాలేదు
- తెరపైకి వచ్చిన సందేశ్‌ఖాలీ మహిళల వీడియోలు

కోల్‌కతా: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పశ్చిమ బెంగాల్ సందేశ్‌ఖాలీ లైంగిక వేధింపులు, అత్యాచారాల వ్యవహారం మరో మలుపు తిరిగింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నేతలు తమపై ఎలాంటి వేధింపులకు పాల్పడలేదని సందేశ్‌ఖాలీకి చెందిన ముగ్గురు మహిళలు స్పష్టం చేశారు. స్థానిక బీజేపీ మహిళా నేత ఒకరు తెల్లకాగితాలపై తమతో బలవంతంగా సంతకాలు పెట్టించారని, ఈ కాగితాలపై బీజేపీ నాయకులే ఫిర్యాదులు రాసి, తమ పేరిట తృణమూల్ కాంగ్రెస్ నేతలపై పోలీసు స్టేషన్‌లో అత్యాచారం కేసులు పెట్టారని చెప్పారు. తమను మభ్యపెట్టి మోసం చేసిన బీజేపీ నాయకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారు తమను వేధిస్తున్నారని, తమకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ మేరకు ముగ్గురు మహిళలు చెబుతున్నట్లుగా కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో ప్రత్యక్షమయ్యాయి. ఈ వీడియోలను తృణమూల్ కాంగ్రెస్ షేర్ చేసింది. సందేశ్‌ఖాలీ మహిళలపై తమ పార్టీ నాయకులెవరూ లైంగిక వేధింపులకు పాల్పడలేదని, బీజేపీ నేతలే తప్పుడు ప్రచారం చేశారని పశ్చిమ బెంగాల్ మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశి పాంజా ఆరోపించారు. సందేశ్‌ఖాలీలో కొన్ని భూకబ్జా ఘటనలు మినహా లైంగిక వేధింపుల ప్రసక్తే లేదని అన్నారు. తమ పార్టీని అప్రతిష్టపాలు చేసేలా తప్పుడు ప్రచారం చేసిన బీజేపీ నాయకులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇదంతా కుట్ర: సువేందు అధికారి

కొత్తగా తెరపైకి వచ్చిన వీడియోలపై బీజేపీ నేత, అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడైన సువేందు అధికారి స్పందించారు. వాటిని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ ఉద్దేశపూర్వకంగా సృష్టించాడని విమర్శించారు. దీనివెనుక ప్రైవేట్ ఎన్నికల, రాజకీయ వ్యూహ సంస్థ 'ఐ–ప్యాక్' ప్రోద్బలం ఉందని చెప్పారు. మహిళలను తీసుకొచ్చి, బీజేపీపై ఆరోపణలు చేయిస్తున్నారని, ఇదంతా కుట్రేనని స్పష్టం చేశారు. అభిషేక్ బెనర్జీ, ఐ–ప్యాక్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ త్వరలో కోర్టు ఆశ్రయిస్తామని అన్నారు.

బీజేపీ నేతలపై ఫిర్యాదు

సువేందు అధికారితోపాటు మరికొందరు బీజేపీ నేతలపై తృణమూల్ కాంగ్రెస్ నాయకులు గురువారం ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. తమ పార్టీ నాయకులపై అత్యాచార ఆరోపణలు చేసేలా సందేశ్‌ఖాలీ మహిళలను బీజేపీ నేతలు ప్రేరేపించారని, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎలక్షన్ బీట్

కొత్త ప్రభుత్వం వస్తే ఈవీఎంలు ఏట్లోకే: ఫరూక్

గండేర్బల్: ఎన్నికల్లో ఎల్రక్టానిక్ ఓటింగ్ యంత్రాల(ఈవీఎంలు) వినియోగం ఇండియాలో తప్ప ప్రపంచంలో ఎక్కడా లేదని నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సీ) అధ్యక్షుడు, జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా చెప్పారు. ఈవీఎంలను మనపై బలవంతంగా రుద్దుతున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ ఓడిపోయి, దేవుడి దయతో కేంద్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈవీఎంలను నదిలో విసిరేయడం ఖాయమని అన్నారు. ఆయన గురువారం సెంట్రల్ కశ్మీర్‌లోని గండేర్బల్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. ఈవీఎంలు దొంగ యంత్రాలు అని మండిపడ్డారు. ఈవీఎంలో ఓటు వేసినప్పుడు మన ఓటు సక్రమంగా నమోదైందో లేదో చూసుకోవాలని ప్రజలకు సూచించారు. అనుమానం ఉంటే అక్కడి అధికారులను ప్రశ్నించాలని చెప్పారు.

యువత దృష్టి మళ్లించడానికే మోదీ డ్రామాలు: రాహుల్

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఓటమి తప్పదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ సంగతి ప్రధాని మోదీకి కూడా అర్థమైందని, అందుకే యువత దృష్టిని మళ్లించడానికి కొత్త డ్రామాలు ప్రారంభించారని చెప్పారు. ప్రధానమంత్రి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని, ఆయన విసురుతున్న వలలో ఎవరూ చిక్కుకోవద్దని సూచించారు. మోదీ ఇక మన ప్రధానిగా ఉండబోరని తేల్చిచెప్పారు. జూన్ 4 తర్వాత కేంద్రంలో తమ ప్రభుత్వం రాగానే యువత సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భర్తీ భరోసా పథకం కింద కేంద్ర ప్రభుత్వ శాఖలు, విభాగాల్లో 30 లక్షల ఖాళీలు భర్తీ చేసే ప్రక్రియను ఈ ఏడాది ఆగస్టు 15 నాటికి ప్రారంభిస్తామని, యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని వెల్లడించారు. ఈ మేరకు రాహుల్ గాంధీ గురువారం 'ఎక్స్'లో ఓ వీడియో సందేశం పోస్టు చేశారు. మన దేశానికి యువతరమే బలమని చెప్పారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండియా' కూటమికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలను ఎంచుకోవాలి తప్ప విద్వేషాన్ని కాదని స్పష్టం చేశారు.

ప్రజల ప్రాణాలు ప్రమాదంలో: అఖిలేశ్

లక్నో: యూకేకు చెందిన ఔషధ తయారీ సంస్థ ఆస్ట్రాజెనెకా కోవిడ్ టీకా 'కోవిషీల్డ్'ను అంతర్జాతీయ మార్కెట్ నుంచి వెనక్కి తీసుకుంటున్నట్లు చేసిన ప్రకటనపై సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) చీఫ్ అఖిలేశ్ యాదవ్ స్పందించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కోట్లాది రూపాయల విరాళాలకు కక్కుర్తిపడి ప్రమాదకరమైన ఈ టీకాను అందుబాటులోకి తెచ్చి దేశ ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టివేసిందని 'ఎక్స్'లో ఆరోపించారు. తమ శరీరంలో ఉన్న ప్రాణాంతక టీకాను వెనక్కి ఎలా తీసుకుంటారంటూ బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఆగ్రహంతో నిలదీస్తున్నారన్నారు. కొత్త వెర్షన్ల టీకాలు మార్కెట్‌లోకి వచ్చినందున మిగులు టీకాలను వెనక్కి తీసుకుంటున్నట్లు ఆస్ట్రాజెనెకా బుధవారం తెలిపింది. అయితే, అరుదైన కేసుల్లో టీకా తీసుకున్న వారిలో థ్రాంబోసైటోపీనియా సిండ్రమ్(టీటీఎస్)తో థ్రాంబోసిస్ వస్తుందని ఇటీవలే ఆ సంస్థ అంగీకరించింది. ఆస్ట్రాజెనెకాతో ఒప్పందం మేరకు ఈ టీకా ఉత్పత్తిని భారత్‌లో 2021లోనే నిలిపివేసినట్లు సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా(ఎస్ఐఐ)అంటోంది. ఇలా ఉండగా, గురువారం అఖిలేశ్ యూపీలోని బహ్రెయిచ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ.. ఒక పార్టీ సొంత వారిపైనే దాడులు చేస్తుండగా మరో పార్టీ సొంత వారినే బహిష్కరిస్తోందంటూ బీజేపీ, బీఎస్పీలపై మండిపడ్డారు. ఈ రెండు పార్టీలు లోపాయికారీగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.

మోదీ చెప్పేవన్నీ అబద్ధాలు: ప్రియాంక

రాయ్‌బరేలీ(యూపీ): కాంగ్రెస్ గెలిస్తే అయోధ్య రామాలయానికి బాబ్రీ తాళం వేస్తారంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తిప్పికొట్టారు. రాయ్‌బరేలీ, అమేథీ ప్రచార బాధ్యతలను భుజానికెత్తుకున్న ప్రియాంక గురువారం రాయ్‌బరేలీలో విలేఖరులతో మాట్లాడారు. '' అయోధ్య భవ్య రామమందిరానికి బాబ్రీ తాళమంటూ ప్రధాని పలికేవన్నీఅబద్ధాలు. బాబ్రీ మసీదు–రామజన్మభూమి భూవివాదంలో సర్వోన్నత న్యాయస్థానం తీర్పును తాము గౌరవిస్తామని కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నోసార్లు ప్రకటించింది'' అని ఆమె స్పష్టంచేశారు. అంబానీ, అదానీల నుంచి రాహుల్ గాంధీకి టెంపోల నిండా నల్లధనం పంపిస్తే వారిని నిందించడం రాహుల్ ఆపేస్తాడని మోదీ ఆరోపించడంపైనా ప్రియాంక స్పందించారు. ''ప్రధాని, నాకంటే వయసులో పెద్దవారు అయినాసరే ఆయనకు నాదో సలహా. కాంగ్రెస్ మేనిఫెస్టోను చదివి అర్థంచేసుని తర్వాతే మాట్లాడండి. ఆయన ఇంతవరకు దానిని చదవలేదు. మనసులో ఏది అనిపిస్తే అది మేనిఫెస్టోలో ఉండి ఉండొచ్చు అని ఖాయం చేసుకుని విమర్శిస్తుంటారు. ఆయన చెప్పేవేవీ మేనిఫెస్టోలో లేవు'' అని అన్నారు.

మోదీ స్వరం మారింది: శరద్ పవార్

పుణే: లోక్‌సభ ఎన్నికల్లో మొదటి మూడు విడతల పోలింగ్ పూర్తయ్యాక గెలుపుపై ధీమా సడలిన ప్రధాని మోదీ ముస్లింల గురించి బాహాటంగానే మాట్లాడుతున్నారని ఎన్సీపీ(ఎస్‌పీ) చీఫ్ శరద్ పవార్ పేర్కొన్నారు. సతారాలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మూడు విడతల పోలింగ్ తర్వాత మోదీ అస్థిమితంగా కనిపిస్తున్నారు. అందుకే ఆయన స్వరం మారింది. ముస్లింల గురించి బాహాటంగానే మాట్లాడటం ప్రారంభించారు. ప్రజల్లో మతపరమైన ఆలోచనలను తీసుకొస్తే పరిస్థితి అనుకూలంగా మారొచ్చని ఆయన అనుకుంటున్నట్లుగా కనిపిస్తోంది. మూడు దశల తర్వాత మోదీ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని ఆయన పార్టీ నేతలే కొందరంటున్నారు' అని పవార్ చెప్పారు.

ఇద్దరు భార్యలుంటే రూ.2 లక్షలు

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కాంతిలాల్ భూరియా ప్రకటన

భోపాల్: కేంద్రంలో తమ ప్రభుత్వం వస్తే మహాలక్ష్మి పథకం కింద ఒక వ్యక్తికి ఇద్దరు భార్యలు ఉంటే ఏటా రూ.2 లక్షల చొప్పున ఇస్తామని కేంద్ర మాజీ మంత్రి, మధ్యప్రదేశ్‌లోని రాట్లాం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కాంతిలాల్ భూరియా గురువారం ప్రకటించారు. మహాలక్ష్మి పథకం కింద పేద మహిళలకు నెలకు రూ.8,500 చొప్పున ప్రతిఏటా రూ.లక్ష అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఎవరికైనా ఇద్దరు భార్యలు ఉన్నా సరే ఈ పథకం వర్తింపజేస్తామని కాంతిలాల్ భూరియా చెప్పారు. ఆయన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఓటర్లను ప్రలోభానికి గురిచేసేలా మాట్లాడిన కాంతిలాల్‌పై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని మధ్యప్రదేశ్ బీజేపీ నేతలు డిమాండ్ చేశారు.

నేటి నుంచి చార్‌ధామ్ యాత్ర

డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లోని గఢ్వాల్ హిమాలయాల్లో ఉన్న కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రి ఆలయాలను శుక్రవారం ఉదయం నుంచి భక్తుల దర్శనాల కోసం తెరిచి ఉంచనున్నారు. ఏటా ఈ ఆలయాలను శీతాకాలంలో మూసివేసి, వేసవి ఆరంభంలో తిరిగి తెరుస్తారు. కేదార్‌నాథ్, యమునోత్రి ఆలయాలను ఉదయం 7 గంటలకు, గంగోత్రి ఆలయ తలుపులను మధ్యాహ్నం 12.20 గంటలకు తెరుస్తారు. చార్‌ధామ్ యాత్రలో భాగమైన బద్రీనాథ్ ఆలయాన్ని ఈ నెల 12వ తేదీన ఉదయం 6 గంటలకు తెరుస్తారు. ప్రారంభ పూజల కోసం కేదార్‌నాథ్ ఆలయాన్ని 20 క్వింటాల పూలతో అలంకరించారు. ఇలా ఉండగా, గురువారం రిషికేశ్ నుంచి 135 వాహనాల్లో 4,050 మంది చార్‌ధామ్ యాత్రికులు బయలుదేరినట్లు బద్రీనాథ్–కేదార్‌నాథ్ ఆలయ కమిటీ తెలిపింది.

భారత ఎన్నికల్లో అమెరికా జోక్యం

సంచలన ఆరోపణలు చేసిన రష్యా

మాస్కో: భారత అంతర్గత వ్యవహారాలు, సార్వత్రిక ఎన్నికల్లో అమెరికా దురుద్దేశంతో కలగజేసుకుంటోందని రష్యా సంచలన ఆరోపణలు చేసింది. ఖలిస్తానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూను అమెరికాలో చంపేందుకు భారతీయ పౌరులు కుట్ర పన్నారని అమెరికా ఆరోపించిందిగానీ నమ్మదగ్గ సాక్ష్యాలను బయటపెట్టలేదని రష్యా గుర్తుచేసింది. రష్యా, సౌదీ అరేబియా తరహా పాలనా విధానాలను దేశంలో అమలుచేయాలని మోదీ సర్కార్ భావిస్తోందని అమెరికా ఒక నివేదిక వెల్లడించడంపై రష్యా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మారియా జఖారోవా గురువారం మాట్లాడారు. '' పన్నూను అంతమొందించేందుకు భారత 'రా' అధికారి, మరో భారతీయుడు నిఖిల్ గుప్తాతో కలిసి కుట్ర పన్నారని అమెరికా ఆరోపించింది. కానీ అందుకు బలమైన సాక్ష్యాలు ఒక్కదాని కూడా బయటపెట్టలేదు. సాక్ష్యాలు చూపకుండా ఊహాగానాలను వ్యాప్తిచేయడం తగదు. భారత విధానాలు, దేశ చరిత్రను అవగాహన చేసుకునే స్థాయి అమెరికాకు లేదు. అందుకే భారత్‌లో మత స్వేచ్ఛపై ఆరోపణలను అమెరికా నిరంతరం గుప్పిస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ వాతావరణాన్ని అస్థిరపరిచేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. అందుకే రాష్ట్రాల్లో మానవహక్కుల ఉల్లంఘన జరిగిందని, మత స్వేచ్ఛకు భంగం వాటిల్లిందని నివేదికలు ఇస్తోంది'' అని మారియా చెప్పినట్లు రష్యా అధికారిక 'ఆర్‌టీ న్యూస్' ఛానల్ ఒక వార్తను ప్రసారంచేసింది. గత ఏడాది అమెరికాలో పన్నూను భారత రీసెర్చ్ అండ్ అనాలసిస్ (రా) అధికారి చంపాలనుకున్న కుట్రను అమెరికా అధికారులు విజయవంతంగా భగ్నంచేశారని వాషింగ్టన్ పోస్ట్ ఒక కథనం వెలువరించింది. దీనిపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. ఈ ఉదంతంపై దర్యాప్తు కొనసాగుతున్న వేళ ఇలాంటి నిరాధార ఆరోపణలు తగవని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఆనాడే ఢిల్లీలో ఆక్షేపించారు.



రష్యా విదేశాంగ శాఖ ప్రతినిధి మారియా జఖారోవా

జనగణన లేకుండా ఈ లెక్కలేల?

తేజస్వీ యాదవ్ ధ్వజం

పట్నా: ప్రధానమంత్రి ఆర్థికవ్యవహారాల సలహా మండలి(ఈఏసీ–పీఎం) నివేదికలోని గణాంకాలపై ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ సందేహం వ్యక్తంచేశారు. తాజాగా జనగణన చేపట్టకుండానే దేశంలో హిందూ, ముస్లింల జనాభాపై కేంద్రం ఎలా ఒక అంచనాకు వస్తుందని నిలదీశారు. దేశంలో ముస్లింల జనాభా పెరిగిందని, హిందువుల జనాభా తగ్గిందంటూ విడుదలచేసిన ఈఏసీ–పీఎం రిపోర్ట్‌పై తేజస్వీ స్పందించారు. '' అసలైన సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకే హిందూ, ముస్లింల మధ్య మోదీ సర్కార్ చిచ్చుపెడుతోంది. జనాభా లెక్కలు లేకుండానే ఎలా ఈ కొత్త లెక్కలతో వచ్చారు? 2021లో కూడా జనగణన ఎందుకు సాధ్యంకాలేదు. అప్పుడు, ఇప్పుడు మీరే ప్రధాని. హిందూ, ముస్లింలను వేర్వేరుగా పక్షపాత ధోరణితో చూసే విధానాన్ని విడనాడండి. సమస్యల గురించే మాట్లాడండి' అని ప్రధానికి తేజస్వీ హితవు పలికారు. షేర్ ఆఫ్ రిలీజియస్ మైనారిటీస్: ఏ క్రాస్ కంట్రీ అనాలసిస్(1950–2015) పేరిట ఈఏసీ–పీఎం ఒక నివేదిను తయారుచేసింది. 1950వ సంవత్సరంను ప్రాతిపదికగా తీసుకుని లెక్కిస్తే దేశ జనాభాలో 84.68 శాతంగా ఉన్న హిందువులు 2015 ఏడాదివచ్చేసరికి 78.06 శాతానికి తగ్గారు. అంటే దేశజనాభాలో హిందువుల వాటా 7.82 శాతం తగ్గింది. అదే సమయంలో దేశజనాభాలో ముస్లింలు 9.84 శాతంగా ఉంటే 2015 ఏడాదినాటికి దేశజనాభాలో వారు 14.09 శాతానికి పెరిగారని నివేదిక పేర్కొంది.

బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు.. 9 మంది మృతి

విరుధునగర్: బాణసంచా తయారీకి పేరుగాంచిన తమిళనాడు రాష్ట్రం విరుధునగర్ జిల్లాలోని శివకాశీలో భారీ పేలుడు సంభవించింది. గురువారం మధ్యాహ్నం చోటుచేసుకున్న ఈ ఘటనలో ఐదుగురు మహిళలు సహా మొత్తం 9 మంది చనిపోయారు. 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. సెంగమలపట్టి ప్రాంతంలోని ఈ ఫ్యాక్టరీలో పేలుడు ధాటికి మొత్తం ఏడుగదుల్లో నిల్వ ఉంచిన బాణసంచా పూర్తిగా ధ్వంసమైంది.

విధుల్లోకి ఎయిరిండియా సిబ్బంది

న్యూఢిల్లీ: ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ కేబిన్ క్రూ మంగళవారం రాత్రి నుంచి సాగిస్తున్న సమ్మెను విరమించుకుంటున్నట్లు ప్రకటించారు. గురువారం సాయంత్రం సిబ్బంది ప్రతినిధులు, కేంద్ర కార్మిక శాఖ అధికారుల సమక్షంలో ఢిల్లీలో చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా యాజమాన్యం తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామంటూ ఇచ్చిన హామీతో తిరిగి విధుల్లోకి హాజరయ్యేందుకు సిబ్బంది అంగీకరించారు. అంతేకాకుండా 25 మంది సిబ్బందికి ఇప్పటికే పంపిన తొలగింపు నోటీసులను ఉపసంహరించుకునేందుకు సైతం ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సంస్థ సమ్మతించింది. వీరిపై సర్వీసు నిబంధనల ప్రకారం చర్యలుంటాయని తెలిపింది. అంతకుముందు, మూడో రోజు గురువారం సుమారు 250 సిబ్బంది విధులకు హాజరు కాకపోవడంతో 85 సర్వీసులను రద్దు చేసినట్లు సంస్థ తెలిపింది. సమ్మెలో పాల్గొంటున్న 25 మంది సిబ్బందికి నోటీసులు పంపింది. మిగతా వారు గురువారం సాయంత్రం 4 గంటల్లోగా విధుల్లో చేరాలని కూడా హెచ్చరించింది.

మత ఘర్షణ భయాలు పెంచుతోంది

బీజేపీపై మెహబూబా ముఫ్తీ ఫైర్

శ్రీనగర్: తొలి మూడు దశల్లో పేలవ ప్రదర్శనతో డీలాపడ్డ బీజేపీ ఇప్పుడు మత ఘర్షణలు జరగొచ్చని భయపెడుతోందని పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ ఆరోపించారు. '' బీజేపీ హిందూ, ముస్లింలను విభజించాలని చూసింది. ముస్లింలు మంగళసూత్రాలు దోచుకెళ్తారని ప్రచారంచేసింది. చివరకు గేదెలను రాజకీయాంశం చేసింది. మతం పేరు చెప్పి నెగ్గాలన్న లక్ష్యంతో బీజేపీ ఎన్నికల్లో పోటీచేస్తోంది'' అని అన్నారు.

త్రిముఖ 'కురుక్షేత్రం'

బీజేపీకి అధికార వ్యతిరేకత • ఐఎన్‌ఎల్‌డీకి జాట్ల దన్ను • ఆప్ సుడిగాలి ప్రచారం

హరియాణాలోని కురుక్షేత్ర లోక్‌సభ స్థానంలో ఎన్నికల పోరు రణరంగాన్నే తలపిస్తోంది. సాధారణంగా ముఖాముఖి పోరు సాగే ఈ నియోజకవర్గంలో ఈసారి మాత్రం బీజేపీ, ఆప్, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్‌ఎల్‌డీ) మధ్య త్రిముఖ పోరు నెలకొంది. గత రెండు ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించిన బీజేపీ ఈసారి మాత్రం గెలుపు కోసం చెమటోడుస్తోంది. ఇటీవలే కాంగ్రెస్ నుంచి వచ్చిన ప్రముఖ పారిశ్రామిక వేత నవీన్ జిందాల్‌కు టికెటిచ్చింది. ఇండియా కూటమి అభ్యర్థిగా ఆప్ నుంచి సుశీల్ గుప్తా, ఐఎన్‌ఎల్‌డీ తరఫున జాట్ నాయకుడు అభయ్ చౌతాలా పోటీ పడుతున్నారు. హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ ఇటీవలి దాకా ఇక్కడ బీజేపీ ఎంపీగా ఉన్నారు.

కురుక్షేత్రలో 2004, 2009ల్లో నవీన్ జిందాల్ కాంగ్రెస్ తరఫున గెలిచారు. 2014, 2019ల్లో బీజేపీ భారీ విజయాలు సాధించింది. కురుక్షేత్రలో జాట్ సామాజికవర్గ ప్రాబల్యమున్న స్థానం. 17.88 లక్షల మంది ఓటర్లలో జాట్లు 14 శాతముంటారు. బ్రాహ్మణులు, సైనీలు చెరో 8 శాతం, సిక్కులు 6 శాతం, అగర్వాల్ సామాజికవర్గం 5 శాతం ఉన్నారు. అభయ్ చౌతాలా జాట్ నాయకుడు కాగా జిందాల్, సుశీల్ గుప్తాలది బనియా సామాజికవర్గం. పోరు బీజేపీ, ఆప్ మధ్యేనని తొలుత భావించినా ఐఎన్‌ఎల్‌డీ నుంచి జాట్ నేత రంగంలోకి దిగడంతో పోరు త్రిముఖంగా మారింది.



సుశీల్ గుప్తా



నవీన్ జిందాల్



అభయ్ చౌతాలా

బీజేపీకి రైతుల సెగ

గత రెండుసార్లూ బీజేపీ భారీ మెజారిటీలు సాధించినా, కేంద్ర రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నా పార్టీపై ప్రస్తుతం వ్యతిరేకత తీవ్రంగా ఉంది. దీనికితోడు రైతు సమస్యలు, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత మరింత సమస్యగా మారాయి. ఇటీవలి రైతుల ఆందోళనలు ఆ పార్టీ పుట్టి ముంచుతాయన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. పైగా ఆ సందర్భంగా వేలాది రైతులపై కేసులు పెట్టడం బీజేపీకి చాలా వ్యతిరేకంగా మారింది. భారతీయ కిసాన్ యూనియన్ (చారిణి) ఇప్పటికే చౌతాలాకు మద్దతిచ్చింది. ఈ యూనియన్ ఊరూరా రైతులతో సమావేశాలు నిర్వహించి మరీ ఐఎన్‌ఎల్‌డీకి మద్దతివ్వాలని కోరుతోంది. ఆప్ కూడా రైతులకు 200 యూనిట్ల ఉచిత కరెంటు, యువత, మహిళలకు నెలకు రూ.వేయి ఆర్థిక సాయం వంటి హామీలతో దూసుకెళ్తోంది. ఆప్ నేత, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ సుడిగాలి ప్రచారం చేస్తున్నారు.

జిందాల్ పొలం బాట

బీజేపీకి ఎదురు గాలి వీస్తున్న సంకేతాలు అందుతుండటంతో పార్టీ అభ్యర్థి జిందాల్ ప్రచార శైలిని మార్చారు. ముఖ్యంగా రైతులను ఆకట్టుకునే పనిలో పడ్డారు. ట్రాక్టర్లు నడపడం, వరి పొలాల్లోకి దిగి రైతులతో మాట్లాడటం వంటివి చేస్తున్నారు. తన సంస్థల ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి యువతకు భారీగా ఉపాధి కల్పిస్తానని హామీ ఇస్తున్నారు. కురుక్షేత్రలో ఈ నెల 25న ఆరో విడతలో పోలింగ్ జరగనుంది.

- సాక్షి, న్యూఢిల్లీ



కళ్యాణదుర్గంలో సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార సభకు భారీగా తరలివచ్చిన జనసందోహంలో ఓ భాగం




కర్నూలులో సీఎం వైఎస్‌ జగన్‌ ఎన్నికల ప్రచార సభకు హాజరైన అశేష జనవాహిని... అభివాదం చేస్తున్న సీఎం వైఎస్‌ జగన్‌

అది పెత్తందార్ల కూటమి

కర్నూలు, కళ్యాణదుర్గం, రాజంపేట ఎన్నికల సభల్లో సీఎం జగన్‌ ధ్వజం




ఫ్యాన్‌ గుర్తుపై ఓటు వేసి కర్నూలు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బీవై రామయ్య, ఏఎండీ ఇంతియాజ్, పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి, అనంతపురం ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణ, రాజంపేట ఎంపీ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్‌రెడ్డిలను గెలిపించాలని కోరుతున్న సీఎం వైఎస్‌ జగన్‌

సాక్షి ప్రతినిధి కర్నూలు/సాక్షి, అనంతపురం /సాక్షి ప్రతినిధి, కడప

ఆంధ్రప్రదేశ్‌ ప్రజలు కోరుకున్న వాటి గురించి కాకుండా కేవలం చంద్రబాబు, దత్తపుత్రుడు, వదినమ్మ, రామోజీరావు లాంటి దుష్ట చతుష్టయానికి ఏం కావాలి? అని మాత్రమే ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా ఆలోచిస్తున్నారని ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల సందర్భంగా ఏపీకి వచ్చిన ఢిల్లీ పెద్దలంతా మన రాష్ట్ర ప్రజలకు ఊరట కల్పించేలా ఎలాంటి ప్రకటన చేయకుండా నాలుగు రాళ్లేసి వెళ్లారని వ్యాఖ్యానించారు. అక్కచెల్లెమ్మల అభ్యున్నతి, అవ్వాతాతల చిరునవ్వులు, సామాజిక వర్గాల వికాసానికి పాటుపడతామని కూటమి నేతలు చెప్పడం లేదని, చంద్రబాబుది పెత్తందార్ల కూటమి అని ధ్వజమెత్తారు. గురువారం కర్నూలులోని వైఎస్సార్‌ సర్కిల్, అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలోని కొల్లాపురమ్మ టెంపుల్‌ రోడ్డు వాల్మీకి సర్కిల్, అన్నమయ్య జిల్లా రాజంపేటలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌ ప్రసంగించారు. ఆ వివరాలివీ..

దేశంలోనే అంత అవినీతిపరుడు లేడన్న నోటితోనే..

చంద్రబాబు ఈమధ్య ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షాతో ఏపీలో ఉమ్మడి సభలు పెట్టిస్తున్నాడు. చంద్రబాబు ఉమ్మడి సభలు పెట్టిస్తున్నప్పుడు ప్రజలంతా ఏం ఆశించారంటే.. పదేళ్ల క్రితమే మనకు రావాల్సిన ప్రత్యేక హోదాను ఇప్పటికైనా ఇస్తారేమో! ఈ మాట వారి నోటి నుంచి వస్తుందేమోనని ఆశగా ఎదురు చూశారు. ఆ ప్రకటన చేస్తారేమోనని ఎదురు చూసిన ప్రజలకు నిరాశే మిగిలింది. రాష్ట్ర ప్రజలకు కావాల్సిన మాట ఒక్కటీ మాట్లాడకుండా... చంద్రబాబు నాయుడుకి ఏం కావాలి? దత్తపుత్రుడికి ఏం కావాలి? వదినమ్మకు ఏం కావాలి? దుష్ట చతుష్టయానికి ఏం కావాలి? అని వీళ్లకు సంబంధించిన మాటలు మాత్రమే మాట్లాడి, మన మీద నాలుగు రాళ్లు వేసి వెళ్లారు. అదే మోదీ గారు మొన్నటిదాకా ఇదే చంద్రబాబును 'ఇంతటి అవినీతిపరుడు దేశ చరిత్రలోనే ఉండడు' అని చెప్పిన నోటితోనే ఇవాళ వారి కూటమిలో చేరినందుకు పొగిడి వెళ్లిపోయారు! మరి దీనివల్ల రాష్ట్రంలో రైతులకుగానీ, అక్కచెల్లెమ్మలకుగానీ, అవ్వాతాతలకుగానీ, పిల్లలకుగానీ, ఏ ఒక్కరికైనా లాభం జరిగిందా?

2014 హామీలపై మాట్లాడని కూటమి నేతలు

మరి దేశ ప్రధాని, కేంద్ర హోంమంత్రి, చంద్రబాబు, దత్తపుత్రుడు, వదినమ్మ వీరంతా 2014లో ఇచ్చిన మేనిఫెస్టోను చూపించి ఇదిగో ఇవన్నీ చెప్పాం.. ఆ ముఖ్యమైన హామీలను నెరవేర్చాం!! అని ఎందుకు చెప్పలేకపోతున్నారు? కూటమి అంటారు.. డబుల్‌ ఇంజన్‌ అంటారు! 2014లో ఇదే ముగ్గురి ఫొటోలతో, చంద్రబాబు సంతకం పెట్టి ఇంటింటికీ పంపిన పాంప్లెట్, మేనిఫెస్టోలోని ముఖ్యమైన అంశాలనే అమలు చేయలేకపోతే ఇక డబుల్‌ ఇంజనూ... డబుల్‌ ఇంజనూ! అని ఎందుకు అంటున్నారు?

అంటరానితనంపై యుద్ధం మిగిలే ఉంది!

ఈ పెత్తందార్ల కూటమి అంతా పేద పిల్లలకు గవర్నమెంట్‌ బడుల్లో ఇంగ్లిష్‌ మీడియం చదువులు చెప్పిస్తుంటే తట్టుకోలేకపోతున్నారు. మొన్న వచ్చి చంద్రబాబును పక్కన పెట్టుకుని మాట్లాడిన అమిత్‌ షా, ఢిల్లీ పెద్దలను అడుగుతున్నా. బాబును, దత్తపుత్రుడినీ అడుగుతున్నా. వీళ్లకు మద్దతు ఇస్తున్న ఈనాడు రామోజీరావు, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ, టీవీ 5నూ అడుగుతున్నా. మీ పిల్లలు, మీ మనవళ్లు.. మీవాళ్లలో ఏ ఒక్కరినైనా కూడా ఇంగ్లిష్‌ మీడియం బడుల్లో కాకుండా తెలుగు మీడియంలోగానీ లేదా మీ స్థానిక భాషలోగానీ చదివిస్తున్నారా? మన గవర్నమెంట్‌ స్కూళ్ల పిల్లలకు మాత్రం తెలుగు మీడియం అట! ఇటువంటి పెత్తందారీ భావజాలంతో వాళ్లు మన ప్రజల ముందుకు వచ్చి ఓటు వేయమని అడుగుతున్నారు. ఇలాంటి వారికి ఓటు వేస్తే పేద పిల్లలకు, గవర్నమెంట్‌ బడుల్లో చదువుతున్న ఆ పిల్లలకు ఒక్కరికైనా ఇంగ్లిష్‌ మీడియం నేర్పుతారా? అందుకే ఆలోచన చేయండి. ఈ రూపం మార్చుకున్న అంటరానితనం మీద మనం చేయాల్సిన యుద్ధం ఇంకా ఎంత ఉందో గుర్తుపెట్టుకోమని కోరుతున్నా.

మోసపూరిత హామీలతో బాబు మేనిఫెస్టో

మరో నాలుగు రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఇవి కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేవి కావు. రాబోయే ఐదేళ్లు ఇంటింటి అభివృద్ధి, పథకాల కొనసాగింపును నిర్ణయించే ఎన్నికలివి. జగన్‌కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగింపు, ఇంటింటి అభివృద్ధి జరుగుతుంది. పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నింటికీ ముగింపు, మళ్లీ మోసపోవడమే! చంద్రబాబుకు ఓటు వేయడం అంటే కొండ చిలువ నోట్లో తలకాయ పెట్టడమే. ఆయన జీవితమంతా మోసాలు, అబద్ధాలే. అధికారం దక్కిన ప్రతిసారీ పేదలను మోసం చేశాడు. ఇది చరిత్ర చెబుతున్న సత్యం. సాధ్యం కాని హామీలతో చంద్రబాబు మోసపూరితంగా ఇచ్చిన మేనిఫెస్టోకు అర్థం లేదు. ఎన్నికల తరువాత మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసే సంప్రదాయాలను మారుస్తూ 99 శాతం వాగ్దానాలను చిత్తశుద్ధితో అమలు చేశాం. గతంలో రాష్ట్రంలో కేవలం నాలుగు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే ఉంటే మీ బిడ్డ ఏకంగా మరో 2.31 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కొత్తగా ఇచ్చాడు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా రూ.2.70 లక్షల కోట్లు బటన్‌ నొక్కి వివిధ పథకాల ద్వారా అక్క చెల్లెమ్మల కుటుంబాల ఖాతాలకు పారదర్శకంగా అందించాం.

ముస్లింలపై బాబు కపట ప్రేమ..

ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తామని బీజేపీ శపథం చేసింది. అలాంటి పార్టీతో చంద్రబాబు జత కట్టాడు. మైనార్టీల రిజర్వేషన్లను రద్దు చేస్తామంటున్న బీజేపీతోనే కొనసాగుతానంటున్నాడు. మైనార్టీలను మోసం చేసేందుకు డ్రామాలాడుతూ కపట ప్రేమ నటిస్తున్నాడు. ఇంతకంటే ఊసరవెల్లి రాజకీయాలు ఉంటాయా? ఈ రోజు నేను మీ అందరి సమక్షంలో చెబుతున్నా.. ఆరు నూరైనా నూరు ఆరైనా 4 శాతం రిజర్వేషన్లు ఉండి తీరాల్సిందే. ఇది మీ బిడ్డ జగన్‌ ఇస్తున్న మాట. వైఎస్సార్‌ బిడ్డ మాట. ఈ మాట ప్రధాని మోదీ సమక్షంలో చంద్రబాబు చెప్పగలరా? మైనార్టీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని బీజేపీ చెప్పిన తర్వాత కూడా ఎందుకు కొనసాగుతున్నారు? మైనార్టీలపై మీ బిడ్డ జగన్‌ది నిజమైన ప్రేమ. ఇవాళ ఇక్కడున్న వేలాది మందితోపాటు అందరికీ ఒక్క విషయం చెబుతున్నా.. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు మతం ప్రాతిపదికన ఇచ్చినవి కాదు. ముస్లింలలోనూ ఉన్నత వర్గాలకు రిజర్వేషన్లు వర్తించడం లేదు. పఠాన్, సయ్యద్, మొఘల్‌కు రిజర్వేషన్లు వర్తించవు. వారిలో పేదవారికి మాత్రమే ఇచ్చారు. అన్ని మతాల్లోనూ బీసీలు, ఓసీలు ఉంటారు. అలాంటప్పుడు రాజకీయ స్వార్థంతో మైనార్టీలను వేరేగా చూసి వారి నోటిదాకా వచ్చిన కూడును తీసేయాలనుకోవడం ఎంత వరకూ ధర్మం? రాజకీయ స్వార్థం కోసం వారి జీవితాలతో ఆడుకోవడం దుర్మార్గం కాదా? ఎట్టిపరిస్థితుల్లోనూ రిజర్వేషన్‌లతో పాటు ఎన్‌ఆర్‌సీ, సీఏఏ లాంటి ఏ అంశంలోనైనా ముస్లింలకు అండగా నిలబడతా. ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటా. వారిపై ప్రేమ చూపుతా. ఇళ్ల పట్టాలు, డీబీటీ, షాదీ తోఫాతో పాటు ఉర్దూను రెండో అధికార భాషగా ప్రకటించాం. నలుగురు ఎమ్మెల్సీలు, నలుగురు ఎమ్మెల్యేలతో పాటు మైనార్టీ సోదరుడికి ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి ఐదేళ్లు నా పక్కనే పెట్టుకున్నా. మైనార్టీ సోదరికి శాసనసభ మండలి ఉపాధ్యక్షురాలిగా అవకాశం కల్పించాం. మైనార్టీ సబ్‌ప్లాన్‌ బిల్లు తేవడంతో పాటు ప్రతీ సందర్భంలోనూ చిత్తశుద్ధి చాటుకున్నాం.

వ్యవస్థల్లో సమూల మార్పులు..

నాడు–నేడుతో బాగుపడిన ప్రభుత్వ పాఠశాలలు, ఇంగ్లిష్‌ మీడియం, ఆరో తరగతి నుంచి డిజిటల్‌ బోధన, 8వ తరగతి నుంచి పిల్లలకు ట్యాబ్‌లు, తొలిసారిగా బైలింగ్యువల్‌ పాఠ్య పుస్తకాలు, మూడో తరగతి నుంచే సబ్జెక్ట్‌ టీచర్లు, సీబీఎస్‌ఈ నుంచి ఐబీ దాకా ప్రయాణం, బడులు తెరవగానే విద్యాకానుక, గోరుముద్ద, అమ్మ ఒడి, పూర్తి ఫీజులు చెల్లిస్తూ విద్యాదీవెన, వసతి దీవెన, కరిక్యులమ్‌లో సమూల మార్పులు, అంతర్జాతీయ వర్సిటీల నుంచి సర్టిఫైడ్‌ ఆన్‌లైన్‌ కోర్సులు, తప్పనిసరి ఇంటర్న్‌షిప్‌.. ఇలాంటి విద్యా విప్లవాలను గతంలో ఎప్పుడైనా చూశారా? ఇంజనీరింగ్, డాక్టర్, డిగ్రీ లాంటి ఉన్నత చదువులు అభ్యసించే విద్యార్థుల్లో ఏకంగా 93% మంది జగనన్న విద్యా దీవెన అందుకుంటున్నారు. నా అక్క చెల్లెమ్మలు వారి కాళ్లపై నిలబడేలా ఆసరా, సున్నావడ్డీ, చేయూత, కాపునేస్తం, ఈబీసీ నేస్తం తోపాటు 31లక్షల ఇళ్లపట్టాలు వారి పేరుపై రిజిస్ట్రేషన్‌ చేశాం. ఏకంగా 22 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టడం గతంలో ఎప్పుడైనా జరిగిందా?

రైతన్నలకు తోడుగా..

గతంలో ఎప్పుడూ చూడని విధంగా రైతన్నలకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా, ఉచిత పంటల బీమా, సీజన్‌ ముగిసేలోపు ఇన్‌పుట్‌ సబ్సిడీ, పగటి పూట 9గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్‌ లాంటి పథకాలను తీసుకొచ్చాం. రైతన్నలను ఇంతగా ప్రేమించే ప్రభుత్వం కానీ పథకాలు కానీ గతంలో ఉన్నాయా? స్వయం ఉపాధికి అండగా ఆటోలు, ట్యాక్సీలు నడిపే డ్రైవర్లకు వాహనమిత్ర, నేతన్ననేస్తం, మత్స్యకార భరోసాతో పాటు చిరువ్యాపారులకు తోడు, చేదోడు అందించాం. లాయర్లకు లానేస్తం ఇచ్చాం.. ఇవన్నీ గతంలో ఎప్పుడైనా ఉన్నాయా?

ఆరోగ్యం.. పౌరసేవలు

వైద్యం కోసం ఏ ఒక్కరూ అప్పుల పాలయ్యే పరిస్థితి రాకూడదని రూ.25 లక్షల వరకూ ఆరోగ్యశ్రీని విస్తరించి ఉచితంగా సేవలందిస్తున్నాం. విశ్రాంతి సమయంలో ఆరోగ్య ఆసరా ద్వారా అండగా నిలిచాం. గ్రామంలోనే విలేజ్‌ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్, ప్రతి ఇంటినీ జల్లెడ పడుతూ ఆరోగ్య సురక్ష తెచ్చాం. ప్రజల ఆరోగ్యం కోసం ఇంతగా పరితపించిన ప్రభుత్వం గతంలో ఉందా? ఇవాళ ఏ గ్రామానికి వెళ్లి చూసినా 600 రకాల పౌరసేవలు అందిస్తున్న గ్రామ సచివాలయం కనిపిస్తోంది. 60–70 ఇళ్లకు వలంటీర్ల సేవలు, ఇంటికే రూ.3వేల పింఛన్, రేషన్, పౌరసేవలు, పథకాలు, గ్రామాల్లో అక్క చెల్లెమ్మలకు అండగా మహిళా పోలీసు, దిశ యాప్‌ లాంటివి గతంలో ఎప్పుడైనా అమలయ్యాయా? ఇవాళ మన గ్రామాల్లో ఫైబర్‌ గ్రిడ్, నిర్మాణంలో ఉన్న డిజిటల్‌ లైబ్రరీలు కనిపిస్తున్నాయి. మరి 14ఏళ్లు ముఖ్యమంత్రిగా చేశానని చెప్పుకునే చంద్రబాబు పేరు చెబితే ఏ ఒక్కటైనా మంచి పని గుర్తుకొస్తుందా?

బాబు ఇచ్చే డబ్బులన్నీ మీవే..

బటన్లు నొక్కి మీ బిడ్డ మీకు మంచి చేశాడు. ఎలాంటి బటన్లు నొక్కని చంద్రబాబు వద్ద డబ్బులు దండిగా ఉన్నాయి. మీకు ఇవ్వాల్సిన డబ్బులను ఆయన దోచుకున్నాడు. ఆ దోచుకున్న డబ్బులో నుంచి ఓటుకు రూ.2 వేలు, రూ.3 వేలు, కొన్నిచోట్ల రూ.4వేలు కూడా ఇచ్చేందుకు తయారుగా ఉన్నాడు. చంద్రబాబు డబ్బులిస్తే వద్దనకుండా తీసుకోండి. ఎందుకంటే.. ఆ డబ్బు అంతా మనదే. మన దగ్గర నుంచి దోచేసిన సొమ్మే అదంతా. కానీ ఓటు వేసేటప్పుడు మాత్రం ప్రతి ఒక్కరూ ఆలోచన చేయండి. మీకు ఎవరి వల్ల మంచి జరిగిందో ఆలోచించండి. మీ కుటుంబ సభ్యులతోనూ చర్చించండి. చిన్నపిల్లల అభిప్రాయం కూడా తీసుకుని నిర్ణయం తీసుకోండి. ఎవరి వల్ల ఈ మంచి కొనసాగుతుందో గమనించి ఓటేయాలని కోరుతున్నా. మంచి చేసిన ఫ్యాను ఇంట్లోనే ఉండాలి. చెడు చేసిన సైకిల్‌ ఇంటి బయటే ఉండాలి. తాగేసిన టీ గ్లాస్‌ సింకులోనే ఉండాలి. చంద్రబాబు ఇచ్చే డబ్బులకు మోసపోకండి. మళ్లీ జగన్‌ ఉంటేనే ప్రతి నెలా కేలండర్‌ ప్రకారం పథకాలు మీ చేతికే అందుతాయి. మళ్లీ వలంటీర్లు మన ఇంటికే రావాలన్నా, పేదవాడి భవిష్యత్తు బాగుండాలన్నా, పథకాలన్నీ కొనసాగాలన్నా, లంచాలు, వివక్ష లేని పాలన కొనసాగాలన్నా, బడులు, పేద పిల్లల చదువులు బాగుండాలన్నా, వైద్యం, వ్యవసాయం మెరుగ్గా ఉండాలన్నా ఫ్యాన్‌ గుర్తుపై రెండు బటన్లు నొక్కి 175 అసెంబ్లీ, 25 ఎంపీ స్థానాల్లో మన అభ్యర్థులనే గెలిపించాలి.

బాబు హేళన చేస్తే జగన్‌ ఆత్మస్థైర్యం కల్పించాడు

'నేను ప్రతీ సందర్భంలోనూ నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అంటూ ప్రేమను బాహాటంగా ఎందుకు చూపిస్తానో తెలుసా? ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్నప్పుడు వారిని గుండెల్లో పెట్టుకుని ప్రేమ చూపిస్తే గ్రామాలు, రాష్ట్రంలో వారికిచ్చే గౌరవం పెరుగుతుంది. వారిలో ఆత్మస్థైర్యం, ఆత్మగౌరవం ఇనుమడిస్తుంది. ఇది జరగాలంటే ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి 'నా...' అనే ఆప్యాయత చూపించాలి. చంద్రబాబును చూస్తే ఇలాంటి ప్రేమ, న్యాయం దేవుడెరుగు! అధికారంలో ఉంటే బడుగు, బలహీన వర్గాలను హేళన చేసి కించపరుస్తూ బెదిరిస్తారు. దారుణమైన మోసాలూ చేస్తారు.

2014లో బాబు ముఖ్యమైన మోసాలివీ..

- రూ.87,612కోట్ల రైతురుణాల మాఫీ జరిగిందా?
- రూ.11,205 కోట్ల పొదుపు సంఘాల రుణాలు మాఫీ చేశారా? ఆడబిడ్డ పుడితే మహాలక్ష్మి పథకం ద్వారా రూ.25 వేలు డిపాజిట్‌ దేవుడెరుగు కనీసం రూపాయైనా ఇచ్చాడా?
- ఇంటికో ఉద్యోగం లేదంటే నెలకు రూ.2 వేలు నిరుద్యోగభృతి ఇచ్చాడా? ఐదేళ్లలో ఏ ఒక్కరికైనా రూ.1.20 లక్షలు ఇచ్చారా? ఉమెన్‌ ప్రొటెక్షన్‌ ఫోర్స్‌ ఏర్పాటు జరిగిందా?
- రూ.10వేలకోట్లతో బీసీ సబ్‌ప్లాన్, చేనేత, పవర్‌ లూమ్స్‌ రుణాలమాఫీ హామీలు అమలయ్యాయా?
- అర్హులందరికీ 3 సెంట్ల స్థలం, పక్కా ఇళ్లు ఇస్తానని నమ్మబలికి ఏ ఒక్కరికైనా సెంటు స్థలం ఇచ్చాడా? సింగపూర్‌కు మించి అభివృద్ధి, ప్రతి నగరంలో హైటెక్‌ సిటీని నిర్మించారా? కర్నూలు, కళ్యాణదుర్గం, రాజంపేటలో ఎవరికైనా కనిపిస్తున్నాయా? ప్రత్యేక హోదా తేకపోగా అమ్మేశారు.
- మళ్లీ కూటమిగా మీ ముందుకొచ్చి సూపర్‌సిక్స్, సూపర్‌ సెవన్, ఇంటింటికీ కేజీ బంగారం, బెంజికారు అంటూ మళ్లీ మోసాలకు తయారయ్యారు.

మన అభ్యర్థులను ఆశీర్వదించండి

కర్నూలు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బీవై రామయ్య, ఇంతియాజ్, పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, అనంతపురం ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణ, రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్‌రెడ్డి, నాకు సొంత తమ్ముడు లాంటి ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిని గొప్ప మెజార్టీతో మీరంతా ఆశీర్వదించాలని కోరుతున్నా.

ఢిల్లీ దాకా సౌండ్‌ వినిపించాలి..

మీరు ఇక్కడ నొక్కే బటన్‌ సౌండ్‌ ఢిల్లీ దాకా వినిపించాలి. మీ బిడ్డ పెన్షన్లు నేరుగా ఇంటికే పంపుతుంటే అడ్డుకున్న వారికి ఆ సౌండ్‌ వినిపించాలి. అంత గట్టిగా సౌండ్‌ వినిపించేలా భారీ మెజార్టీతో మన అభ్యర్థులను గెలిపించాలని ప్రార్థిస్తున్నా.

ఇలాంటి వ్యక్తిని నమ్మొచ్చా?

చంద్రబాబు మన జిల్లాకు వచ్చి మూడు ప్రాంతాల్లో మీటింగులు పెట్టాడు. రాయచోటికి వెళ్తే రాయచోటి జిల్లా హెడ్‌ క్వార్టర్‌గా కంటిన్యూ అవుతుంది అంటాడు. మదనపల్లికి పోతే మదనపల్లి జిల్లా హెడ్‌ క్వార్టర్‌ అంటాడు. రాజంపేటకు వస్తే రాజంపేట జిల్లా హెడ్‌ క్వార్టర్‌ అంటాడు. మరి ఇలాంటి వ్యక్తిని నమ్మొచ్చా? ఇదే రాజంపేటలో మన గంగిరెడ్డి అన్నకు చెందిన అన్నమయ్య కాలేజీని ప్రపంచంలో టాప్‌ 100 యూనివర్సిటీలతో టైఅప్‌ చేయించి ఒక వర్సిటీగా మీకు అందించాం. పింఛా ప్రాజెక్టు దాదాపు 90 శాతం పనులు పూర్తిచేశాం. అన్నమయ్య ప్రాజెక్టు పూర్తి కావాలన్నా, గాలేరు నగరి కాలువ పనులు రైల్వేకోడూరు వరకు పూర్తి చేయాలన్నా మళ్లీ మీ బిడ్డ ప్రభుత్వమే రావాలి.

రాజంపేటలో 18వ మెడికల్‌ కాలేజీ.

ఈ ప్రాంతానికి ఒక మెడికల్‌ కాలేజీ మంజూరు చేయాలని అమరన్న, మిథున్‌ ఇద్దరూ కలసి నాపై ఒత్తిడి తెస్తున్నారు. వచ్చే టర్మ్‌లో అది చేస్తానని మాట ఇస్తున్నా. రాష్ట్రంలో ఇప్పటికే 17 మెడికల్‌ కాలేజీలకు శ్రీకారం చుట్టగా, 18వ మెడికల్‌ కాలేజీ రాజంపేటలో వస్తుంది.



రాజంపేటలో సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార సభకు హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం

రోడ్డు ప్రమాద బాధితుడికి సీఎం జగన్‌ అభయం



కళ్యాణదుర్గం: కొద్ది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, మంచానికే పరిమితమైన అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం బెళుగుప్ప మండలం నరసాపురం గ్రామానికి చెందిన బి.శ్రీనివాసులుకు అండగా ఉంటానని ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో రోడ్‌ షోలో సీఎం వైఎస్‌ జగన్‌ పాల్గొన్నారు. అక్కడ స్ట్రెచర్‌పై ఉన్న శ్రీనివాసులును చూసి సీఎం జగన్‌ బస్సులో నుంచి దిగారు. నేరుగా శ్రీనివాసులు వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. గత ఏడాది నవంబర్‌ 14న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇప్పటికీ చికిత్స పొందుతున్నట్లు బాధితుడు తెలిపాడు. అనంతపురంలోని సవేరా ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నామని, ఇప్పటికే రూ.7 లక్షలకు పైగా ఖర్చయిందని కుటుంబ సభ్యులు సీఎం జగన్‌కు వివరించారు. ఇందుకు సీఎం వైఎస్‌ జగన్‌ స్పందిస్తూ.. శ్రీనివాసులు త్వరలోనే కోలుకొనేలా మెరుగైన వైద్య సేవలకు సిఫారసు చేస్తామని, వైద్య ఖర్చులను భరిస్తామని వారికి భరోసా ఇచ్చారు.

వైఎస్సార్‌సీపీకి జూనియర్‌ ఎన్టీఆర్, ప్రభాస్‌ ఫ్యాన్స్‌ మద్దతు

కర్నూలు(సెంట్రల్): వైఎస్సార్‌సీపీకి జూనియర్‌ ఎన్టీఆర్, ప్రభాస్‌ ఫ్యాన్స్‌ మద్దతు ప్రకటించారు. గురువారం సీఎం జగన్‌ కర్నూలులోని వైఎస్సార్‌ సర్కిల్‌లో ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. ఈ సభలో జూనియర్‌ ఎన్టీఆర్, ప్రభాస్‌ ఫ్యాన్స్‌ కూడా పాల్గొని తమ మద్దతు సీఎం వైఎస్‌ జగన్‌కే అని ప్లకార్డులు, జెండాలు ప్రదర్శించారు. వైఎస్‌ జగన్‌ పొలిటికల్‌ హీరో అని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి సీఎంగా వైఎస్‌ జగన్‌ గెలుపొందడం ఖాయమన్నారు. వైఎస్‌ జగన్‌తోనే పేద ప్రజల అభివృద్ధి సాధ్యమన్నారు.


ప్లకార్డులను ప్రదర్శిస్తున్న జూనియర్‌ ఎన్టీఆర్‌ ఫ్యాన్స్‌



క్లుప్తంగా...

సీఎం జగన్‌కే మా మద్దతు

- ముస్లిం మత పెద్దల ప్రకటన


సీఎం జగన్‌కు మద్దతు ప్రకటిస్తున్న ముస్లిం పెద్దలు

మచిలీపట్నంటౌన్: 'బీజేపీ నాయకులు ముస్లింలలోని పేదలకు కల్పించిన 4శాతం రిజర్వేషన్‌లను తొలగిస్తామని బహిరంగంగా ప్రకటిస్తున్నారు. ముస్లిం రిజర్వేషన్‌లు కొనసాగేందుకు అండగా ఉంటానని సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే ప్రకటించారు. అందుకే ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఆయనకు మద్దతుగా ఫ్యాన్‌ గుర్తుపై తమ ఓట్లు వేసి వైఎస్‌ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటాం..' అని పలువురు ముస్లిం మతగురువులు, ప్రముఖులు, పెద్దలు ప్రకటించారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో గురువారం ముస్లిం మతగురువులు, పెద్దలు, ప్రముఖులు ప్రత్యేకంగా సమావేశమై రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులపై చర్చించారు. తమకు అండగా నిలిచిన వైఎస్‌ జగన్‌కు, వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వాలని నిర్ణయించారు. పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్‌ వైఎస్‌ రాజశేఖరరెడ్డి పేద ముస్లింల స్థితిగతులను మెరుగుపరిచేందుకు 4శాతం రిజర్వేషన్‌లను అమలుచేశారని తెలిపారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బీజేపీ కీలక నాయకులు ముస్లింలకు 4శాతం రిజర్వేషన్‌ను తొలగిస్తామని బాహాటంగానే ప్రకటిస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. బీజేపీ నేతల ప్రకటనలను ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి తప్ప ఏ నాయకుడు ఖండించటం లేదన్నారు. రిజర్వేషన్‌ రద్దు కాకుండా తాను కృషిచేస్తానని సీఎం జగన్‌ ప్రకటించారని తెలిపారు. బీజేపీతో పొత్తులో ఉన్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ మాత్రం ఈ విషయంపై ఎలాంటి ప్రకటన చేయలేదన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎంని చేయాలి

- మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు నత్తా

పటమట(విజయవాడతూర్పు): 'దళిత, మైనారిటీల పంతం.. ఎన్‌డీఏ కూటమి రాజకీయ అంతం' అని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు నత్తా యోనారాజు స్పష్టం చేశారు. మళ్లీ జగనే సీఎం కావాలని ఆకాంక్షిస్తూ చేపట్టిన మాలమహానాడు రాష్ట్ర పర్యటన ముగింపు సందర్భంగా ఎన్టీఆర్‌ జిల్లాలోని విజయవాడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏపీలో పేద, బడుగు, బలహీన వర్గాలకు రూ.2.70లక్షల కోట్లు డీబీటీ ద్వారా ఇస్తే.. అందులో ఎస్సీలకు దాదాపు రూ.70 వేల కోట్లు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌దేనని అన్నారు. 2014లో ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టో విస్మరించి ప్రజలను మోసం చేసిన ఘనుడు చంద్రబాబు అని ధ్వజమెత్తారు.

నేతన్నలకు తోడుగా సీఎం జగన్

- వైఎస్సార్‌ టీయూసీ అధ్యక్షుడు గౌతమ్‌రెడ్డి



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో నేతన్నలకు సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి తోడుగా నిలిచి.. వారిని చేయి పట్టుకుని నడిపిస్తున్నారని వైఎస్సార్‌ టీయూసీ అధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఐదో విడతలో రాష్ట్రవ్యాప్తంగా 80,686 మంది నేతన్నల ఖాతాల్లో రూ. 193.64 కోట్లు జమ చేశారని చెప్పారు. ఐదు దఫాలుగా రూ.970 కోట్లను నేతన్నలకు అందించి వారికి తోడుగా నిలిచారని చెప్పారు. చంద్రబాబు హయాంలో 2014–19 మధ్య కాలంలో ఆత్మహత్యలు చేసుకున్న 77 నేతన్నల కుటుంబాలకు కనీసం సహాయం కూడా చేయలేదని, వైఎస్‌ జగన్‌ సీఎం అయ్యాక ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం చెల్లించారని గుర్తుచేశారు. ఆర్థిక, రాజకీయ, విద్య, మహిళా సాధికారత పరంగా బడుగులకు అన్నివిధాలా మేలు చేయడంలో అంబేడ్కర్, పూలే భావజాలాన్ని అమలు చేయడంలో దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ఏపీ ముందు వరుసలో నిలిచిందని గౌతమ్‌రెడ్డి చెప్పారు.

అలాంటి రాజకీయాలను సహించం

- ఎమ్మెల్సీ ఏసురత్నం



సాక్షి, అమరావతి: బీసీ సంక్షేమ సంఘం నేత కేసన శంకరరావు ఓ పార్టీకి వత్తాసు పలకటం సరైన విధానం కాదని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం చెప్పారు. బీసీ సంక్షేమ సంఘంలో ఎవరి అనుమతితో ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నారని నిలదీశారు. శంకరరావు రాజకీయాల్లోకి వెళ్లాలనుకుంటే బీసీ సంక్షేమ సంఘాన్ని వదిలి వెళ్లిపోవాలని అలా కాకుండా బీసీ సంఘాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయాలని చూస్తే సహించబోమన్నారు. ఆయన గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. బీసీలకు టీడీపీ ఏం న్యాయం చేసిందని ప్రశ్నించారు. జగన్‌ సీఎంగా అధికారం చేపట్టిన తర్వాతనే బీసీలకు ఎన్నో పదవులు వచ్చాయని, బీసీలను బ్యాక్‌ బోన్‌ క్యాస్ట్‌లని చూసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు.

నిషా ఎక్కించు.. మీట నొక్కించు

మద్యం మత్తుతో ఓటర్ల చిత్తుకు చంద్రబాబు కుట్ర

- పొరుగు రాష్ట్రాల నుంచి భారీగా అక్రమ మద్యం
- రూ.వెయ్యి కోట్ల గోవా మద్యం దిగుమతి చేసిన టీడీపీ
- ఆ పార్టీ నేతల ఇళ్లే అక్రమ మద్యం గోడౌన్లు
- పంపిణీకి ప్రత్యేకంగా మద్యం కమిటీల నియామకం
- ఎన్నికల్లో అక్రమాలకు బరితెగించిన 'పచ్చ'ముఠా
- మద్యం మత్తులో ఉన్న భర్తలతో అరాచకానికి బాబు ఎత్తుగడ
- తద్వారా మహిళలను బెదిరించి.. వేధించి టీడీపీకి అనుకూలంగా మలుచుకోవాలని పన్నాగం



- సాక్షి, అమరావతి

➤ కృష్ణాజిల్లా గన్నవరం మండలం మెట్లపల్లిలో టీడీపీ నేత తులసీమోహన్‌ నివాసంలో అక్రమంగా నిల్వచేసిన రూ.79 లక్షల విలువైన తెలంగాణ మద్యాన్ని స్పెషల్‌ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ బ్యూరో (ఎస్‌ఈబీ) అధికారులు ఇటీవల స్వాధీనం చేసుకున్నారు. గన్నవరం టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ప్రధాన అనుచరుడైన ఆయన నివాసంలో 1,210 బాక్సుల్లో ఉన్న 58,080 మద్యం బాటిళ్లను అధికారులు జప్తుచేశారు.

➤ ఎన్టీఆర్‌ జిల్లా నందిగామలో మరో టీడీపీ నేత భీమ వెంకటేశ్వరరావు నివాసంలో అక్రమంగా నిల్వచేసిన రూ.12.48 లక్షల విలువైన తెలంగాణ మద్యాన్ని సెబ్‌ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

..ఇవీ సెబ్‌ అధికారులు తాజాగా స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యం వివరాలు. ఎన్నికల షెడ్యూల్‌ ప్రకటించినప్పటి నుంచి పోలీసులు, సెబ్‌ అధికారులు, ఫ్లయింగ్‌ స్క్వాడ్‌ అధికారులు విస్తృతంగా జరుపుతున్న సోదాల్లో ఇప్పటివరకు రూ.28.83 కోట్ల విలువైన అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇదంతా కూడా టీడీపీ నేతలు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి రాష్ట్రంలోకి అక్రమంగా తరలిస్తున్నవే. ఇవి ఇప్పటివరకు పోలీసులు, సెబ్‌ అధికారులు స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యం నిల్వలు మాత్రమే. కానీ, పోలీసుల కళ్లుగప్పి ఇప్పటికే భారీగా అక్రమ మద్యాన్ని టీడీపీ ముఠా రాష్ట్రంలోకి తరలించేసింది. అంటే.. టీడీపీ ఎంత భారీస్థాయిలో రాష్ట్రంలోకి అక్రమ మద్యాన్ని కుమ్మరిస్తోందన్నది తేటతెల్లమవుతోంది. ఎన్నికల్లో అక్రమాలకు ఇప్పటికే నల్లధనాన్ని గుట్టలు గుట్టలుగా కుమ్మరిస్తున్న చంద్రబాబు.. ఓటర్లను చిత్తు చేసేందుకు అక్రమ మద్యాన్ని కూడా భారీగా పారిస్తున్నారు. ఇందుకోసం పకడ్బందీగా కుట్రను అమలుచేస్తున్నారు.

పొరుగు రాష్ట్రాల నుంచి రూ.వేయి కోట్ల అక్రమ మద్యం..

మద్యం ద్వారా ఓటర్లను చిత్తుచేయాలన్న కుతంత్రాన్ని అమలుచేసే బాధ్యతను కూడా బాబే తన భుజానికెత్తుకున్నారు. ఎందుకంటే రాష్ట్రంలో మద్యం అమ్మకాలన్నీ పూర్తి పారదర్శకంగా సాగుతున్నాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రైవేటు మద్యం దుకాణాల విధానాన్ని రద్దుచేసింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే దుకాణాలను ఏర్పాటుచేసింది. ఎన్నికల కోడ్‌ అమల్లోకి రావడంతో రాష్ట్రంలోని డిస్టిలరీలు, ప్రభుత్వ మద్యం దుకాణాల నిర్వహణ అంతా ఈసీ పర్యవేక్షణ కిందకు వచ్చాయి. విజయవాడలో ఎక్సైజ్‌ శాఖ కమాండ్‌ కంట్రోల్‌ సెంటర్‌ను ఏర్పాటుచేసింది. డిస్టిలరీలు, బ్రూవరీలు, బెవరేజస్‌ కార్పొరేషన్‌కు చెందిన మద్యం డిపోలు, ప్రభుత్వ మద్యం దుకాణాల్లో సీసీటీవీ కెమెరాల ద్వారా మద్యం సరఫరా, విక్రయాలను పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రంలో అక్రమ మద్యం సమకూర్చలేమని భావించిన బాబు.. పొరుగు రాష్ట్రాలపై కన్నేశారు. తెలంగాణ, కర్ణాటకల్లోని కాంగ్రెస్‌ పెద్దల అండదండలతో ఈ కుట్రకు తెరతీశారు. తక్కువ ధర ఉండే నాసిరకమైన గోవా మద్యాన్ని భారీగా అక్కడి నుంచి తెప్పించారు. ఇలా దాదాపు రూ.వేయి కోట్ల విలువైన అక్రమ మద్యాన్ని తెప్పించినట్లు తెలుస్తోంది.

మద్యం మత్తుతో చిత్తుచేయండి..

ఓటర్లను మభ్యపెట్టి ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడే తన కుతంత్రాన్ని చంద్రబాబు మరోసారి తెరపైకి తెచ్చారు. పేద, దిగువ మధ్య తరగతి ఓటర్లను లక్ష్యంగా చేసుకుని ఆయన మద్యం మాయోపాయానికి పాల్పడుతున్నారు. తాము లక్ష్యంగా చేసుకున్న ఓటర్లు ఈ సమయంలో విచక్షణా శక్తిని కోల్పోయి మద్యం మత్తులో ఉండేట్లు చేయాలన్నది ఆయన పన్నాగం. ప్రధానంగా మహిళా ఓటర్లు వైఎస్సార్‌సీపీకి పూర్తి అనుకూలంగా ఉండటం చంద్రబాబును హడలెత్తిస్తోంది. దాంతో పురుషులను గోవా మద్యం మత్తులో ముంచి వారితో మహిళలను బెదిరించి.. వేధించైనా సరే టీడీపీకి అనుకూలంగా మలచుకోవాలన్నది ఆయన ఎత్తుగడ. అందుకోసం నియోజకవర్గాల వారీగా పేద, దిగువ మధ్య తరగతి వర్గాలు ఉండే ప్రాంతాలను ప్రత్యేకంగా ఎంపిక చేశారు. అక్కడ అక్రమ మద్యాన్ని పంపిణీ చేసేందుకు నియోజకవర్గాల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశారు. వీటిని పర్యవేక్షించేందుకు హైదరాబాద్‌ కేంద్రంగా ఓ ప్రత్యేక కమిటీని నియమించారు. ఇక ఏఏ నియోజకవర్గాలకు ఏమేరకు మద్యం సరఫరా చేయాలి.. అందుకు ఏఏ మార్గాల్లో దానిని తరలించాలి.. ఎక్కడెక్కడ నిల్వచేయాలి.. ఎన్నికలకు మూడ్రోజుల ముందు మండలాలు, పంచాయతీలకు ఎలా చేర్చాలి.. అన్నదానిపై పకడ్బందీగా స్కెచ్‌ వేశారు. సాధారణంగా.. పోలింగ్‌ కోసం బూత్‌ కమిటీలను నియమించడం అన్ని రాజకీయ పార్టీలు అనుసరించే వ్యూహమే. కానీ, చంద్రబాబు అందుకు అదనంగా కేవలం మద్యం పంపిణీకి ప్రత్యేకంగా కమిటీలను నియమించడం గమనార్హం.

రాష్ట్రంలోకి రూ.వెయ్యికోట్ల నాసిరకం మద్యం..

నాసిరకమైన గోవా మద్యం తాగితే తీవ్ర అనారోగ్యానికి దారితీస్తుందని తెలిసినా సరే.. పోయేవి సామాన్యుల ప్రాణాలే కదా అన్న రీతిలో చంద్రబాబు ఎన్నికల అక్రమాలకు బరితెగించారు. ఆ విధంగా తెప్పించిన రూ.వేయి కోట్ల విలువైన గోవా మద్యాన్ని తెలంగాణ నుంచి పల్నాడు, ఎన్టీఆర్, ఏలూరు, తూర్పు గోదావరి, అల్లూరి సీతారామ రాజు జిల్లాల మీదుగా.. కర్ణాటక నుంచి శ్రీసత్యసాయి, కర్నూలు జిల్లాల మీదుగా ఏపీలోకి తరలించారు. అప్పటికే స్టాక్‌ పాయింట్లుగా గుర్తించిన టీడీపీ నేతల నివాసాలు, వ్యాపార సంస్థల గిడ్డంగుల్లోకి వాటిని చేర్చారు. పోలింగ్‌కు ఎక్కువ సమయం లేనందున ఆ గిడ్డంగుల నుంచి మండలాలు, పంచాయతీల వారీగా పంపిణీ మొదలు పెట్టారు.

జైల్లో నన్ను లేపెయ్యడానికి ప్రయత్నించారు

- విశాఖ, కురుపాం, చీపురుపల్లిలో చంద్రబాబు వ్యాఖ్యలు



సాక్షి, విశాఖపట్నం/కురుపాం/గుమ్మలక్ష్మీపురం/చీపురుపల్లి : తనను 53 రోజులు జైల్లో వేశారని, జైల్లోనే లేపెయ్యడానికి ప్రయత్నించారని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు అన్నారు. డ్రోన్లు పంపారని, ఇంకా ఏదేదో చేసి లేపెయ్యడానికి యత్నించారన్నారు. ఆయన గురువారం విశాఖ ఉత్తర నియోజకవర్గం, పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం, విజయనగరం జిల్లా చీపురుపల్లిలో జరిగిన సభల్లో మాట్లాడారు. రుషికొండను బోడిగుండు చేసి రూ.500 కోట్లతో ప్యాలెస్‌ కట్టుకున్నారని, టూరిజం గెస్ట్‌హౌస్‌కి ఎవరైనా రూ.500 కోట్లు ఖర్చు చేస్తారా అని ప్రశ్నించారు. ఇన్ని చేస్తున్నా.. మీకు కోపం, రోషం రాలేదంటూ కార్యకర్తలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. స్కూల్స్‌కి రంగులు కొడితే చదువొచ్చేస్తుందా.. ఇంగ్లిష్‌ నేర్పిస్తానని చెబుతున్నారు.. ఇంగ్లిష్‌ ఎవరికి తెలీదంటూ పేద విద్యార్థుల చదువుని ఎద్దేవా చేశారు. ప్రధాని గురించి మాట్లాడే స్థాయి బొత్సకు లేదన్నారు. బొత్స సతీమణి ఏదో వెలగబెట్టినట్లు విశాఖకు తీసుకొచ్చారని, ఆమె ఏమైనా ప్రపంచ నాయకురాలా అంటూ అహంకారపూరితంగా మాట్లాడారు.

గంటా పనికిమాలిన ఎమ్మెల్యే!

విశాఖ సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పనికిమాలిన ఎమ్మెల్యే అని తీవ్ర స్వరంతో అన్నారు. అయితే, ఉత్తర నియోజకవర్గ ప్రస్తుత ఎమ్మెల్యే టీడీపీకి చెందిన గంటా శ్రీనివాసరావే. దీంతో చంద్రబాబు వ్యాఖ్యలు చేయగానే సభకు వచ్చిన వారంతా గొల్లున నవ్వారు. పక్కనే ఉన్న విష్ణుకుమార్‌ రాజు.. ఇక్కడ ఎమ్మెల్యే టీడీపీకి చెందిన వారని చెప్పడంతో.. బాబు నాలుక్కరుచుకొని.. ఇక్కడ వైసీపీ ఇన్‌చార్జి రౌడీ అంటూ మాట్లాడారు. కాగా, గురువారం బాబు పాల్గొన్న 3 సభలకు ప్రజల నుంచి స్పందన రాలేదు. జనం లేక సభలు వెలవెలబోయాయి.

మంచి చేస్తున్న ప్రభుత్వంపై దుష్ప్రచారం

- రాజకీయ పార్టీలతో కలసి పత్రికలు, చానళ్లు దుష్ట సమాచార వ్యవస్థగా మారాయి
- సీఎం వైఎస్‌ జగన్‌ పరిపాలనతో వచ్చే పదేళ్లలో అగ్రగామిగా ఏపీ
- ల్యాండ్‌ టైట్లింగ్‌ చట్టం అద్భుతం
- ఇంటలెక్చ్యువల్‌ ఫోరం రౌండ్‌ టేబుల్‌ సమావేశంలో వక్తలు


సమావేశంలో వివిధ రంగాల ప్రముఖులు

గుంటూరు (ఎడ్యుకేషన్‌): ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వంపై రాజకీయ పార్టీలతో కలిసి కొన్ని పత్రికలు, టీవీ చానళ్లు సమాచార వ్యవస్థను దుష్ట సమాచార వ్యవస్థగా మార్చాయని వక్తలు అభిప్రాయపడ్డారు. దేశంలో ఎక్కడా ఇలాంటి పరిస్థితి లేదని, ఏపీలో మాత్రమే ఈ దుస్థితి నెలకొందని పేర్కొన్నారు. గుంటూరు బ్రాడీపేటలో 'అవర్‌ స్టేట్‌ అవర్‌ లీడర్‌–ఇండియన్‌ ఇంటలెక్చ్యువల్‌ ఫోరం' ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో సమాచార పాత్ర' అనే అంశంపై గురువారం రౌండ్‌టేబుల్‌ సమావేశం జరిగింది. అధ్యక్షత వహించిన ఫోరం అధ్యక్షుడు జి.శాంతమూర్తి మాట్లాడుతూ.. కళ్లెదుట జరుగుతున్న అభివృద్ధిని చూడలేని గుడ్డివారిలా రాష్ట్రంలో ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా మారాయన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వంపై నిత్యం బురద చల్లుతూ దుష్ప్రచారం చేయడంపై విద్యావంతులు, మేధావులు, పౌరులు స్పందించాలని కోరారు. సీఎం జగన్‌ పరిపాలనలో ఐదేళ్లుగా రాష్ట్రంలో జరుగుతున్న సుస్థిరమైన అభివృద్ధి, సంక్షేమాన్ని విజ్ఞత గల ప్రజలు గమనించాలని సూచించారు.

రాజధాని పేరుతో ప్రజల్ని వంచించారు

ఏపీ ఉన్నత విద్య ఫీజుల నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్‌ పూర్వ కార్యదర్శి డాక్టర్‌ ఎస్‌.రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ.. 2014లో చంద్రబాబు పరిపాలనపై దృష్టి పెట్టకుండా రాజధాని నిర్మాణం పేరుతో ప్రజలను మోసగించారని గుర్తు చేశారు. సీఎం వైఎస్‌ జగన్‌ పరిపాలనలో రాష్ట్రంలో సుస్థిరమైన అభివృద్ధికి బాటలు పడ్డాయన్నారు. స్వాతంత్య్రం వచ్చాక వైఎస్‌ జగన్‌ పాలనలోనే ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రుల రూపురేఖలు మారాయని, కొత్తగా 17 మెడికల్‌ కాలేజీల నిర్మాణం ద్వారా వందలాది ఎంబీబీఎస్‌ సీట్లు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. ఏపీ పాఠశాల విద్య ఫీజుల నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్‌ మాజీ సభ్యుడు ప్రొఫెసర్‌ వి.నారాయణరెడ్డి మాట్లాడుతూ.. పేద పిల్లలు అందరితో సమానంగా ఎదిగి, అవకాశాలను అందిపుచ్చుకోవాలనే ఉద్దేశంతో వైఎస్‌ జగన్‌ తెచ్చిన ఇంగ్లిష్‌ మీడియం చదువులను పెత్తందారీ భావజాలం కలిగిన ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా, కేంద్రంలో మంత్రులుగా ఉన్న వారు వ్యతిరేకించడం పేదవర్గాల అభ్యున్నతిని చూడలేని వారిగా పరిగణించాలన్నారు. ఇంటి వద్దకే పెన్షన్‌ తెచ్చి ఇచ్చే వలంటీర్లపై తప్పుడు ప్రచారం చేసిన ప్రతిపక్షాలు.. పెన్షన్‌ పంపిణీని అడ్డుకుని ఎంతోమంది చావుకు కారకులయ్యారని ధ్వజమెత్తారు. ఆర్టీసీ మాజీ ఎగ్జిక్యూటివ్‌ డైరెక్టర్‌ ఎ.కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజల మేలు కోరి పని చేస్తున్న ప్రభుత్వంపై పిచ్చిరాతలు, తప్పుడు ఆరోపణలు చేయడాన్ని ప్రజలందరూ ముక్తకంఠంతో తిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సీఎం వైఎస్‌ జగన్‌ చేసిన విద్యారంగ సంస్కరణలు ప్రభుత్వ పాఠశాలలకు ప్రాణం పోశాయన్నారు. ఆగ్జిలరీ సొసైటీ ఫర్‌ బెటర్‌ ఏపీ ప్రతినిధి మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్‌ జగన్‌ ప్రభుత్వంలో జరుగుతున్న మంచిని దాచేసి ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. ల్యాండ్‌ టైట్లింగ్‌ చట్టంపై జరుగుతున్న రాద్ధాంతంతో చంద్రబాబు, ఈనాడు ప్రజల ముందు దోషులుగా మారారన్నారు. సామాజికవేత్త పులుగు సుశీలారెడ్డి మాట్లాడుతూ.. దిశ యాప్, దిశ పోలీస్‌ స్టేషన్లు, గ్రామ, వార్డు సచివాలయాల్లో మహిళా పోలీసుల ద్వారా మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఇచ్చిన వైఎస్‌ జగన్‌ లాంటి ముఖ్యమంత్రి ఎవరూ లేరన్నారు. విశ్రాంత ప్రిన్సిపాల్‌ గాజులపల్లి రామచంద్రారెడ్డి, సామాజికవేత్తలు పి.జగన్‌మోహన్, కందిపున్నారెడ్డి, ఎ.నారాయణమూర్తి, ఇండియన్‌ బ్యాంక్‌ విశ్రాంత మేనేజర్‌ శ్రీనివాసరావు, బీఎస్‌ఎన్‌ఎల్‌ పూర్వ డీటీఈ చింతల రజిని పాల్గొన్నారు.

కాపులు, ముస్లింలకు రిజర్వేషన్లు అక్కర్లేదు

▶ మొదటి పేజీ తరువాయి

కోరుకునే వారందరికీ రిజర్వేషన్లు కల్పించడం సాధ్యమేకాదని తన మనస్సులోని మాటను కుండబద్దలు కొట్టారు. ఈ రిజర్వేషన్లకు ప్రత్యామ్నాయ మార్గాలు గురించి ఆలోచన చేయాలన్నారు. ఆ ఇంటర్వ్యూలో సంబంధిత మీడియా ఛానల్‌ ప్రతినిధి.. ముస్లింలకు సంబంధించి బీజేపీ వైఖరి గురించి పవన్‌ను ప్రశ్నించినప్పుడు, బీజేపీ ముస్లింలకు వ్యతిరేకం కాదని వ్యాఖ్యానించారు. కానీ, వాళ్లు (బీజేపీ) ముస్లిం రిజర్వేషన్లు అమలుచేయబోమని ఆ పార్టీ నేతలు నేరుగా చెబుతున్నారు కదా.. దానిపై మీరేమీ నిరాశ చెందడంలేదా అన్న ప్రశ్నకు పవన్‌ బదులిస్తూ.. ముస్లిం రిజర్వేషన్లపై బీజేపీ నేతల ప్రకటనలపట్ల తానేమీ నిరాశ, ఆందోళన చెందడంలేదని చెప్పారు. అయినా, రిజర్వేషన్ల అమలుకన్నా యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాలు పెంచేలా వివిధ అంశాల్లో శిక్షణ ఇవ్వాలని సూచించారు. రిజర్వేషన్లు కావాలని కోరుకుంటున్న అన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలన్నా సాధ్యమయ్యే పరిస్థితి కాదని పవన్‌ తేల్చి చెప్పారు. ప్రత్యేకంగా తమ సొంత (కాపు) కులం కూడా రిజర్వేషన్ల కోసం కొన్ని దశాబ్దాలుగా పోరాటం చేస్తోందన్నారు. అందరికీ రిజర్వేషన్లు ఇవ్వాలన్నా కుదరదని.. మొత్తం రిజర్వేషన్లు 50% మించకూడదని సుప్రీంకోర్టు చెప్పిందని గుర్తుచేశారు.

జగన్‌ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదు

ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం విజయవాడలో పవన్‌ పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ.. రాష్ట్రంలోని యువకుల గళాన్ని అసెంబ్లీలో బలంగా వినిపిస్తానన్నారు. వైఎస్‌ జగన్‌ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదన్నారు. మైనార్టీల ప్రాథమిక హక్కులకు తాను అండగా ఉంటానని.. కాపులకు రిజర్వేషన్లను అడుగుతున్నారని, న్యాయస్థానాల్లో ఉన్న అంశాలపై తాము మాట్లాడకూడదంటూ ఇంగ్లిష్‌ టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూకు భిన్నంగా పవన్‌ కళ్యాణ్‌ మాట్లాడారు.

రామోజీ రూ.2 వేల కోట్లు అడిగారు

- తిరుపతి బహిరంగ సభలో టీటీడీ చైర్మన్‌ భూమన ధ్వజం

సాక్షి, తిరుపతి: 'రామోజీరావు నాకు చాలా సన్నిహితులు. నేను ఆయనను 15 సార్లకుపైగా కలిశా. ఒకసారి వెళ్లి కలిసినప్పుడు రామోజీరావు.. 'కరుణాకర్‌రెడ్డి గారు.. రూ.2వేల కోట్లు జగన్‌ నుంచి ఇప్పిస్తే ఈనాడంతా మీ గురించే రాస్తాం' అన్నారు. ఇది వాస్తవం.. ఏ ప్రమాణానికైనా నేను సిద్ధం. తన బిడ్డలు, మనవళ్లపై ప్రమాణం చేసి కాదని రామోజీ చెప్పగలరా' అని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుపతిలో గురువారం నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రామోజీ కుమారుడు సుమన్‌ తనకు బాగా తెలుసన్నారు. ఒకసారి కలిసిన సమయంలో సుమన్‌ తన తండ్రి అన్నమాటలను తనకు చెప్పుకుని బాధపడ్డారన్నారు. రామోజీకి తాను పుట్టలేదన్నారని.. అటువంటి నైజం తన తండ్రిదని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతిలో తాను దోపిడీ చేసినట్టయితే ఏ విచారణకైనా సిద్ధమని సవాల్‌ విసిరారు. 1974లో రాడికల్‌ స్టూడెంట్‌ నాయకుడిగా ఉన్న సమయంలో నిధుల సేకరణ కోసం తిరుపతిలో 'చక్రపాణి' సినిమాను బెనిఫిట్‌ షోగా వేశామని తెలిపారు. అప్పుడు వర్సిటీలో చంద్రబాబుని తాను శ్రీధర్, హైకోర్టు అడ్వకేట్‌ సారథి వెళ్లి కలిశామన్నారు. ఆ సమయంలో బాబు కూర్చొని, ఆయన స్నేహితుడు పడుకుని ఉన్నాడన్నారు. సినిమా టికెట్‌ కొనుగోలు చేయాలని అడిగితే.. నిద్రిస్తున్న తన స్నేహితుడి జేబులో ఉన్న రూ.2లను బాబు దొంగిలించి తన చేతిలో పెట్టారని తెలిపారు.



అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగనే రావాలి

- సీఎం జగన్‌ సంక్షేమాన్ని కొనసాగిస్తూనే అభివృద్ధిని వేగవంతం చేస్తున్నారు
- 4 పోర్టులు, 10 ఫిషింగ్‌ హార్బర్లు నిర్మిస్తున్నారు
- రామాయపట్నం పోర్టు వద్ద భారీగా పరిశ్రమలు వస్తున్నాయి
- పోర్టులు కట్టాలన్న ఆలోచన చంద్రబాబుకు ఎందుకు రాలేదు?
- వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. సీఎం జగన్‌ సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, అభివృద్ధిని వేగవంతం చేశారని తెలిపారు. నాలుగు పోర్టులు, పది ఫిషింగ్‌ హార్బర్లు, ఆరు ఫిష్‌ ల్యాండ్‌ సెంటర్లను సీఎం జగన్‌ నిర్మిస్తున్నారని చెప్పారు. పోర్టులు పారిశ్రామికాభివృద్ధికి దోహదం చేస్తాయని, రామాయపట్నం పోర్టు పరిసర ప్రాంతాల్లో భారీ ఎత్తున పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారని వివరించారు. సముద్ర తీరం ఎక్కువగా ఉన్న రాష్ట్రంలో చంద్రబాబు ఎందుకు పోర్టులు నిర్మించే ఆలోచన చేయలేదని నిలదీశారు. 17 మెడికల్‌ కాలేజీలు నిర్మిస్తున్నారు. వీటిలో ఇప్పటికే ఐదు కాలేజీలు ప్రారంభమయ్యాయని, వచ్చే ఏడాది మరో ఐదు ప్రారంభమవుతాయని తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూల వాతావరణాన్ని సీఎం జగన్‌ తీసుకొచ్చారని చెప్పారు. ఈజ్‌ ఆఫ్‌ డూయింగ్‌ బిజినెస్‌లో దేశంలో రాష్ట్రం ఏటా అగ్రగామిగా నిలుస్తుండటమే ఇందుకు నిదర్శనమన్నారు. గత 59 నెలల్లో రూ.1.02 లక్షల కోట్లు పారిశ్రామిక పెట్టుబడుల రూపంలో రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు. వైజాగ్‌ రాష్ట్రానికి గ్రోత్‌ ఇంజన్‌ అవుతుందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగించే సీఎం జగన్‌ కావాలా, జన్మభూమి కమిటీలతో దోచుకున్న చంద్రబాబు కావాలో తేల్చుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆయన గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్‌ జగన్‌ ప్రభుత్వం గత 59 నెలలుగా రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై పవర్‌ పాయింట్‌ ప్రజెంటేషన్‌ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'వైఎస్‌ జగన్‌ అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లారు. వలంటీర్ల వ్యవస్థ ద్వారా పథకాలను ఇంటి వద్దకే లబ్ధిదారులకు అందించారు. గత 59 నెలల పాలనలో సంక్షేమ పథకాల ద్వారా రూ.2.70 లక్షల కోట్లను పేదల ఖాతాల్లో జమ చేశారు. ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో రూ.20 కోట్ల నుంచి రూ. 30 కోట్లు ప్రజలకు చేరాయి. సీఎం జగన్‌ 16 లక్షల మంది మహిళలకు వైఎస్సార్‌ చేయూత పథకం ద్వారా రూ.75 వేలు అందించారు. వాటిని సద్వినియోగం చేసుకున్న మహిళలు వ్యాపారాలు చేస్తూ సంపాదనను మెరుగుపర్చుకుంటున్నారు. సీఎం జగన్‌ సంక్షేమ పథకాల వల్ల కోటికి పైగా కుటుంబాలు వాటి కాళ్లపై అవి నిలబడే ప్రయత్నం చేస్తున్నాయి. రాష్ట్రంలో పేదరికం చంద్రబాబు హయాంలో 11.77 శాతం ఉంటే.. ఇప్పుడు 4.19 శాతానికి తగ్గింది. రాష్ట్రం అభివృద్ధి చెందిందనడానికి ఇదొక నిదర్శనం' అని తెలిపారు.

'చంద్రబాబు ప్రభుత్వ హయాంలో డ్వాక్రా సంఘాలు బాగా దెబ్బతిన్నాయి. వైఎస్‌ జగన్‌ అధికారంలోకి వచ్చిన తర్వాత డ్వాక్రా సంఘాల మహిళలు 2019 ఏప్రిల్‌ 11 నాటికి బకాయిపడిన రూ.25 వేల కోట్లను వారి ఖాతాల్లో జమ చేశారు. డ్వాక్రా సంఘాల్లో సభ్యుల సంఖ్య 1.15 కోట్లకు పెరిగింది. ఇది ఆల్‌ ఇండియా రికార్డు. సీఎం జగన్‌ గ్రామాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్‌ క్లినిక్‌లు నిర్మించారు. ఇంటి స్థలం లేని 31 లక్షల మంది అక్కాచెల్లెమ్మలకు ఇంటి స్థలం ఇచ్చారు. వారి సొంతింటి కలను సాకారం చేస్తూ పక్కా ఇళ్లు నిర్మిస్తున్నారు' అని వివరించారు.

జీఎస్‌డీపీ 4.87 శాతానికి పెరుగుదల

చంద్రబాబు హయాంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) 4.47 శాతం ఉంటే.. వైఎస్‌ జగన్‌ హయాంలో జీఎస్‌డీపీ 4.87 శాతానికి పెరిగింది. దేశ జీడీపీలో అత్యధిక జీఎస్‌డీపీ వాటా ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌ది నాలుగో స్థానం. ఇది అభివృద్ధి కాదా? కోవిడ్‌ రెండేళ్లు ఉన్నా ఎలా సాధ్యమైంది? ప్రభుత్వం నుంచి ఎప్పటికప్పుడు ఇవ్వాల్సిన పథకాలు సకాలంలో ఇవ్వడంతో ఎకానమీ యాక్టివిటి పెరగడంతో అభివృద్ధి జరిగింది. దాని వల్లే జీఎస్‌డీపీ పెరిగింది. వైఎస్‌ జగన్‌ అధికారంలోకి వచ్చాక ఎంఎస్‌ఎంఈలు 1.9 లక్షల నుంచి 7 లక్షలకు పెరిగాయి. భారీ పరిశ్రమలు వచ్చాయి. ఉపాధి అవకాశాలు పెరిగాయి. దాంతో నిరుద్యోగం 5.2 శాతం నుంచి 4.1 శాతానికి తగ్గింది. ఇది అభివృద్ధి కాదా? రాష్ట్ర అప్పులు జీఎస్‌డీపీలో టీడీపీ హయాంలో 7.5 శాతం ఉంటే.. వైఎస్సార్‌సీపీ హయాంలో 5.5 శాతం మాత్రమే. కేంద్రం అప్పు జీడీపీలో 6.6 శాతంగా ఉంది. రాష్ట్రంలో మూలధన వ్యయం (క్యాపిటల్‌ ఎక్స్పెండిచర్‌) టీడీపీ హయాంలో రూ.12 వేల కోట్లు ఉంటే.. వైఎస్సార్‌సీపీ హయాంలో రూ.15 వేల కోట్లకు పెరిగింది. ఇవన్నీ కేంద్రం చెప్పిన లెక్కలే. ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి వచ్చి అంతా కేంద్రమే ఇచ్చిందని అంటున్నారు. కానీ.. కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో రాష్ట్రానికి వచ్చే సాయం తగ్గింది. అయినా సరే రాష్ట్రాన్ని సీఎం జగన్‌ అభివృద్ధి పథంలో నిలపగలిగారు' అని తెలిపారు.

ఏపీపై మోదీ వ్యాఖ్యలు ఆయనకే వర్తిస్తాయి

సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఏచూరి

సాక్షి, అమరావతి: ఏపీలో నూరుశాతం అవినీతి, జీరో అభివృద్ధి ఉందని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు ఆయనకే వర్తిస్తాయని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చెప్పారు. దేశంలో మోదీ పాలనలో నూరుశాతం అవినీతి, జీరో అభివృద్ధి ఉన్నాయని పేర్కొన్నారు. ఆయన గురువారం విజయవాడలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఏచూరి మాట్లాడుతూ దేశంలోను, ఏపీలోను డబుల్‌ ఇంజిన్‌ సర్కార్‌ వస్తే డబుల్‌ గ్రోత్‌ వస్తుందని మోదీ చెబుతున్నారని, అదే జరిగితే ప్రజలకు ఇక్కట్లు తప్పవని చెప్పారు. ఏపీలో బీజేపీతో పొత్తు వల్ల టీడీపీకి లాభం కంటే నష్టమే ఎక్కువ అని పేర్కొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చేస్తారు

బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీలేదని, దీంతో చెప్పుకొనేది లేక మతోన్మాదం అంశాన్ని తెర మీదకు తెచ్చి ప్రజల భావోద్వేగాలను ఉపయోగించుకుని లబ్ధిపొందాలని చూస్తోందని ఏచూరి విమర్శించారు. పొరపాటున బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే దేశంలో రాజ్యాంగాన్ని, ప్రస్తుత చట్టాలను సమూలంగా మార్చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. నల్లధనం లేకుండా చేస్తానని చెప్పిన ప్రధాని ఇప్పుడు అదానీ, అంబానీ.. కాంగ్రెస్‌కు నల్లడబ్బు ఇస్తున్నారని చెబుతున్నారన్నారు. అంటే దేశంలో ఇంకా నల్లడబ్బు ఉందని మోదీ ఒప్పుకొన్నారన్నారు. కంపెనీలపై ఈడీ దాడులు చేయడం, ఆ కంపెనీలు ఎన్నికల బాండ్ల రూపంలో బీజేపీకి వందల కోట్లు ఇవ్వడం జరిగిపోయాయని, ఈ పద్ధతుల్లో అవినీతిని మోదీ చట్టబద్ధం చేశారన్నారు.

ఒక్క మార్కూ వదల్లేదు!

నూటికి నూరు శాతం అంకితం



చదువుల తల్లి సరస్వతే అయినా ఆడపిల్ల చదువుకు వెనుకా ముందు ఆలోచించేవారు ఇంకా ఉన్నారు. అలాంటి వారందరూ అంకితను చూసి ఆలోచన మార్చుకోవాలి. ఎందుకంటే కర్నాటక రైతు బిడ్డ అంకిత పదవ తరగతి ఫలితాల్లో 625కు 625 మార్కులు తెచ్చుకుంది. రాష్ట్రం మొత్తం మీద సెంట్ పర్సెంట్ వచ్చింది అంకితకే. ఇలాంటి అంకితలు ఎందరో ఉంటారు చదువులో ప్రోత్సహిస్తే.

మే 9 వ తేదీ.

ఆ ఫోన్ వచ్చేసరికి బసప్ప పొలంలో ఉన్నాడు.

అవతలి వైపు ఉన్నది స్కూల్ టీచరు.

'బసప్ప గారు మీ అమ్మాయికి పదవ తరగతిలో స్టేట్ ఫస్ట్ మార్కులు వచ్చాయి'

'ఓ.. ఎన్ని మార్కులు వచ్చాయి సార్?'

'ఎన్ని వచ్చాయి ఏంటి బసప్ప గారు. అంతకు మించి వేయలేక 625కు 625 వేశారు. అంత బాగా చదివింది మీ అమ్మాయి. ఇన్ని మార్కులు ఇంకెవరికీ రాలేదు'...

కర్నాటకలోని బాగల్‌కోట్‌కు దాదాపు గంట దూరంలో ఉండే చిన్న పల్లె వజ్రమట్టి. ఆ ఊరే బసప్పది. ఆరెకరాల రైతు. పెద్దమ్మాయి అంకిత. ఇంకా ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. వార్త తెలిశాక ఇంటికి ఆఘమేఘాల మీద చేరుకున్నాడు. మరి కాసేపటిలో ఊరు ఊరంతా ఆ ఇంటి ముందే ఉంది. సందడి చేసింది. కోలాహలం సృష్టించింది. పులకరించింది. మరి ఒక చిన్న పల్లెటూరి నుంచి అంత బాగా చదివితే ఆ అమ్మాయిని ఆశీర్వదించకుండా ఎలా? అంకితను చూసి ప్రతి ఒక్కరూ మెటికలువిరవడమే.



• తల్లిదండ్రులు గీత, బసప్పలతో అంకిత

హాస్టల్‌లో ఉండి

అంకిత తన ఊరికి నలభై నిమిషాల దూరంలో ఉన్న ముధోల్‌లోని ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుకుంది. స్కూల్ హాస్టల్‌లో ఉండి చదువుకుంటూనే సెలవుల్లో ఇంటికి వచ్చేది. 'నేను సెల్‌ఫోన్ వాడను. ఏ రోజు పాఠాలు ఆ రోజు చదువుకుంటాను. డిజిటల్ లైబ్రరీలో అదనపు మెటీరియల్ చదివాను. ఉదయం ఐదుకు లేస్తాను. మళ్లీ రాత్రి చదువుతూనే నిద్రపోతాను. ఇంట్లో ఉంటే ఇంటి పనులు ఏవో ఒకటి చేయాల్సి వస్తుంది. కాని హాస్టల్‌లో ఉంటే చదువు తప్ప వేరే పనేముంది. నా పాఠాలు అయ్యాక ఆడుకోవడం కూడా నేను మానలేదు. మా స్కూల్ టీచర్లు ముందు నుంచి నాకు మంచి మార్కులు వస్తాయని ఊహించారు. వారు నాకు అన్ని విధాల సపోర్ట్ చేస్తూ వచ్చారు. నాకు సెంట్ పర్సెంట్ వచ్చినందుకు ఆనందమే. కాని నా కంటే మా అమ్మానాన్నలు, స్కూల్ టీచర్లు ఎక్కువ సంతోషపడటం నాకు ఎక్కువ ఆనందాన్ని ఇచ్చింది. మా స్కూల్‌లో మంచి క్రమశిక్షణ ఉంటుంది. అందువల్లే నేను బాగా చదివాను' అని చెప్పింది అంకిత.

ఐ.ఏ.ఎస్. కావాలని

'మా అమ్మాయి బాగా చదువుతుందనుకున్నాము గాని ఇంత బాగా చదువుతుందని అనుకోలేదు. మేము ఇక ఆమె ఎంత చదవాలంటే అంత చదివిస్తాము. ఏది చదవాలన్నా ఎంత కష్టమైనా చదివిస్తాము' అన్నారు బసప్ప, అతని భార్య గీత. భర్తతో పాటు పొలానికి వెళ్లి పని చేసే గీత కూతురిని చూసి మురిసిపోతోంది.

'నేను ఇంటర్‌లో సైన్స్ చదివి ఇంజనీరింగ్ చేయాలనుకుంటున్నాను. ఆ తర్వాత ఐ.ఏ.ఎస్. చేస్తాను' అంది అంకిత.

ముఖ్యమంత్రి ప్రశంస

అంకితకు వచ్చిన మార్కుల గురించి విని కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అభినందనలు తెలియచేశారు. ఇంకా బాగల్‌కోట్ ప్రభుత్వ అధికారులు ప్రశంసలు తెలియచేశారు. ఇక కర్నాటక డెప్యూటీ చీఫ్ మినిస్టర్ డి.కె.శివకుమార్ తానే స్వయంగా ఇంటికి వచ్చి అభినందిస్తానని కబురు పంపారు. అంకిత విజయం బాగా చదివే అమ్మాయిలందరికీ అంకితం.





వేసవిలో కాటన్ డ్రెస్సుల ప్రాముఖ్యత గురించి తెలిసిందే. అలాగే, ఈ సీజన్‌కి టెక్స్‌టైల్ జ్యువెలరీ అంతే స్పెషల్‌గా ఉంటుంది. ఎంచుకునే ఫ్యాబ్రిక్ ఏదైనా చేతితో రూపొందించే ఈ జ్యువెలరీ కొనుగోలు ఖర్చు తక్కువే. అలాగే, ఎవరికి వారు నచ్చినట్టు ఇంట్లోనూ తయారుచేసుకోవచ్చు. యువతను ఎప్పుడూ ప్రత్యేకంగా ఉంచే ఈ స్పెషల్ జ్యువెలరీ అంతే తాజాదనపు అనుభూతిని సొంతం చేస్తుంది.

సీజనల్ స్పెషల్

ప్రకృతికి దగ్గరగా!

పువ్వులంటేనే ప్రకృతి తెలియపరిచే ప్రేమ భాష. డిజైనర్ స్టూడియోలలో వాడగా ఉపయోగించిన మెటీరియల్‌తో అందమైన పూలను తయారుచేయవచ్చు. వాటిని పూసలు, జరీ దారాలతో ఆభరణాలుగా మార్చవచ్చు. ఈ పువ్వుల ఆభరణాలు దుస్తుల అందాన్ని మరింతగా పెంచుతాయి.

ఫ్యాబ్రిక్ ఎంపిక

పాదం నుంచి తల వరకు ప్రతి ఆభరణాన్ని వస్త్రాలంకరణతో మెప్పించవచ్చు. చందేరీ, సిల్క్, నెటెడ్, కాటన్ వంటి ఏ మెటీరియల్ అయినా ఈ ఆభరణాల తయారీలో ఉపయోగించవచ్చు.



బన్ స్టిక్

కాటన్ దారాలు, క్లాత్‌తో తయారుచేసిన పువ్వులను ఉపయోగించి చేసిన బన్ క్లిప్స్ వేసవి సీజన్‌కి ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి.

కంఠాభరణాలు

గార్మెంట్స్, బీడ్స్, జరీ లేదా కాటన్ దారాలను ఉపయోగించి చేసిన నెక్ పీస్‌లు సంప్రదాయ చీరల మీదకే కాదు వెస్టర్న్ డ్రెస్సుల మీదకూ ప్రత్యేక హంగుగా నిలుస్తున్నాయి.

ఎంపిక చేసుకున్న ఫ్యాబ్రిక్‌కి కాంబినేషన్‌గా సిల్వర్ లేదా ఇతర లోహాలతో తయారైన మువ్వలు, గవ్వలు, జూకాలను జత చేయవచ్చు. దీని వల్ల ఈ జ్యువెలరీకి మరిన్ని హంగులు అమరుతాయి.

హెయిర్ కేర్

చుండ్రు వదలాలంటే...



● రెండు టీ స్పూన్‌ల నిమ్మరసాన్ని తీసుకుని ఒక టీస్పూన్ రసాన్ని తలకు (జుట్టు కుదుళ్లకు) పట్టించి పది నిమిషాల తర్వాత తలస్నానం చేయాలి. మరొక టీ స్పూన్ రసంలో కప్పు నీటిని కలిపి తలస్నానం పూర్తయిన తర్వాత తల మీద (స్కాల్ప్‌కు పట్టేలా) పోసుకోవాలి.

● వారం పాటు తలకు ఆలివ్ ఆయిల్ రాస్తే చుండ్రు వదులుతుంది. రోజూ తలస్నానం చేసే వాళ్లు రాత్రి పడుకునే ముందు ఆలివ్ ఆయిల్ పెట్టి ఉదయం తలస్నానం చేయవచ్చు.

● రెండు టేబుల్ స్పూన్‌ల కొబ్బరి నూనెలో అంతే మోతాదు నిమ్మరసం కలిపి తలకు పట్టించి పది నిమిషాల సేపు మర్దన చేయాలి. మర్దన చేసిన తర్వాత ఇరవై నిమిషాలకు మామూలు షాంపూ లేదా కుంకుడుకాయ రసంతో తలస్నానం చేయాలి.

● టేబుల్ స్పూన్ మెంతులను రాత్రి నానబెట్టి ఉదయం మిక్సీలో మెత్తగా గ్రైండ్ చేసి అందులో నిమ్మరసం (ఒక కాయ) కలిపి తలకు పట్టించాలి. అరగంట తర్వాత తలస్నానం చేయాలి. తలకు మెంతుల పేస్ట్ పెట్టినప్పుడు కొద్దిగా తేమగా ఉండగానే తలస్నానం చేయాలి. పూర్తిగా ఎండిపోయే వరకు ఉంచితే జుట్టుకు పట్టేసిన మెంతుల పేస్టును వదిలించడం కష్టం.

● కప్పు పుల్లటి పెరుగులో టీ స్పూన్ నిమ్మరసం కలిపి తలకు పట్టించాలి. ఆరిన తర్వాత తలస్నానం చేయాలి.

● చుండ్రును వదిలించడంలో వేపాకు కూడా బాగా పని చేస్తుంది. వేపనూనె తలకు పట్టించి పది నిమిషాల సేపు మర్దన చేయాలి. ఆ తర్వాత తలస్నానం చేయాలి. వేప నూనె లేకపోతే వేపాకు రసం పట్టించి మర్దన చేయవచ్చు.

బ్యూటిప్స్

మృదువైన హస్తాల కోసం...

- పులిసిన పెరుగుపైన ఉండే మీగడ తీసుకుని చేతులకి మసాజ్ చేస్తూ ఉంటే చేతులు మృదువుగా ఉంటాయి. పెట్రోలియమ్ జెల్లీతో కూడా మసాజ్ చేసుకోవచ్చు.
- ఆలివ్ ఆయిల్ ఒక చెంచా, నిమ్మరసం ఒక చెంచా, గ్లిజరిన్ ఒక చెంచా, గోధుమరవ్వ రెండు చెంచాలు, పాలు ఒక చెంచా కలిపి చేతులకి రాసుకుని గంట తర్వాత వేడి నీటితో శుభ్రంగా కడుక్కోవాలి.



- స్పూను దానిమ్మరసం, స్పూను టొమోటో గుజ్జు కలిపి దానిలో కొన్ని గ్లిజరిన్ చుక్కలు కలిపి చేతులకి పట్టించి ఒక గంట అయిన తర్వాత కడుక్కుంటే చేతులు చక్కగా మెరుస్తాయి.
- రెండు స్పూన్ల దానిమ్మరసంలో స్పూను పంచదార కలిపి చక్కెర కరిగిన తర్వాత చేతులకి పట్టించి నెమ్మదిగా మసాజ్ చేస్తే చేతులు నున్నగా ఉంటాయి.
- చెంచా బాదం పొడిలో తగినన్ని పాలు కలిపి పేస్ట్ చేసుకొని చేతులకి రాసుకొని పావుగంట తర్వాత కడుక్కోవాలి.
- నారింజ రసం రెండు చెంచాలు, తేనె రెండు చెంచాలు కలిపి చేతులకి రాసుకొని ఇరవై నిమిషాల తర్వాత వేడి నీటితో కడుక్కోవాలి.
- రెండు చెంచాలు గ్లిజరిన్, రెండున్నర చెంచాలు రోజ్ వాటర్ కలిపి చేతులకి మసాజ్ చేస్తే చేతులు మృదువుగా ఉంటాయి.
- రాత్రి పడుకోబోయే ముందు చేతులకి బేబీ ఆయిల్ పూసి మృదువుగా మసాజ్ చేస్తే చేతులు కోమలంగా ఉంటాయి.

వంటిల్లు

సిప్ సిప్పులోనూ... రుచి అదే చల్లదనం!

ఈ కాలంలో ఏమి తిన్నా... చల్లగా తినాలని ఉంటుంది. సీజనల్ ఫ్రూట్స్ అన్నింటినీ రుచి చూడాలనీ ఉంటుంది. ఆరోగ్యాన్నిచ్చే పండ్లు పాలతో చల్లని డ్రింక్స్ సిప్ చేద్దాం.



థండయ్ కుల్ఫీ



కావలసినవి: వెన్న తీయని పాలు – 2 కప్పులు
కోవా– 100 గ్రాములు ; కండెన్స్‌డ్ మిల్క్ – కప్పు; పాల పొడి– పావు కప్పు ; బాదం – 10 ; గసగసాలు – టేబుల్ స్పూన్ ; మిరియాలు – 5 ; యాలకులు – 2 ; సోంపు – టీ స్పూన్.

తయారీ: ● బాదం పప్పులను నానబెట్టి తొక్క వలిచి పలుకుగా గ్రైండ్ చేయాలి ● గసగసాలను పది నిమిషాల సేపు నీటిలో నానబెట్టి గ్రైండ్ చేయాలి. అవి ఒక మోస్తరుగా మెదిగిన తర్వాత అందులోనే మిరియాలు, యాలకులు, సోంపు వేసి అవి కూడా మెత్తగా మెదిగే వరకు గ్రైండ్ చేయాలి ● పాలను ఒక వెడల్పాటి పాత్రలో పోసి మరిగించాలి. కాగిన పాలలో కోవా, కండెన్స్‌డ్ మిల్క్, పాలపొడి వేసి కలిపి సన్న మంట మీద మరిగించాలి. ఇవి మరిగినంత సేపూ అడుగుపట్టకుండా గరిటెతో అడుగు వరకు కలుపుతూ ఉండాలి. ఈ మిశ్రమం చిక్కబడిన తర్వాత అందులో ముందుగా గ్రైండ్ చేసి పెట్టుకున్న గసగసాల మిశ్రమాన్ని, బాదం పలుకులను వేసి కలుపుతూ ఐదు నిమిషాల సేపు మరగనిచ్చి దించేయాలి. చల్లారిన తర్వాత మిశ్రమాన్ని కుల్ఫీ మౌల్డ్‌లో పోసి ఫ్రీజర్‌లో పెట్టాలి. సెట్ అవడానికి 8 గంటలు పడుతుంది. డ్రింక్‌గా తాగాలంటే గంట చాలు.

వాటర్ మెలన్ గోలా

కావలసినవి: పుచ్చకాయ – ఒకటి (మీడియం సైజు); చక్కెర– టేబుల్ స్పూన్ ; నిమ్మకాయ – 1 (రసం తీసుకోవాలి) ; ఉప్పు – చిటికెడు ; చాట్ మసాలా – చిటికెడు ; ఐస్ క్యూబ్‌లు – 4.

తయారీ: ● పుచ్చకాయ ముక్కల్లో చక్కెర, ఉప్పు, నిమ్మరసం, చాట్ మసాలా, ఐస్ క్యూబ్‌లు వేసి మిక్సీలో బ్లెండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని నేరుగా గ్లాసులో పోసుకుని తాగవచ్చు లేదా ఐస్ క్యాండీగా కావాలంటే మౌల్డ్‌లో పోసి ఎనిమిది గంటల పాటు ఫ్రీజర్‌లో పెట్టాలి. ఫ్రీజర్‌లో నుంచి తీసిన తర్వాత మౌల్డ్ నుంచి ఐస్ క్యాండీని వేరు చేసి పిల్లలకివ్వడమే. క్యాండీ మధ్యలో విరిగిపోకుండా సులువుగా బయటకు రావాలంటే మౌల్డ్‌ను పది సెకన్లపాటు గోరువెచ్చటి నీటిలో పెట్టాలి.



ఆమ్ర శ్రీఖండ్

కావలసినవి: చిక్కటి పెరుగు – 3 కప్పులు ; చక్కెర – ఒకటిన్నర కప్పులు ; మామిడి పండ్లు – 2 (పెద్దవి) ; యాలకుల పొడి – పావు టీ స్పూన్ ; కుంకుమ పువ్వు – చిటికెడు ; బాదం పప్పు – పది (పలుకులు చేయాలి).

తయారీ: ● మామిడి పండ్ల తొక్క తీసి ముక్కలు చేయాలి. మిక్సీ జార్‌లో మామిడి ముక్కలు, పెరుగు, యాలకుల పొడి, కుంకుమ పువ్వు, చక్కెర వేసి మెత్తగా అయ్యే వరకు బ్లెండ్ చేయాలి ● ఈ మిశ్రమాన్ని రెండు గంటల పాటు ఫ్రిజ్‌లో పెట్టాలి ● ఫ్రిజ్‌లో నుంచి తీసి కప్పులో లేదా గ్లాసులో పోసి బాదం పలుకులతో గార్నిష్ చేసి సర్వ్ చేయాలి. పిల్లలు దీనిని పూరీ, చపాతీల్లోకి కూడా ఇష్టపడతారు.

భాపా ఆమ్ దోయి

కావలసినవి: చిక్కటి పెరుగు – ఒకటిన్నర కప్పులు ; కండెన్స్‌డ్ మిల్క్ – 6 టేబుల్ స్పూన్‌లు ; క్రీమ్ – ఒకటిన్నర కప్పు ; మామిడి పండు గుజ్జు – అర కప్పు; యాలకుల పొడి – పావు టీ స్పూన్.

తయారీ: ● వీటన్నింటినీ ఒక పాత్రలో వేసి సమంగా కలిసే వరకు బాగా చిలకాలి. ఈ మిశ్రమాన్ని మట్టి పాత్రలో పోసి అల్యూమినియం ఫాయిల్‌తో కవర్ చేయాలి ● ప్రెషర్ కుక్కర్‌లో స్టాండ్ పెట్టి నీరు పోసి ఐదు నిమిషాల సేపు వేడి చేయాలి. నీరు మరిగి ఆవిరి రావడం మొదలైన తర్వాత మట్టి పాత్రను జాగ్రత్తగా స్టాండ్ మీద పెట్టి కుక్కర్ మూత పెట్టి స్టవ్ ఆపేయాలి ● అర గంట తర్వాత తీసి చల్లారనిచ్చి ఫ్రిజ్‌లో రెండు గంటల సేపు పెడితే ఆమ్ దోయి రెడీ.





కన్నప్ప సెట్స్‌లో...


వరుస పాన్ ఇండియా చిత్రాలతో దూసుకెళుతున్న హీరో ప్రభాస్ తాజాగా 'కన్నప్ప' చిత్రం షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. విష్ణు మంచు హీరోగా రూపొందుతున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్‌లపై మంచు మోహన్‌బాబు ఈ సినిమా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌బాబు, మోహన్ లాల్, శరత్ కుమార్, బ్రహ్మానందం వంటి వారు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే అక్షయ్ కుమార్, మోహన్‌బాబు, మోహన్ లాల్, శరత్‌కుమార్ తమ పాత్రలకు సంబంధించిన చిత్రీకరణలను పూర్తి చేశారు. తాజాగా ప్రభాస్ 'కన్నప్ప' సెట్స్‌లోకి అడుగుపెట్టారు. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయనకి సాదర స్వాగతం పలికింది యూనిట్. ''విష్ణు మంచు కలల ప్రాజెక్టుగా 'కన్నప్ప' రూపొందుతోంది. శివ భక్తుడైన భక్త కన్నప్ప అచంచలమైన భక్తిని, విశ్వాసాన్ని చూపించబోతున్నాం. ఆకర్షణీయమైన విజువల్స్, అద్భుతమైన కథా కథనాలతో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ షెల్డన్ చౌ, యాక్షన్ డైరెక్టర్ కెచా ఖంపక్డీ వంటి వారు 'కన్నప్ప'కి పని చేస్తున్నారు.

● ప్రభాస్





కళారంగానికి చేసిన సేవలకుగాను ప్రముఖ నటుడు చిరంజీవి, ప్రముఖ నటి వైజయంతీ మాల బాలి పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. గురువారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ప్రముఖ తమిళ నటుడు విజయ్‌కాంత్ మరణించడంతో ఆయన సతీమణి ప్రేమలత పద్మభూషణ్ అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, పలువురు కేంద్ర మంత్రులతో పాటు చిరంజీవి కుటుంబ సభ్యులు సురేఖ, రామ్‌చరణ్, ఉపాసన హాజరయ్యారు.



● ధనుష్

లొంగని రాక్షసుడు

ధనుష్ హీరోగా నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'రాయన్'. సందీప్ కిషన్, కాళిదాసు జయరామ్ లీడ్ రోల్స్‌లో నటించారు. కళానిధి మారన్ నిర్మించారు. ఈ సినిమాను తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జూన్ 13న రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించి, 'అడంగాద అసురన్ (లొంగని రాక్షసుడు) పాట లిరికల్ వీడియోను విడుదల చేశారు. ఈ పాటకు లిరిక్స్ రాయడంతో పాటు ఈ చిత్ర సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్‌తో కలిసి పాడారు ధనుష్. ''అడంగాద అసురన్' పాటను ఏఆర్ రెహమాన్‌గారు రెడీ చేసినప్పట్నుంచి, మీతో (ప్రేక్షకులు) ఈ పాటను షేర్ చేసుకునేందుకు ఎదురు చూస్తున్నాను. ఈ పాటను ఇప్పుడు రిలీజ్ చేశాం'' అంటూ 'ఎక్స్'లో షేర్ చేశారు ధనుష్.

డబుల్ ధమాకా



● విజయ్ దేవరకొండ

హీరో విజయ్ దేవరకొండ క్రేజీ ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉన్నారు. గురువారం (మే 9) తన బర్త్ డే సందర్భంగా మరో రెండు కొత్త చిత్రాల అప్‌డేట్స్‌తో అభిమానులకు డబుల్ ధమాకా ఇచ్చారు విజయ్ దేవరకొండ. వాటిలో ఓ చిత్రానికి 'రాజావారు రాణిగారు' మూవీ ఫేమ్ రవికిరణ్ కోలా దర్శకత్వం వహించనున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌పై (ఎస్వీసీ) 'దిల్' రాజు, శిరీష్ నిర్మించనున్నారు. విజయ్ హీరోగా 'దిల్' రాజు, శిరీష్ నిర్మించిన 'ది ఫ్యామిలీ స్టార్' ఏప్రిల్ 5న విడుదలైంది. మరోసారి విజయ్ హీరోగా ఎస్వీసీ సంస్థ తన 59వ చిత్రాన్ని ప్రకటించింది. ఈ సినిమా ప్రకటన సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్‌లో విజయ్ కత్తి పట్టుకుని, వయొలెంట్ మోడ్‌లో ఉన్నారు. 'కత్తి నేనే, నెత్తురు నాదే, యుద్ధం నాతోనే..' అనే క్యాప్షన్ ఇచ్చారు. ''రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంతో పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా రూపొందనున్న ఈ చిత్రం పూర్తి వివరాలు త్వరలో తెలియజేస్తాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది.

మైత్రీతో మూడోసారి... 'డియర్ కామ్రేడ్, ఖుషి' వంటి సక్సెస్‌ఫుల్ సినిమాల తర్వాత మైత్రీ మూవీ మేకర్స్, విజయ్ దేవరకొండ కాంబినేషన్‌లో మూడో సినిమా 'వీడీ 14' (వర్కింగ్ టైటిల్) ప్రకటన వచ్చింది. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాని నిర్మించనున్నారు. 'టాక్సీవాలా' వంటి సూపర్ హిట్ చిత్రం తర్వాత విజయ్ దేవరకొండ, డైరెక్టర్ రాహుల్ సంకృత్యాన్ కాంబినేషన్‌లో ఈ చిత్రం రూపొందనుంది. ''పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా 'వీడీ 14' తెరకెక్కనుంది. 19వ శతాబ్దం నేపథ్యంతో 1854 నుంచి 1978 మధ్య కాలంలో జరిగిన వాస్తవ చారిత్రక ఘటనల ఆధారంగా ఈ సినిమాను రూపొందించనున్నాం. త్వరలో మరిన్ని వివరాలు వెల్లడిస్తాం'' అన్నారు మేకర్స్.

కృష్ణమ్మ నదిలో మలుపుల్లా...



● సత్యదేవ్, వీవీ గోపాలకృష్ణ

సత్యదేవ్ హీరోగా నటించిన చిత్రం 'కృష్ణమ్మ'. ఈ చిత్రంలో అతీరా రాజ్ హీరోయిన్. దర్శకుడు కొరటాల శివ సమర్పణలో వీవీ గోపాలకృష్ణ దర్శకత్వంలో కృష్ణ కొమ్మాలపాటి నిర్మించిన ఈ చిత్రం నేడు విడుదలవుతోంది. ఈ సందర్భంగా గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో సత్యదేవ్ మాట్లాడుతూ– ''వించిపేట భద్ర, శివ, కోటి అనే ముగ్గురి స్నేహితుల నేపథ్యంలో సాగే కథ ఇది. కథ ప్రధానంగా 2003–2015 మధ్యకాలంలో జరుగుతుంది. కొంతకాలంగా నేను ఎదురు చూస్తున్న మంచి హిట్ 'కృష్ణమ్మ'తో లభిస్తుందని నమ్ముతున్నాను'' అన్నారు. ''రాజకీయాలు, రౌడీయిజం అంశాలు 'కృష్ణమ్మ' సినిమాలో లేవు. విజయవాడను మరో కోణంలో చూసేలా ఈ చిత్రం ఉంటుంది. హ్యూమన్ ఎమోషన్స్‌కు పెద్ద పీట వేశాం. కృష్ణమ్మ నదిలో ఎలా అయితే మలుపులు ఉంటాయో భద్ర, కోటి, శివ జీవితాల్లో కూడా మలుపులు ఉంటాయి. ఈ మలుపులను థియేటర్స్‌లో చూడండి'' అన్నారు వీవీ గోపాలకృష్ణ.

సికందర్‌తో జోడీ

సికందర్‌తో జోడీ కట్టారు హీరోయిన్ రష్మికా మందన్నా. బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్, ఏఆర్ మురుగదాస్ కాంబినేషన్‌లో రూపొందనున్న యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'సికందర్'. సాజిద్ నడియాడ్ వాలా ఈ సినిమాను నిర్మించనున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా రష్మికా మందన్నా నటించనున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. ''కొంతకాలంగా నా నెక్ట్స్ మూవీ ఏంటని అడుగుతున్నారు. 'సికందర్'లో నటించనున్నాను. ఈ విషయాన్ని సర్‌ప్రైజ్‌గా ఫీలవుతారని అనుకుంటున్నాను. 'సికందర్'లో భాగం కావడం గౌరవంగా భావిస్తున్నాను'' అని రష్మికా మందన్నా పేర్కొన్నారు. ఇది ఆమె కెరీర్‌లో 25వ చిత్రమని తెలుస్తోంది. ఇక 'సికందర్' వచ్చే ఏడాది రంజాన్‌కి రిలీజ్ కానుంది.



● రష్మిక

ఆలస్యంగా వస్తున్న గ్యాంగ్



● విశ్వక్ సేన్

కాస్త లేట్‌గా థియేటర్స్‌లోకి రానున్నారు గోదావరి గ్యాంగ్. విశ్వక్ సేన్ హీరోగా నటించిన యాక్షన్ చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'. ఈ చిత్రంలో నేహా శెట్టి హీరోయిన్‌గా నటించగా, కీలక పాత్రలో అంజలి నటించారు. కృష్ణచైతన్య దర్శకత్వంలో శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 17న రిలీజ్ కావాల్సింది. కానీ వాయిదా వేసి, ఈ నెల 31న రిలీజ్ చేయనున్నట్లు యూనిట్ ప్రకటించింది. ఈ సినిమా థీమ్ సాంగ్ 'బ్యాడ్' లిరికల్ వీడియో నేడు విడుదలవుతోంది. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' సినిమాలో లంకల రత్నగా విశ్వక్ సేన్, రత్నమాలగా అంజలి, బుజ్జిగా నేహా శెట్టి కనిపిస్తారు.

ఆరంభం అదిరిపోవాలి

- హీరో శ్రీ విష్ణు

''ఆరంభం' మూవీలోని ఓ పాటని నేను రిలీజ్ చేశాను. అప్పుడు ఈ సినిమా టీజర్ కూడా చూశాను. పాట, టీజర్ బాగున్నాయి. నా ఫ్రెండ్ ధీరజ్ మొగిలినేని ఈ మూవీని డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాడు. 'ఆరంభం' అదిరిపోవాలి. మంచి కథ కుదిరితే ఈ టీమ్‌తో సినిమా చేయాలనిపిస్తోంది'' అని హీరో శ్రీ విష్ణు అన్నారు. మోహన్ భగత్, సుప్రితా సత్యనారాయణ్ జంటగా నటించిన సినిమా 'ఆరంభం'. అజయ్ నాగ్ వి. దర్శకత్వంలో అభిషేక్ వీటీ నిర్మించిన ఈ మూవీ నేడు రిలీజ్ అవుతోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి శ్రీ విష్ణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అభిషేక్ వీటీ మాట్లాడుతూ– ''సరికొత్త కథతో రూపొందించిన ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలి'' అన్నారు. ''మా మూవీ ఎలా ఉంటుందనే ప్రశ్నలకు ట్రైలర్‌తో సమాధానం దొరికిందని భావిస్తున్నాను'' అన్నారు అజయ్ నాగ్. ''మా అమ్మ ఇటీవలే దూరమయ్యారు. ఆమె ఓ శక్తిలా నన్ను ముందుకు నడిపిస్తోందని భావిస్తున్నాను'' అన్నారు మోహన్ భగత్.



● మోహన్ భగత్, శ్రీ విష్ణు

సైంటిఫిక్ థ్రిల్లర్

శ్రీకాంత్ (శ్రీరామ్) ప్రధాన పాత్రలో సుగి విజయ్, రూపాలీ భూషణ్ జంటగా రూపొందిన చిత్రం 'మాత్రు'. జాన్ జక్కీ దర్శకత్వంలో శ్రీ పద్మినీ సినిమాస్‌పై బి. శివప్రసాద్ నిర్మించారు. తాజాగా ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ని రచయిత, దర్శకుడు విజయేంద్ర ప్రసాద్ లాంచ్ చేసి, సినిమా విజయం సాధించాలని ఆకాంక్షించారు. ''యాక్షన్ సైంటిఫిక్ థ్రిల్లర్‌గా రూపొందిన చిత్రం 'మాత్రు'. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. త్వరలోనే సినిమా రిలీజ్ డేట్‌ని ప్రకటిస్తాం'' అన్నారు మేకర్స్. అలీ, ఆమని ఇతర కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి సంగీతం: శేఖర్ చంద్ర, కెమెరా: రాహుల్ శ్రీవాస్తవ్.



● శ్రీరామ్

18న ఎంఎస్‌ఎంఈ స్టార్టప్స్ వర్క్‌షాప్

మధురానగర్ (విజయవాడ సెంట్రల్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఈనెల 18వ తేదీ శనివారం ఎంఎస్‌ఎంఈ మేక్ ఇన్ ఇండియా సపోర్ట్ స్టార్టప్స్ వర్క్‌షాప్ అండ్ మెగా లోన్‌మేళా నిర్వహించనున్నట్లు ఎంఎస్‌ఎంఈ చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ డాక్టర్ దాసరి దేవరాజ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 18వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విజయవాడ నోరీ హాస్పిటల్ సమీపంలోని ఎంఎస్‌ఎంఈ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో వర్క్‌షాప్, మెగాలోన్ మేళా జరుగుతుందని పేర్కొన్నారు. సపోర్టింగ్ హ్యాండ్ హోల్డింగ్ గైడెన్స్, రూ.5 కోట్ల వరకు ఎటువంటి కొల్లేటరల్ సెక్యూరిటీ లేకుండా స్టార్టప్‌ల కోసం రుణాలు అందించేందుకు అవసరమైన సహకారం, శిక్షణ అందిస్తామని తెలిపారు. అగ్రి అనుబంధిత, అగ్రి టెక్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల వ్యాపార అవకాశాలు, నమూనాలను వర్క్‌షాప్‌లో పరిచయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు డాక్యుమెంటేషన్, లోన్ సహాయం, టెక్నాలజీ, మెషినరీ గైడెన్స్, మార్కెటింగ్ సపోర్ట్, సబ్సిడీ గైడెన్స్‌తో పాటు ఎగుమతులపై అవసరమైన సహాయం పొందవచ్చునని తెలిపారు. వర్క్‌షాప్‌లో పాల్గొనదలచిన వారు ఈనెల 16లోపు ఎంఎస్‌ఎంఈ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో కానీ 8919737517, 7995915450, 6305941717 నంబర్‌లలో కానీ తమ పేర్లు నమోదు చేయించుకోవాల్సిందిగా ఆయన సూచించారు.

'ఈనాడు'పై చర్యలు తీసుకోండి

విజయవాడ వన్‌టౌన్ పీఎస్‌లో దుర్గగుడి చైర్మన్ ఫిర్యాదు



వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): రాజకీయ లబ్ధిని కాంక్షిస్తూ భక్తుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా బెజవాడ దుర్గమ్మ ఆలయంపై కథనాన్ని ప్రచురించిన 'ఈనాడు'పై చర్యలు తీసుకోవాలని విజయవాడ వన్‌టౌన్ పోలీసులకు ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు గురువారం ఫిర్యాదు చేశారు. పోలీసుస్టేషన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ..8న 'ఈనాడు' తమ జిల్లా సంచికలో 'అమ్మ సాక్షిగా వైకాపా పాపాలు' పేరుతో లేనిపోని ఆరోపణలు చేస్తూ కథనాన్ని ప్రచురించిందని ధ్వజమెత్తారు. భక్తుల మనోభావాలను కించపరిచే విధంగా ఆ రాతలు ఉన్నాయన్నారు. ఆలయాభివృద్ధికి రూ.70 కోట్లను వైఎస్ జగన్ ప్రభుత్వం కేటాయించగా వాటి పనులు కొనసాగుతున్నాయన్నారు. కొండచరియలు విరిగి పడటంతో భక్తుల రక్షణకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. వాటిపై కూడా అబద్ధాలను వల్లెవేస్తూ ఈనాడు కథనాన్ని రాసిందని దీనిపై తాము లీగల్‌గా ముందుకు సాగుతామని చెప్పారు.

చంద్రబాబు కుట్రలకు హైకోర్టు బ్రేక్

▶ మొదటి పేజీ తరువాయి

నిధుల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు వెసులుబాటునిచ్చినట్లయింది. నిధుల పంపిణీకి సంబంధించి పత్రికలు, టీవీలు, రేడియో, ఇంటర్నెట్‌తో సహా ఏ ఇతర మాధ్యమం ద్వారా ఏ రకమైన ప్రచారం చేయడానికి వీల్లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే నిధుల పంపిణీ విషయంలో ఎలాంటి ఆర్భాటాలు గానీ, సంబరాలు గానీ, రాజకీయ నాయకుల ప్రమేయం గానీ ఉండటానికి వీల్లేదని కూడా ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ విషయంలో ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని మీరడానికి వీల్లేదంది. ఈ మొత్తం వ్యవహారంలో పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఎన్నికల సంఘాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ... తదుపరి విచారణను జూన్ 27కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ గురువారం రాత్రి 10.20 గంటల సమయంలో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.

నిధుల కోసం కోర్టు తలుపు తట్టిన మహిళలు, రైతులు, విద్యార్థులు...

ఇన్‌పుట్ సబ్సిడీ, వైఎస్సార్ చేయూత, జగనన్న విద్యా దీవెన, వైఎస్సార్ ఆసరా, ఈబీసీ నేస్తం పథకాల కింద లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన నిధులను ఎన్నికలు పూర్తయ్యే వరకు పంపిణీ చేయవద్దంటూ ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎన్నికల సంఘం ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆయా సంక్షేమ పథకాల లబ్ధిదారులైన రైతులు, మహిళలు, విద్యార్థులు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఆయా పథకాల కింద నిధులను తక్షణమే విడుదల చేసేలా ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థించారు. ఈ వ్యాజ్యాలపై విచారణ జరిపిన జస్టిస్ కృష్ణమోహన్, నిధుల పంపిణీ ఎందుకు అత్యవసరమో వివరిస్తూ ఎన్నికల సంఘానికి వినతిపత్రం సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఆ వినతిపత్రంపై తగిన నిర్ణయం వెలువరించాలని ఎన్నికల సంఘాన్ని గతంలోనే ఆదేశించారు. ఈ వ్యాజ్యాలు గురువారం మరోసారి విచారణకు రాగా, కేంద్ర ఎన్నికల సంఘం తరపు సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ వినతిని పరిగణనలోకి తీసుకున్నామని, అందుకే పోలింగ్ పూర్తయ్యే వరకు నిధుల పంపిణీని ఆపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించామని చెప్పారు. ఇప్పుడు నిధులు పంపిణీ చేస్తే అది ఓటర్లను ప్రభావితం చేసినట్లే అవుతుందని తెలిపారు.

అప్పుడు చంద్రబాబుకు అనుకూలంగా..
ఇప్పుడు ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా..

అనంతరం పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది సీవీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, ఆయా పథకాల కింద రైతులు, మహిళలు, విద్యార్థులకు ఇవ్వాల్సిన నిధులను ఇచ్చి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ''ఇవేమీ కొత్త పథకాలు కావు. ఇప్పటికే కొనసాగుతున్న పథకాలు. వీటి ద్వారా లబ్ధిదారులకు నిధులను పంపిణీ చేయడం ప్రభుత్వ బాధ్యతల నిర్వహణలో భాగమే అవుతుంది తప్ప, ఓటర్లను ప్రభావితం చేయడం కిందకు రాదు. నిధుల పంపిణీకి అనుమతుల విషయంలో ఎన్నికల సంఘం వివక్షాపూరితంగా వ్యవహరిస్తోంది. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పసుపు కుంకుమ పథకం కింద నిధుల పంపిణీకి ఎన్నికల సంఘం అనుమతినిచ్చింది. ఆ పథకం ఎన్నికల నియమావళి రాకముందే అమలవుతోందన్న కారణంతో నిధుల పంపిణీకి అనుమతిచ్చింది'' అని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. పసుపు కుంకుమ కింద నిధుల పంపిణీకి అనుమతినిచ్చిన విషయాన్ని ఎన్నికల సంఘం లిఖితపూర్వకంగా ఢిల్లీ హైకోర్టు ముందుంచిందని ఆయన వివరించారు. నిధుల పంపిణీపై ఎలాంటి ప్రచారం చేయకుండా చూడాలని అప్పటి ప్రధాన ఎన్నికల అధికారిని సైతం ఎన్నికల కమిషన్ ఆదేశించిందని ఆయన కోర్టుకు తెలిపారు. మరి చంద్రబాబు ప్రభుత్వ హయాంలో నిధుల పంపిణీకి అనుమతినిచ్చిన ఎన్నికల కమిషన్, ఇప్పుడు నిధుల పంపిణీని ఎందుకు అడ్డుకుంటోందని ప్రశ్నించారు. ''ప్రస్తుతం ఏ పథకాల కింద అయితే నిధులు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందో, ఆ పథకాలన్నీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) రావడానికి ముందే అమల్లో ఉన్నాయి. దీన్ని ఒకవైపు ఎన్నికల సంఘం అంగీకరిస్తూనే మరో వైపు నిధుల పంపిణీకి బ్రేక్ వేసింది'' అని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. పసుపు కుంకుమ కింద నిధుల పంపిణీపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కొందరు ఎన్నికల సంఘానికి వినతి పత్రాలు ఇచ్చినా కూడా ఎన్నికల సంఘం వాటిని పట్టించుకోలేదన్నారు. ఎన్నికలకు ముందు పసుపు కుంకుమ కింద లబ్ధిదారులకు నిధుల పంపిణీని అడ్డుకోవాలంటూ ఏపీ హైకోర్టులో ఓ పిటిషన్ దాఖలైందని, అయితే నిధుల పంపిణీని అడ్డుకునేందుకు హైకోర్టు నిరాకరించిందని ఆయన కోర్టుకు నివేదించారు. చంద్రబాబు హయాంలో ఓ రకంగా, ఇప్పుడు మరో రకంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని, ఇది ద్వంద్వ ప్రమాణాలను పాటించడమే అవుతుందని మోహన్‌రెడ్డి చెప్పారు. ఒక్కొక్కరి విషయంలో ఒక్కో రకంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని, అందుకు ప్రస్తుత నిర్ణయాలే ఉదాహరణని ఆయన తెలిపారు.

నిధుల పంపిణీ బ్యాంకు ఖాతాల ద్వారానే జరుగుతుంది...

ఈ నిధులు రాకుంటే రైతులు, విద్యార్థులు, మహిళలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని, అంతిమంగా అది అప్పులు చేసే స్థితికి దారి తీస్తుందని ఆయన వివరించారు. నిధుల పంపిణీ మొత్తం బ్యాంకు ఖాతాల ద్వారానే జరుగుతుందని, ప్రభుత్వం ఎక్కడా కూడా నిధుల పంపిణీపై ప్రకటనలు ఇవ్వడం గానీ, ప్రచారం చేసుకోవడం గానీ చేసే అవకాశం లేదన్నారు. నిధుల పంపిణీ ద్వారా లబ్ధి పొందాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి లేదని తెలిపారు. గతంలో ఎప్పుడో ప్రకటించిన ఈ పథకాలకు ఎన్నికల నియమావళి వర్తించదన్నారు. ఈ పథకాల గురించి ప్రజలందరికీ ఎప్పుడో తెలుసునని, ఈ పథకాల వల్ల ప్రభుత్వానికి ఎంతో మంచి పేరు వచ్చిందని, కాబట్టి ఇప్పుడు వాటి ద్వారా ప్రభుత్వం కొత్తగా పొందే లబ్ధి గానీ, ప్రచారం గానీ ఏమీ ఉండదన్నారు. లబ్ధిదారుల గుర్తింపు, నిధుల బదిలీ మొత్తం అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని, ఇందులో ప్రభుత్వానిది నామమాత్రపు పాత్రేనని వివరించారు. కాబట్టి అధికార పార్టీ లబ్ధి పొందుతున్న వాదన అర్థరహితమని మోహన్‌రెడ్డి తెలిపారు.

ఈసీని ఎప్పుడో అనుమతి కోరాం..

అటు తరువాత రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎస్.శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ, ఎన్నికల సంఘం నిలుపుదల చేసిన పథకాలేవీ కొత్తవి కావన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా అమలవుతున్నాయని, నిర్దిష్ట సమయంలో నిధులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతోందని చెప్పారు. ఇప్పుడు కూడా ఎన్నికల నియమావళి అమల్లోకి రావడానికి ముందే ఈ పథకాలను ప్రకటించడం, లబ్ధిదారులను గుర్తించడం జరిగిందన్నారు. నిధుల పంపిణీ అవసరాన్ని వివరిస్తూ ఎన్నికల కమిషన్‌కు వివరణ కూడా ఇచ్చామన్నారు. ఎన్నికల తేదీ దగ్గరలో ఉందని ఎన్నికల సంఘం ఇప్పుడు చెబుతోందని, వాస్తవానికి తాము ఎప్పుడో ఎన్నికల సంఘాన్ని నిధుల పంపిణీ కోసం అనుమతి కోరామని, అనుమతినివ్వడంలో సంఘం జాప్యం చేసిందని తెలిపారు. నిధుల లభ్యతను బట్టి పంపిణీ ఉంటుందని, ఈ నాలుగేళ్లు అలాగే చేస్తూ వచ్చామన్నారు. చంద్రబాబు హయాంలో ఎన్నికలకు ముందు భవిష్యత్తులో నగదుగా మార్చుకునే విధంగా లబ్ధిదారులకు పోస్ట్ డేటెడ్ చెక్కులు ఇచ్చారని, అప్పుడు ఎన్నికల సంఘం ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పుడు మాత్రం లేని పోని రాద్ధాంతం చేస్తోందన్నారు. కొత్త పథకాలకు మాత్రమే ఎన్నికల నియమావళి వర్తిస్తుందని చెప్పారు.

మిగిలిన వారి అవకాశాలు దెబ్బతినకుండా ఉండేందుకే...

చివరగా ఎన్నికల సంఘం తరపున సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ, పోలింగ్ అయ్యేంత వరకు నిధుల పంపిణీని ఆపడం వల్ల వచ్చే నష్టం ఏమీ లేదన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే మిగిలిన వారి అవకాశాలు (లెవల్ ప్లేయింగ్ ఫీల్డ్) దెబ్బతినకుండా ఉండేందుకే నిధుల పంపిణీని ఆపాలంటూ ఉత్తర్వులిచ్చామని తెలిపారు. ఎన్నికల నియమావళికి లోబడే ఈ ఉత్తర్వులిచ్చామని చెప్పారు. ఎన్నికల నియమావళి కొత్త పథకాలతో పాటు పాత పథకాలకు సైతం వర్తిస్తుందని తెలిపారు. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు నిధుల పంపిణీ జరిగితే ఓటర్లను ప్రభావితం చేసినట్లే అవుతుందన్నారు. అందుకు ఆస్కారం లేకుండా చేసేందుకే నిధుల పంపిణీని నిలుపుదల చేశామన్నారు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ఈ వ్యాజ్యాలను తోసిపుచ్చాలని ఆయన కోర్టును కోరారు. ఉదయం 10.45 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అందరి సుదీర్ఘ వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్ రాత్రి 10.20 గంటలకు ఉత్తర్వులు వెలువరించారు. ఈ వ్యాజ్యాలకున్న అత్యవసరం నేపథ్యంలో పూర్తి ఉత్తర్వుల కాపీ స్థానంలో అడ్వాన్స్ ఉత్తర్వుల కాపీని విడుదల చేశారు. పూర్తి కాపీ అందుబాటులోకి వచ్చేందుకు కాస్త సమయం పట్టే అవకాశం ఉంది.

ప్రతినిధి-2 చిత్రం విడుదల నిలిపివేయండి

ఈసీకి వైఎస్సార్ సీపీ ఫిర్యాదు

సాక్షి,అమరావతి: చంద్రబాబు సోదరుని కుమారుడు నారా రోహిత్ నటించిన ప్రతినిధి-2 సినిమా విడుదలను నిలిపివేయాలని ఎన్నికల సంఘానికి వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు చేసింది. ఈ చిత్రం టీడీపీకి అనుకూలంగా ఓటర్లను ప్రభావితం చేసేవిధంగా ట్రైలర్ లో ఉందని వైఎస్సార్‌సీపీ గ్రీవెన్స్ సెల్ చైర్మన్ నారాయణమూర్తి, లీగల్ సెల్ నేత శ్రీనివాసరెడ్డి తెలిపారు. వీరు గురువారం ఎన్నికల అధికారికి వినతిపత్రమిచ్చారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ ఆన్ లైన్ మనీ ట్రాన్స్ ఫర్ ద్వారా నగదు బదిలీ చేస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ ఈ నెల 2న ఈసీకి ఫిర్యాదు చేయగా దీనిపై ఎన్నికల కమిషన్ స్పందించింది. సంబంధిత అధికారులకు ఆదాయ పన్ను, వాణిజ్య పన్నుల, ఫ్లయింగ్ స్క్వాడ్ స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్, ఇన్వెస్టిగేషన్ టీమ్ ల సంఖ్యను పెంచి మానిటర్ చేయాలని జిల్లా అధికారులను ఆదేశించింది. నారాయణ మూర్తి, శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ప్రతినిధి-2 చిత్రం ప్రజల మనసులను కలుషితం చేస్తూ ఎన్నికలను ప్రభావితం చేసే విధంగా ఉందన్నారు.

హంతకుల్ని వెనకేసుకొస్తారా?

పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ధ్వజం

పులివెందుల రూరల్: వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగి ఐదేళ్లవుతున్నా ఇంతవరకు కేసులో నిజానిజాలు బయటకు రాలేదని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల చెప్పారు. హత్య చేసినవారిని ముఖ్యమంత్రి జగనన్న ఎందుకు వెనకేసుకొస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఆమె గురువారం వైఎస్సార్ జిల్లా పులివెందులలో రోడ్డుషో నిర్వహించారు. పాత బస్టాండ్ సమీపంలో ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఆమె మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో న్యాయం ఒకవైపు.. నేరం ఒకవైపు ఉన్నాయని చెప్పారు. ప్రజలు న్యాయం వైపు నిలవాలని, హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కడప ఎంపీ ఎన్నికల వైపు ప్రపంచమంతా చూస్తోందన్నారు. ప్రజలు న్యాయాన్ని గెలిపిస్తారో, నేరం చేసినవారిని గెలిపిస్తారో చూడాలని ఆమె పేర్కొన్నారు.


సీఎం జగన్ ముస్లిం మైనారిటీలకు అండగా నిలిచారు

ఏపీ జమియత్ ఉలెమా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముఫ్తీ అబ్దుల్ బాసిద్ సాహెబ్

కర్నూలు (న్యూటౌన్)/టౌన్: సీఎం జగన్ ముస్లిం మైనార్టీలకు అన్నివిధాలా అండగా నిలిచారని, ఆయన నాయకత్వంలోని వైఎస్సార్‌సీపీకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఏపీ జమియత్ ఉలెమా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముఫ్తీ అబ్దుల్ బాసిద్ సాహెబ్ ప్రకటించారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకే ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఆయన గురువారం కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ హఫీజ్‌ఖాన్ నివాసంలో జమియత్ ఉలెమా గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఖారీ మహమ్మద్ ఉస్మాన్ సాహెబ్, ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి హఫీజ్ సయ్యద్ ఆసిఫ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. గురువారం కర్నూలులో జరిగిన సభా వేదిక వద్ద సీఎం జగన్‌ని ముస్లిం మత పెద్దలంతా కలిసి ముస్లిం మైనారిటీల సమస్యలను విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ముస్లింలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారని చెప్పారు. ప్రస్తుతం దేశంలో విద్వేష రాజకీయాలు నడుస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనతో పాటు ముస్లిం మైనారిటీలకు తోడుగా నిలబడే శక్తి సామర్థ్యాలు సీఎం వైఎస్ జగన్‌కు మాత్రమే ఉన్నాయని, అందుకే ఆ పార్టీకి మద్దతివ్వాలని చెప్పారు.

ముస్లిం రిజర్వేషన్ల రద్దును అడ్డుకొనేందుకు సీఎం జగన్ సిద్ధం

కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ హఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి 4 శాతం రిజర్వేషన్లు కల్పించారని, దీనిని ఎవరైనా రద్దు చేస్తామంటే అడ్డుకునేందుకు వైఎస్ జగన్ సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్‌ఆర్‌సీని వ్యతిరేకిస్తున్నట్లు వైఎస్ జగన్ చాలా స్పష్టంగా ప్రకటించారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని, ముస్లిం మైనారిటీలకు అండగా నిలిచిన వైఎస్సార్‌సీపీకే సంపూర్ణ మద్దతివ్వాలని ముస్లిం మత పెద్దలు, ఉలెమాలు ప్రకటించినట్లు హఫీజ్ తెలిపారు.



ముస్లిం మత పెద్దలను సీఎంకు పరిచయం చేస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

సీఎం జగన్‌ను కలిసిన ముస్లిం మత పెద్దలు

గురువారం కర్నూలుకు వచ్చిన సీఎం జగన్‌ను కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ ఆధ్వర్యంలో పలువురు ముస్లిం మత పెద్దలు కలిశారు. స్థానిక ఎస్టీబీసీ కళాశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడు వద్ద సీఎం వైఎస్ జగన్‌తో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీకి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు జమియత్ ఉలెమా అధ్యక్షులు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటానని సీఎం వైఎస్ జగన్ వారికి హామీ ఇచ్చారు.

స్టాక్‌ మార్కెట్లు

దేశీ సూచీలు	
సెన్సెక్స్‌ ▽	నిఫ్టీ ▽
1,062	345
72,404	21,957

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)		
నాస్‌డాక్‌	16,350	△ 48
డోజోన్స్‌	39,306	△ 265
ఎఫ్‌టీఎస్‌ఈ 100	8,381	△ 27
డాక్స్‌	18,687	△ 188
షాంఘై	3,154	△ 26
నికాయ్‌	38,074	▽ 128

అమెరికా • బ్రిటన్‌ • జర్మనీ • చైనా • జపాన్‌

బులియన్‌ రూ.లలో

ముంబై	
బంగారం (99.9 స్వచ్ఛత)	71,502
బంగారం (99.5 స్వచ్ఛత)	71,216
వెండి (కేజీ)	82,342

ఫారెక్స్‌ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్‌ డాలర్‌		83.19	84.11
£	బ్రిటన్‌ పౌండ్‌		103.14	105.68
€	యూరో		91.01	88.56
¥	జపాన్‌ ఎన్‌ (100)		54.34	53.11
AUS	ఆస్ట్రేలియా డాలర్‌		54.06	55.99
S$	సింగపూర్‌ డాలర్‌		59.28	63.95
SAR	సౌదీ రియాల్‌		21.38	22.93
UAE D	యూఏఈ దిర్హామ్‌		21.85	23.64
¥	చైనా యువాన్‌		10.44	12.51

మార్కెట్‌కు ఎన్నికల కలవరం

- మూడు దశల పోలింగ్‌లో తగ్గిన ఓటింగ్‌ శాతం
- అధికార పార్టీ విజయావకాశాలపై సందేహాలు
- సెన్సెక్స్‌ 1,062 పాయింట్లు క్రాష్‌
- 22,000 స్థాయి దిగువకు నిఫ్టీ
- ఇన్వెస్టర్లకు రూ.7.34 లక్షల కోట్ల నష్టం

ముంబై: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇప్పటి వరకు జరిగిన మూడు దశల పోలింగ్‌లో తక్కువ శాతం ఓటింగ్‌ నమోదు ఇన్వెస్టర్లను కలవరపెట్టింది. ఎన్నికలకు ముందు ఊహించినట్లు ప్రస్తుత అధికార పార్టీ గెలుపు అంత సులువు కాదనే అనుమానాలతో అమ్మకాలకు పాల్పడ్డారు. ఆటో మినహా అన్ని రంగాల షేర్లలో విక్రయాలు వెల్లువెత్తడంతో గురువారం సెన్సెక్స్‌ 1,062 పాయింట్లు నష్టపోయి 72,404 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 345 పాయింట్లు పతనమైన ఏప్రిల్‌ 19 తర్వాత తొలిసారి 22,000 దిగువన 21,957 వద్ద నిలిచింది. సెన్సెక్స్‌ ఒకటిన్నర శాతం పతనంతో బీఎస్‌ఈలో రూ.7.34 లక్షల కోట్లు ఆవిరియ్యాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్‌ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్‌ క్యాపిటలైజేషన్‌ రూ.393 లక్షల కోట్లకు దిగివచ్చింది. బ్యాంక్‌ ఆఫ్‌ ఇంగ్లండ్‌ పాలసీ నిర్ణయాలు, అమెరికా ఉద్యోగ గణాంకాల వెల్లడి ముందు ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు బలహీనంగా ట్రేడవుతున్నాయి.

ఆద్యంతం అమ్మకాలే

ఉదయం స్వల్ప లాభాలతో ప్రారంభమై సూచీలు వెంటనే నష్టాల్లోకి జారుకున్నాయి. ఇన్వెస్టర్లు అమ్మకాలకే మొగ్గు చూపడంతో ట్రేడింగ్‌ గడిచే కొద్ది నష్టాల తీవ్రత మరింత పెరిగింది. చిన్న, మధ్య, పెద్ద షేర్లలో పెద్ద ఎత్తున అమ్మకాలు జరిగాయి. ఒక దశలో సెన్సెక్స్‌ 1,132 పాయింట్లు క్షీణించి 72,404 వద్ద, నిఫ్టీ 370 పాయింట్లు పతనమై 21,932 వద్ద ఇంట్రాడే కనిష్టాలకు దిగివచ్చాయి. ట్రేడింగ్‌ ముగిసే వరకు అమ్మకాలు కొనసాగాయి. బీఎస్‌ఈలో మిడ్, స్మాల్‌ సూచీలు వరుసగా 2.41%, రెండు శాతం క్షీణించాయి.



- సూచీల వారీగా ఆయిల్‌అండ్‌ గ్యాస్‌ 3.50%, క్యాపిటల్‌ గూడ్స్, మెటల్, పారిశ్రామికోత్పత్తి ఇండెక్సులు 3%, యుటిలిటీ, కమోడిటీ సూచీలు 2.50%, బ్యాంకులు, ఫైనాన్స్, సర్వీసెస్‌ సూచీలు 2% పతనమయ్యాయి.
- మార్చి క్వార్టర్‌లో నికర లాభం 15% వృద్ధి చెందడంతో టీవీఎస్‌ మోటార్స్‌ షేరు 3% పెరిగి రూ.2,061 వద్ద నిలిచింది. ట్రేడింగ్‌ 6% దూసుకెళ్లి రూ.2,121 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది.
- క్యూ4 ఆర్థిక ఫలితాల ప్రకటన నేపథ్యంలో ఎస్‌బీఐ షేరు ఒకశాతం పెరిగి రూ.820 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో మూడున్నర శాతం బలపడి రూ.840 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది.

ఎస్‌బీఐ లాభం రికార్డ్‌



ముంబై: ప్రభుత్వ రంగ బ్యాంకింగ్‌ దిగ్గజం స్టేట్‌ బ్యాంక్‌ (ఎస్‌బీఐ) గత ఆర్థిక సంవత్సరం (2023–24) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. జనవరి–మార్చి (క్యూ4)లో కన్సాలిడేటెడ్‌ నికర

క్యూ4లో రూ. 21,384 కోట్లు

లాభం 18 శాతం ఎగసి రూ. 21,384 కోట్లను అధిగమించింది. అంతక్రితం ఏడాది(2022–23) క్యూ4లో రూ. 18,094 కోట్లు మాత్రమే ఆర్జించింది. స్టాండెలోన్‌ లాభం సైతం రూ. 16,695 కోట్ల నుంచి రూ. 20,698 కోట్లకు దూసుకెళ్లింది. మొత్తం ఆదాయం రూ. 1.06 లక్షల కోట్ల నుంచి రూ. 1.28 లక్షల కోట్లకు బలపడింది. నిర్వహణ వ్యయాలు రూ. 29,732 కోట్ల నుంచి రూ. 30,276 కోట్లకు పెరిగాయి. మొత్తం ప్రొవిజన్లు రూ. 3,315 కోట్ల నుంచి సగానికి తగ్గి రూ. 1,609 కోట్లకు పరిమితమయ్యాయి. స్థూల మొండిబకాయిలు(ఎన్‌పీఏలు) 2.78 శాతం నుంచి 2.24 శాతానికి తగ్గాయి.

పూర్తి ఏడాదికి సైతం..
ఇక పూర్తి ఏడాదికి ఎస్‌బీఐ నికర లాభం కన్సాలిడేటెడ్‌ ప్రాతిపదికన 21 శాతం జంప్‌ చేసింది. రూ. 67,085 కోట్లకు చేరింది. 2022–23లో రూ. 55,648 కోట్లు ఆర్జించింది. వెరసి అటు క్యూ4, ఇటు పూర్తి ఏడాదికి రెండు శతాబ్దాల బ్యాంక్‌ చరిత్రలోనే అత్యధిక లాభాలు ఆర్జించినట్లు ఎస్‌బీఐ చైర్మన్‌ దినేష్‌ కుమార్‌ ఖారా పేర్కొన్నారు. క్యూ4లో నికర వడ్డీ ఆదాయం 3 శాతం బలపడి రూ. 41,655 కోట్లను తాకింది. 3.46 శాతం నికర వడ్డీ మార్జిన్లు సాధించింది. మొత్తం ప్రొవిజన్లు రూ. 8,049 కోట్ల నుంచి రూ. 7,927 కోట్లకు తగ్గాయి. స్లిప్పేజీలు రూ. 3,185 కోట్ల నుంచి రూ. 3,867 కోట్లకు పెరిగాయి. స్థూల మొండిబకాయిలు 2.78 శాతం నుంచి 2.42 శాతానికి దిగివచ్చాయి. వడ్డీయేతర ఆదాయం 24 శాతం జంప్‌చేసి రూ. 17,369 కోట్లకు చేరింది. గత నాలుగేళ్లలో 27,000 మంది ఉద్యోగులు తగ్గినప్పటికీ రిటైర్‌ అవుతున్న సిబ్బందిలో 75 శాతంమందిని విధుల్లోకి తీసుకుంటున్నట్లు ఖారా వెల్లడించారు. టెక్నాలజీ, ఏఐలపై భారీగా ఇన్వెస్ట్‌ చేస్తున్నట్లు తెలియజేశారు.

పీఎన్‌బీ హైజంప్‌

రూ. 3,010 కోట్ల లాభం

ముంబై: పంజాబ్‌ నేషనల్‌ బ్యాంక్‌ (పీఎన్‌బీ) చివరి త్రైమాసిక నికర లాభం దాదాపు మూడు రెట్లు ఎగసి రూ. 3,010 కోట్లను తాకింది. గత నాలుగేళ్లలో ఇది అత్యధికం. మొండి రుణాలు తగ్గడం, వడ్డీ ఆదాయం పుంజుకోవడం ఇందుకు సహకరించింది. మొత్తం ఆదాయం రూ. 27,269 కోట్ల నుంచి రూ. 32,361 కోట్లకు బలపడింది. నికర వడ్డీ ఆదాయం రూ. 9,499 కోట్ల నుంచి రూ. 10,363 కోట్లకు ఎగసింది. స్థూల మొండిబకాయిలు(ఎన్‌పీఏలు) 8.74 శాతం నుంచి 5.73 శాతానికి, నికర ఎన్‌పీఏలు 2.72 శాతం నుంచి 0.73 శాతానికి దిగివచ్చాయి. మొత్తం ప్రొవిజన్లు రూ. 3,625 కోట్ల నుంచి సగానికి తగ్గి రూ. 1,958 కోట్లకు పరిమితమయ్యాయి. ఇక పూర్తి ఏడాదికి పీఎన్‌బీ నికర లాభం మూడు రెట్లు జంప్‌చేసి రూ. 8,245 కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం రూ. 97,287 కోట్ల నుంచి రూ. 1,20,285 కోట్లకు దూసుకెళ్లింది. నికర వడ్డీ మార్జిన్లు 3.09 శాతం. క్విప్‌ ద్వారా రూ. 7,500 కోట్లు సమీకరించేందుకు బోర్డు అనుమతించినట్లు బ్యాంక్‌ వెల్లడించింది.

ఫలితాల నేపథ్యంలో బీఎస్‌ఈలో పీఎన్‌బీ షేరు 2.4 % నష్టంతో రూ. 122 వద్ద ముగిసింది.

ఏషియన్‌ పెయింట్స్‌ ఫ్లాట్‌

- షేరుకి రూ. 28.15 డివిడెండ్‌



న్యూఢిల్లీ: ఏషియన్‌ పెయింట్స్‌ చివరి త్రైమాసిక లాభం నామమాత్ర వృద్ధితో రూ. 1,258 కోట్ల నుంచి రూ. 1,275 కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం మాత్రం రూ. 8,787 కోట్ల నుంచి రూ. 8,731 కోట్లకు స్వల్పంగా క్షీణించింది. వాటాదారులకు షేరుకి రూ. 28.15 చొప్పున తుది డివిడెండ్‌ ప్రకటించింది. పూర్తి ఏడాదికి ఏషియన్‌ పెయింట్స్‌ నికర లాభం రూ. 4,195 కోట్ల నుంచి రూ. 5,558 కోట్లకు జంప్‌చేసింది. మొత్తం ఆదాయం సైతం రూ. 34,489 కోట్ల నుంచి రూ. 35,495 కోట్లకు బలపడింది.

బీఎస్‌ఈలో ఏషియన్‌ పెయింట్స్‌ షేరు 4.7 శాతం పతనమై రూ. 2,711 వద్ద ముగిసింది.

మారుతీ స్విఫ్ట్‌ కొత్త మోడల్‌



ధర రూ. 6.49 లక్షల నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ: మారుతీ సుజుకీ తమ ప్రీమియం హ్యాచ్‌బ్యాక్‌ స్విఫ్ట్‌ కారులో 4వ జనరేషన్‌ మోడల్‌ను విడుదల చేసింది. దీని ధర రూ. 6.49 లక్షల నుంచి రూ. 9.64 లక్షల వరకు (ఢిల్లీ ఎక్స్‌షోరూం) ఉంటుంది. ఈ కారును అభివృద్ధి చేయడంపై రూ. 1,450 కోట్లు ఇన్వెస్ట్‌ చేసినట్లు సంస్థ ఎండీ హిసాషి తకెయుచి తెలిపారు. హ్యాచ్‌బ్యాక్‌ సెగ్మెంట్‌ అమ్మకాల్లో ప్రీమియం విభాగం వాటా 60 శాతంగా ఉంటోందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏటా 7 లక్షల యూనిట్లుగా ఉన్న ఈ సెగ్మెంట్‌ 2030 నాటికి పది లక్షల యూనిట్లకు చేరగలదని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు.

బీపీసీఎల్‌ 1:1 బోనస్‌ షేర్లు

- నికర లాభం నేలచూపు
- షేరుకి రూ. 21 డివిడెండ్‌



న్యూఢిల్లీ: భారత్‌ పెట్రోలియం కార్పొరేషన్‌ చివరి త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలు ప్రకటించింది. కన్సాలిడేటెడ్‌ నికర లాభం 30 శాతం క్షీణించి రూ. 4,790 కోట్లకు పరిమితమైంది. కాగా.. వాటాదారులకు బోర్డు 1:1 నిష్పత్తిలో బోనస్‌ షేర్ల జారీకి అనుమతించింది. వెరసి ప్రతీ షేరుకు మరో షేరు ఉచితంగా కేటాయించనుంది. షేరుకి రూ. 21 చొప్పున తుది డివిడెండ్‌ సైతం ప్రకటించింది. అయితే బోనస్‌ తదుపరి రూ. 10.5 చొప్పున వర్తించనుంది. కాగా పూర్తి ఏడాదికి బీపీసీఎల్‌ కొత్త రికార్డ్‌ నెలకొల్పుతూ రూ. 26,859 కోట్ల నికర లాభం ఆర్జించింది. కొత్తగా 308 పెట్రోల్‌ పంప్‌లు, 323 సీఎన్‌జీ స్టేషన్లను తెరిచింది.

బీఎస్‌ఈలో బీపీసీఎల్‌ షేరు 4.6 శాతం పతనమై రూ. 592 వద్ద ముగిసింది.

హెచ్‌పీసీఎల్‌ లాభం డౌన్‌

- క్యూ4లో రూ. 2,709 కోట్లు
- 1:2 నిష్పత్తిలో బోనస్‌ షేర్లు
- షేరుకి రూ. 16.5 డివిడెండ్‌

న్యూఢిల్లీ: హిందుస్తాన్‌ పెట్రోలియం కార్పొరేషన్‌ చివరి త్రైమాసిక కన్సాలిడేటెడ్‌ నికర లాభం 25 శాతం క్షీణించి రూ. 2,709 కోట్లకు పరిమితమైంది. అంతక్రితం ఏడాది(2022–23) క్యూ4లో రూ. 3,608 కోట్లు ఆర్జించింది. స్థూల చమురు శుద్ధి మార్జిన్‌(జీఆర్‌ఎం) నీరసించడంతోపాటు.. మార్చి నుంచి పెట్రోల్, డీజిల్‌ ధరలను లీటర్‌కు రూ. 2 చొప్పున తగ్గించడం ప్రభావం చూపింది. మొత్తం ఆదాయం రూ. 1.15 లక్షల కోట్ల నుంచి రూ. 1.22 లక్షల కోట్లకు ఎగసింది. కాగా.. వాటాదారులకు బోర్డు 1:2 నిష్పత్తిలో బోనస్‌ షేర్ల జారీకి అనుమతించింది. వెరసి ప్రతీ 2 షేర్లకు 1 షేరు ఉచితంగా కేటాయించనుంది. షేరుకి రూ. 16.50 తుది డివిడెండ్‌ ప్రకటించింది. అయితే బోనస్‌ తదుపరి రూ. 11 చొప్పున వర్తించనుంది. పూర్తి ఏడాదికి నికర లాభం రూ. 6,980 కోట్ల నుంచి రూ. 16,015 కోట్లకు పెరిగింది. ఆదాయం రూ. 4,66,192 కోట్ల నుంచి రూ. 4,61,638 కోట్లకు తగ్గింది. విశాఖ రిఫైనరీ సంస్థ చరిత్రలోనే అత్యధికంగా 12.69 ఎంటీ చమురును ప్రాసెస్‌ చేసింది.

బీఎస్‌ఈలో హెచ్‌పీసీఎల్‌ షేరు 4.2% తగ్గి రూ. 501 వద్ద ముగిసింది.

కోడిగుడ్లు (హోల్‌సేల్‌-నెక్‌ / 100కు రూ.లలో)

10-5-2024 ఫామ్‌ ధర...

విశాఖ	540–00
చిత్తూరు	573–00
ఈస్ట్, వెస్ట్‌ గోదావరి	525–00
విజయవాడ	525–00
రిటైల్‌ ధర (డజను)	72.00
హైదరాబాద్‌	510–00
వరంగల్‌	512–00
రిటైల్‌ ధర	5.70



క్వార్టర్‌ ఫైనల్లో మనిక ఓటమి

సౌదీ స్మాష్‌ వరల్డ్‌ టేబుల్‌ టెన్నిస్‌ (డబ్ల్యూటీటీ) టోర్నమెంట్‌ మహిళల సింగిల్స్‌లో భారత స్టార్‌ మనిక బత్రా పోరాటం ముగిసింది. బుధవారం జెద్దాలో జరిగిన క్వార్టర్‌ ఫైనల్లో ప్రపంచ 39వ ర్యాంకర్‌ మనిక 11–7, 6–11, 4–11, 11–13, 2–11తో ప్రపంచ ఐదో ర్యాంకర్‌ హినా హయాటా (జపాన్‌) చేతిలో ఓడిపోయింది. మనిక బత్రాకు 17,000 డాలర్ల (రూ. 14 లక్షల 18 వేలు) ప్రైజ్‌మనీతోపాటు 350 ర్యాంకింగ్‌ పాయింట్లు లభించాయి.

బజరంగ్‌పై యూడబ్ల్యూడబ్ల్యూ వేటు



భారత స్టార్‌ రెజ్లర్‌ బజరంగ్‌ పూనియాపై యునైటెడ్‌ వరల్డ్‌ రెజ్లింగ్‌ (యూడబ్ల్యూడబ్ల్యూ) కూడా సస్పెన్షన్‌వేటు వేసింది. ఈ ఏడాది ముగిసేవరకు నిషేధం కొనసాగుతుందని తెలిపింది. పారిస్‌ ఒలింపిక్స్‌ ట్రయల్స్‌ వేదిక వద్ద బజరంగ్‌ డోప్‌ టెస్టుకు నిరాకరించడంతో జాతీయ డోపింగ్‌ నిరోధక ఏజెన్సీ గత నెల 23న బజరంగ్‌పై తాత్కాలిక నిషేధం విధించింది.



భారత్‌ క్లీన్‌స్వీప్‌

- 5–0తో సిరీస్‌ సొంతం
- బంగ్లాదేశ్‌పై చివరి టి20లోనూ విజయం

సిల్హెట్‌: బంగ్లాదేశ్‌ పర్యటనలో ఐదు టి20ల సిరీస్‌ను భారత మహిళల జట్టు 5–0తో క్లీన్‌స్వీప్‌ చేసింది. గురువారం జరిగిన ఆఖరి పోరులో హర్మన్‌ప్రీత్‌ కౌర్‌ బృందం 21 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై విజ యం సాధించింది. టాస్‌ నెగ్గిన భారత్‌ ముందుగా బ్యాటింగ్‌కు దిగి నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసింది. టాపార్డర్‌ బ్యాటర్‌ హేమలత (28 బంతుల్లో 37; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఓపెనర్‌ స్మృతి మంధాన (25 బంతుల్లో 33; 4 ఫోర్లు, 1 సిక్స్‌) ధాటిగా ఆడారు. కెప్టెన్‌ హర్మన్‌ప్రీత్‌ కౌర్‌ (24 బంతుల్లో 30; 3 ఫోర్లు, 1 సిక్స్‌), రిచా ఘోష్‌ (17 బంతుల్లో 28 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్‌) రాణించారు. బంగ్లాదేశ్‌ బౌలర్లలో రాబియా ఖాన్, నహిదా అక్తర్‌ చెరో 2 వికెట్లు తీశారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన బంగ్లాదేశ్‌ మహిళల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 135 పరుగులే చేసి పరాజయం పాలైంది. రీతూ మోని (33 బంతుల్లో 37; 4 ఫోర్లు), షోరిఫా ఖాటున్‌ (21 బంతుల్లో 28 నాటౌట్; 3 ఫోర్లు) మెరుగ్గా ఆడారు. భారత స్పిన్నర్లు రాధా యాదవ్‌ 3, ఆశా శోభన 2 వికెట్లు తీశారు. కీలక వికెట్లు తీసిన రాధా యాదవ్‌కే 'ప్లేయర్‌ ఆఫ్‌ ద మ్యాచ్‌'... 'ప్లేయర్‌ ఆఫ్‌ ద సిరీస్‌' అవార్డులు లభించాయి.

జ్యోతి యర్రాజీకి స్వర్ణం



సెర్టోహన్‌బాష్‌ (నెదర్లాండ్స్‌): కొత్త సీజన్‌ను భారత స్టార్‌ అథ్లెట్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జ్యోతి యర్రాజీ స్వర్ణ పతకంతో ప్రారంభించింది. గురువారం జరిగిన హ్యారీ షుల్టింగ్‌ గేమ్స్‌లో బరిలోకి దిగిన జ్యోతి మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌ ఈవెంట్‌లో విజేతగా నిలిచింది. హ్యారీ షుల్టింగ్‌ గేమ్స్‌ వరల్డ్‌ అథ్లెటిక్స్‌లో 'ఇ' కేటగిరీ కిందికి వస్తాయి. 100 మీటర్ల హర్డిల్స్‌ ఫైనల్‌ రేసును విశాఖపట్నంకు చెందిన జ్యోతి 12.87 సెకన్లలో ముగించి అగ్రస్థానాన్ని దక్కించుకుంది. ఆమె కెరీర్‌లో ఇది నాలుగో అత్యుత్తమ సమయం. మిరా గ్రూట్‌ (నెదర్లాండ్స్‌; 13.67 సెకన్లు) రెండో స్థానంలో, హనా వాన్‌ బాస్ట్‌ (నెదర్లాండ్స్‌; 13.84 సెకన్లు) మూడో స్థానంలో నిలిచారు. పారిస్‌ ఒలింపిక్స్‌ అర్హత ప్రమాణ సమయాన్ని (12.77 సెకన్లు) జ్యోతి ఇంకా అందుకోకపోయినా ర్యాంకింగ్స్‌ ప్రకారం జ్యోతికి ఒలింపిక్‌ బెర్త్‌ ఖరారు కానుంది. ప్రస్తుతం ర్యాంకింగ్స్‌లో జ్యోతి 26వ స్థానంలో ఉంది. మొత్తం 40 మంది ఒలింపిక్స్‌కు అర్హత సాధిస్తారు. ఇందులో 25 మంది అర్హత ప్రమాణ సమయం ఆధారంగా... మరో 15 మంది వరల్డ్‌ ర్యాంకింగ్‌ ఆధారంగా అర్హత సాధిస్తారు.

ఐదో ర్యాంక్‌లో అర్జున్‌



వార్సా: గ్రాండ్‌ చెస్‌ టూర్‌లో భాగంగా జరుగుతున్న సూపర్‌బెట్‌ ర్యాపిడ్‌ టోర్నమెంట్‌లో ఆరో రౌండ్‌ ముగిశాక తెలంగాణ గ్రాండ్‌మాస్టర్‌ ఇరిగేశి అర్జున్‌ ఆరు పాయింట్లతో ఐదో ర్యాంక్‌లో ఉన్నాడు. గురువారం జరిగిన మూడు గేముల్లో అర్జున్‌కు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. క్రిస్టోఫ్‌ దూడా (పోలాండ్‌)తో జరిగిన నాలుగో గేమ్‌లో అర్జున్‌ 43 ఎత్తుల్లో ఓడిపోయాడు. షెవ్‌చెంకో (రొమేనియా)తో జరిగిన ఐదో గేమ్‌లో అర్జున్‌ 43 ఎత్తుల్లో గెలిచాడు. నొదిర్‌బెక్‌ (ఉజ్బెకిస్తాన్‌)తో జరిగిన ఆరో గేమ్‌ను అర్జున్‌ 71 ఎత్తుల్లో 'డ్రా' చేసుకున్నాడు. భారత్‌కే చెందిన ప్రజ్ఞానంద ఏడు పాయింట్లతో నాలుగో ర్యాంక్‌లో, గుకేశ్‌ ఆరు పాయింట్లతో ఆరో ర్యాంక్‌లో ఉన్నారు.

భారత రెజ్లర్లకు నిరాశ

ఇస్తాంబుల్‌: వరల్డ్‌ ఒలింపిక్‌ క్వాలిఫయింగ్‌ రెజ్లింగ్‌ టోర్నమెంట్‌ పురుషుల గ్రీకో రోమన్‌ స్టయిల్‌లో భారత రెజ్లర్లు నిరాశపరిచారు. ఆరు వెయిట్‌ కేటగిరీల్లో ఒక్కరు కూడా పారిస్‌ ఒలింపిక్స్‌ బెర్త్‌ను దక్కించుకోలేకపోయారు. సుమిత్‌ (60 కేజీలు), ఆశు (67 కేజీలు), వికాస్‌ (77 కేజీలు), సునీల్‌ (87 కేజీలు), నితీశ్‌ (97 కేజీలు), నవీన్‌ (130 కేజీలు) ప్రిలిమినరీ రౌండ్‌ బౌట్‌లలోనే ఓడిపోయారు.

బెంగళూరు జోరు...

వరుసగా నాలుగో గెలుపు
- 60 పరుగులతో ఘనవిజయం
- చెలరేగిన కోహ్లి, పటిదార్‌
- వరుసగా పదో ఏడాది ప్లే ఆఫ్స్‌ చేరలేకపోయిన పంజాబ్‌ కింగ్స్‌

ధర్మశాల: ఐపీఎల్‌లో ఆరు వరుస ఓటముల తర్వాత ఒక్కసారిగా చెలరేగుతున్న రాయల్‌ చాలెంజర్స్‌ బెంగళూరు (ఆర్‌సీబీ) ఇప్పుడు వరుసగా నాలుగో విజయాన్ని అందుకుంది. ఫలితంగా ఎనిమిదో ఓటమితో పంజాబ్‌ కింగ్స్‌ జట్టు వరుసగా పదో ఏడాది 'ప్లే ఆఫ్స్‌' అవకాశాలు కోల్పోయింది. గురువారం జరిగిన పోరులో ఆర్‌సీబీ 60 పరుగుల తేడాతో పంజాబ్‌ కింగ్స్‌ను ఓడించింది. టాస్‌ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 241 పరుగులు చేసింది. విరాట్‌ కోహ్లి (47 బంతుల్లో 92; 7 ఫోర్లు, 6 సిక్స్‌లు), రజత్‌ పటిదార్‌ (23 బంతుల్లో 55; 3 ఫోర్లు, 6 సిక్స్‌లు), కామెరాన్‌ గ్రీన్‌ (27 బంతుల్లో 46; 5 ఫోర్లు, 1 సిక్స్‌) వీరవిహారం చేసి ఆర్‌సీబీ భారీ స్కోరులో కీలకపాత్ర పోషించారు. అనంతరం పంజాబ్‌ 17 ఓవర్లలో 181 పరుగులకు ఆలౌటైంది. రిలీ రోసో (27 బంతుల్లో 61; 9 ఫోర్లు, 3 సిక్స్‌లు) టాప్‌ స్కోరర్‌గా నిలిచాడు.

భారీ భాగస్వామ్యాలు...
కొత్త బౌలర్‌ కావేరప్ప తక్కువ వ్యవధిలో డుప్లెసిస్‌ (9), జాక్స్‌ (12)లను అవుట్‌ చేసి పంజాబ్‌కు తగిన ఆరంభం అందించాడు. అయితే మరో ఎండ్‌లో కోహ్లి చెలరేగిపోగా, అతనికి పటిదార్‌ జత కలిశాక మరింత వేగంగా పరుగులు వచ్చాయి. చహర్‌ ఓవర్లో పటిదార్‌ 3 సిక్స్‌లు కొట్టాక జోరు పెరిగింది. 21 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న తర్వాత పటిదార్‌ వెనుదిరిగాడు. ఈ దశలో వర్షంతో కొద్దిసేపు ఆట ఆగిపోయింది. మ్యాచ్‌ మళ్లీ మొదలయ్యాక 32 బంతుల్లో హాఫ్‌ సెంచరీని అందుకున్న కోహ్లి దూకుడు పెంచాడు. స్యామ్‌ కరన్‌ బౌలింగ్‌లో అతను కొట్టిన భారీ సిక్సర్‌ ఇన్నింగ్స్‌లో హైలైట్‌గా నిలిచింది. అయితే మరో భారీ షాట్‌కు ప్రయత్నించి కోహ్లి సెంచరీ చేజార్చుకున్నాడు. కోహ్లి, గ్రీన్‌ ఐదో వికెట్‌కు 46 బంతుల్లోనే 96 పరుగులు జత చేశారు. ఇన్నింగ్స్‌ ఆఖరి ఓవర్లో 3 పరుగులే ఇచ్చి హర్షల్‌ పటేల్‌ 3 వికెట్లు తీశాడు. పంజాబ్‌ భారీ ఛేదనలో బెయిర్‌స్టో (27) కొంత ధాటిగా ఆడగా... రోసో ఇన్నింగ్స్‌ మాత్రమే కొద్దిసేపు ఆశలు రేపింది. అతను వెనుదిరిగిన తర్వాత శశాంక్‌ (19 బంతుల్లో 37; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) పోరాడినా లాభం లేకపోయింది.


'ప్లేయర్‌ ఆఫ్‌ ద మ్యాచ్‌' కోహ్లి


పటిదార్‌

క్యాచ్‌లు వదిలేసి...

పంజాబ్‌ పేలవ ఫీల్డింగ్‌ కూడా బెంగళూరుకు కలిసొచ్చింది. ఆరంభంలోనే వచ్చిన మంచి అవకాశాలను పంజాబ్‌ ఫీల్డర్లు వృథా చేశారు. కెరీర్‌లో తొలి ఐపీఎల్‌ మ్యాచ్‌ ఆడిన కావేరప్ప మాత్రం తీవ్రంగా నిరాశ చెందాల్సి వచ్చింది. అతని బౌలింగ్‌లోనే కోహ్లి (0, 10 వద్ద) ఇచ్చిన క్యాచ్‌లను అశుతోష్, రోసో వదిలేయగా... పటిదార్‌ (0 వద్ద) ఇచ్చిన క్యాచ్‌ను హర్షల్‌ నేలపాలు చేశాడు. పటిదార్‌ 33 వద్ద ఉన్నప్పుడు చహర్‌ బౌలింగ్‌లో కొంత కష్టమైన క్యాచ్‌ను బెయిర్‌స్టో అందుకోలేకపోయాడు. 'సున్నా' వద్ద బతికిపోయిన కోహ్లి 92 వరకు చేరడం పంజాబ్‌ను అన్నింటికంటే బాగా దెబ్బ తీసింది.

స్కోరు వివరాలు

రాయల్‌ చాలెంజర్స్‌ బెంగళూరు ఇన్నింగ్స్‌: కోహ్లి (సి) రోసో (బి) అర్షదీప్‌ 92; డుప్లెసిస్‌ (సి) శశాంక్‌ (బి) కావేరప్ప 9; జాక్స్‌ (సి) హర్షల్‌ (బి) కావేరప్ప 12; పటిదార్‌ (సి) బెయిర్‌స్టో (బి) స్యామ్‌ కరన్‌ 55; గ్రీన్‌ (సి) స్యామ్‌ కరన్‌ (బి) హర్షల్‌ 46; దినేశ్‌ కార్తీక్‌ (సి) స్యామ్‌ కరన్‌ (బి) హర్షల్‌ 18; లోమ్రోర్‌ (బి) హర్షల్‌ 0; స్వప్నిల్‌ (నాటౌట్‌) 1; ఎక్స్‌ట్రాలు 8; **మొత్తం** (20 ఓవర్లలో 7 వికెట్లకు) 241. **వికెట్ల పతనం:** 1–19, 2–43, 3–119, 4–211, 5–238, 6–240, 7–241. **బౌలింగ్‌:** కావేరప్ప 4–0–36–2, అర్షదీప్‌ 3–0–41–1, స్యామ్‌ కరన్‌ 3–0–50–1, హర్షల్‌ 4–0–38–3, రాహుల్‌ చహర్‌ 3–0–47–0, లివింగ్‌స్టోన్‌ 3–0–28–0.

పంజాబ్‌ కింగ్స్‌ ఇన్నింగ్స్‌: ప్రభ్‌సిమ్రన్‌ (ఎల్బీ) (బి) స్వప్నిల్‌ 6; బెయిర్‌స్టో (సి) డుప్లెసిస్‌ (బి) ఫెర్గూసన్‌ 27; రోసో (సి) జాక్స్‌ (బి) కరణ్‌ 61; శశాంక్‌ సింగ్‌ (రనౌట్‌) 37; జితేశ్‌ శర్మ (బి) కరణ్‌ 5; లివింగ్‌స్టోన్‌ (సి) కరణ్‌ (బి) స్వప్నిల్‌ 0; స్యామ్‌ కరన్‌ (బి) ఫెర్గూసన్‌ 22; అశుతోష్‌ శర్మ (ఎల్బీ) (బి) సిరాజ్‌ 8; హర్షల్‌ (సి) ఫెర్గూసన్‌ (బి) సిరాజ్‌ 0; చహర్‌ (నాటౌట్‌) 5; అర్షదీప్‌ (సి) కరణ్‌ (బి) సిరాజ్‌ 4; ఎక్స్‌ట్రాలు 6; **మొత్తం** (17 ఓవర్లలో ఆలౌట్‌) 181. **వికెట్ల పతనం:** 1–6, 2–71, 3–107, 4–125, 5–126, 6–151, 7–164, 8–170, 9–174, 10–181. **బౌలింగ్‌:** స్వప్నిల్‌ 3–0–28–2, సిరాజ్‌ 4–0–43–3, యశ్‌ దయాళ్‌ 2–0–22–0, ఫెర్గూసన్‌ 3–0–29–2, జాక్స్‌ 1–0–5–0, గ్రీన్‌ 1–0–16–0, కరణ్‌ శర్మ 3–0–36–2.

ఐపీఎల్‌ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే
కోల్‌కతా	11	8	3	16	1.453
రాజస్తాన్‌	11	8	3	16	0.476
హైదరాబాద్‌	12	7	5	14	0.406
చెన్నై	11	6	5	12	0.700
ఢిల్లీ	12	6	6	12	-0.316
లక్నో	12	6	6	12	-0.769
బెంగళూరు	12	5	7	10	0.217
ముంబై	12	4	8	8	-0.212
పంజాబ్‌	12	4	8	8	-0.423
గుజరాత్‌	11	4	7	8	-1.320

నోట్‌: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్‌ రన్‌రేట్‌

ఐపీఎల్‌లో నేడు

గుజరాత్‌ × చెన్నై
వేదిక: అహ్మదాబాద్‌

రాత్రి 7: 30 గంటల నుంచి స్టార్‌ స్పోర్ట్స్, జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

కేఎల్‌ రాహుల్‌పై లక్నో యాజమాన్యం అసంతృప్తి




న్యూఢిల్లీ: భారత స్టార్‌ క్రికెటర్, లక్నో సూపర్‌ జెయింట్స్‌ జట్టు కెప్టెన్‌ కేఎల్‌ రాహుల్‌ ఆటతీరు, సారథ్యంపై ఫ్రాంచైజీ యాజమాన్యం అసంతృప్తితో ఉంది. హైదరాబాద్‌లో సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌ ముగిశాక లక్నో ఫ్రాంచైజీ యజమాని సంజీవ్‌ గోయెంకా మైదానంలోకి వచ్చి రాహుల్‌పై తీవ్ర అసహనాన్ని ప్రదర్శించారు. రాహుల్‌తో గోయెంకా మాట్లాడుతున్న వీడియో సోషల్‌ మీడియాలో వైరల్‌గా మారింది. ఫ్రాంచైజీ అసంతృప్తి నేపథ్యంలో రాహుల్‌ మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో పగ్గాలు వదిలేసి పూర్తిగా బ్యాటింగ్‌పై శ్రద్ధ పెడతాడా లేదా అనేది కొన్ని రోజుల్లో స్పష్టమవుతుంది. 'లక్నో ఈ నెల 14న ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడుతుంది. ఇంకా ఐదు రోజుల గడువు ఉండటంతో ఏ నిర్ణయం తీసుకోలేదు. మేనేజ్‌మెంట్‌ తప్పిస్తుందా లేదంటే కెప్టెన్‌ రాహులే వైదొలగుతాడా అనే దానిపై త్వరలోనే స్పష్టత వస్తుంది' అని ఐపీఎల్‌ వర్గాలు తెలిపాయి.

నేడు అప్పన్న చందనోత్సవం

- తెల్లవారుజాము నాలుగు నుంచి సర్వదర్శనం ప్రారంభం
- లక్ష మంది భక్తులు వస్తారని అంచనా

సింహాచలం: వైశాఖ శుద్ధ తదియని పురస్కరించుకుని సింహగిరిపై కొలువై ఉన్న శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి చందనోత్సవం(స్వామి వారి నిజరూప దర్శనం) శుక్రవారం జరగనుంది. తెల్లవారు జామున నాలుగు గంటల నుంచి సర్వదర్శనం ప్రారంభం కానుంది. ఈ సారి లక్ష మంది భక్తులు వస్తారని అంచనా వేశారు. పాంచరాత్ర ఆగమశాస్త్రాన్ని అనుసరించి తెల్లవారుజామున ఒంటి గంట నుంచి దేవస్థానం అర్చకులు వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. స్వామి వారిపై ఉన్న చందనాన్ని వలిచి నిజరూపభరితుణ్ణి చేస్తారు. అనంతరం ఉదయం నాలుగు గంటల నుంచి భక్తులకు దర్శనాలు కల్పిస్తారు. రాత్రి తొమ్మిది గంటల సమయంలో సహస్ర ఘటాభిషేకం నిర్వహిస్తారు. అనంతరం స్వామి వారికి తొలి విడతగా మూడు మణుగుల చందనం(120 కిలోలు) సమర్పిస్తారు. చందనోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ ఎ.మల్లికార్జున ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.


అప్పన్న నిజరూపం

18 నుంచి శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల

తిరుమల: తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన ఆగస్టు నెల కోటాను ఈ నెల 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఈ నెల 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొంది, ఈ నెల 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయి. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్ల కోటా, అదేవిధంగా శ్రీవారి ఆలయంలో ఆగస్టు 15 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్న వార్షిక పవిత్రోత్సవాల సేవా టికెట్లను ఈ నెల 21వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అలాగే 21న మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను, 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను, ఉదయం 11 గంటలకు శ్రీవాణి టికెట్ల ఆన్‌లైన్ కోటాను, మధ్యాహ్నం మూడు గంటలకు వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారికి ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను టీటీడీ విడుదల చేయనుంది. 24న ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను, మధ్యాహ్నం మూడు గంటలకు తిరుమల, తిరుపతిలో అద్దె గదుల కోటాను విడుదల చేస్తారు. 27న ఉదయం 11 గంటలకు శ్రీవారి సేవ కోటాను, మధ్యాహ్నం 12 గంటలకు నవనీత సేవ, మధ్యాహ్నం ఒంటి గంటకు పరకామణి సేవ కోటాను విడుదల చేయనున్నారు. భక్తులు https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవచ్చునని టీటీడీ పేర్కొంది.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

శుక్రవారం 10-5-2024

సత్యమేవ జయతే

సాక్షి


WWW.SAKSHI.COM

పేజీలు: 16+12 వెల: ₹ 5.50

సంపుటి: 17

సంచిక: 48

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా మారుమూల పల్లెలకు వెళ్లాలి'



నిశ్చయంగా, నా ప్రభువు తన దాసులలో తాను కోరినవారికి జీవనోపాధిని పుష్కలంగా ప్రసాదిస్తాడు మరియు (తాను కోరిన) వారికి మితంగా ఇస్తాడు. మీరు (ఆయన మార్గంలో) ఖర్చుపెట్టేదంతా ఆయన మీకు తిరిగి ఇస్తాడు. ఆయనే సర్వశ్రేష్ఠుడైన జీవనోపాధి ప్రదాత.

– ఇస్లాం ధర్మం

సాక్షి

శుక్రవారం, 10 మే 2024

భరోసా కావాలి!

పిల్ల పోయినా... పురుటి కంపు పోలేదని ఒక ముతక సామెత. కరోనా అనే మాట క్రమంగా విన మరుగవుతూ వస్తున్నా, దాని ప్రకంపనలు మాత్రం మానవాళిని ఆందోళనకు గురి చేస్తూనే ఉన్నాయి. కరోనా టీకా కోవిషీల్డ్‌పై తాజాగా వస్తున్న వార్తలే అందుకు తార్కాణం. సదరు టీకా తీసుకోవడం వల్ల మనిషిలో రక్తం గడ్డలు కట్టడం, రక్తంలోని ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గడం (వైద్య పరిభాషలో 'థ్రోంబో సైటోపేనియా సిండ్రోమ్' – టీటీఎస్) లాంటి అరుదైన దుష్ప్రభావాలుంటాయని దాన్ని రూపొందించిన బ్రిటన్ దిగ్గజ ఔషధ సంస్థ ఆస్ట్రాజెనెకా లండన్ కోర్టులో ఒప్పుకుంది. దాంతో గత వారం గందరగోళం మొదలైంది. తాజాగా ప్రపంచవ్యాప్తంగా ఆ టీకాను ఉపసంహరిస్తున్నట్టు ఆస్ట్రాజెనెకా బుధవారం ప్రకటించడంతో, భారత్‌లో కోవిషీల్డ్‌గా, యూరప్‌లో వాక్స్‌జెవ్రియాగా అమ్ముడైన కోవిడ్ టీకాపై రచ్చ పరాకాష్ఠకు చేరింది. కరోనా టీకాల భద్రతపై చాలాకాలంగా జరుగుతున్న చర్చలకు తాజా పరిణామాలు యాదృచ్ఛికంగా కొత్త ఊపిరినిచ్చాయి. మన దేశంలో సుప్రీమ్ కోర్ట్ సైతం ఆస్ట్రాజెనెకా టీకాపై వచ్చిన పిటిషన్ విచారణకు అంగీకరించడం గమనార్హం.

ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే – కోవిడ్ మహమ్మారితో ప్రపంచం అల్లాడుతున్న సమయంలో ప్రజారోగ్యంలో ఆక్స్‌ఫర్డ్ – ఆస్ట్రాజెనెకా టీకా కీలక భూమిక పోషించింది. క్లినికల్ పరీక్షల అనంతరం 2021 జనవరి 4న టీకా తొలి డోస్ వినియోగించారు. ఆ ఒక్క ఏడాదే దాదాపు 250 కోట్ల డోసులు వేశారు. లక్షలాది ప్రాణాలను కాపాడారు. 2021 ప్రథమార్ధంలో భారతదేశంలో డెల్టా వేరియంట్ పెచ్చరిల్లినప్పుడు కూడా ఇదే సంజీవని. ప్రపంచదేశాల మధ్య టీకాల సరఫరాలో చిక్కులున్నప్పుడూ ఆ మానవతా సంక్షోభ పరిష్కారానికి అందుబాటులో ఉన్న కొన్నిటిలో ఇదీ ఒకటి. ఫైజర్, మోడర్నా, నోవావ్యాక్స్, వగైరాల లానే ఈ టీకా కూడా అనేక స్థాయుల పరీక్షలకు లోనైంది. మూడు విడతల ట్రయల్స్‌లో వేలాది ప్రజలపై పరీక్షలు చేసి, సురక్షితమనీ, ప్రభావశీలమనీ తేలాకనే అనుమతులిచ్చారు. బ్రిటన్ సహా యూరప్‌లోని పలు దేశాల్లో 2021 ఆరంభంలో దీన్ని పంపిణీ చేశారు.

నిజానికి, ఈ టీకా వినియోగం వల్ల కొన్ని దుష్ఫలితాలు ఉండవచ్చని బ్రిటన్ ప్రభుత్వం 2021 ఫిబ్రవరిలోనే చెప్పింది. కానీ, ప్రపంచవ్యాప్తంగా వారానికి 40 లక్షల కొత్త కేసులొస్తూ, కరోనా తీవ్రత భయం రేపుతున్న సమయమది. దిక్కుతోచని ఆ పరిస్థితుల్లో... టీకాతో అరుదుగా వచ్చే ముప్పు కన్నా ఉపయోగాలే ఎక్కువని ప్రపంచ ఆరోగ్య సంస్థ లాంటివి భావించాయి. పైగా, మహిళలు వాడే గర్భనిరోధక మాత్రల లాంటి అనేక ఇతర ఔషధాలతో పోలిస్తే ఈ టీకాతో రక్తం గడ్డలు కట్టే రేటు బాగా తక్కువనీ, ప్రతి వెయ్యిమందిలో ఒక్కరికే ఆ ప్రమాదం ఉంటుందనీ లెక్కల్లో తేల్చారు. అందుకే, ప్రపంచ క్షేమం కోసం ఈ టీకాను కొనసాగించారు. ఇక, భారత్ సంగతెలా ఉన్నా విదేశాల్లో కరోనా టీకాతో సహా ఏ ఔషధంతో ఇబ్బంది తలెత్తినా బాధితులకు నష్టపరిహార పథకాలున్నాయి. అయితే, అక్కడ కూడా నష్టపరిహారం అందడంలో చిక్కులు ఎదురవడంతో సమస్య వచ్చింది. టీటీఎస్ వల్ల బ్రిటన్‌లో కనీసం 81 మంది చనిపోగా, వందల మంది అనారోగ్యం బారిన పడ్డారు. నష్టపరిహారం కోరుతూ బాధిత కుటుంబాలు కోర్టుకెక్కాయి. అలా దాదాపు 51 కేసులు ఎదుర్కొంటున్న ఆస్ట్రాజెనెకా లండన్‌లోని హైకోర్ట్‌లో తొలిసారిగా టీకా దుష్ప్రభావాలను అంగీకరించింది.

సహజంగానే ఈ పరిణామం ప్రపంచవ్యాప్తంగా, మరీ ముఖ్యంగా 175 కోట్లకు పైగా కోవిషీల్డ్ టీకా డోసులు తీసుకున్న మన దేశ ప్రజానీకంలో కలకలం రేపింది. ఒక దశలో లక్షలాది ప్రజానీకాన్ని కాపాడి, ప్రపంచానికి రక్షాకవచంగా కనిపించిన టీకా ఇప్పుడిలా భయాందోళనలకు కారణం కావడం విచిత్రమే. కానీ, ప్రాణాంతక మహమ్మారిని కట్టడి చేసేందుకు మరో మార్గం లేని దశలో ఈ టీకాలే దిక్కయ్యాయని మర్చిపోరాదు. ప్రాణరక్షణ కోసం ప్రపంచంలోని అన్ని ప్రభుత్వాలూ, ఔషధ సంస్థలూ టీకాలను తీసుకురావడంలో కొంత హడావిడి పడివుండవచ్చు. లాభనష్టాలపై ప్రజల్ని మరింత చైతన్యం చేసి, టీకా కార్యక్రమం చేపట్టి ఉండవచ్చు. అయితే, కోట్లాది ప్రాణాలకు ముందుగా ప్రాథమిక భద్రతే ధ్యేయంగా టీకాల వినియోగం త్వరితగతిన సాగిందని అర్థం చేసుకోవాలి. పైగా, టీకా దుష్ప్రభావాలు అత్యంత అరుదుగా కొందరిలోనే కనిపిస్తాయని వైద్య నిపుణులు ఇప్పటికీ స్పష్టం చేస్తున్నందున అతిగా ఊహించుకొని ఆందోళన చెందడం సరికాదు.

ఆస్ట్రాజెనెకా వారి టీకా మంచిదే అయినా, ఫైజర్, మోడర్నా లాంటి ఇతర టీకాలు మెరుగైనవని నిపుణుల మాట. మరింత భద్రత, ప్రభావశీలత ఉన్న ఎంఆర్ఎన్ఏ వెర్షన్లు ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయి. దానికి తోడు బాధితుల కేసులు. ఫలితంగా, ఆస్ట్రాజెనెకా తన టీకాలను ఉపసంహరించుకోక తప్పలేదు. కోర్టు కేసులకూ, తమ ఉపసంహరణకూ సంబంధం లేదనీ, రెండూ కాకతాళీయమేననీ ఆ సంస్థ చెబుతున్నా, ఇదంతా నష్టనివారణ చర్యల్లో భాగంగానే కనిపిస్తోంది. అది అటుంచితే, రోగుల భద్రతే తమ ప్రాధాన్యమని ఆస్ట్రాజెనెకా పునరుద్ఘాటిస్తే సరిపోదు. టీకా వాడకం వల్ల తలెత్తిన ఆరోగ్య సమస్యలకు విరుగుడు ఆలోచించి, ప్రజల్లో భరోసా పెంచాలి. బాధ్యత వహించి, బాధిత రోగులకు సత్వర నష్టపరిహారం చెల్లించి తీరాలి. టీకాలో లోపమెక్కడ జరిగిందో క్షుణ్ణంగా పరిశోధించాలి. ప్రభుత్వాలు సైతం ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి. టీకా వినియోగం సురక్షితమేనని ప్రకటించడానికి అనుసరిస్తున్న ప్రమాణాలేమిటో ఒకసారి సమీక్షించాలి. కఠినమైన ప్రమాణాలు పాటించకుండానే కోవిషీల్డ్ వినియోగానికి పచ్చజెండా ఊపిన నియంత్రణ అధికారులపై చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే, ప్రస్తుత పరిణామాలతో ప్రజలకు టీకాల పైన, వాటి తయారీదార్లపైన, చివరకు ఆరోగ్య వ్యవస్థ మీదే నమ్మకం సడలితే అది మరింత ప్రమాదం.

రంగును బట్టి రాజకీయాలా?

విశ్లేషణ



టంకశాల అశోక్

దక్షిణ భారతీయులు ఆఫ్రికన్లను పోలి ఉంటారన్న శామ్ పిట్రోడా వ్యాఖ్యలపై దుమారం రేగింది. ఆధునిక మానవుని ఆవిర్భావం తొలుత ఆఫ్రికాలోనే జరిగిందనీ, అక్కడి నుంచి వారు వివిధ ప్రాంతాలకు వలస పోయారనీ, అందులో ప్రస్తుత భారతదేశం కూడా ఒకటనీ శాస్త్రవేత్తలు అంగీకరిస్తున్నారు. అలాంటప్పుడు ఆఫ్రికన్లతో పోలిక ఎవరికైనా ఎందుకంత ఉలికిపాటుకు గురి చేయాలి? వలసలు, సాంకర్యాల క్రమంలో మనుషులు తమ ఒరిజినల్ లక్షణాలలో కొన్నింటిని నిలుపుకొన్నారు, కొన్నింటిని కోల్పోయారు. ఇందుకు అనుగుణంగా దక్షిణ భారతీయుల రంగు ఉత్తరాదివారితో తేడాగా ఉండటం సహజం. ఆ చర్మపు రంగును గురించి, 'వీరంతా ద్రవిడులు' అనే ఈసడింపులు తెలిసిన విషయమే. ఈ విధమైన భావనలు ఏవీ దేశానికి మంచివి కావు.

దక్షిణ భారతీయులు ఆఫ్రికన్లను పోలి ఉంటారంటూ శామ్ పిట్రోడా (ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఛైర్మన్‌గా రాజీనామా చేశారు) చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం సాగుతున్నది. రాజకీయాలను పక్కన ఉంచి మానవ వికాస శాస్త్రాన్ని, మానవ వలసల కోణాలను పరిశీలిస్తే ఆ వ్యాఖ్యలో తప్పేమిటో అర్థం కాదు. వానరాల నుంచి ఆధునిక మానవుని ఆవిర్భావం తొలుత ఆఫ్రికాలోనే జరిగిందనీ, అక్కడి నుంచి వారు భూగోళంలోని వివిధ ప్రాంతాలకు వలస పోయారనీ, అందులో ప్రస్తుత భారతదేశం కూడా ఒకటనీ శాస్త్రవేత్తలు అంగీకరిస్తున్నారు. ఈ సూత్రీకరణను ప్రపంచమంతా కూడా ఆమోదిస్తున్నది. మనకు మాత్రం సైన్సు కన్నా రాజకీయాలు ముఖ్యం గనుక పిట్రోడా మాటలపై భూమ్యాకాశాలను ఏకం చేసే హంగామాను సృష్టిస్తున్నాము.

ఇంతకూ పిట్రోడా అన్నదేమిటి? ఆయన దక్షిణ భారతీయులు ఆఫ్రికన్లను పోలి ఉంటారని మాత్రమే అనలేదు. దేశంలోని తూర్పు ప్రాంతాల వారు చైనీయులవలె, పశ్చిమ ప్రాంతాల వారు అరబ్బుల వలె, ఉత్తరాది వారు శ్వేతజాతీయులవలె ఉంటారని కూడా అన్నారు. ఈ పోలికలలో తక్కిన మూడింటిని వదలి, దక్షిణ భారతీయులు ఆఫ్రికన్ల వలె ఉంటారన్న మాట ఒక్కటే వివాదమైంది. వివాదమైంది అనటంకన్న వివాదంగా మార్చారనటం సరైనదవుతుంది. ఈ చర్చలోకి వెళ్లే ముందు ఒక విషయం గుర్తు చేసుకోవాలి. స్వయంగా బీజేపీకి చెందిన తరుణ్ విజయ్ అనే నాయకుడు, తను రాజ్యసభ సభ్యునిగా, 'పాంచజన్య' పత్రిక సంపాదకునిగా ఉండినపుడు, ''మనం (అనగా ఉత్తరాది వారం) దక్షిణాది వారితో కలిసి ఉండటం లేదా?'' అని వ్యాఖ్యానించారు. అనగా, తాము తెల్లగా ఉంటామని, ఉత్తమ స్థాయి వారమని, దక్షిణాది వారు నల్లగా ఉంటారని, అధమ స్థాయి వారని, అయినప్పటికీ తమది ఉదార స్వభావం గనుక అటువంటి వారితో కలిసి జీవిస్తున్నామని అర్థం.

వాస్తవానికి దక్షిణాది వారి చర్మపు రంగును గురించి, కనుముక్కుల తీరు గురించి, భాషా సంస్కృతుల గురించి, 'వీరంతా ద్రవిడులు' అనే పద్ధతిలో ఈసడింపులు చేయటం అందరికీ తెలిసిన విషయమే. ఎన్టీఆర్ రాక వరకు అందరూ కట్టగట్టి 'మద్రాసీ'లే. ఈ ధోరణికి బీజేపీ, సంఘ్ పరివార్ సైతం మినహాయింపు కాదన్నది ఇక్కడ గుర్తించవలసిన విషయం. ప్రస్తుత వివాద సందర్భంలోనూ ఈ సంగతి గుర్తించాలి. పిట్రోడా కాంగ్రెస్ నేత అయినందున, ఆయన మాటలను వివాదం చేస్తే తమకు రాజకీయంగా లాభిస్తుందనే సంకుచిత ఆలోచన తప్ప, ఇందులో బీజేపీ వివేకం ఏమీ కన్పించదు.

మనకు తెలిసి మానవ వికాస శాస్త్రం, ప్రపంచవ్యాప్తంగా వలసల చరిత్ర, ఇటీవలి సంవత్సరాలలో జరిగిన డీఎన్ఏ పరిశోధనలు చెప్తున్న విషయాలు కొన్నున్నాయి. ఇండియా, చైనా, ఉత్తర యూరప్‌లలో ప్రాథమిక స్థాయి మానవ జాతులు స్వల్ప స్థాయిలో రూపుదిద్దుకున్నప్పటికీ, ఆధునిక మానవుని ఆవిర్భావం తొలుత జరిగింది ఆఫ్రికాలోని తూర్పు భాగాన గల రిఫ్ట్ వ్యాలీలో. వేలాది సంవత్సరాల కాలంలో అటువంటి ఆవిర్భావం ఏ విధంగా జరిగిందో శాస్త్రీయమైన పురావస్తు అధ్యయనాలు చెప్పాయి. వాటిపై కెన్యా రాజధాని నైరోబీ, ఇథియోపియా రాజధాని అడ్డిస్ అబాబాలలోని జాతీయ మ్యూజియాలలో గొప్ప ప్రదర్శనలున్నాయి. ఈ రెండింటినీ నేను స్వయంగా చూడటమే గాక, రిఫ్ట్ వ్యాలీలోని కొంత భాగంలో ప్రయాణించాను. ఆధునిక మానవుని ఆవిర్భావం పరిస్థితి ఇది కాగా, ఆ ప్రాంతం నుంచి మానవులు రెండు లక్షల సంవత్సరాల క్రితం నుంచి మొదలుకొని ప్రపంచం నలువైపులా ఎట్లా వలస వెళ్లారో, ఆ విధంగా 70 వేల ఏళ్ల క్రితం ప్రస్తుతం మనం అంటున్న భారతదేశంలోకి ఏ విధంగా ప్రవేశించారో అనేక అధ్యయనాలున్నాయి.



అండమాన్ దీవుల్లోని అండమానీస్ తెగ ప్రజలు (ఫైల్ ఫొటో)

తర్వాత వేల సంవత్సరాలలో ప్రపంచమంతటా జరిగినట్లే ఇండియాలో కూడా లెక్కలేనన్ని జాతి సాంకర్యాలు జరిగాయి. పైన చెప్పుకున్నట్లు అప్పటికే ఇక్కడ స్వల్ప స్థాయిలో ప్రాథమిక మానవులు ఉండగా, తర్వాత కాలాలలో తూర్పు ఆసియా నుంచి మంగోలాయిడ్లు, మధ్య ఆసియాలోని కాస్పియన్ సముద్ర ప్రాంతం నుంచి ఆర్యులు, పశ్చిమాసియా నుంచి అరబ్బులు, పారశీకుల పూర్వీకులు ఇటువైపు వలసలు వస్తూ పోయారు. తిరిగి వీరందరి మధ్య సాంకర్యాలు, వలసలు వేలకు వేల సంవత్సరాల పాటు సాగాయి. దేశంలోని అన్ని ప్రాంతాల స్త్రీ, పురుషుల డీఎన్ఏలపై జరిగిన ఆధునిక శాస్త్ర పరిశోధనలు, పురావస్తు పరిశోధనలు తేల్చిన విషయాలివి. అయితే ఈ వలసలు, సాంకర్యాల క్రమంలో వేర్వేరు జాతులు, ప్రాంతాల మనుషులు తమ ఒరిజినల్ లక్షణాలలో కొన్నింటిని తరతరాలుగా నిలుపుకోవటం, కొన్నింటిని ఒక మేర కోల్పోవటం జరుగుతూ వస్తున్నదని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. ఉదాహరణకు అండమాన్, నికోబార్ ఆదిమవాసి తెగలు, దేశంలోని మారుమూల అడవులలో నివసించే ఆటవిక జాతులకు ఇతరులతో సాంకర్యం దాదాపు లేనందున, వారిలో ఇప్పటికీ ఆఫ్రికన్ డీఎన్ఏ యథాతథంగా కనిపిస్తుందంటారు. అటువంటి స్థితిలో ఆఫ్రికన్లతో పోలిక ఎవరికైనా ఎందుకంత ఉలికిపాటుకు, వ్యతిరేక భావనకు గురి చేయాలి?

దక్షిణాది ప్రజలు, ఈశాన్య భారత లేదా తూర్పు భారత వాసులు, పశ్చిమ, ఉత్తర ప్రాంతాల వారి రంగు తేడాలకు మూలాలు దీనంతటిలో ఉన్నాయి. దక్షిణ–ఉత్తర భారత భాషలు, సంస్కృతులు, దేవతలు, ఆలోచనా ధారల మధ్య, చివరకు రాజకీయాల మధ్య కనిపించే వ్యత్యాసాలకు గల మూలాలను శాస్త్రీయంగా శోధిస్తూ పోతే బోధపడేది ఇదే. ఆధునిక మానవుల ఆవిర్భావానికి, వారి వలసలకు, పరస్పర సాంకర్యాలకు లక్షలాది, వేలాది సంవత్సరాల చరిత్ర ఉంది. ఇందుకు ప్రపంచంలోని ఏ ప్రాంతంగానీ, భారతదేశంగానీ ఎంత మాత్రం మినహాయింపు కావు. పైన చెప్పుకొన్నట్లు, ఈ పరిణామ క్రమం ఒకవైపు అనంతంగా సాగుతూనే, మరొకవైపు అనేకులు తమ ఒరిజినల్ డీఎన్ఏలోని, ఒరిజినల్ లక్షణాలలోని కొన్ని భాగాలను అదేవిధంగా నిలుపుకొన్నారు. అట్లా ఎవరెంత నిలుపుకొన్నారు, అవి ఏ మేరకు నిలిచి ఉన్నాయనేది అనేక పరిస్థితులపై ఆధారపడి సాగుతూ వస్తున్నది.

ఇందుకు అనుగుణంగా దక్షిణ భారతీయుల రంగు కన్నా ఉత్తరాదివారు, పశ్చిమ, తూర్పువాసుల రంగు తేడాగా ఉండటం సహజం. కానీ దానినిబట్టి వివక్షలు ఏర్పడాలంటే, తక్కిన ముగ్గురిలోనూ ఆఫ్రికన్ డీఎన్ఏ ఉంది. వారి పూర్వీకులు సైతం ఆఫ్రికన్లే. అటువంటపుడు, ఇంకా ఒక మేర మిగిలి ఉన్న రంగును బట్టి తరుణ్ విజయ్ అనే పెద్దమనిషి గానీ, మరొకరుగానీ, తమవంటి పూర్వీకులే గల దక్షిణ భారత ప్రజలను చిన్నచూపు చూడటం విజ్ఞతగల పని అవుతుందా? ఇంతకూ పిట్రోడా ఆ మాటలన్నది ఎందుకో తెలియదు గానీ, మానవ వికాస శాస్త్రం దృష్టితో, ప్రపంచవ్యాప్త వలసల చరిత్ర దృష్టితో, డీఎన్ఏ పరిశోధనల దృష్టితో సరిగా ఇవే మాటలను ఇప్పటికి ఎందరో అన్నారు, రాశారు. ఎన్నికల సమయం గనుక ఇది అధికార పక్షానికి ఒక మంచి ఆయుధంగా మారింది.

ఈ సందర్భంలో మరొకటి గుర్తుకు వస్తున్నది. ఆర్యుల, ఉత్తరాది వారి ఆధిపత్యంగల పార్టీలు, ప్రభుత్వాలు ద్రవిడుల దక్షిణాదిని రాజకీయంగా జయించాలని, తమ ఆధిపత్యం కిందకు తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నాయని, నిరంతరం వివక్షకు గురి చేస్తున్నాయనే వాదనలు పెరియార్ రామస్వామి తర్వాత, హిందీ వ్యతిరేక, ఉత్తరాది వ్యతిరేక ఉద్యమాల తర్వాత ఇప్పటికీ ముందుకు వస్తుంటాయి. ఈ విధమైన భావనలు ఏవీ దేశానికి మంచివి కావు.

వ్యాసకర్త సీనియర్ సంపాదకులు

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

వ్యాప్తి లేకనా?



గుప్తుల వంశానికి చెందిన కుమార గుప్తుడు నిర్మించిన అసలైన నలందా విశ్వవిద్యాలయాన్ని సందర్శించడం బాగుంది. దాని విస్తృతి, సంరక్షణ, విభ్రాంతి గొలిపే తీరు దృష్ట్యా చూస్తే ప్రపంచంలోనే అంతర్జాతీయ యాత్రికులు అత్యంత తక్కువగా సందర్శించే చారిత్రక ప్రదేశంగా ఇది నిలుస్తుంది.

– ఆండ్రూ ఫ్లెమ్మింగ్, బ్రిటన్ దౌత్యవేత్త

తగ్గినా నెగ్గుతారు!



బీజేపీలో పగుళ్లను గుర్తిస్తూ ప్రతిపక్షం సంబరపడుతుండొచ్చు గాక! కానీ సందేహం లేకుండా బీజేపీ, దాని మిత్రపక్షాలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయి. వాళ్లు దాని మీద ఏళ్లుగా పనిచేస్తున్నారు. వారి మార్కెటింగ్ వ్యూహం కచ్చితంగా ఉంది. 400 స్థానాలు రాకపోవచ్చు, కానీ ప్రభుత్వమైతే ఏర్పడుతుంది.

– అతుల్ ఖత్రీ, యూట్యూబర్

మతం మారిన గోడలు



హాజియా సోఫియా తర్వాత, టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ మరో ప్రాచీన ఆర్థోడాక్స్ చర్చిని మసీదుగా మార్చారు. చర్చి నుంచి మసీదుగా, అటుపై మ్యూజియంగా మారినదాన్ని మళ్లీ మసీదు చేశారు. ఇంకెక్కడైనా మసీదును ఇస్లామేతర ప్రార్థనాస్థలంగా మార్చితే ఎర్డోగాన్ కచ్చితంగా కోపోద్రిక్తులవుతారు.

– తస్లీమా నస్రీన్, రచయిత్రి

మనమే కాపాడుకోవాలి!



ఇజ్రాయెల్‌కు పంపాల్సిన ఆయుధాలను అమెరికా నిలిపివుంచిందని వార్త. దాదాపుగా తన 51వ రాష్ట్రం లాంటి ఇజ్రాయెల్‌కే అమెరికా అలా చేయగలిగితే, అది ఇండియాకు ఏం చేయగలదో ఊహించండి. రక్షణ రంగంలో ఆత్మనిర్భరతకు మించిన ప్రత్యామ్నాయం లేదు.

– దివా జైన్, డెవలపర్

కావాలనే...



మనం భరించాల్సి వస్తున్న ఈ ఎండలు, వాతావరణ సంక్షోభం ఏదో ప్రమాదవశాత్తూ సంభవించినవి కాదు; అది ఉద్దేశపూర్వక రాజకీయ ఎంపిక.

– దిశా రవి, యాక్టివిస్ట్

ఆయనకు ప్రజలే దేవుళ్ళు

అభిప్రాయం



డా॥ కాలువ మల్లయ్య

ప్రజాస్వామ్య యుగంలో కత్తి ఉన్నవాడిదే రాజ్యం కాదు. ప్రజాబలం ఉన్నవాడిదే రాజ్యం. ప్రజాబలం ఏ నాయకుడికైనా ఓటు ద్వారా లభిస్తుంది. ఓటరు తలచుకుంటే ఎవరినైనా గద్దెనెక్కించగలడు. కాని ఈ ఓటరును అయోమయంలో ముంచి కులమతాలను రెచ్చగొట్టి, సామాజిక అంతరాలను సృష్టించి, డబ్బు ప్రలోభాలు పెట్టి, అబద్ధాలను అనంత సంఖ్యలో ప్రచారం చేసి గెలుద్దామనుకునే చంద్రబాబు నాయుడు లాంటి నాయకులున్నారు. తానిదివరకు పద్నాలుగేళ్ళు ముఖ్యమంత్రిగా ఉండి ప్రజలను ఏమాత్రం పట్టించుకోకుండా నేలవిడిచి సాము చేసినట్లు పాలన చేసిన చంద్రబాబు నాయుడు కాపీ కొట్టిన ఉచితాల పథకంతో, తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మరోసారి మభ్యపెట్టాలని చూస్తున్నారు.

చంద్రబాబుకు జగన్‌ను ఇష్టమున్నట్టు తిట్టడమే మ్యానిఫెస్టో. ఐదేళ్ళ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి యాభై ఏళ్ళ భరోసానిచ్చిన జగన్‌ను బదనాం చేయడమే బాబు బృందం పనిగా పెట్టుకుంది. చంద్రబాబు ఎన్ని ప్రయత్నాలు చేసినా గత ఐదేళ్ళలో జగన్ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చేసిన మేలు, వాగ్దానాల అమలును ప్రజలు మరచి పోయేట్టు చేయలేకపోతున్నారు. ఇంగ్లిష్ మీడియం నాణ్యమైన చదువులు, ఆరోగ్యశ్రీ, అమ్మ ఒడి, నవరత్నాలు, రైతు భరోసా, రుణమాఫీ, వలంటీర్ వ్యవస్థ, లక్షలాది ఉద్యోగాల కల్పన, పారిశ్రామికాభివృద్ధి, సామాజిక అంతరాల తొలగింపుకై చేస్తున్న కృషి లాంటి వన్నీ జగన్‌ను ఎన్నటికీ ప్రజలు మరచిపోలేని విధంగా మార్చాయి. చంద్రబాబు 14 ఏళ్ళపాలనలో బాబు పేరును జ్ఞాపకం చేసుకోవడానికి వీలున్న ఒక్క పథకమూ లేనందువల్ల ఆయన ఎన్ని ఉచితాలు ప్రకటించినా అవి ఉత్తుత్తివే అని ప్రజలు భావిస్తున్నారు.

తెలుగు రాష్ట్రాలను ఏలిన ఏ రాజకీయనాయకుడూ సంపాదించనంత ప్రజాదరణను, కీర్తి ప్రతిష్ఠలను జగన్ ఐదేళ్ళలో సంపాదించారు. ఆయనకున్న అసమాన పథక రచనా చాతుర్యం, ప్రజాస్వామ్యంలో పాలకుడు ఇలా ఉండాలన్న విషయంపై ఉన్న క్లారిటీలే అందుకు కారణం. మౌలిక మార్పులు తీసుకురావడంలో, ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే ఉదాహరణ ప్రాయంగా నిలబెట్టడంలో, సామాజిక న్యాయబాటను సువిశాలం చేయడంలో జగన్ తీసుకున్న చర్యల వల్ల ఈ విజయం సాధ్యమైంది.

మతాన్ని, కులాన్ని సెంటిమెంట్లను రెచ్చగొడుతూ ఓట్లు సంపాదించుకునే మతతత్వ పార్టీలు, సిద్ధాంత ప్రాతిపదిక అంటూ ఏదీ లేకుండా పార్టీలు నడిపే కప్పదాటు నాయకుల సమూహం ఎన్నికల వేళ జగన్‌కు వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నాయి. కానీ ప్రజలు వీటిని పట్టించుకోవడం లేదు. జగన్‌కు ఆచరణశీలత ఉంది. ప్రజలను ప్రేమించే గుణముంది. ఆ ప్రజల కోసం ఏమైనా చేసి తీరాలన్న తపనుంది. తండ్రి రాజశేఖరరెడ్డి వారసత్వంగా వచ్చిన 'ప్రజలే దేవుళ్లు' అనే భావముంది. ఆ ప్రజలకు సేవ చేయాలన్న సేవా తత్పరత ఉంది. అందుకే ప్రజలంతా జగన్ వెంటున్నారు. అప్పుడు వైఎస్సార్‌ను హృదయానికి హత్తుకున్నట్టే ఇప్పుడు జగన్‌ను హత్తుకుంటున్నారు. జగన్ నడిపిస్తున్న వైఎస్సార్ సీపీని ఆంధ్రులు గెలిపించి తీరుతారు. బూటకపు ఉచితాల చంద్రబాబుకిది చివరి ఎన్నిక కావడం ఖాయమని అనేక సర్వేలు చెబుతున్నాయి.

వ్యాసకర్త ప్రముఖ కథారచయిత । 91829 18567

చరిత్ర పునరావృతం అవుతుంది...

అభిప్రాయం



డా॥ జి. నవీన్

ఎన్నికలు దగ్గర పడే కొద్దీ గెలుపుపై నమ్మకం సన్నగిల్లో, లేక చెప్పుకోడానికి మరేం లేకనో కొంతమంది రాజకీయ నాయకులు ద్వేషపూరిత ప్రసంగాలను ఆశ్రయించారు. విద్వేషాన్ని రగిలించే ఈ ప్రసంగాలు సత్యదూరమైన ఆరోపణలతో కూడినవి. ప్రధాన మంత్రి మోదీ మాట్లాడుతూ ఈ దేశంలోని ముస్లింలను చొరబాటుదారులుగా అభివర్ణించడం దారుణం. ముస్లిం ప్రజలందరికీ ఇది అవమానకరం. ప్రత్యర్థి పార్టీ మేనిఫెస్టోను 'ముస్లిం లీగ్' మేనిఫెస్టోగా పేర్కొనడం ప్రధాని స్థాయికి తగినది కాదు. 'ఇండియా' కూటమి వస్తే మీ ఇంటిలోని బంగారం, మంగళసూత్రాలతో సహా అంతా దోచి ముస్లింలకు కట్టబెడతారు అనడం అధమ స్థాయి వాదన.

ఎన్నో సర్వేల్లో తేలిన వాస్తవాల ప్రకారం దేశం మొత్తం మీద ముస్లింల ఆర్థిక పరిస్థితి చాలా దయనీయం. దేశంలో జైళ్లలో మగ్గుతున్న వారిలో దళితులు, ఆదివాసీల లాగానే ముస్లింలు కూడా వారి జనాభా నిష్పత్తి కంటే ఎక్కువగా ఉన్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ఆనాడు వైఎస్సార్ సారథ్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశం లోనే మొట్ట మొదటి సారి ముస్లింలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించింది. మోదీ తన ప్రసంగంలో ముస్లిం రిజర్వేషన్‌ను ప్రస్తావిస్తూ ఇతర బీసీల రిజర్వేషన్లు తగ్గించి ముస్లింలకు ఇవ్వచూపుతున్నారు అని విమర్శించడం అవాస్తవమే గాక శోచనీయం.

మోదీ బాటలో నడుస్తూ ఎన్డీఏ కూటమి భాగస్వామి పవన్ కల్యాణ్ ఆంధ్ర ప్రదేశ్‌లో విద్వేషం వెదజల్లుతున్నారు. యాదృచ్ఛికంగానో, ఆకతాయి మూకల వల్లో జరిగిన ఆలయ రథ అగ్నిప్రమాదాన్నీ, ఒక విగ్రహానికి జరిగిన హానినీ ఆ యా ప్రాంతాల సభలలో ఒకటికి పది సార్లు ప్రస్తావిస్తూ ప్రభుత్వమే అటువంటివి చేయించింది అనే అర్థాన్ని స్ఫురించేలా అపోహలకి తెరలేపుతున్నారు.

ఎటువంటి ఆధారాలు లేకుండా వందల కొద్దీ ఆలయాలపై దాడులు జరుగుతున్నాయి అని బహిరంగ సభలలో అరవడం ఒక బాధ్యతాయుతమైన నేత పని అనిపించుకుంటుందా? మత విద్వేషాలు అనే ఊసు ఎప్పుడూ లేని ఉత్తరాంధ్రలో ప్రజలను రెచ్చగొట్టే ఇలాంటి ప్రసంగాలు చేయడం ఒక అమానుష చర్య.

మరి కొన్ని సభల్లో ప్రజలను 'మీకు సిగ్గు లేదా', 'పౌరుషం లేదా' 'మీరు రోడ్లు ఎక్కి వీళ్లకి బుద్ధి చెప్పరా' అని అనడం వారిని ప్రత్యక్ష హింస వైపు ప్రేరేపించడమే. ఒక వైపు 2016లో చంద్రబాబు హయాంలో జరిగిన కాపు రిజర్వేషన్ ఆందోళన, తుని రైలు విధ్వంసం సంఘటనలను అప్పటి ప్రతిపక్షం వైసీపీ చేయించింది అనే నిందను వేశారు. అదే నోటితో జగన్ ప్రభుత్వం కోనసీమ జిల్లాకు అంబేడ్కర్ పేరు పెట్టిన సందర్భంగా 2022లో జరిగిన మంత్రి ఇల్లు దగ్ధం సంఘటనకు కూడా జగనే కారకుడు అనడంలో ఔచిత్యం ఏంటి? ఈ రెండు సునిశితమైన అంశాలను ఎన్నికల వేళ మళ్ళీ తెర మీదకి తెచ్చి విద్వేషాలను



రగిలించే తత్వం చాలా తప్పు. అసలు కాపు రిజర్వేషన్ సమస్యపై తనది, తన కూటమి వైఖరి ఏంటో చెప్పకుండా వైసీపీ లోని కాపు నేతలను కించ పరుస్తూ వారి నియోజక వర్గాల్లోనే అవమానించడం ఒక అక్కసుతో, ద్వేషంతో కూడిన అజెండాలో భాగమే.

14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఒక సిట్టింగ్ ముఖ్యమంత్రిని 'కరుడు కట్టిన ఉగ్రవాది' అని వర్ణించటం అత్యంత గర్హనీయ చర్య. ఈ మాటల్లో ఉక్రోషం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ప్రజలు వేసిన ఓట్లతో ముఖ్యమంత్రి అయిన జగన్ ఉగ్రవాది ఎలా అవుతారు? విధాన పరంగా విమర్శిస్తే ప్రజలు హర్షిస్తారు కానీ ఇటువంటి మాటలు వాడితే ఎదురుదెబ్బ తగలడం ఖాయం.

ఈ విధంగా కూటమి నేతలు మోదీ, పవన్ కల్యాణ్, చంద్రబాబు ముగ్గురూ విద్వేషాన్ని రగిలిస్తుంటే ముక్కున వేలేసుకోవాల్సిన పరిస్థితి ప్రజల దయ్యింది. ఇంతగా విలువలకు తిలోదకాలు ఇచ్చిన వైనం చూస్తే ఓటమి భయం వారిని వేధిస్తున్నట్టు అనిపిస్తోంది.

ఇలాంటి విమర్శల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ తన మేనిఫెస్టో విడుదల చేసింది. గమనించాల్సిన విషయం ఏంటంటే కొత్తగా పెద్ద హామీలు ఏమీ ఇవ్వక పోవడం. 'ఉన్న పథకాలనే కొనసాగిస్తాం, మెరుగు చేస్తాం' అంటూ ముందుకు వచ్చిన జగన్ తన ఓటు బ్యాంకుపై ఆత్మ విశ్వాసం కలిగి ఉన్నారని దీన్నిబట్టి అర్థమవుతోంది. ఇలాగే 2009లో అప్పటి వైఎస్ఆర్ కూడా 5 ఏళ్ళు ప్రభుత్వంలో ఉన్నాక ఎటువంటి కొత్త హామీలు ఇవ్వకపోయినా ప్రజలు తమ నమ్మకాన్ని మళ్ళీ ఆయనపై ఉంచి ప్రతిపక్ష మహాకూటమిని చిత్తుగా ఓడించారు. మళ్లీ ఇప్పుడు సంక్షేమానికి ప్రజలు పట్టం కట్టిన ఆ చరిత్ర పునరావృతం అవుతుందనిపిస్తోంది.

వ్యాసకర్త సామాజిక, రాజకీయ విశ్లేషకులు

naveen.prose@gmail.com

చందనోత్సవం

ఎటు చూసినా సంపెంగలు, పనస ఫలాల పరిమళాలు విరజిమ్మే ప్రకృతి రమణీయతతో విరాజిల్లే శ్రీ వైష్ణవ క్షేత్రం సింహాచలం. నర, వరాహ, సింహ అవతారాల కలయికతో త్రిభంగి మూర్తిగా సాక్షాత్తు శ్రీ మహా విష్ణువే అప్పన్నగా వెలసిన దివ్యధామం సింహగిరి. నిత్యం చందన అలంకారంతో లింగాకృతిలో భక్తులను అనుగ్రహిస్తున్న స్వామి తన నిజ రూపంలో, అదీ సంవత్సరంలో కొన్ని గంటల పాటు దర్శనం ఇచ్చే పవిత్ర దినం అక్షయ తృతీయగా వ్యవహరించే వైశాఖ శుద్ధ తదియ.

సింహాచల చందనోత్సవానికి వారం రోజులు ముందు నుంచే ప్రత్యేక జప, హోమ, పూజలతో చందనం అరగదీసే ప్రక్రియ ప్రారంభిస్తారు. రంగరించిన చందనంలో 60 రకాల వన మూలికలు, సుగంధ ద్రవ్యాలు కలుపుతారు. అక్షయ తృతీయ వేకువ జామునే స్వామికి ప్రత్యేక ఆరాధన ముగిసిన పిమ్మట ఆలయ అర్చకులు తమ నాసికలకు వస్త్రం చుట్టుకుని బంగారు బోరిగలతో స్వామి మీద ఉన్న చందనాన్ని తొలగిస్తారు. అనంతరం గంగాజల ధారతో అభిషేక పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆ రాత్రి వరకు నిజ రూపాన్ని లక్షలాది మంది భక్తులు దర్శించుకుంటారు. తిరిగి సాయంత్రం ఆరాధన అనంతరం చందనయాత్రలోనే అపురూపమైన ఘట్టం మొదలవుతుంది. అదే సహస్ర ఘటాభిషేకం. దేశం నలుమూలల నించి వచ్చిన శ్రీ వైష్ణవ స్వాములు సంప్రదాయంగా శ్రీ సూక్త, పురుష సూక్త, విష్ణుసహస్ర నామాలు పఠిస్తూ గంగాధర నుంచి ఘటాలతో తెచ్చిన జలాలతో స్వామికి సహస్ర ఘటాభిషేకం జరుగుతుంది. అనంతరం స్వామికి తొలి విడతగా మూడు మణుగుల చందన సమర్పణ చేస్తారు.

శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారికి చందనాన్ని తొలి విడతగా అక్షయ తదియనాడు అనంతరం వైశాఖ, జ్యేష్ఠ, ఆషాఢ పౌర్ణమి రోజుల్లో మూడు విడతలుగా తొమ్మిది మణుగుల చందనాన్ని సమర్పిస్తారు. అంటే స్వామికి సుమారు 500 కిలోల చందనాన్ని సమర్పిస్తారు. ఎంతో వైభవంగా జరిగే ఈ చందన యాత్రను తిలకించేందుకు వేలాదిమంది భక్తులు వస్తారు. నారసింహ నామంతో సింహగిరులు ప్రతిధ్వనిస్తాయి.

– అద్దంకి శ్రీరామ కుమార్,
ఆకాశవాణి విశ్రాంత వార్తా ప్రతినిధి

(నేడు సింహాచల అప్పన్న చందనోత్సవం)

గ్రహం అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, వైశాఖ మాసం, **తిథి:** శు.విదియ ఉ.8.44 వరకు, తదుపరి తదియ తె.4.45 వరకు (తెల్లవారితే శనివారం), **నక్షత్రం:** రోహిణి ప.12.34 వరకు, తదుపరి మృగశిర, **వర్జ్యం:** సా.6.11 నుండి 7.44 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.8.05 నుండి 8.56 వరకు, తదుపరి ప.12.19 నుండి 1.12 వరకు, **అమృతఘడియలు:** ఉ.9.27 నుండి 11.02 వరకు, అక్షయతృతీయ.; **రాహుకాలం:** ఉ.10.30 నుండి 12.00 వరకు, **యమగండం:** ప.3.00 నుండి 4.30 వరకు, **సూర్యోదయం:** 5.34, **సూర్యాస్తమయం:** 6.17.

సాక్షి 2024

శుక్రవారం
మే, 10



జైత్రయాత్ర



మరిన్ని పేజీల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

గుసగుస

రూ.200 కోట్ల బడ్జెట్



జీరో బడ్జెట్ పాలిటిక్స్ అంటూ హీరోచిత వ్యాఖ్యలు చేసిన పవన్‌కల్యాణ్.. భారీ బడ్జెట్ పాలిటిక్స్‌కు తెరతీశారు. తనతో సినిమా తీయాలనుకుంటే సినిమా బడ్జెట్లో తన రెమ్యునరేషనే సగం కంటే ఎక్కువన్నది అందరికీ తెలిసిందే. ఏపీ రాజకీయాల్లో కూడా తన మార్కు చూపాలనుకున్నారో.. ఏమో! పిఠాపురం చరిత్రలో కనీవినీ ఎరుగని స్థాయికి ఓట్ల కొనుగోళ్ల ప్రక్రియను తీసుకెళ్లారట. ఓటుకు హీనపక్షంగా రూ.5 వేలు నుంచి రూ.10 వేలు వరకు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారట. ఇప్పటికే తన కుటుంబ సభ్యుల ద్వారా ఆ మొత్తాన్ని గొల్లప్రోలు, యు.కొత్తపల్లి, పిఠాపురం మండలాల్లోని వేర్వేరు ప్రాంతాలకు చేర్చారట. ఓటర్లతో పాటు, గ్రామ, మండల స్థాయి నాయకులకు కూడా భారీగానే ముట్టజెప్పున్నట్లు సమాచారం. హీనపక్షంగా రూ.200 కోట్లు పంచిపెడుతున్నట్లు స్థానిక నాయకులు చెప్పుకుంటున్నారు.

దటీజ్ గీత..



ఊరుకున్న శంఖాన్ని.. ఊది చెడగొట్టినట్లుందట విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి. మాజీ ఎమ్మెల్యే మీసాల గీతకు సీటు నిరాకరించి అదితి గజపతిరాజుకు పార్టీ సీటు కట్టబెట్టింది. గీతను బుజ్జగించే పనిలో అధిష్టానం విఫలమవడంతో ఆమె స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచారు. దీంతో ఆమెను 'మామూళ్ల'తో నచ్చజెప్పాలని పార్టీ సీనియర్ నేత అశోక్ గజపతిరాజును ఆదేశించారు. రాజావారు చాలా టెక్కు ప్రదర్శించారట. దానికి హర్టయిన గీత, ఇతర స్వతంత్ర అభ్యర్థుల్ని మేనేజ్ చేసి మరీ గ్లాస్ గుర్తును దక్కించుకున్నారట. నియోజకవర్గంలో ఆమె సామాజిక వర్గానికి 70 వేల ఓట్లున్నాయి. వీటిలో సగానికి పైగానే ఆమె చీల్చుతారట. దీంతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కోలగట్ల విజయం తథ్యమని టీడీపీ శ్రేణుల గుసగుస.

టీడీపీ వర్సెస్ బీజేపీ



చంద్రబాబుతో మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కుటుంబానిది తండ్రి తరం నుంచి శత్రుత్వం. ఆ విభేదాలు తాజాగా మరోసారి బయటపెట్టుకున్నారు. తాజాగా ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లారి బరిలో ఉన్న రాజంపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. ఈ సభకు చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు హ్యాండిచ్చారు. తమ పార్టీల్లో స్థానమేంటో కూడా చెప్పుకోలేని నాగబాబు, లోకేశ్‌లను పంపించి, చేతులు దులిపేసుకున్నారు. మోదీ లాంటి చరిష్మా ఉన్న నేతను తీసుకొచ్చి, తనకు అంతో ఇంతో పట్టున్న సొంత నియోజకవర్గం, అది కూడా సొంత ఊర్లో సభను ఏర్పాటు చేయడమేంటని నల్లారిపై టీడీపీ స్థానిక శ్రేణులు మండిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో రాజంపేట నియోజకవర్గంలో బీజేపీ, టీడీపీ శ్రేణుల మధ్య రచ్చ ఓ రేంజ్‌లో ఉందట.



ఊరూరా స్పష్టమైన మార్పు.. నాడు-నేడుతో స్కూళ్లు కళకళ

ఐదేళ్లూ అడ్డగోలుగా అవినీతి, అక్రమాలకు పాల్పడి చంద్రబాబు సర్కార్ అధోగతిపాలు చేసిన రాష్ట్రాన్ని.. గత 59 నెలలుగా విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు.. సుపరిపాలనతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా నిలిపారు. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు శాఖ, నీతి ఆయోగ్ నివేదికలే అందుకు నిదర్శనం.

- రైతన్నను చేయి పట్టుకుని నడిపిస్తున్న ఆర్బీకేలు, అండగా రైతు భరోసా
- ధైర్యాన్నిస్తున్న ఇన్‌పుట్ సబ్సిడీ, మద్దతు ధర, నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు
- సచివాలయ, వలంటీర్ వ్యవస్థతో ఉన్న ఊళ్లోనే చకచకా పనులు
- ఆరోగ్య శ్రీ, విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్‌తో ఆరోగ్యానికి కొండంత అండ
- చేయూత, ఆసరాతో సొంత కాళ్లపై నిలబడ్డ మహిళలు
- పేదల చదువులకు ధైర్యాన్నిస్తున్న అమ్మ ఒడి, గోరుముద్ద, విద్యా దీవెన, వసతి దీవెన, ఇంగ్లిష్ మీడియం
- కళ్లెదుటే పోర్టులు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణంతో తీర ప్రాంతంలో విస్తారంగా ఉపాధి
- టాటాలు, బిర్లాలు, అదానీలు, అంబానీలు, మిట్టల్, సంఘ్వీ, భజాంకా, భంగర్‌లు క్యూ
- వివిధ రంగాల అభివృద్ధితో గత 59 నెలల్లో 58.22 లక్షల మందికి ఉద్యోగాలు, ఉపాధి
- రాష్ట్రంలో గత ఐదేళ్లలో 5.3 శాతం నుంచి 4.2 శాతానికి తగ్గిన నిరుద్యోగం
- దేశంలో సులభతర వాణిజ్యంలో ఏటా నంబర్ వన్ స్థానంలో నిలుస్తున్న రాష్ట్రం
- బాబు హయాంలో 11.77 శాతం ఉన్న పేదరికం ఇప్పుడు 4.19 శాతానికి తగ్గుముఖం
- కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు శాఖ, నీతి ఆయోగ్ నివేదికలే ఇందుకు సాక్ష్యం
- చంద్రబాబు అధోగతిపాలు చేసిన రాష్ట్రాన్ని తన సుపరిపాలనతో పునర్నిర్మిస్తున్న సీఎం జగన్

రంగాల వారీగా మరిన్ని వివరాలు 3, 4, 5, 6వ పేజీల్లో

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా నవరత్నాలు-సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ రూపంలో రాష్ట్రంలో సగటున 87 శాతం కుటుంబాల పేదల ఖాతాల్లో నేరుగా రూ.2.70 లక్షల కోట్లు జమ చేశారు. వాటిని సద్వినియోగం చేసుకున్న పేదలు దారిద్ర్యం నుంచి బయట పడుతున్నారు. రాష్ట్రంలో పేదరికం చంద్రబాబు సర్కార్ హయాంలో 11.77 శాతం ఉంటే.. ఇప్పుడు 4.19 శాతానికి తగ్గడమే అందుకు నిదర్శనం. రాష్ట్ర తలసరి ఆదాయం చంద్రబాబు హయాంలో 2018–19లో రూ.1,51,173లు ఉంటే.. సీఎం జగన్ హయాంలో 2022–23 నాటికి రూ.2,19,518కు పెరిగింది. కేంద్రం జీడీపీలో రాష్ట్ర వాటా చంద్రబాబు హయాంలో ఐదేళ్లు సగటున 4.47 శాతం ఉంటే.. సీఎం జగన్ హయాంలో 4.82 శాతానికి పెరిగింది.

సీఎం జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సులభతర వాణిజ్యం(ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)లో రాష్ట్రం నంబర్ వన్ స్థానంలో నిలుస్తూ వస్తోంది. ఎగుమతుల్లో రాష్ట్రం చంద్రబాబు హయాంలో తొమ్మిదో స్థానంలో నిలిస్తే.. సీఎం జగన్ హయాంలో ఐదో స్థానానికి చేరుకుంది. పరిశ్రమల స్థాపన కోసం చంద్రబాబు హయాంలో ఏడాదికి సగటున రూ.11,994 కోట్ల పెట్టుబడులు వస్తే.. సీఎం జగన్ హయాంలో ఏటా సగటున రూ.14,896 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఎంఎస్ఎంఈలు చంద్రబాబు హయాంలో 1.9 లక్షలు ఉంటే.. సీఎం జగన్ హయాంలో ఏడు లక్షలకు చేరుకున్నాయి.

పారిశ్రామికాభివృద్ధి శరవేగంగా సాగుతుండటంతో ఉపాధి అవకాశాలు పెరిగాయి. రాష్ట్రంలో పీఎఫ్ ఖాతాలు చంద్రబాబు హయాంలో 44.85 లక్షలు ఉంటే.. సీఎం జగన్ హయాంలో 2022–23 నాటికి 60.73 లక్షలకు పెరిగాయి. రాష్ట్రంలో చంద్రబాబు హయాంలో నిరుద్యోగ రేటు 5.3 శాతం ఉంటే.. ఇప్పుడు అది 4.2 శాతానికి తగ్గింది.

రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిన సీఎం జగన్ విత్తనం నుంచి విక్రయం దాకా రైతులకు దన్నుగా నిలుస్తున్నారు. దాంతో వ్యవసాయాభివృద్ధిలో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తోంది. దేశంలో దేశీయ స్థూల ఉత్పత్తి (జీడీపీ)లో వ్యవసాయ రంగం వాటా 17–18 శాతం ఉంటే.. రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా దేశ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 36 శాతం ఉంది. వ్యవసాయానికి పగటిపూటే 9 గంటల విద్యుత్ సరఫరాకు ఏటా సగటున రూ.8,700 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఉచిత పంటల బీమా, ఆర్బీకేలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని నీతి ఆయోగ్ అభినందించింది.

గతంలో ఎన్నడూ లేని విధంగా పారిశ్రామిక దిగ్గజ గ్రూపులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాయి. అచ్యుతాపురం వద్ద జపాన్‌కు చెందిన యకహోమా టైర్స్, అదానీ డేటా సెంటర్, ఇన్ఫోసిస్, రాండ్‌స్టాండ్, లారస్ ల్యాబ్, విజయనగరంలో శారదా మెటల్స్ ఉత్పత్తిని ప్రారంభించాయి. భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. బలభద్రపురంలో గ్రాసిమ్ ఇండస్ట్రీస్, కాకినాడలో లూఫిస్ ఫార్మా, గుంటూరు జిల్లాలో ఐటీసీ స్పైసెస్ పార్కు, పిడుగురాళ్ల వద్ద శ్రీ సిమెంట్స్, నెల్లూరు జిల్లాలో ఇండోసోల్ సోలార్ ప్యానల్స్ తయారీ, క్రిభ్‌కో ఇథనాల్, గ్రీన్‌ల్యామ్ సొల్యూషన్స్, గోకుల్ ఆగ్రో ప్రారంభం అయ్యాయి. చిత్తూరులో బ్లూస్టార్, డైకిన్, హావెల్స్, యాంబర్, ఎన్‌జీసీ ట్రాన్స్‌మిషన్స్, టీసీఎల్, వైఎస్సార్ జిల్లాలో డిక్సన్, సెంచురీ ప్లైవుడ్స్, బిర్లా గార్మెంట్స్, కర్నూలు జిల్లాలో రాంకో సిమెంట్స్, జేఎస్‌డబ్ల్యూ సిమెంట్స్ వంటి భారీ పెట్టుబడులు వచ్చాయి.

సీమలో తు'ఫ్యాన్'

మరోసారి క్లీన్ స్వీప్ దిశగా వైఎస్సార్‌సీపీ

- గత ఎన్నికల్లో 49 శాసనసభ, 8 లోక్‌సభ స్థానాల్లో విజయం
- సీఎం జగన్ సుపరిపాలనతో రాయలసీమ ప్రజల్లో మరింతగా పెరిగిన ఆదరణ
- స్థానిక సంస్థలు, తిరుపతి లోక్‌సభ, బద్వేలు శాసనసభ స్థానం ఉప ఎన్నికల్లో రికార్డు విజయం
- గత ఎన్నికల్లో టీడీపీ గెలిచిన హిందూపురం, ఉరవకొండ, కుప్పంలోనూ స్థానిక సంస్థల్లో ఆధిపత్యం
- ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో బీసీ, ఎస్సీ, మైనార్టీలకు పెద్దపీట
- కూటమిని కుదేలు చేసిన రాప్తాడు సిద్ధం సభ, బస్సు యాత్ర, ప్రచార సభలు
- ప్రచారంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం.. టీడీపీ ఆవిర్భావం నుంచి గెలుస్తూ వస్తున్న హిందూపురంలో ఈసారి సై'కిల్' గల్లంతే
- ఉరవకొండలో పయ్యావులకు ఎదురుగాలి
- కుప్పంలో పోటాపోటీ.. బాబు వెన్నులో వణుకు



సాక్షి, అమరావతి: రాయలసీమలో ఫ్యాన్ గాలి ప్రచండంగా వీస్తోంది. ప్రభుత్వం వల్ల మీ కుటుంబానికి మంచి జరిగి ఉంటే మీ బిడ్డకు మీరే సైనికులుగా నిలబడండి అంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇచ్చిన పిలుపునకు 'సీమ' ప్రజలు పిడికిలి బిగించి సిద్ధం.. సిద్ధం.. అంటూ ప్రతిస్పందిస్తున్నారు. ప్రచారంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు జనం బ్రహ్మరథం పడుతుంటే.. టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి అభ్యర్థులకు ప్రజల నుంచి నిరాశ ఎదురవుతోంది. వీటిని పరిగణనలోకి తీసుకుంటే సార్వత్రిక ఎన్నికల్లో సీమలోని ఉమ్మడి అనంతపురం, కర్నూలు, వైఎస్సార్, చిత్తూరు జిల్లాల్లోని 52 శాసనసభ, 8 లోక్‌సభ స్థానాలను వైఎస్సార్‌సీపీ చేజిక్కించుకోవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. గత ఎన్నికల్లో సీమలో 8 లోక్‌సభ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ క్లీన్ స్వీప్ చేసింది. 52 శాసనసభ స్థానాలకుగాను 49 స్థానాలను చేజిక్కించుకుంది. హిందూపురం, ఉరవకొండ, కుప్పంలలో మాత్రమే టీడీపీ గెలిచి ఉనికి చాటుకుంది.

సంక్షేమాభివృద్ధి పథకాలు.. సుపరిపాలనకు పట్టం

గత 59 నెలలుగా సంక్షేమాభివృద్ధి పథకాలు, సుపరిపాలన అందిస్తున్న సీఎం జగన్ నాయకత్వంపై సీమ ప్రజల్లో విశ్వసనీయత మరింత పెరిగింది. నిర్వాసితులకు పునరావాసం కల్పించిన సీఎం జగన్.. గండికోట, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లలో పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేశారు. తెలుగు గంగ ప్రధాన కెనాల్‌కు లైనింగ్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి.. మట్టికట్ట లీకేజీలకు డయాఫ్రమ్ వాల్‌తో అడ్డుకట్ట వేసి బ్రహ్మంసాగర్‌లో పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేశారు. కృష్ణా, తుంగభద్ర, పెన్నా, కుందూ వరదను ఒడిసిపట్టి దుర్భిక్ష సీమను

-మిగతా 4లో

అరాచకాల అసత్యమూర్తి



క్వారీలు, అసైన్డ్ భూములనూ వదలని మాజీ 'బండార'ం

- తండ్రిది అధికారం.. కొడుకుది ఆక్రమణల పర్వం
- నియోజకవర్గాన్ని దోచుకున్న మాజీ మంత్రి పరివారం
- తనయుడి ప్రోద్బలంతో దళితులపై 'పచ్చ'దళం దాడులు
- ఎన్టీఆర్ హౌసింగ్ పేరిట జన్మభూమి కమిటీల స్థలాల పంపకం

సాక్షి, టాస్క్‌ఫోర్స్ : సత్యం...శివం..సుందరం...అంటారు...ఈ టీడీపీ మాజీ మంత్రి పేరులో మాత్రమే సత్యముంది.. మనిషి స్వభావమే అసత్యం. మహిళలంటే ఏ మాత్రం గౌరవం లేదు.. సాటి మహిళా ప్రజాప్రతినిధులను అసభ్యకరమైన భాషలో నిందిస్తుంటారు. ఈయన తాను ఏలిన నియోజకవర్గంలో చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావు.. ఈయన తనయుడూ తండ్రికి తగ్గవాడే. ఓ దళిత మహిళపై దుశ్శాసన పర్వం సాగించి, ఆమె భూమిని కబ్జా చేసిన చరిత్ర ఈ తండ్రీ కొడుకులది. నియోజకవర్గంలో భూములను కాజేశారు. క్వారీలను కొల్లగొట్టారు. ఎన్టీఆర్ గృహకల్ప పేరిట ప్రభుత్వ భూములనూ కబళించారు. ఇన్ని ఆగడాలు చేసిన ఈ మాజీకి ఇటీవల టికెట్ విషయంలో టీడీపీ అధినేత నుంచి అవమానాలూ ఎదురై ...మంచం పట్టి...కన్ను లొట్టపోయి.. ఇప్పుడు మళ్లీ మరోసారి మరింతగా దోచుకోవడానికి పక్క నియోజకవర్గం నుంచి ఎన్నికల రణక్షేత్రంలోకి దూకుతున్నారు. గత ప్రభుత్వ పాలనలో నియోజకవర్గంలో మూడు కబ్జాలు.. ఆరు ఆక్రమణలుగా సాగింది ఈ మాజీ ప్రజాప్రతినిధి పాలన. ముఖ్యంగా తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని ఈయన తనయుడు రెచ్చిపోయారు. రెవెన్యూ అధికారులను తన చెప్పుచేతల్లో పెట్టుకుని భూములను కొల్లగొట్టారు. అసైన్డ్, బీ-ఫారం భూములతో పాటు దళితులకు చెందిన భూములనూ విడిచిపెట్టలేదు. నీరు-చెట్టు పథకంలోనూ అడ్డంగా దోచుకుతిన్నారు. అక్రమంగా తవ్వుకున్న క్వారీలు వీరికి అదనపు ఆదాయం తెచ్చిపెట్టాయి. ఈ దోపిడీ వ్యవహారాల్లో అవసరమైతే దాడులకూ దిగిన సందర్భాలూ ఉన్నాయి. పోలీసులను ఉపయోగించుకుని కేసులు పెట్టిన ఘటనలు కోకొల్లలు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన జెర్రిపోతులపాలెం దాష్టీకం.. రాష్ట్రవ్యాప్తంగా పెనుదుమారాన్ని రేపిన భూదోపిడీలు ఆ మాజీ మంత్రి పనితీరుకు మచ్చుతునకలు. 2017 డిసెంబర్ 19న జెర్రిపోతులపాలెంలో దళితుల ఆధీనంలో ఉన్న భూమిని అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఎన్టీఆర్ గృహకల్ప పేరిట దోచుకోవడానికి యత్నించారు. ఆ భూమికి హక్కుదారైన దళిత మహిళ వీరిని అడ్డుకోబోగా ఆగ్రహానికి గురైన టీడీపీ నాయకులు మాజీ మంత్రి తనయుడి ప్రోద్బలంతో ఆమెను నడిరోడ్డుపై వివస్త్రను చేసి, దాడికి తెగబడ్డారు. దీనిపై కేంద్ర ఎస్సీ కమిషన్ ప్రతినిధులు రంగంలోకి దిగడంతో ఏడుగురు టీడీపీ నాయకులు అరెస్ట్ అయ్యారు.

ఆరు క్రిమినల్ కేసులు

మాజీ మంత్రిపై ఆరు క్రిమినల్ కేసులు ఉన్నాయి. దీనితోపాటు మరో కేసూ ఉంది. వీటిని ఆయన అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

మహిళా మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో 2023, అక్టోబర్ 1న గుంటూరు జిల్లా నగరంపాలెం పోలీస్‌స్టేషన్‌లో 153ఏ, 354(ఏ), 504, 505, 506, 509, 499 ఐపీసీ, 67 ఐటీఏ-2000–2008 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇదే నేరంపై 2023, సెప్టెంబర్ 30న విజయవాడ సీఐడీ-2 పోలీసులు 153ఏ, 504, 505(2), 506, 509, ఆర్/డబ్ల్యూ 120బీ ఐపీసీ, 67 ఐటీఏ-2000–2008 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. పెందుర్తి మండలం పినగాడి గ్రామంలో ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలను తొలగిస్తున్న క్రమంలో తహసీల్దార్, వీఆర్వోలను అడ్డుకొని వారి విధులకు ఆటంకం కలిగించినందుకు 2020, ఫిబ్రవరి 17న 341, 353 ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ కింద కేసు నమోదు చేశారు.

హౌసింగ్ పేరుతో భూ ఆక్రమణలు.. అక్రమంగా అమ్మకాలు...

అవినీతికి మారుపేరైన జన్మభూమి కమిటీలు మాజీ మంత్రి అండతో చెలరేగిపోయాయి. ఎన్టీఆర్ హౌసింగ్ పథకం పేరుతో భూ ఆక్రమణలకు తెగబడ్డారు. సబ్బవరం, పెందుర్తి, పరవాడ మండలాల్లో ఈ పథకం పేరు చెప్పుకుని వందలాది ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని అమ్ముకున్నారు. ప్రతి పంచాయతీలోనూ టీడీపీ నాయకులు ఓ జాబితా తయారు చేసి, అందులో అర్హులను వదిలేసి, తమ బినామీల పేర్లు రాయించుకున్నారు.. ఆ తర్వాత అక్రమంగా లేఅవుట్లు వేసి స్థలాలు పంచుకుని తెగనమ్ముకున్నారు.

క్వారీలనూ తవ్వేసుకున్నారు

మాజీ మంత్రి అండతో టీడీపీ నాయకులు క్వారీలనూ వదల్లేదు. జెర్రిపోతులపాలెం, సబ్బవరం, నరవ, పార్లుపాలెం ప్రాంతాల్లో క్వారీలను తవ్వుకుని దోపిడీ చేసే క్రమంలో అక్కడి రైతుల భూముల్లో ఫలసాయాన్నీ ధ్వంసం చేశారు. పెందుర్తి మండలం చింతగట్లలో స్థానిక రెవెన్యూ అధికారుల కక్కుర్తిని సొమ్ము చేసుకున్న టీడీపీ నాయకులు 117 ఎకరాల్లో క్వారీ అనుమతులు తెచ్చుకున్నారు. ఈ క్రమంలో క్వారీకి ఆనుకునే ఉన్న ఊరిని సైతం అక్కడ ఊరే లేదని నివేదికలో అధికారులతో రాయించారు. ఇదే తరహాలో సబ్బవరం మండలం అమృతపురంలో క్వారీకి అనుమతి తెచ్చుకున్న టీడీపీ నాయకులు దానికి దారి కోసం ఏకంగా రైతులకు ఫలసాయం అందిస్తున్న మొక్కలనూ అప్పట్లో తొలగించారు.



పెత్తందార్లపై పేదల యుద్ధం
జగనన్నకు తోడుగా జనం సిద్ధం

పెరిగేదే లే!

ఆందోళన కలిగిస్తున్న ఓటింగ్ సరళి

తొలి మూడు విడతల్లోనూ తగ్గుముఖమే



ఓటెయ్యండి బాబూ.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండమ్మా.. ఓటు విలువ తెలుసుకో యువతా అంటూ ఒకవైపు ఎన్నికల సంఘం, మరోవైపు స్వచ్ఛంద సంస్థలు చెవిలో 'ఈవీఎం' కట్టుకుని పోరుతున్నా ఓటర్లలో మాత్రం ఉత్సాహం పెద్దగా కనిపించడం లేదు! ఇప్పటిదాకా జరిగిన మూడు విడతల పోలింగ్‌లో ఓటింగ్ మందకొడిగానే నమోదైంది. 2019తో పోలిస్తే తగ్గింది కూడా. సుదీర్ఘ షెడ్యూల్, మండుటెండలతో పాటు పట్టణ ఓటర్ల నిరాసక్తత వంటివి ఇందుకు కారణాలుగా కన్పిస్తున్నాయి. తక్కువ ఓటింగ్ మన దేశంలో కొత్తేమీ కాదు. ఈ పరిణామంతో అధికార, ప్రతిపక్షాల్లో ఎవరికి నష్టం, ఎవరికి లాభమన్న చర్చ ఊపందుకుంది...

- సాక్షి, నేషనల్ డెస్క్

ఈసారి సుదీర్ఘ లోక్‌సభ ఎన్నికల ప్రక్రియలో మూడు అంకాలు ముగిశాయి. మే 7న మూడో విడతలో 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 93 నియోజకవర్గాలకు పోలింగ్ జరిగింది. 65.68 శాతం ఓటింగ్ నమోదైంది. ఆ స్థానాల్లో 2019లో నమోదైన 67.33 శాతంతో పోలిస్తే 1.65 శాతం తగ్గినట్లు ఈసీ డేటా చెబుతోంది. తొలి రెండు విడతల్లోనూ ఇదే తంతు. 102 లోక్‌సభ స్థానాల్లో ఏప్రిల్ 19న జరిగిన తొలి విడతలో 66.14 శాతం ఓట్లు పడ్డాయి. 2019లో ఈ స్థానాల్లో 69.4 శాతం ఓటింగ్ నమోదైంది. 88 సీట్లకు ఏప్రిల్ 26న రెండో విడత పోలింగ్‌లో 66.71 శాతం ఓటింగే నమోదైంది. 2019లో ఆ స్థానాల్లో వీటికి 69.2 శాతం ఓటింగ్ జరిగింది. మరో నాలుగు విడతల పోలింగ్ జరగాల్సి ఉంది. అందులో మే 13న జరిగే నాలుగో దశలో అత్యధికంగా 96 సీట్లున్నాయి. చివరి మూడింట్లో పోలింగ్ జరగాల్సిన స్థానాలు 164 మాత్రమే.


2019లో రికార్డు ఓటింగ్...

2019లో 67.4 శాతం ఓటింగ్ నమోదైంది. ఇప్పటిదాకా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఇదే రికార్డు. 1951–52 తొలి లోక్‌సభ ఎన్నికల్లో నమోదైన 45.67 శాతం ఓటింగ్‌తో పోలిస్తే ఓటర్లలో చైతన్యం పెరుగుతూ వస్తోందనే చెప్పాలి. అయినా ఇప్పటికీ కనీసం 70 శాతాన్ని కూడా చేరకపోవడం మాత్రం ఆందోళనకరమే. రికార్డు పోలింగ్ నమోదైన గత ఎన్నికలనే తీసుకుంటే జనాభా భారీగా ఉన్న రాష్ట్రాల్లో జాతీయ సగటు కంటే తక్కువగా ఓటింగ్ నమోదవడం గమనార్హం. బిహార్ (57.33%), ఉత్తరప్రదేశ్ (59.21), ఢిల్లీ (60.6%), మహారాష్ట్ర (61.02), ఉత్తరాఖండ్ (61.88%), తెలంగాణ (62.77%), గుజరాత్ (64.51%), పంజాబ్ (65.94%), రాజస్థాన్ (66.34%), జమ్మూ కశ్మీర్ (44.97%), జార్ఖండ్ (66.8%) వంటివి ఈ జాబితాలో ఉన్నాయి. 2014లో 66.44 శాతం ఓటింగ్ నమోదైంది. 2009లో నమోదైన 58.21 శాతంతో పోలిస్తే ఏకంగా 8.23 శాతం పెరిగింది! మన దేశంలో ఓటింగ్ ఒకేసారి అంతలా ఎగబాకడం కూడా రికార్డే.

ఎందుకు తగ్గుతోంది...!

ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికైతే ఓటింగ్ సరళి నిరాసక్తంగానే ఉంది. మిగతా నాలుగు విడతల్లో ఓటర్లు భారీగా బాగా బారులు తీరితేనే కనీసం 2019 స్థాయిలోనైనా ఓటింగ్ నమోదయ్యే అవకాశముంటుంది. లేదంటే భారీగా తగ్గే సూచనలే కనిపిస్తున్నాయి...

- పట్టణ ఓటర్లు ఓటేయడానికి పెద్దగా ఆసక్తి చూపకపోవడం ఓటింగ్ శాతం పడిపోవడానికి ముఖ్య కారణాల్లో ఒకటి. మూడు విడతల్లో పట్టణ నియోజకవర్గాల్లో పేలవ ఓటింగే ఇందుకు నిదర్శనం.
- యూపీలోని గాజియాబాద్‌లో 2019లో 55.88 శాతం ఓట్లు పడగా ఈసారి 49.88 శాతానికి దిగజారింది. కర్నాటకలోని బెంగళూరు సెంట్రల్‌లో 54.31 శాతం నుంచి 54.06 శాతానికి; బెంగళూరు సౌత్‌లో 53.69 శాతం నుంచి 53.17 శాతానికి తగ్గింది.
- 2019లో కూడా పట్టణ ఓటర్లలో ఇదే ధోరణి కనబడింది. అత్యంత తక్కువ ఓటింగ్ నమోదైన 50 లోక్‌సభ స్థానాల్లో 17 మెట్రోపాలిటన్, పెద్ద నగరాల్లోనే కావడం గమనార్హం.
- తక్కువ ఓటింగ్‌కు వలసలు కూడా కారణమే. పొట్టకూటి కోసం వలస వెళ్లేవాళ్లు ఎక్కువగా ఉన్న స్థానాల్లో ఓటింగ్ తగ్గుతున్నట్లు తేలింది.
- వచ్చి ఓటేసేంత స్థోమత లేకపోవడం, కూలి డబ్బులను వదులుకోలేని అశక్తత వల్ల వారు ఓటింగ్‌కు దూరంగా ఉండిపోతున్నారు.
- దేశంలో అత్యధిక ఓటర్లున్న ఉత్తరప్రదేశ్‌లో అతి తక్కువ ఓటింగ్ నమోదవడం దీనికి నిదర్శనం.
- మండుటెండలు కూడా ఓటింగ్‌కు గండికొడుతున్నాయి. ఇప్పటికే దేశవ్యాప్తంగా 40 నుంచి 46 డిగ్రీల ఉష్ణోగ్రతతో భానుడు బెంబేలెత్తిస్తున్నాడు.
- రానున్న రోజుల్లో వడగాలుల తీవ్రత మరింత పెరిగేలా ఉండటంతో మిగతా నాలుగు విడతల ఓటింగ్‌పైనా తీవ్ర ప్రభావం ఉండొచ్చని భావిస్తున్నారు.



ఫలితాలపై ప్రభావం.. ఎప్పుడెలా...?!

1951 నుంచి 2019 వరకు లోక్‌సభ ఎన్నికల ఫలితాలను చూస్తే భారీగా ఓటింగ్ పెరిగినప్పుడు, తగ్గినప్పుడు అనూహ్య ఫలితాలే వచ్చాయి. ఎమర్జెన్సీ తర్వాత జరిగిన 1977 ఎన్నికల్లో ఓటింగ్ 5 శాతం పైగా పెరిగి 60 శాతం దాటింది. ఆ ఎన్నికల్లో ఇందిరా గాంధీ ఘోర పరాజయం పాలై జనతా కూటమికి అధికారం దక్కింది. 1980లో ఓటింగ్ మళ్లీ భారీగా పడిపోయింది. అధికార జనతా పార్టీ ఓడి కాంగ్రెస్ విజయం సాధించింది. 1984 ఎన్నికల్లో ఓటింగ్ 7 శాతం పైగా పెరగడం ఇందిర మరణంపై వెల్లువెత్తిన సానుభూతికి నిదర్శనంగా నిలిచింది. రాజీవ్‌గాంధీ ఘన విజయం సాధించారు. 1989లో మళ్లీ ఓటింగ్ తగ్గింది. కాంగ్రెస్ ఏకంగా సగానికి పైగా సీట్లను కోల్పోయింది. 1991 ఎన్నికల్లోనూ ఓటింగ్ 6 శాతానికి పైగా తగ్గింది. మళ్లీ అధికార పక్షానికి షాక్ తగిలి కాంగ్రెస్ గద్దెనెక్కింది. 2004లో ఓటింగ్ స్వల్పంగానే తగ్గినా ఐదేళ్ల వాజ్‌పాయి సర్కారు ఓటమి చవిచూసింది. కాంగ్రెస్ సారథ్యంలో యూపీఏ సర్కారు కొలువుదీరింది. 2009 ఓటింగ్ స్వల్పంగా పెరిగింది. యూపీఏ ప్రభుత్వమే కొనసాగింది. 2014లో ఓటింగ్ రికార్డు స్థాయిలో 8 శాతానికి పైగా పెరిగింది. బీజేపీ తొలిసారి ఘనవిజయం కొట్టింది. పెరిగిన ఓటింగ్ మోదీ వేవ్‌కు అద్దం పట్టింది. 2019లోనూ 1 శాతం అధికంగా ఓట్లు పోలయ్యాయి. బీజేపీ మెజారిటీ మరింత పెరిగింది. ఆ లెక్కన ఈసారి ఓటింగ్ భారీగా తగ్గితే కచ్చితంగా అనూహ్య ఫలితాలే రావచ్చంటున్నారు రాజకీయ పండితులు.

అధికార పార్టీకే నష్టమా?

2019లో 67.4 శాతం ఓటింగ్ జరిగినా వాస్తవంగా చూసుకుంటే 30 కోట్ల మంది ఓటే వేయలేదు! ఇదే నిరాసక్తత ఈసారి కూడా కొనసాగితే ఓటింగ్‌కు దూరంగా ఉండేవారి సంఖ్య 35 కోట్లకు పెరగవచ్చు. ఓటింగ్ భారీగా తగ్గడం దేనికి సంకేతమన్న దానిపైనా పలు రకాలు వాదనలున్నాయి. ఓటింగ్ పడిపోవడం అధికార పార్టీకే ఎక్కువ నష్టమని చరిత్ర చెబుతోంది, అయితే ఇది అన్నివేళలా నిజం కాదని కూడా రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ''ఓటింగ్ తక్కువగా నమోదైనప్పుడు ఓటర్ల మనోగతాన్ని అర్థం చేసుకోవడం చాలా కష్టం. ఓటింగ్ తగ్గుదల 5 శాతం లోపుంటే ప్రజలు మార్పు కోరుకోవడం లేదని, పెద్దగా స్తబ్ధత లేదని చెప్పుకోవచ్చు. అలాంటి పరిస్థితుల్లో స్థానికాంశాలు కీలక పాత్ర పోషిస్తాయి. దీనివల్ల కొన్నిసార్లు ఆశ్చర్యకరమైన ఫలితాలు రావచ్చు. ఏదైనా జరగొచ్చు'' అంటున్నారు రాజకీయ విశ్లేషకుడు నోమిత పి.కుమార్. ఓట్ల శాతం భారీగా తగ్గడం వల్ల మెజారిటీలకు గండిపడి ఒక్కోసారి ఫలితాలు భారీగా తారుమారవుతాయన్నది మరికొందరి వాదన.

ఎలక్షన్ టూరిజం జోరు!

అంతర్రాష్ట్ర ప్రయాణాల్లో 27% పెరుగుదల



సాంస్కృతిక పర్యాటకం, వైల్డ్‌లైఫ్ టూరిజం, మెడికల్ టూరిజం, గ్రామీణ టూరిజం, హిమాలయన్ ట్రెక్కింగ్, టెంపుల్ టూరిజం. ఇలా మన దేశంలో పర్యాటకం ఎన్నో రకాలు! లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఇప్పుడు ఎన్నికల పర్యాటకం కూడా ఫుల్ స్వింగ్‌లో ఉంది! మన దేశంలో మామూలుగానే రైళ్లు, బస్సులు ఎప్పుడూ కిక్కిరిసే ఉంటాయి. పండుగలప్పుడైతే వాటిలో కాలు పెట్టే సందు కూడా ఉండదు! లోక్‌సభ ఎన్నికల సీజన్ కారణంగా దేశవ్యాప్తంగా ప్రయాణాలు ఏకంగా 27 శాతం పెరిగాయట! ఇక్సిగో, అభీబస్ వంటి ట్రావెల్ ప్లాట్‌ఫాంలు చెబుతున్న గణాంకాలివి. ముఖ్యంగా పోలింగ్ జరుగుతున్న రాష్ట్రాల్లో ప్రయాణాలు బాగా పెరిగినట్టు అభీబస్ సీవోవో రోహిత్ శర్మ తెలిపారు. తమిళనాడు, ఒడిశా, బిహార్, రాజస్తాన్, ఉత్తరప్రదేశ్ నుంచి అంతర్రాష్ట్ర ప్రయాణాల్లో గణనీయమైన పెరుగుదల నమోదైందట. ''బస్సు ప్రయాణాలకు డిమాండ్ తమిళనాడులో 27 శాతం, రాజస్తాన్‌లో 26 శాతం, ఉత్తర ప్రదేశ్‌లో 24 శాతం, బీహార్‌లో 16 శాతం, ఒడిశాలో 10 శాతం పెరిగింది. కర్నాటక నుంచి తమిళనాడుకు బస్సు ప్రయాణం 21 శాతం, ముంబై నుంచి ఢిల్లీకి 52 శాతం, ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు 45 శాతం, చండీగఢ్ నుంచి శ్రీనగర్‌కు 48 శాతం, బెంగళూరు నుంచి ముంబైకి ఏకంగా 104 శాతం చొప్పున డిమాండ్ పెరిగింది'' అని అభీబస్, ఇక్సిగో వెల్లడించడం విశేషం!

- సాక్షి, నేషనల్ డెస్క్



మధుబని పెయింటింగ్

నువ్వా నేనా?!

బిహార్లో నాలుగో దశలో ఆసక్తికర పోరు

- 5 లోక్‌సభ స్థానాలకు 13న పోలింగ్
- ఎన్డీఏ, ఇండియా కూటముల హోరాహోరీ

యూపీ, పశ్చిమబెంగాల్ మాదిరే బిహార్‌లోనూ లోక్‌సభ ఎన్నికలు మొత్తం ఏడు దశల్లోనూ జరుగుతున్నాయి. బీజేపీ, జేడీ(యూ), లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్)తో కూడిన ఎన్‌డీఏ కూటమి; కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్షాలతో కూడిన విపక్ష ఇండియా కూటమి హోరాహోరీ తలపడుతున్నాయి. 40 స్థానాలకు తొలి మూడు విడతల్లో 14 చోట్ల పోలింగ్ ముగిసింది. ఈ నెల 13న నాలుగో దశలో దర్భంగా, ఉజియార్‌పూర్, సమస్తిపూర్, బెగుసరాయ్, ముంగేర్ లోక్‌సభ స్థానాల్లో పోలింగ్ జరగనుంది. వీటిలో 2019 ఎన్నికల్లో బీజేపీ మూడు, ఎల్‌జేపీ, జేడీ(యూ) ఒక్కో చోట గెలిచాయి. ఈసారి ఆర్జేడీ అధినేత లాలు ప్రసాద్ అనారోగ్య సమస్యలను పక్కన పెట్టి మరీ ప్రచారం చేస్తున్నారు. ఈ విడతలో ఇద్దరు కేంద్ర మంత్రుల భవిష్యత్‌ను ఓటర్లు తేల్చనున్నారు...

- సాక్షి, నేషనల్ డెస్క్

బెగుసరాయ్



గిరిరాజ్ సింగ్

బిహార్‌లోని హాట్ సీట్లలో ఇదీ ఒకటి. కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్ మంత్రి, బీజేపీ సిట్టింగ్ ఎంపీ గిరిరాజ్ సింగ్ మళ్లీ బరిలో దిగారు. ఆయనపై ఇండియా కూటమి నుంచి సీపీఐ సీనియర్ నాయకుడు అవధేశ్ కుమార్ రాయ్ పోటీ చేస్తున్నారు. ఆయన ఇక్కడ 1967లో గెలిచారు. 57 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ బరిలో దిగుతుండటం విశేషం! ఈ నియోజకవర్గంలో భూమిహార్ సామాజికవర్గ ప్రాబల్యం ఎక్కువ. గిరిరాజ్ కూడా ఆ కులానికి చెందినవారే. 2019లో సీపీఐ అభ్యర్థి కన్హయ్య కుమార్‌ను ఆయన 4.2 లక్షల ఓట్ల మెజారిటీతో ఓడించారు. విపక్షాలన్నీ సంఘటితం కావడం ఈసారి ఆయనకు కాస్త ప్రతికూలమే. 2004 దాకా ఇక్కడ కాంగ్రెస్‌దే హవా! 2004, 2009ల్లో జేడీ(యూ) గెలిచింది.

ఉజియార్‌పూర్



నిత్యానందరాయ్

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, బీజేపీ నేత నిత్యానందరాయ్ ఇక్కడి సిట్టింగ్ ఎంపీ. 2014లోనూ ఇక్కడ ఆయనే నెగ్గారు. 2019లో రాయ్ చేతిలో ఓడిన రాష్ట్రీయ లోక్ సమతా అధ్యక్షుడు ఉపేంద్ర కుశ్వాహ ఎన్డీఏలో చేరడంతో హ్యాట్రిక్ విజయంపై బీజేపీ భరోసాతో ఉంది. 2014లో రాయ్ చేతిలో ఓడిన అలోక్ కుమార్ మెహతా మరోసారి ఆర్జేడీ నుంచి పోటీలో ఉన్నారు. ఈ లోక్‌సభ స్థానం పరిధిలోని ఆరు అసెంబ్లీ సీట్లలో ఎన్డీఏ, ఇండియా కూటముల చేతుల్లో చెరి సగం ఉన్నాయి. ఇక్కడ యాదవ, కుశ్వాహ సామాజికవర్గాల ప్రాబల్యం ఎక్కువ. ముస్లింలు, బ్రాహ్మణుల ఓట్లు కూడా ఎక్కువే.

ముంగేర్



లలన్ సింగ్

ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోట. కొన్నేళ్లుగా జేడీ(యూ)కే జై కొడుతోంది. జేడీ(యూ) మాజీ చీఫ్, సిట్టింగ్ ఎంపీ రాజీవ్ రంజన్ సింగ్ (లలన్ సింగ్) ఈసారీ బరిలో ఉన్నారు. ఆర్జేడీ నేత గ్యాంగ్‌స్టర్ అశోక్ మెహతో జైలు పాలవడంతో పార్టీ తరఫున ఆయన భార్య అనితా దేవి పోటీ చేస్తున్నారు. ఈ నియోజకవర్గ పరిధిలోని ఆరు అసెంబ్లీ స్థానాల్లో ఎన్డీఏ, ఇండియా కూటములు చెరో సగం గెలుచుకున్నాయి. ఇక్కడ ఏ సామాజిక వర్గానిదీ పూర్తి ఆధిపత్యం కాకపోవడం విశేషం! మొకామ సిట్టింగ్ ఆర్జేడీ ఎమ్మెల్యే అయిన గ్యాంగ్‌స్టర్ అనంత్‌సింగ్ అనూహ్యంగా లలన్‌సింగ్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్నారు. దాంతో పరిస్థితులు ఆయనకు మరింత అనుకూలంగా మారాయి. ఆయుధాల చట్టం కేసులో పదేళ్ల జైలుశిక్ష అనుభవిస్తున్న అనంత్ ఈ నెల 5న పెరోల్‌పై విడుదలై మరీ లలన్‌సింగ్‌కు ప్రచారం చేస్తున్నారు. భారీ వాహన కాన్వాయ్‌తో నియోజకవర్గమంతా చుట్టేస్తున్నారు.

దర్భంగా



గోపాల్ జీ ఠాకూర్

దీన్ని మిథిల ప్రాంత రాజధానిగా పరిగణిస్తుంటారు. మైథిలీ బ్రాహ్మణుల ఆధిపత్యమున్న ఈ లోక్‌సభ స్థానంలో 2009 నుంచి బీజేపీయే గెలుస్తూ వస్తోంది. అగ్రవర్ణాలకు చెందిన సిట్టింగ్ ఎంపీ గోపాల్ జీ ఠాకూర్ మళ్లీ బీజేపీ నుంచి బరిలో ఉన్నారు. ఆయనపై కాస్త వ్యతిరేకత కనిపిస్తోంది. యాదవులు, అగ్ర వర్ణాలతో పాటు ఓబీసీ ఓట్లపైనా బీజేపీ ఆశలు పెట్టుకుంది. మాజీ క్రికెటర్ కీర్తి ఆజాద్ ఇక్కడ 1999, 2009, 2014ల్లో బీజేపీ తరఫున గెలిచారు. 2021లో తృణమూల్ కాంగ్రెస్‌లో చేరిపోయారు. ఈ లోక్‌సభ స్థానం పరిధిలోని ఆరు అసెంబ్లీ స్థానాల్లో ఐదు బీజేపీ, జేడీ(యూ) చేతుల్లోనే ఉన్నాయి. ఈ విడత ఇక్కడి ఓటర్ల నాడి ఎవరికీ అందడం లేదు! ఇక్కడ ముస్లింలు, యాదవుల ఓట్లు ఎక్కువ. ఆర్జేడీ నుంచి లలిత్ కుమార్ యాదవ్ పోటీ చేస్తున్నారు. ఆర్జేడీ ముస్లింకు టికెటివ్వకపోవడం, పైగా ముస్లిం అభ్యర్థులను ఓడించిన చరిత్ర ఉండటంతో ఈసారి లలిత్‌కు వారి మద్దతు దక్కకపోవచ్చని భావిస్తున్నారు.



లలిత్ కుమార్ యాదవ్



సన్నీ హజారీ

శాంభవి చౌదరి

జేడీయూ వర్సెస్ జేడీయూ!

సమస్తిపూర్. బిహార్ దివంగత సీఎం, భారతరత్న కర్పూరీ ఠాకూర్ జన్మస్థలం. ఈ నెల 13న నాలుగో విడతలో పోలింగ్ జరగనున్న ఎస్సీ రిజర్వుడ్ లోక్‌సభ స్థానం. కాంగ్రెస్ నుంచి సన్నీ హజారీ, లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్) తరఫున శాంభవి కునాల్ చౌదరి తలపడుతున్నారు. ఇందులో విశేషం ఏముందంటారా? వీరి తండ్రులిద్దరూ అధికార పక్షమైన జేడీ(యూ) నేతలు! పైగా రాష్ట్ర మంత్రులు!! జేడీ(యూ) చీఫ్, సీఎం నితీశ్‌కుమార్ శాంభవికి మద్దతుగా నిలుస్తుంటే మంత్రి అయిన సన్నీ తండ్రి మాత్రం కుమారుని కోసం ప్రత్యర్థి పార్టీ కాంగ్రెస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్నారు...!

- సాక్షి, నేషనల్ డెస్క్

సమస్తిపూర్‌లో చిత్రమైన పోరు • పోటీ కాంగ్రెస్, ఎల్జేపీ నడుమ • బరిలోనేమో మంత్రుల పిల్లలు

బిహార్‌లో ఇటీవలి దాకా కాంగ్రెస్, ఆర్జేడీ దన్నుతో సీఎంగా కొనసాగిన నీతిశ్ ఎన్నికల ముందు వాటికి గుడ్‌బై చెప్పడం, ఎన్‌డీఏ గూటికి చేరి కుర్చీని కాపాడుకోవడం తెలిసిందే. బీజేపీ సారథ్యంలో ఎన్డీఏ, కాంగ్రెస్ నేతృత్వంలో విపక్ష ఇండియా కూటములు ఈ లోక్‌సభ ఎన్నికల్లో హోరాహోరీగా పోరాడుతున్నాయి. కానీ జేడీ(యూ) నేత, రాష్ట్ర మంత్రి మహేశ్వర్ హజారీ మాత్రం తన కుమారుని కోసం కాంగ్రెస్‌కు ఓటేయాలంటూ ప్రచారం చేస్తుండటం విశేషం. ఆయన లోక్ జనశక్తి పార్టీ వ్యవస్థాపకుడు దివంగత రాం విలాస్ పాశ్వాన్‌కు బంధువు కూడా!

సమస్తిపూర్‌లో దాదాపు 17.5 లక్షల మంది ఓటర్లున్నారు. వీరిలో 20 శాతం ఎస్సీలే. కుశ్వాహ, యాదవుల వంటి ఓబీసీలూ ఎక్కువే. ముస్లిం ఓటర్లు 13 శాతమున్నారు. ఇక్కడ గ్రామీణ ఓటర్లే 95 శాతం. 2014, 2019ల్లో ఎల్జేపీ తరఫున రామ్ విలాస్ పాశ్వాన్ తమ్ముడు రామచంద్ర పాశ్వాన్ గెలుపొందారు. ఆయన హఠాన్మరణంతో జరిగిన ఉప ఎన్నికలో కుమారుడు ప్రిన్స్ రాజ్ విజయం సాధించారు. ఆయన ప్రస్తుతం పశుపతి పార్టీ ఆర్ఎల్జేపీలో ఉన్నారు.

నితీశ్ దన్ను!

సమస్తిపూర్ తన మెట్టినిల్లంటూ నాన్‌లోకల్ ప్రచారాన్ని శాంభవి తిప్పికొడుతున్నారు. మోదీ ఫ్యాక్టర్ కలిసొస్తుందన్న నమ్మకంతో ఉన్నారు. నితీశ్ కూడా ఆమెకు మద్దతిస్తున్నారు! పోల్ మేనేజ్‌మెంట్‌లో ఆరితేరిన పార్టీ ఎంపీ, కర్పూరీ ఠాకూర్ కుమారుడు రామ్‌నాథ్ ఠాకూర్‌ను శాంభవికి దన్నుగా రంగంలోకి దించారాయన. సమస్తిపూర్‌లో మెజారిటీ ప్రజలు పాశ్వాన్ నిజమైన రాజకీయ వారసునిగా చిరాగ్‌నే చూస్తుండటం శాంభవికి కలిసొచ్చే అంశం. మొత్తానికి సమస్తిపూర్ లోక్‌సభ ఎన్నిక జేడీ(యూ) మంత్రుల మధ్య పోరాటానికి వేదికగా మారిందని పార్టీ నేతలే గుసగుసలాడుకుంటున్నారు!

శాంభవి.. మరో మంత్రి గారమ్మాయి!

ఇక ఎల్జేపీ (రాం విలాస్) అభ్యర్థి శాంభవి తండ్రి అశోక్ చౌదరి కూడా మంత్రిగా జేడీ(యూ) సర్కారులో కీలక శాఖలు చూస్తున్నారు. 25 ఏళ్ల శాంభవి ఈ సార్వత్రిక ఎన్నికల్లో బరిలో ఉన్న అత్యంత పిన్న వయస్కురాలు. అయితే ఆమెకు టికెటివ్వడంతో పార్టీ అధినేత చిరాగ్ పాశ్వాన్‌పై నేతల్లో అసంతృప్తి భగ్గుమంది. నిరసనగా పలువురు రాజీనామా కూడా చేశారు! పైగా ఆమె నాన్‌లోకల్ అంటూ కాంగ్రెస్ ప్రచారం హోరెత్తిస్తోంది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో జేడీ(యూ)కు దెబ్బ తీసి 48 స్థానాలకు పరిమితం చేయడంలో చిరాగ్‌ది కీలక పాత్ర. ఎందుకంటే పాశ్వాన్ మరణానంతరం ఆయన సోదరుడు పశుపతి పరాస్, కుమారుడు చిరాగ్ మధ్య నితీశ్ చిచ్చురేపారు. ఎల్జేపీ పశుపతి పరమయ్యేలా చేశారు. ఈ ఎపిసోడ్లో మహేశ్వర్ హజారీది కూడా కీలక పాత్రే. కాంగ్రెస్ సన్నీకి టికెట్ ప్రకటించగానే, తమ కుటుంబంలో చిచ్చు పెట్టింది హజారీయేనంటూ చిరాగ్ మండిపడ్డారు కూడా!



పింఛన్లకు రూ.93 వేల కోట్లు

మొత్తం పింఛన్లు 65.49 లక్షలు

కొత్తగా 29.52 లక్షలు మంజూరు

రంఛన్‌గా ప్రతి నెలా ఒకటో తేదీనే అవ్వాతాతలకు వలంటీర్ వచ్చి పింఛన్ చేతిలో పెడుతున్నారు. గత 58 నెలల్లో పింఛన్ల కోసమే రూ.93,532 కోట్లకుపైగా ఖర్చు చేశారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్కో పింఛన్ లబ్ధిదారుడు గత 58 నెలల కాలంలో రూ.1,59,500 మొత్తం అందుకున్నాడు. జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక గత ఐదేళ్లలో ఒక్కో దివ్యాంగ లబ్ధిదారుడికి రూ.1,94,000 పింఛనుగా అందజేసింది. జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 29,51,760 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేసింది. ప్రస్తుతం 65.49 లక్షల మంది పింఛన్లు పొందుతున్నారు.



విద్యలో సరికొత్త విప్లవం

విద్యారంగానికి వెచ్చించిన నిధులు రూ.73వేల కోట్లు

బోధన, పాఠ్యాంశాల్లో సంస్కరణలు	విద్యార్థుల చెంతకు డిజిటల్‌పాఠాలు సీబీఎస్ఈ బోధన	మూడో తరగతి నుంచే టోఫెల్ శిక్షణ	ప్రపంచ వేదికలపై మెరిసేలా ఐబీ విద్య



సోమవారం: హాట్ పొంగల్, ఉడికించిన గుడ్డు లేదా వెజిటబుల్ పులావు, గుడ్డు కూర, చిక్కీ

మంగళవారం: ఉదయం 10.20కు రాగిజావ, మధ్యాహ్నం 12.20కు చింతపండు పులిహోర, దొండకాయ పచ్చడి, ఉడికించిన గుడ్డు

బుధవారం: వెజిటబుల్ అన్నం, ఆలూ కుర్మా, ఉడికించిన గుడ్డు, చిక్కీ

గురువారం: ఉదయం రాగిజావ, మధ్యాహ్నం సాంబార్ బాత్/నిమ్మకాయ పులిహోర, టమాటా పచ్చడి, ఉడికించిన గుడ్డు

శుక్రవారం: అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు, చిక్కీ

శనివారం: ఉదయం రాగిజావ, మధ్యాహ్నం ఆకుకూరతో చేసిన అన్నం, పప్పుచారు, స్వీట్ పొంగల్

–సాక్షి, అమరావతి



- ఇదీ జగన్ బ్రాండ్ గవర్నెన్స్
- పేద విద్యార్థుల చెంతకు ఇంగ్లిష్ చదువులు
- ప్రస్తుత ప్రపంచంలో మన పిల్లలు రాణించేలా నైపుణ్య శిక్షణ
- అన్ని స్థాయిల్లోను యాక్టివిటీ బేస్డ్ పాఠ్యపుస్తకాల రూపకల్పన
- ఐటీ కోర్సుల్లో శిక్షణకు స్కిల్ ఎక్స్‌పర్ట్స్ నియామకం
- నిత్య జీవిత సమస్యలను అధిగమించేందుకు 'సంకల్పం' శిక్షణ
- డిజిటల్ విద్య కోసం 8వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులకు రూ.1,306 కోట్లతో 9,52,925 ఉచిత బైజూస్ కంటెంట్ ట్యాబ్‌ల పంపిణీ
- ఆరో తరగతి నుంచి ఆపైన రూ.838 కోట్లతో ప్రతి తరగతిలోను 62 వేల ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్‌పీ).ప్రాథమిక పాఠశాలల్లో 45 వేల స్మార్ట్ టీవీల ఏర్పాటు







గత ఐదు విద్యా సంవత్సరాల్లో గోరుముద్ద బడ్జెట్ (రూ.కోట్లలో)

2019-20: 979.48	2020-21: 1,187.49
2021-22: 1,840.05	2022-23: 1,548.58
2023-24: 1,689.00	మొత్తం: 7,244.60

మన ఇంగ్లిష్ విద్యపై ప్రశంసల జల్లు

- ''ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బైలింగువల్ పాఠ్యపుస్తకాలను అందించడం గొప్ప పరిణామం- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ కితాబు..''
- ''ప్రాథమిక స్థాయి నుంచి నాణ్యమైన విద్య అందించడంలో పనితీరు అద్భుతంగా ఉంది: కేంద్ర పాఠశాల విద్య, అక్షరాస్యత శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్''
- ''మహారాష్ట్ర, ఒడిశా, అసోం, హరియాణా, ఛత్తీస్‌గఢ్, మిజోరాం, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, నాగాలాండ్, గుజరాత్, పుదుచ్చేరి, కేరళ, తెలంగాణ, అండమాన్-నికోబార్, డామన్ డయ్యూ, దాద్రానగర్ హవేలీ విద్యాశాఖాధికారులు మన సంస్కరణలు అమలుకు సిద్ధం''
- ''అమెరికాలోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై జరిగిన ఉన్నత స్థాయి సదస్సులో 140 దేశాల విద్యావేత్తలు మన విద్యా సంస్కరణలపై ప్రశంసలు''

సంవత్సరం	లబ్ధిదారులు	నిధులు (రూ.కోట్లలో)
2019-20	42,33,098	6349.6
2020-21	44,48,865	6673.4
2021-22	42,62,419	6393.6
2022-23	42,61,965	6392.9

ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థులకే గాక, ప్రైవేటు విద్యా సంస్థల్లో చదువుతున్న వారికీ అమ్మ ఒడి అమలు చేసి, 2022-23 విద్యా సంవత్సరం వరకు మొత్తం రూ.25,809.5 కోట్లు తల్లుల ఖాతాల్లో జమచేశారు.

నాడు- నేడులో చేసిన ఖర్చు

విడత	పాఠశాలలు	ఖర్చు (రూ.కోట్లలో)
మొదటి	15,715	3,669
రెండో	22,344	8,000



నెరవేరిన కలల సౌధం

పేదల ఇళ్లకు వెచ్చించిన మొత్తం రూ.56వేల కోట్లు



- నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు అమలు
- దేశంలోనే రికార్డుగా 31.19 లక్షల మంది మహిళలకు ఇంటి పట్టాలు
- స్థలాలపై సర్వహక్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్లు
- 21.75 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతులు
- అనతికాలంలోనే 9 లక్షలకు పైగా ఇళ్ల పూర్తి
- టీడీపీ మోకాలడ్డినా లక్ష్యసాధనలో జగన్ ముందంజ

పేదల తరపున పెత్తందారులతో యుద్ధం

ఉచితంగా స్థలం... ఆపై అమిత సాయం

జగనన్న కాలనీల్లో శాశ్వత సదుపాయాల కల్పన వ్యయం రూ.కోట్లలో

అంశం	వ్యయం
నీటి సరఫరా	3,847.18
డ్రైన్లు	5,927.78
విద్యుత్	4,431.26
ఇంటర్నెట్	707.48
ఆర్చ్‌లు	347.34
ఇంకుడు గుంతలు	108
రోడ్లు	10,408
ఫేజ్ 2	7,131.96
మొత్తం	32,909

పథకం అమలులో కీలక ఘట్టాలు

- **2020 డిసెంబర్:** 25 లక్షల ఇళ్ల స్థలాల పంపిణీ. తొలిదశలో 15.60 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు.
- **28 ఏప్రిల్ 2022:** పథకంలో రెండో దశకు శ్రీకారం. 1.24 లక్షల ఇళ్ల పట్టాల పంపిణీ. 3.53 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు.
- **27 మే 2023:** సీఆర్‌డీఏలో రూ.3,506 కోట్ల మార్కెట్ విలువ కలిగిన 1,402.58 ఎకరాల భూమి 50,793 మంది అక్కచెల్లెమ్మలకు పంపిణీ.
- **24 జూలై 2023:** సీఆర్‌డీఏలో 47,071 పేదల ఇళ్ల నిర్మాణాలకు సీఎం జగన్ శంకుస్థాపన.

–సాక్షి, అమరావతి

బాబు చేతిలో దగాపడ్డ టిడ్కో లబ్ధిదారులకు అండగా నిలిచిన జగన్

ప్రభుత్వం నుంచి ఇంటి స్థలాలు ఉచితంగా పొందిన వివిధ వర్గాల లబ్ధిదారుల వివరాలు ఇలా

వర్గం	శాతం
ఎస్సీలు	20
ఎస్టీలు	6
బీసీలు	54
ఇతరులు	20



వ్యవసాయం పండగ

సర్కారు వ్యవ'సాయం' రూ.1,86,548 కోట్లు










పథకం	లబ్ధిదారులు(లక్షల్లో)	మొత్తం(రూ.కోట్లలో)
వైఎస్సార్ రైతు భరోసా...	53.58	34,288
వైఎస్సార్ ఉచిత పంటల బీమా	54.55	7802
ఇన్‌పుట్ సబ్సిడీ	34.41	3262
ఇతర పంటల కొనుగోలు	6.17	7726
ధాన్యం సేకరణ బకాయిలు(2014-19)	-	960
ధాన్యం కొనుగోలు రబీ (2018-19 నుంచి ఖరీఫ్ 2023 ఖరీఫ్)	37.73	65.313
విద్యుత్ బకాయిలు(2014-19)	-	8845
ఉచిత వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ	-	43,744
ఫీడర్ల సామర్థ్యం పెంపు	-	1700
ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ	-	3497
వైఎస్సార్ మత్స్యకార భరోసా	-	538
మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ	-	148
శనగ రైతులకు బోనస్	-	300
సూక్ష్మ సేద్యం, పండ్ల తోటల అభివృద్ధి	7.33	3365
ఆయిల్ పామ్ రైతులకు సబ్సిడీ	0.53	248
వైఎస్సార్ యంత్ర సేవా పథకం	-	1052
విత్తన సబ్సిడీ	76.10	1380
వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు	84.66	2051
విత్తన బకాయిలు (2014-19)	-	384
మొత్తం		1,86,548

- రాష్ట్రంలో కొత్త పుంతలు తొక్కుతున్న వ్యవసాయ రంగం
- గణనీయమైన పురోగతి.. రైతుల ఆదాయం పెరుగుదల.. జీవన ప్రమాణ స్థాయి మెరుగు
- వినూత్న ఆర్బీకే వ్యవస్థపై అంతర్జాతీయ స్థాయిలో వేనోళ్లా ప్రశంసలు
- గ్రామ స్థాయిలో విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు, యంత్ర, బ్యాంకింగ్ సేవలు
- ఈ క్రాప్ ద్వారా పక్కాగా పంటల నమోదు
- పైసా భారం పడకుండా పంటల బీమా
- సీజన్ ముగియకుండానే పంట నష్టపరిహారం
- గత ప్రభుత్వం ఎగ్గొట్టిన బకాయిలు సైతం చెల్లింపు
- ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలకు రూ.7 లక్షల సాయం
- రికార్డు స్థాయిలో సాగు విస్తీర్ణం.. దిగుబడులు..
- పండ్ల సాగు, దిగుబడులు, ఎగుమతులు ఘనం
- ఆక్వా రైతులకు అండగా నిలిచిన ప్రభుత్వం

–సాక్షి, అమరావతి



బాబు దండగ అంటే.. జగన్ పండగ చేశారు..

ఆర్బీకేల ద్వారా వ్యవసాయ రంగంలో ! విప్లవాత్మక మార్పులు

చంద్రబాబు రుణమాఫీ హామీని నమ్మి రైతులు నిండా మునిగారు. ఈ తరుణంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలకు నాంది పలికింది. విత్తు నుంచి విక్రయం వరకు రైతులకు అన్ని విధాలా అండగా నిలుస్తూ వ్యవసాయాన్ని పండగ చేసింది. వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ రాయితీ, ధరల స్థిరీకరణ నిధి వంటి సంక్షేమ పథకాల ద్వారా స్థిరమైన వాతావరణాన్ని కల్పించింది. ఫలితంగా వ్యవసాయ రంగంలో గణనీయమైన పురోగతి సాధ్యమైంది. రైతుల ఆదాయం, జీవన ప్రమాణ స్థాయి పెరిగింది.









ఊరికో రైతు భరోసా కేంద్రం

పండగలా మారిన వ్యవసాయం



ఇదిగో ప్రోగ్రెస్ రిపోర్ట్

రామాయపట్నం

ప్రాజెక్టు వ్యయం
రూ.3,736.14 కోట్లు

తొలి దశలో పోర్టు సామర్థ్యం
34.04 ఎంఎంటీపీఏ

పూర్తిస్థాయి సామర్థ్యం
138.54 టన్నులు

తొలి దశలో బెర్తులు నాలుగు (రెండు జనరల్, ఒకటి కోల్, ఒకటి మల్టీపర్పస్)

తొలి దశలో వచ్చే ఓడల పరిమాణం
80,00 డీడబ్ల్యూటీ

పనులు ప్రారంభించిన తేదీ జూన్ 24, 2022
కార్యకలాపాల ప్రారంభం జనవరి, 2024

మచిలీపట్నం

ప్రాజెక్టు వ్యయం
రూ.5,156 కోట్లు

తొలి దశలో పోర్టు సామర్థ్యం
35 ఎంఎంటీపీఏ

పూర్తిస్థాయి సామర్థ్యం
116 టన్నులు

తొలి దశలో బెర్తులు నాలుగు (రెండు జనరల్, ఒకటి కోల్, ఒకటి మల్టీపర్పస్)

తొలి దశలో వచ్చే ఓడల పరిమాణం
80,00 డీడబ్ల్యూటీ

పనులు ప్రారంభించిన తేదీ ఏప్రిల్ 21, 2023
కార్యకలాపాల ప్రారంభం అక్టోబర్, 2025

మూలపేట

ప్రాజెక్టు వ్యయం :
రూ.4,361.91 కోట్లు

తొలి దశలో పోర్టు సామర్థ్యం
23.50 ఎంఎంటీపీఏ

పూర్తిస్థాయి సామర్థ్యం:
83.30 టన్నులు

తొలి దశలో బెర్తులు: నాలుగు రెండు జనరల్, ఒకటి కోల్, ఒకటి మల్టీపర్పస్)

తొలి దశలో వచ్చే ఓడల పరిమాణం
1,20,000 డీడబ్ల్యూటీ

పనులు ప్రారంభించిన తేదీ ఏప్రిల్ 18, 2023 కార్యకలాపాల ప్రారంభం అక్టోబర్, 2025

కాకినాడ గేట్ వే

ప్రాజెక్టు వ్యయం :
రూ.2,123.43 కోట్లు

తొలి దశలో పోర్టు సామర్థ్యం
16 ఎంఎంటీపీఏ

తొలి దశలో బెర్తులు: నాలుగు (రెండు జనరల్, ఒకటి కోల్, ఒకటి క్రాఫ్ట్ బెర్త్)

తొలి దశలో వచ్చే ఓడల పరిమాణం
1,20,000 డీడబ్ల్యూటీ

పనులు ప్రారంభించిన తేదీ నవంబర్ 20, 2021
కార్యకలాపాల ప్రారంభం నవంబర్, 2024

మొత్తం 25 వేల కోట్ల వ్యయం

- ప్రతి 50 కి.మీ.కు ఒక పోర్టు లేదా ఫిషింగ్ హార్బరు...
- జువ్వలదిన్నె హార్బర్ పూర్తి...
- మత్స్యసంపద దిగుమతికి ఫిష్‌ల్యాండింగ్ సెంటర్లు...
- వాణిజ్య ఎగుమతుల్లో 5వ స్థానంలో రాష్ట్రం...
- రామాయపట్నం సమీపానే ఇండోసోల్ సోలార్ ప్రాజెక్టు....
- ఫిషింగ్ హార్బర్ల వద్ద ప్రాసెసింగ్ యూనిట్లు
- పోర్టు ఆధారిత పారిశ్రామిక పార్కులు...

ఐదేళ్ల జగన్ పాలనలో 4 పోర్టులకు పునాది...

→ ప్రారంభానికి సిద్ధంగా రామాయపట్నం పోర్టు...
→ మిగిలినవీ శరవేగంగా నిర్మాణం...
→ 10 ఫిషింగ్ హార్బర్లు... 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు
→ వీటన్నిటికీ రూ.25,000 కోట్ల వ్యయం...
→ పోర్టుల పక్కనే పారిశ్రామిక పార్కులు, లాజిస్టిక్ పార్కులు
→ 555 మత్స్యకార గ్రామాల్లో 6.3 లక్షల మంది జాలరులకు లబ్ధి
→ రూ.9000 కోట్ల మేర పెరగనున్న జీడీపీ



ఫిషింగ్ హార్బర్	ప్రాజెక్ట్ వ్యయం	మత్స్యకారులకు లబ్ధి	బోట్లు నిలిపే సామర్థ్యం
జువ్వలదిన్నె	రూ.288.80 కోట్లు	6,100	1,250
నిజాంపట్నం	రూ.451 కోట్లు	9,000	1,600
మచిలీపట్నం	రూ.422 కోట్లు	3,300	550
ఉప్పాడ	రూ.361 కోట్లు	17,700	2,500
మంచినీళ్లపేట	డీపీఆర్ దశలో ఉంది		
బుడగట్ల పాలెం	రూ.365.80 కోట్లు	3,840	780
పూడిమడక	రూ.392.53 కోట్లు	4,870	930
కొత్తపట్నం	రూ.392.53 కోట్లు	4,200	820
ఓడరేవు	రూ.417.55 కోట్లు	9,500	1,650
బియ్యపు తిప్ప	రూ.429.43 కోట్లు	2,348	441
మొత్తం	రూ.3,520.64 కోట్లు	60,858	10,521






శ్రీసిటీలో ఏర్పాటైన డైకిన్ ఏసీ తయారీ కేంద్రం




శ్రీసిటీలో ఏర్పాటైన బ్లూస్టార్ తయారీ కేంద్రం

పెట్టుబడుల జయభేరి

మొత్తం 13.11 లక్షల కోట్ల పెట్టుబడులు

- వాస్తవ రూపంలోకి రూ.3.02 లక్షల కోట్లు
- రూ.1,000 కోట్ల కంటే అధికంగా పెట్టుబడులు పెట్టిన 32 కంపెనీలు
- అనకాపల్లి వద్ద రూ.1.10 లక్షల కోట్లతో ఎన్‌టీపీసీ హైడ్రోజన్ పార్క్
- రామాయపట్నం వద్ద రూ.43,000 కోట్లతో సోలార్ మాడ్యూల్స్ తయారీ తొలి దశ ఉత్పత్తి ప్రారంభం
- సిమెంట్ రంగంలో దిగ్గజ సంస్థలు అల్ట్రాటెక్, ఇండియా సిమెంట్స్ రాంకో, ఏసీసీ, శ్రీ సిమెంట్స్ ఏర్పాటు
- ఆదిత్య బిర్లా గ్రూపు గ్రాసిమ్, బిర్లా కార్బన్, బిర్లా గార్మెంట్స్, హిందాల్కో అల్యూమినియం యూనిట్లు


బద్వేల్‌లో సెంచరీ ప్యానల్స్ యూనిట్‌ను బటన్ నొక్కి ప్రారంభిస్తున్న సీఎం జగన్‌మోహన్ రెడ్డి

5 ఏళ్లలో రాష్ట్రంలో రూ.1,000 కోట్ల పైబడి పెట్టుబడితో ప్రారంభమైన పరిశ్రమలు

కంపెనీ పేరు	పెట్టుబడి విలువ రూ.కోట్లల్లో	ఉపాధి
ఎన్‌టీపీసీ హైడ్రోపార్క్	1,10,000	61,000
రిలయన్స్ క్రంప్రెస్డ్ బయో గ్యాస్	1920	70,000 (రైతులకు లబ్ధి)
బిర్లా కార్బన్ ఇండియా	2000	1350
కోరమాండల్	1,000	1200
సెంచరీ ప్యానల్స్	2,600	2226
జేఎస్‌డబ్ల్యూ సిమెంట్స్	5,000	200
అల్ట్రాటెక్ సిమెంట్స్	2,500	2,000
ఉత్కర్ష అల్యూమినియం	4,500	1,800
ఏసీసీ సిమెంట్స్	5,400	800
ఇండోసోల్ సోలార్ మాడ్యూల్స్	43,000	6,000
ఏటీసీ టైర్స్	1,136	1,723
పయనీర్ అల్యూమినియం	6,700	2,694
గ్రాసిమ్ ఇండస్ట్రీస్ (కాస్టిక్ సోడా)	2,700	2450
రాంకో సిమెంట్స్	1,300	1000
ఏపీ పవర్ డెవలప్‌మెంట్ కార్ప్	7942	450
ఫాక్స్ లింక్	1,050	2000
హ్యుందాయ్ డైమోస్	1,027	812
కియా (విస్తరణ)	8,717	5,478
ప్యానల్ ఆప్టో డిస్‌ప్లే	1732	3174
డైకిన్ ఎయిర్ కండీషనింగ్	1,000	1500
శారదా మెటల్స్	1000	500
శ్రీ సిమెంట్స్	2500	500
లైఫిస్ ఫార్మా	1950	2000
డెక్కన్ ఫైన్ కెమికల్స్(విస్తరణ)	1,100	1050
ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ (విస్తరణ)	1,113	2350
ఐఎన్‌జెడ్ఐ ఆటో	1363	2744
జయరాజ్ ఇస్పాత్	2938	1060
శ్రేయాస్ ఇండస్ట్రీస్	1750	2000
ఏజీపీ సిటీ గ్యాస్	10,000	8,000
ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్	4,300	1500
జేఎస్‌డబ్ల్యూ స్టీల్	8,800	800
మాండలీజ్ (విస్తరణ)	1600	150
పట్టాభి ఆగ్రో ఫుడ్స్	1,153	2500
హిందాల్కో ఇండస్ట్రీస్	1620	165


బలభద్రపురంలో గ్రాసిమ్ యూనిట్




పులివెందుల: ఆదిత్యబిర్లా గార్మెంట్స్‌లో ఉద్యోగులతో మాట్లాడుతున్న జగన్


అచ్యుతాపురం సెజ్‌లో యొకహమా టైర్స్ ఉత్పత్తి చేసిన తొలి టైర్‌పై సంతకం చేస్తున్న సీఎం



పారిశ్రామికాభివృద్ధికి సర్కారు సాయం
యువత ఉపాధికి అభయహస్తం

▶ మొదటి పేజీ తరువాయి

సీమలో తు‘ఫ్యాన్’

సస్యశ్యామలం చేశారు. కృష్ణా జలాలపై సీమ హక్కులను పరిరక్షించేలా రాయలసీమ ఎత్తిపోతలను చేపట్టిన సీఎం జగన్.. వరదను ఒడిసి పట్టి ప్రాజెక్టులను నింపేందుకు కరవు నివారణ ప్రణాళిక కింద కాలువలు, ఎత్తిపోతల సామర్థ్యం పెంచే పనులు చేపట్టారు. ఇది స్థానిక సంస్థల (పంచాయతీ, మున్సిపల్, మండల పరిషత్, జిల్లా పరిషత్) ఎన్నికల్లో ప్రస్ఫుటితమైంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసిన వైఎస్సార్‌సీపీ చరిత్ర సృష్టించింది. 2019 ఎన్నికల్లో టీడీపీ గెలిచిన కుప్పం, హిందూపురం, ఉరవకొండ నియోజకవర్గాల్లోనూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ స్పష్టమైన ఆధిపత్యాన్ని సాధించింది.

రాప్తాడు ‘సిద్ధం’ సభతో ఖాయమైన వైఎస్సార్‌సీపీ విజయం

ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులను సన్నద్ధం చేయడానికి రాప్తాడులో సీఎం జగన్ నిర్వహించిన సిద్ధం సభకు సీమ ప్రజలు ఊళ్లకు ఊళ్లు కదలివచ్చారు. ఉమ్మడి, తెలుగు రాష్ట్రాల చరిత్రలో అతి పెద్ద ప్రజాసభగా రాప్తాడు సిద్ధం సభ నిలిచింది. ఈ సభ వేదికగా ఎన్నికల్లో సీమలో వైఎస్సార్‌సీపీ క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని ప్రజానీకం చాటిచెప్పారు. ఎన్నికల తొలి విడత ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం పేరుతో సీఎం జగన్ నిర్వహించిన బస్సు యాత్రకు కెరటాల్లా జనం పోటెత్తితే.. మలి విడత ప్రచారంలో సీఎం జగన్ నిర్వహిస్తున్న సభలు జనసముద్రాలను తలపిస్తున్నాయి. ప్రధాని మోదీ, అమిత్ షాలను రప్పించి చంద్రబాబు, పవన్ కల్యాణ్ నిర్వహించిన కూటమి సభలు జనం లేక వెలవెలబోయాయి. ప్రచారంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఇంటింటా జనం బ్రహ్మరథం పడుతుంటే.. కూటమి అభ్యర్థులకు ప్రజలు మొహం చాటేస్తున్నారు. ఎన్నికలు ఏకపక్షంగా సాగుతాయనడానికి ఇదే నిదర్శనమని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.

ఆ మూడు స్థానాల్లోనూ వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం

గత ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలిచిన 49 శాసనసభ, ఎనిమిది లోక్‌సభ స్థానాల్లో ఈ ఎన్నికల్లో విజయం నల్లేరుపై నడకే. సొంతూరు ఉన్న చంద్రగిరి నియోజకవర్గంలో 1985 ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన చంద్రబాబు.. 1989 ఎన్నికల్లో కుప్పానికి వలస వెళ్లారు. అప్పటి నుంచి దొంగ ఓట్లు, దౌర్జన్యాలు, నోట్ల కట్టలు వెదజల్లి గెలుస్తూ వస్తున్నారు. అలాంటి చంద్రబాబు కోటను స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బద్దలు చేసింది. కుప్పం బ్రాంచ్ కెనాల్‌ను పూర్తి చేసి కుప్పానికి సీఎం జగన్ కృష్ణా జలాలను తరలించడంతో ఆ నియోజకవర్గ ప్రజల్లో సింహభాగం వైఎస్సార్‌సీపీకి మద్దతు పలుకుతున్నారు. దాంతో చంద్రబాబు, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి భరత్ మధ్య పోటీ నువ్వా-నేనా అన్నట్లు సాగుతోంది. కుప్పంలో ఈసారి వైఎస్సార్‌సీపీ పతాకం ఎగరడం ఖాయమని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీ గెలుస్తూ వస్తున్న హిందూపురంలో ఈసారి సైకిల్ గల్లంతు కానుంది. హిందూపురంలో సీఎం జగన్ ప్రచార సభకు పోటెత్తిన జనసంద్రమే అందుకు తార్కాణం. టీడీపీ అభ్యర్థి, సిటింగ్ ఎమ్మెల్యే బాలకృష్ణపై వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, బీసీ వర్గానికి చెందిన దీపిక విజయం సాధించడం ఖాయం. ఉరవకొండ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి, సిటింగ్ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు ఎదురుగాలి తీవ్రంగా వీస్తోంది. ఆ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

తెలిపోయిన చంద్రబాబు..
సీఎం జగన్ క్రేజే వేరు

ఒకే సమయంలో ఇద్దరి ఇంటర్వ్యూలు ప్రసారం

- జగన్ ఇంటర్వ్యూకు 12 లక్షల వ్యూస్
- అదే సమయంలో బాబు ఇంటర్వ్యూను వీక్షించింది 54 వేల మందే
- యూట్యూబ్ లైవ్ వాచ్‌లోనూ అదరగొట్టిన జగన్



సాక్షి, అమరావతి: సీఎం వైఎస్ జగన్‌కు జనంలో క్రేజ్ ఏ స్థాయిలో ఉంటుందో మరోసారి స్పష్టమైంది. వైఎస్ జగన్, చంద్రబాబు ఇంటర్వ్యూలు ఒకే సమయంలో రెండు వేర్వేరు టీవీ చానళ్లలో ప్రసారం అవ్వగా, జగన్‌కు వచ్చిన వ్యూస్ ముందు చంద్రబాబు తేలిపోయారు. బుధవారం రాత్రి 8 గంటలకు టీవీ9లో జగన్ ఇంటర్వ్యూ ప్రసారం కాగా, అదే సమయంలో ఏబీఎన్ చానల్‌లో చంద్రబాబు ఇంటర్వ్యూ వచ్చింది. ఒకే టైమ్‌లో రెండు వేర్వేరు ఇంటర్వ్యూలకు వచ్చిన వ్యూస్ మధ్య లక్షల్లో తేడా ఉంది. జగన్ ఇంటర్వ్యూకు 20 గంటల వ్యవధిలో 12 లక్షలకు పైగా వ్యూస్ వచ్చాయి. ఇదే సమయంలో చంద్రబాబు ఇంటర్వ్యూకు వచ్చిన వ్యూస్ లక్ష కూడా దాటలేదు. కేవలం 64 వేల వ్యూస్ మాత్రమే వచ్చాయి. జగన్ ఇంటర్వ్యూ యూట్యూబ్ లైవ్‌ను 54 వేల మంది వీక్షించారు. అదే సమయంలో చంద్రబాబు ఇంటర్వ్యూను ఏబీఎన్ యూట్యూబ్ చానల్‌లో 15 వేల మంది మాత్రమే లైవ్‌లో చూశారు. దీన్నిబట్టి ప్రజాదరణలో జగన్ ముందు చంద్రబాబు దిగదుడుపేనని మరోసారి తేలిపోయింది. బహిరంగ సభల్లోనూ ఇద్దరికున్న ప్రజాదరణలో చాలా తేడా కనిపిస్తోంది. జగన్ సభలకు జనం పోటెత్తుతుంటే చంద్రబాబు సభలు వెలవెలబోతున్నాయి. సిద్ధం సభలకు లక్షల మంది రావడంతో టీడీపీ శ్రేణులు నివ్వెరపోయాయి. ఇప్పుడు ఇంటర్వ్యూల్లోనూ ఇద్దరికి ఉన్న ప్రజాదరణ బయటపడింది. జగన్ టీవీ9 ఇంటర్వ్యూకు భారీ వ్యూస్ వచ్చిన విషయం వైరల్ అవడంతో టీడీపీ సోషల్ మీడియా చంద్రబాబు ఏబీఎన్ ఇంటర్వ్యూకు పెయిడ్ ప్రమోషన్ మొదలుపెట్టింది.

అతివ ఆర్థిక శక్తి



అక్కచెల్లెమ్మలకు 2.84 లక్షల కోట్ల లబ్ధి

- డీబీటీలో రూ.1.89 లక్షల కోట్లు, నాన్ డీబీటీలో మరో రూ.94,347.26 కోట్ల సాయం
- డ్వాక్రా సంఘాలకు రూ.25,571 కోట్ల రుణం చెల్లింపు
- సున్నావడ్డీ కింద రూ.4,969.04 కోట్లు మహిళల ఖాతాల్లో
- ఆర్థికంగా చేయూతనిస్తూ స్వయం ఉపాధి కోసం నైపుణ్య శిక్షణ
- నచ్చిన వ్యాపారం చేసుకునేలా తక్కువ వడ్డీకే రుణాలు
- పొదుపు సంఘాలకు రూ.20 లక్షల వరకూ రుణాలిచ్చేందుకు బ్యాంకులు పోటీ
- సచివాలయాల్లో 63,791 ఉద్యోగాలు మహిళలకే..
- వైద్య ఆరోగ్య శాఖలో మూడొంతుల ఉద్యోగాలు మగువలకే

- 31 లక్షల మందికి రూ.60 వేలకు పైగా ఆదాయం
- 'ఆసరా'తో అప్పుల నుంచి ఊరట
- సచివాలయాల్లో సగం ఉద్యోగాలు మహిళలకే..
- సూపర్ మార్కెట్లు.. సూపర్ హిట్
- మహిళా సాధికారతకు 'చేయూత'
- రూ. 10 లక్షలకు పైగా రుణాలు పొందుతున్న గ్రూపులు

అక్కచెల్లెమ్మల జీవితాల్లో ఎన్నడూ ఊహించని మార్పు.. వారికి ఆర్థికంగా చేయూతనివ్వడమే కాకుండా.. ఆ డబ్బుతో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించి కుటుంబ ఆదాయానికి చేదోడువాదోడుగా ఉండేలా తోడ్పాటునిచ్చారు. నచ్చిన వృత్తి, వ్యాపారం చేసుకుని జీవనోపాధి పొందేలా ప్రముఖ కంపెనీల సాయంతో నైపుణ్య శిక్షణ అందించారు. అవసరమైతే అతి స్వల్ప వడ్డీతో రుణ సాయం అందించారు.

అప్పుల ఊబిలో కూరుకుపోయిన పొదుపు సంఘాలకు ఇచ్చిన మాటను సీఎం జగన్ మోహన్‌రెడ్డి నిలబెట్టుకున్నారు. చంద్రబాబు చేసిన మోసంతో బ్యాంకుల్లో అప్పులు పేరుకుపోయి ఆస్తులు అమ్ముకోవాల్సిన స్థితిలో ఆ డ్వాక్రా సంఘాలకు నేనున్నానంటూ ఆసరాగా నిలబడ్డారు. బ్యాంకుల్లో పేరుకున్న రుణం తీర్చేలా రూ.25,571 కోట్లను నేరుగా మహిళల ఖాతాల్లో జమ చేశారు. 78,94,169 మంది మహిళల అప్పుల్ని ప్రభుత్వమే చెల్లించింది. డ్వాక్రా సంఘాల వడ్డీ మాఫీ చేస్తూ.. రూ.4,969.04 కోట్లను ప్రభుత్వమే జమ చేసింది.



ఈ 5 ఏళ్లలో ఉపాధి పొందిన మహిళలు

వ్యాపారం	ఏర్పాటు చేసుకున్న వారి సంఖ్య
కిరాణా దుకాణాలు	1,27,174
బట్టలషాపులు	56,580
డెయిరీ (గేదెలు, ఆవులు)	3,80,466
మేకలు, గొర్రెల పెంపకం	1,34,514
కోళ్ల పెంపకం	1,37,826
చేయూత మార్టులు భాగస్వాములు	3,60,000
చేపల పెంపకం	10,580
ఫుడ్ ప్రాసెసింగ్	20,989
వ్యవసాయ అనుబంధ యూనిట్లు	3,95,469
ఇతర జీవనోపాధులు	2,13,970
మొత్తం	18,37,568



రూ. 10 లక్షలకు పైగా రుణాలు పొందుతున్న గ్రూపులు

సామాజికవర్గం	సంఘాల సంఖ్య
బీసీలు	1,45,575
మైనార్టీలు	11,522
ఓసీలు	75,997
ఎస్సీలు	59,126
ఎస్టీలు	8,248
మొత్తం	3,00,468

2019 జూన్ - 2023 జూన్ వరకు అక్కచెల్లెమ్మలకు లబ్ధి

పథకం	లబ్ధిదారుల సంఖ్య	లబ్ధి (రూ.కోట్లలో)
జగనన్న అమ్మ ఒడి	44,48,865	26,067.30
జగనన్న వసతి దీవెన	25,17,245	4,275.76
జగనన్న విద్యా దీవెన	29,65,930	12,609.68
వైఎస్సార్ రైతు భరోసా	22,20,146	14,439.00
వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు (రైతులు)	8,46,622	205.05
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	8,60,375	815.40
వైఎస్సార్ సున్నా వడ్డీ (ఎస్‌హెచ్‌జీలు)	1,05,13,365	4,969.04
వైఎస్సార్ పెన్షన్ కానుక	44,80,257	58,509.40
వైఎస్సార్ చేయూత	26,98,931	19,189.59
వైఎస్సార్ ఆసరా	78,94,169	25,570.79
వైఎస్సార్ కాపు నేస్తం	4,62,878	2029.92
వైఎస్సార్ నేతన్న నేస్తం	35,983	280.00
జగనన్న చేదోడు	1,84,665	404.58
వైఎస్సార్ వాహన మిత్ర	32,216	97.00
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	9,31,539	720.18
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	4,95,260	1876.97
డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ	14,96,814	4,736.18
వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా	56,194	427.27
గృహాలు	21,31,564	12,295.97
నేరుగా నగదు బదిలీ మొత్తం		1,89,519.08

జగనన్న వైద్యం.. పేదల ధైర్యం

ఆస్పత్రికి వెళ్తే వైద్యులు ఉంటారో లేదో? తమ జబ్బు నయమవుతుందా? అని ఒకప్పుడు సామాన్యుడు సర్కారు దవాఖానా అంటే ముఖం చాటేసేవాడు. ఆ దుస్థితి నుంచి ప్రభుత్వ వైద్యులే ప్రజల వద్దకు వెళ్లి సేవలు అందించే స్థాయికి నేడు వైద్య రంగం అభివృద్ధి చెందింది. నాడు-నేడు వంటి విప్లవాత్మక కార్యక్రమం, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి వినూత్న విధానాలు పేదోడి వైద్యానికి ఊపిరిపోశాయి. ఒక్క రూపాయి ఖర్చు కాకుండా ప్రజలకు అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందుతున్నాయి. ఈ ఐదేళ్ల వ్యవధిలో పేద, మధ్య తరగతికి కావాల్సింది జగన్ చేసి చూపించారు. 17 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసి పేద, మధ్య తరగతికి వైద్య విద్యను చేరువ చేయడంతో పాటు మెడికల్ కాలేజీ ఆస్పత్రులతో అత్యాధునిక వైద్యం చేరువ చేశారు. బడ్జెట్‌తో సంబంధం లేకుండా మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పం సీఎం జగన్‌ది.. అందుకే ఆయన యజ్ఞం ఫలించింది.





నాడు-నేడు మినహా 21,705 కోట్ల లబ్ధి





- ఫ్యామిలీ డాక్టర్‌తో పల్లె చెంతకే వైద్యం.. రోగుల వద్దకే చికిత్స
- 10,032 విలేజ్ క్లినిక్‌ల ఏర్పాటుతో గ్రామాల్లోనే వైద్య సేవలు
- అందుబాటులో 105 రకాల మందులు.. 14 రకాల పరీక్షలు
- స్పెషలిస్టు వైద్యులతో జగనన్న ఆరోగ్య సురక్షలో 98 లక్షల మందికి సేవలు
- రూ.వేల కోట్లతో అత్యాధునిక పరికరాలు
- వైద్య రంగంలో 54 వేల పోస్టుల భర్తీ
- ఆరోగ్య సురక్షలో 6.45 కోట్ల వైద్య పరీక్షలు
- ప్రభుత్వాసుపత్రుల రూపురేఖలు మార్చేలా రూ.16,880 కోట్లతో 'నాడు-నేడు'
- 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటుతో రికార్డు
- ఇప్పటికే 5 కళాశాలలు ప్రారంభం.. రెండేళ్లలో మిగతావి అందుబాటులోకి..

ఫ్యామిలీ డాక్టర్‌లో సేవలు

విభాగం	వైద్య సేవలు
జనరల్ ఓపీ	1,01,36,801
గర్భిణులు	28,76,014
బాలింతలు	8,81,412
రక్తహీనత	1,63,368
బీపీ	95,32,752
సుగర్	57,23,906
బీపీ, సుగర్	87,03,543

గ్రామాల్లోనే 14 రకాల వైద్య పరీక్షలు

నాడు-నేడులో చేపట్టిన పనులు

అంశం	నిధులు (రూ.కోట్లలో)	చేపట్టిన పనులు	ప్రస్తుత పరిస్థితి
వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్	1,692	10,032 (తాత్కాలిక భవనాలలో మిగిలిన చోట్ల సేవలు)	4,531 పూర్తి
వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్స్	399	528	496
పీహెచ్‌సీలు	670	1,125	1,019
సీహెచ్‌సీ, ఏరియా ఆస్పత్రులు	1,223	168	107
వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ సెంటర్	78	1	1
వైఎస్సార్ ప్రభుత్వ వైద్య కళాశాలలు	8,480	17 (ఈ ఏడాది 5, వచ్చే ఏడాది 7 ప్రారంభం)	5 ప్రారంభం
పాత వైద్య కళాశాలల బలోపేతం	3,820	13	పురోగతిలో
గిరిజన మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు	246	5	పురోగతిలో
కడపలో కేన్సర్, మెంటల్ హెల్త్ ఇన్‌స్టిట్యూట్, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు	272	3	3
మొత్తం	16,880	11,892	



కొత్తగా ప్రారంభించిన మెడికల్ కాలేజీలు

(అంకెలు రూ.కోట్లలో)

కళాశాల	నిధులు
విజయనగరం	500
మచిలీపట్నం	550
రాజమండ్రి	475
ఏలూరు	525
నంద్యాల	475

2024-25లో ప్రారంభించేవి	
పాడేరు	500
మార్కాపురం	475
మదనపల్లె	475
పులివెందుల	500
ఆదోని	475

2025-26లో ప్రారంభించేవి	
పిడుగురాళ్ల	500
పెనుకొండ	475
పాలకొల్లు	475
నర్సీపట్నం	500
పార్వతీపురం	600
బాపట్ల	505
అమలాపురం	475





జగన్ ధైర్యమే ప్రజలకు మేలు



అణగారిన వర్గాలకు, నిరుపేదలకు బతుకుపై భరోసానిచ్చిన మహా నాయకుడు సీఎం జగన్. ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలను సంక్షేమ పథకాలతో ఆదుకున్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వం చేయాల్సిన గొప్ప కార్యాలు విద్య, వైద్యం. ఈ రెండింటినీ 100 శాతం గొప్పగా అందించింది సీఎం జగన్ మాత్రమే. ప్రజలందరూ ఆలోచించాలి. కుట్రలతో కూటమిగా వస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలి.

– జి.రత్నకుమార్, కనసానపల్లి, ఆగిరపల్లి మండలం, ఏలూరు జిల్లా

బాబు వద్దు.. జగనే ముద్దు



బాబు పాలనను జనాలు కోరుకోవట్లేదు. జగనన్న సంక్షేమాభివృద్ధి పాలననే ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ ఏదో ఒక రూపంలో లబ్ధి చేకూరింది. నాకు ఆరోగ్యశ్రీలో గుండె ఆపరేషన్ జరిగింది. మా ఇద్దరు పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉపయోగపడింది. మాలాంటి పేద, మధ్య తరగతి కుటుంబాలు అన్ని విధాలా బాగుపడాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రిగా గెలవాలి.

– పోలా ప్రసాద్, ప్రైవేట్ ఉద్యోగి, నీరుగంటి వీధి, అనంతపురం జిల్లా

జగనన్న వల్లే బతుకులు మారాయి



మాది చాలా పేద కుటుంబం. నా కూతురు, అల్లుడు ఇద్దరికీ కరోనా సోకింది. ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్తే ఇంజక్షన్లకే రూ.3.60 లక్షలు అవుతుందన్నారు. దీంతో సత్తెనపల్లి గవర్నమెంట్ ఆస్పత్రిలో చేర్చాం. ఫ్రీగా ఇంజక్షన్లు ఇచ్చారు. కోలుకున్నాకే ఇంటికి పంపారు. అర్హతలున్న అన్ని సంక్షేమ పథకాలనూ అందిస్తున్నారు. జగనన్న సీఎం అయ్యాకే మా జీవితాలు మారాయి. జగనన్న చేసిన మేలును మేము ఎన్నటికీ మర్చిపోం. మాలాంటి పేదల బతుకులు బాగుండాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే రావాలి.

– చుక్కా మీనాక్షి, శిరంగిపాలెం, ఫిరంగిపాలెం, గుంటూరు జిల్లా

శాంతిభద్రతలు భేష్







జగన్ పాలనలో 27 శాతం తగ్గిన మహిళలపై నేరాలు

చంద్రబాబు ప్రభుత్వంలో సగటున ఏడాదిలో 20,464 దాదుల కేసులు నమోదైతే వైఎస్ జగన్ ప్రభుత్వంలో అవి 16,523కి తగ్గాయి. బాబు హయాంలో ఏడాదికి సగటున 13,734 దోపిడీలు జరిగితే జగన్ పాలనలో 9,056 మాత్రమే నమోదయ్యాయి. చంద్రబాబు పాలనలో మహిళలపై నేరాలకు సంబంధించి ఏడాదికి సగటున 14,338 కేసులు నమోదు కాగా.. సీఎం జగన్ పాలనలో 27 శాతం తగ్గి 10,426 కేసులు నమోదయ్యాయి. సీఎం జగన్ పాలనలో వైట్ కాలర్ నేరాలు 30 శాతం తగ్గాయి. టీడీపీ హయాంలో లక్ష మంది ఎస్సీ, ఎస్టీ జనాభాకు 25 కేసులు నమోదు కాగా, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో 19 కేసులు నమోదయ్యాయి. చంద్రబాబు ప్రభుత్వం అయిదేళ్లలో కేవలం రూ.54.60 కోట్లే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితులకు పరిహారంగా ఇవ్వగా.. ఈ ప్రభుత్వం నాలుగేళ్లలోనే పరిహారం పెంచి రూ.159.30 కోట్లు అందించింది. చంద్రబాబు హయాంతో పోలిస్తే ఈ అయిదేళ్లలో రాష్ట్రంలో నేరాలు గణనీయంగా తగ్గాయని జాతీయ నేర గణాంక సంస్థ(ఎన్‌సీఆర్‌బీ) నివేదికలు వెల్లడిస్తున్నాయి.



దేశానికే దిశ నిర్దేశం



దిశలో 31,607 కాల్స్‌ను పరిష్కరించిన పోలీసులు

దిశ యాప్ ఫోన్‌లో ఉందంటే మహిళలు నిశ్చింతగా ఉన్నట్టే. ఈ యాప్‌ను ఇంతవరకు 1.51 కోట్ల మంది డౌన్‌లోడ్ చేసుకున్నారు. దిశ యాప్‌లో 31,607 కాల్స్‌కు పోలీసులు స్పందించి రక్షణ కల్పించారు. 18 దిశ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. మరో 8 పోలీస్ స్టేషన్లు త్వరలో ఏర్పాటు చేయనున్నారు. ప్రత్యేకంగా 13 పోక్సో కోర్టులు, 12 మహిళా కోర్టులు ఏర్పాటు చేశారు. నేర నిరూపణ సాక్ష్యాధారాలు సత్వరం సేకరించేందుకు అనంతపురం, రాజమహేంద్రవరం, తిరుపతి, విశాఖపట్నం, గుంటూరు, విజయవాడలలో ఫోరెన్సిక్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు. తిరుపతి, విశాఖపట్నంలో ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీలు నిర్మిస్తున్నారు. ఇంతవరకు 86 పోక్సో కేసుల్లో దోషులకు కోర్టులు శిక్షలు విధించాయి.



గ్రామ స్వరాజ్యం

సచివాలయాల్లో 9.84 కోట్ల అర్జీల పరిష్కారం







గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థతో సాకారమైంది. రాష్ట్రంలో 15,004 గ్రామ, వార్డు సచివాలయాలు నెలకొల్పి 1.35 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశారు. 2.6 లక్షల మంది వలంటీర్ల నియామకం ద్వారా గడప వద్దకే పాలన తెచ్చారు. 540 రకాల సేవలకు సంబంధించి 9.84 కోట్ల అర్జీలను సకాలంలో పరిష్కరించారు. గ్రామ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ పట్ల దేశంలోని పలు రాష్ట్రాలు ఇప్పటికే అధ్యయనం చేసి, అమలు దిశగా ప్రయత్నిస్తున్నాయంటే సీఎం జగన్ దార్శనికత ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చు. కరోనా మహమ్మారి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేసిన సమయంలో ఏపీ ప్రజలు మాత్రమే ధైర్యంగా ఉన్నారంటే దానికి కారణం జగన్ తీసుకొచ్చిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు. జగనన్న సురక్షలో ఇంటింటికీ వెళ్లి కుల, ఆదాయ తదితర అవసరాలకు కోటికిపైగా సర్టిఫికెట్లు ఉచితంగా అందించారు. సచివాలయ వ్యవస్థ ద్వారానే వైఎస్సార్ బీమా కల్పిస్తూ రూ.1,582 కోట్లను ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబాలకు, దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఒక్కొక్కటీ రూ. 43.60 లక్షల ఖర్చు పెట్టి 2623 చదరపు అడుగుల విశాలమైన గ్రామ సచివాలయం భవనాలు నిర్మించారు. ఒక్కొక్కటీ రూ.17.50 లక్షల ఖర్చుతో 1185 చదరపు అడుగుల విస్తీర్ణంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.1726 కోట్లతో హెల్త్ క్లినిక్‌లు, ఒక్కొక్కటీ రూ. 23.94 లక్షలతో రూ.2446 కోట్లతో 10,216 రైతు భరోసా కేంద్రాలు నిర్మించారు.



దోపిడీలు దురాగతాలకు సమాధి సుపరిపాలనకు పునాది





ఆలయాలకు మహర్దశ



రూ. 1807 కోట్లతో రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధి





గత రెండున్నర ఏళ్లలో టీటీడీ శ్రీవాణి ట్రస్టు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత్స్యకార కాలనీల్లో ప్రభుత్వం 4,111 కొత్త ఆలయాల నిర్మాణం ప్రారంభించింది. ప్రతి ఆలయానికి రూ.10 లక్షల చొప్పున సాయం చేస్తున్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా నిర్మిస్తున్న ఆలయాలకు అదనంగా.. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం గత ఐదేళ్ల కాలంలో సీజీఎఫ్ పథకంలో రూ. 533.18 కోట్లతో 801 పురాతన, పాత ఆలయాల పునఃనిర్మాణం చేపట్టింది. మరో రూ.863.35 కోట్లతో వివిధ ఆలయాల వద్ద కొత్తగా అభివృద్ధి పనులు చేపట్టింది. దేవదాయ శాఖ ఆధ్వర్యంలో రూ.1807 కోట్లు ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ఖర్చు చేసింది. పెద్దగా ఆదాయం లేని ఆలయాలకు దేవదాయ శాఖ రూ.3000 అర్చకుడి వేతనంగా, మరో రూ. 2000 ధూపదీప నైవేద్యం కోసం 5,338 ఆలయాలకు అందజేస్తున్నారు. చంద్రబాబు పాలనలో విజయవాడలో కూల్చివేసిన ఆలయాలను జగన్ ప్రభుత్వం పునఃనిర్మించింది. విజయవాడ దుర్గ ఆలయంలో వివిధ రకాల అభివృద్ధికి చరిత్రలోనే తొలిసారి ప్రభుత్వ నిధుల నుంచి రూ. 70 కోట్లు కేటాయించింది.

ఇంటికే రేషన్ బండి

ఏటా రూ. 830 కోట్ల ఖర్చు



2021 ఫిబ్రవరి 1న 9,260 వాహనాలతో ఇంటికే రేషన్ పథకానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారు. రూ.530 కోట్లకు పైగా వ్యయంతో మొబైల్ వాహనాల ద్వారా రేషన్ డోర్‌డెలివరీ అందుబాటులోకి తెచ్చారు. రోజుకు 90 కార్డులకు తగ్గకుండా నెలలో 17 రోజుల పాటు ఇంటింటికి రేషన్ అందజేస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఒక్కరికీ సార్టెక్స్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. ప్రతి నెలా ఇంటికే రేషన్ ద్వారా రూ.25 కోట్లు భారం ప్రభుత్వం భరిస్తోంది. వాహనదారుడితో పాటు హెల్పర్ల కింద సుమారు 17 వేల మందికిపైగా ఉపాధి పొందుతున్నారు. ఏటా నాణ్యమైన బియ్యం సరఫరా చేసేందుకు ప్రభుత్వంపై సుమారు రూ.830 కోట్లకు పైగా అదనపు భారం పడుతోంది. ఎండీయూ ఆపరేటర్లకు వాహన మిత్ర పథకంలో ఏడాదికి రూ.10 వేలు అందిస్తున్నారు.


సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

శుక్రవారం ၊ 10 ၊ మే ၊ 2024



ఉత్సాహంగా రోడ్ షో

కృష్ణలంక: వైఎస్సార్ సీపీ విజయవాడ తూర్పు అభ్యర్థి దేవినేని అవినాష్ గురువారం రోడ్‌షో నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్, ఎంపీ మోపిదేవి వెంకటరమణ పాల్గొన్నారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 504.80 అడుగుల వద్ద ఉంది. ఎస్ఎల్‌బీసీకి 400 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది.



	కనిష్టం	గరిష్టం
మచిలీపట్నం	29	33
గుడివాడ	28	35
నందిగామ	27.2	37.6
జగ్గయ్యపేట	28.9	38

న్యూస్‌రీల్

క్రికెట్ జిల్లా జట్ల ఎంపిక



విజయవాడస్పోర్ట్స్: ఉమ్మడి కృష్ణాజిల్లా అండర్–15, అండర్–19, అండర్–23 మహిళల జట్లను ఎంపిక చేసినట్లు కృష్ణాజిల్లా క్రికెట్ అసోసియేషన్ అడహక్ కమిటీ చైర్మన్ టి.త్రినాథరాజు తెలిపారు. విజయవాడలోని ఇందిరా గాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన ఎంపిక పోటీల్లో క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన క్రీడాకారులను జట్లకు ఎంపిక చేశామన్నారు. ఎంపికైన జట్లు 2024–25 సీజన్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటాయని పేర్కొన్నారు. జట్ల బృందాన్ని అడహక్ కమిటీ కన్వీనర్ ఎం.రవిశంకర్, కోచ్‌లు అభినందించారు.

పరిశోధనా గ్రంథం ఆవిష్కరణ



కోనేరుసెంటర్: మహాభారతం గ్రంథం కాలానుగుణంగా రూపాంతరం చేసుకుంటూ సమాజంలో చైతన్యం తీసుకువస్తుంది అనే కోణంలో పరిశోధన చేయడం అభినందనీయమని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.జ్ఞానమణి కొనియాడారు. కృష్ణా విశ్వవిద్యాలయం పరిశోధనా విద్యార్థి వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల సహాయ ఆచార్యుడు డాక్టర్ విష్ణు వందనా దేవి పుస్తక రూపంలోకి తీసుకువచ్చిన 'కథన రూపాంతరాలు – మహాభారతం సాంస్కృతిక పునశ్చరణల అన్వేషణ' తన పరిశోధనా గ్రంథాన్ని ఉపకులపతి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయిత ప్రయత్నాన్ని అభినందించారు. కార్యక్రమంలో పరిశోధనను పర్యవేక్షించిన ఆచార్య ఎన్.ఉష, రిజిస్ట్రార్ ఆచార్య కె.శోభన్‌బాబు, ఆంగ్ల విభాగం ఆచార్యుడు ఈ.దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి మాల మహానాడు మద్దతు

గుడివాడటౌన్: రాష్ట్ర వ్యాప్తంగా మాల సామాజిక వర్గ ఓటర్లంతా వైఎస్సార్ సీపీకి మద్దతు ఇవ్వాలని మాల మహానాడు జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పొంగులేటి జయ రాజు పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో అన్నదమ్ముల్లా కలిసి ఉన్న మాల, మాదిగలను రాజకీయ లబ్ధి కోసం విడదీసిన వ్యక్తి చంద్రబాబు నాయుడన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం, సుప్రీం కోర్టు సైతం వర్గీకరణ అంశాన్ని కొట్టివేసిందని చెప్పారు. ఎంతో కాలంగా ఈ సమస్య ముగిసిపోయినా ప్రధాని నరేంద్ర మోదీని అడ్డుపెట్టుకుని మంద కృష్ణ మాదిగను రంగంలోకి దింపి తిరిగి వర్గీకరణ అంశాన్ని తెరమీదకు తేవడం దుర్మార్గమన్నారు. అందుకే వివిధ వర్గాలుగా ఉన్న మాల మహానాడు శాఖలన్నింటిని ఏకం చేసి జేఏసీ ఏర్పాటు చేశామని చెప్పారు. అన్ని పార్టీల్లోని మాలలందరూ చంద్రబాబు నాయుడుకు బుద్ధి చెబుతూ వైఎస్సార్ సీపీని గెలిపించాలని రాష్ట్ర వ్యాప్తంగా సమాచారాన్ని పంపుతున్నామన్నారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ఈ జేఏసీ తీర్మానాన్ని పంపి, విస్తృత ప్రచా రం చేపట్టామన్నారు. మాల సామాజిక వర్గానికి చెందిన వారంతా వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సేవ నాగ జగన్‌మోహనరావు, న్యాయవాది గంటా తిరుమలరావు పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్ పనులు వేగవంతం చేయాలి

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గగుడి మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఈఓ కె.ఎస్.రామరావు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా మహామండపం పరిసరాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ఈఓ గురు వారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కనకదుర్గా నగర్ నుంచి మహామండపానికి వరకు చేపట్టిన ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ నిర్మాణానికి చేస్తున్న పునాదుల నిర్మాణ పనుల గురించి ఇంజినీరింగ్ అధికారులతో చర్చించారు. అనంతరం గోశాల వద్ద నిర్మిస్తున్న అన్నదాన భవనం, ప్రసాదాల పోటు నిర్మాణ పనులపై ఈఈ ఎల్.రమాదేవితో చర్చించారు. అన్నదాన భవనం పునాదుల కోసం జరుగుతున్న రాడ్‌బెండింగ్ పనులను పరిశీలించారు. అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేందుకు తొలుత పునాదుల నిర్మాణం కీలకమని, పనుల పనులు సాధ్యమైనంత వేగంగా పూర్తి చేయాలని సూచించారు. వేసవి సెలవులు, ఆలయానికి భక్తుల తాకిడి తక్కువగా ఉండే సమయం కావడంతో పనులను మరింత వేగంగా చేపట్టేందుకు వీలు కలుగుతుందని ఆలయ ఈవో ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.

విజయదరహాసం



రాష్ట్రానికే తలమానికం అంబేడ్కర్ స్మృతివనం

మెగా మెట్రో పాలిటన్ నగరాలతో పోటీ పడుతూ బెజవాడ నగరం అభివృద్ధి పథంలో దూసుకు పోతోంది. ఐదేళ్ల నిరతితో నిరంతర ప్రగతి సాధ్యమైంది. భారీ రోడ్డు రవాణా ప్రాజెక్టు పనులు రికార్డు సమయంలో పూర్తయ్యాయి. బహుళ సంఖ్యలో ఫ్లై ఓవర్‌లు అందుబాటులోకి వచ్చాయి. నగరం పచ్చందాలతో ఫరిఢవిల్లుతోంది.. నగరానికి సెంటరాఫ్ అట్రాక్షన్ అంబేడ్కర్ స్మృతి వనం రూపుదిద్దుకొంది. విజయవాడ జీజీహెచ్ ఆస్పత్రిలో పేదలకు కార్పొరేట్ వైద్యం అందుతోంది. నగరం నలుదిశలా ప్రవహిస్తున్న కాలువలు స్వచ్ఛ తిలకం దిద్దుకొని సుందరంగా ప్రవహిస్తున్నాయి. ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నగరానికి అధిక ప్రాధాన్యం ఇచ్చింది. అభివృద్ధికి కేరాఫ్‌గా మార్చింది.

– సాక్షి ప్రతినిధి, విజయవాడ


- రికార్డు వేగంతో బెంజిసర్కిల్ జంట ఫ్లై ఓవర్ల నిర్మాణాలు
- శరవేగంగా వెస్ట్ బైపాస్ నిర్మాణ పనులు
- అంబేడ్కర్ స్మృతి వనంతో నగరానికి న్యూ లుక్
- అందంగా రహదారుల ముస్తాబు
- ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారంగా రిటైనింగ్ వాల్

బెజవాడకు మణిహారంగా బెంజి సర్కిల్ జంట ఫ్లై ఓవర్‌లు నిలుస్తున్నాయి. బెంజి సర్కిల్–1 ఫ్లై ఓవర్ రూ.80 కోట్ల వ్యయంతో నిర్మించారు. రెండో ఫ్లై ఓవర్ టార్గెట్ ఏడాదిన్నరలోపు పూర్తి చేయాలని గడువు పెట్టారు. కానీ కరోనా వంటి మహమ్మారి విరుచుకుపడుతున్న సమయంలో, ఆ గడువులోపు నిర్మాణం పూర్తి చేయాలంటే మామూలు విషయం కాదు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో అది సుసాధ్యం అయ్యింది. ఏడాదిన్నర కాదు.. రికార్డు వేగంతో ఏడాదిలోనే బెంజి సర్కిల్ రెండో ఫ్లై ఓవర్ అందుబాటులోకి వచ్చింది. దీనిని రూ.96 కోట్లతో నిర్మించారు. కనకదుర్గ ఫ్లై ఓవర్‌కు సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ప్రారంభించారు.

సర్వీస్ రోడ్ల నిర్మాణం..

బెంజి సర్కిల్ ఫ్లై ఓవర్ వెస్ట్, ఈస్ట్ సైడ్ సర్వీస్ రోడ్డు

ఐదేళ్లలో అభివృద్ధికి కేరాఫ్‌గా బెజవాడ



పనులకు సంబంధించి భూసేకరణ సమస్యను అధిగమించారు. పశ్చిమం వైపు సర్వీస్ రోడ్డు 2.47 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్నారు. దీనికి రూ.25 కోట్లు ఖర్చు చేస్తున్నారు. తూర్పువైపు పెండింగ్‌లో ఉన్న 860 మీటర్ల సర్వీస్ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. దీంతో పాటు బెంజి సర్కిల్ నుంచి పోరంకి వరకు 6కిలోమీటర్ల మేర డ్రైనేజీ పనులు చేపడుతున్నారు. దీని కోసం రూ.15 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారు. అలాగే గుణదల ఫ్లై ఓవర్, రామవరప్పాడు రింగ్ రోడ్డు వద్ద ఫ్లై ఓవర్ పనులకు మార్గం సుగమం అవుతోంది. గన్నవరం విమానాశ్రయం వద్ద ఫ్లై ఓవర్‌ను రూ.23.77 కోట్లతో నిర్మించారు.

గ్రీన్ ఫీల్డ్ హైవేకు భూ సేకరణ..

హైదరాబాద్ హైవేకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి, అసంపూర్తిగా ఉన్న పనులను రూ.17కోట్లతో చేపట్టారు.

గ్రీన్ ఫీల్డ్ హైవే (విజయవాడ-ఖమ్మం)కు సంబంధించి భూసేకరణ ప్రక్రియ తుది దశకు చేరింది. త్వరలో పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

బ్యూటిఫికేషన్..

విజయవాడ నగరంలో 31,866 వివిధ రకాల కేటగిరిలో ఉన్న పట్టాలను రెగ్యులరైజ్ చేసి, సంపూర్ణ హక్కులు కల్పించారు. కృష్ణా విజయవాడలో కాలువలపై రూ.31 కోట్లతో ఏడు బ్రిడ్జిలను నిర్మించారు. విజయవాడ కృష్ణమ్మ చెంత నగరవాసులకు ఆహ్లాదం పంచే విధంగా రూ.12.5 కోట్లతో బ్యూటిఫికేషన్ చేశారు. గ్రీనరీ, పార్కులు, వాకింగ్, అందంగా తీర్చిదిద్దారు. దీనికి కృష్ణమ్మ జలవిహారంగా నామకరణం చేశారు.

ఇంద్రకీలాద్రికి కొత్త శోభ..

ఇంద్రకీలాద్రిపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. విజయవాడలోని కనకదుర్గానగర్ గోశాల వద్ద ఆయన రూ.216.05కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు రూ.23.145కోట్లతో పూర్తి చేసిన పనులను ప్రారంభించారు. ఇందులో 2016 పుష్కరాల సమయంలో గత ప్రభుత్వం కూల్చేసిన ఎనిమిది ఆలయాలను రూ. 3.87 కోట్లతో పునర్ నిర్మించి తిరిగి ప్రారంభించినవి ఉన్నాయి.

ఆధ్యాత్మిక విహారం..

కృష్ణా నదిలో జల విహారానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. పర్యాటకులకు ఆహ్లాదం పంచేలా నదీ తీరంలోని ఆలయాలను, పర్యాటక ప్రదేశాలను కలుపుతూ రూ.50 కోట్లతో టెంపుల్ టూరిజానికి రూపకల్పన చేస్తోంది. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలోని ఎనిమిది ప్రాంతాల్లో పర్యాటక, ఆలయాలను కలిపే విధంగా ప్రణాళిక రచించారు.

అద్భుతం..అంబేడ్కర్ స్మృతివనం

స్వాతంత్ర్యోద్యమంలో ఎన్నో చారిత్రక సమావేశాలకు వేదికగా నిలిచిన బెజవాడ స్వరాజ్ మైదానంలో నిర్మించిన అంబేడ్కర్ స్మృతి వనాన్ని ప్రతిష్టాత్మకంగా పూర్తి చేశారు. ఇది ప్రపంచస్థాయి పర్యాటకులను సైతం ఆకర్షించే వేదికగా మారింది. 125 అడుగుల భారీ అంబేడ్కర్ విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా జాతికి అంకితం చేశారు. దీనికోసం రూ.404.35 కోట్లను ఖర్చు చేశారు.

హరితయానం..



సుందరంగా తీర్చిదిద్దిన కాలువల గట్లు

జగనన్న హరిత నగరాల్లో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రహదారుల సుందరీకరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. జాతీయ రహదారి మొత్తం 17,761మీటర్ల పొడవున, 18 రహదారుల డివైడర్లను హరిత హారాలుగా తయారు చేశారు. నగరంలో 16 పార్కులను అభివృద్ధి చేశారు. ఎయిర్‌పోర్టు కారిడార్‌ను రూ.17కోట్లతో అందంగా తీర్చిదిద్దుతున్నారు. కాలువల్లో ఎన్నో ఏళ్లుగా పూడుకపోయిన చెత్తను తొలగించారు. మిషన్ క్లీన్ కృష్ణా కింద నదీ తీరాన్ని శుభ్రం చేశారు. నగరంలోని ప్రధాన కాలువల్లో బోటింగ్‌కు సన్నాహాలు చేస్తున్నారు. విజయవాడ నగరంలో అంతర్గత రహదారులకు పెద్ద పీట వేశారు. గత కొన్నేళ్ల క్రితం నగరంలో నీటి సరఫరా కోసం వేసిన పైపుల లైన్లు తుప్పు పట్టి దెబ్బతిన్నాయి. వాటి స్థానంలో కొత్త పైపు లైన్లను వేశారు. కొండ ప్రాంతాల్లో నీటి సరఫరాకు ప్రాధాన్యం ఇచ్చారు.

వెస్ట్, ఈస్ట్ బైపాస్ రోడ్లు..



తుది దశకు చేరిన వెస్ట్ బైపాస్

విజయవాడ నగరానికి సంబంధించి వెస్ట్, ఈస్ట్ బైపాస్ నిర్మాణాలతో ట్రాఫిక్ సమస్యలకు పూర్తి చెక్ పడనున్నాయి. విజయవాడ వెస్ట్ బైపాస్ సంబంధించి ఆరు వరుసల రహదారి చిన్న అవుటుపల్లి నుంచి–గొల్లపూడికి సంబంధించి 30కిలోమీటర్ల పనులు రూ.1148 కోట్లతో 2021 ఫిబ్రవరి 2021లో ప్రారంభించారు. పనులు దాదాపు పూర్తి అయ్యాయి. ప్యాకేజి నాలుగు కింద గొల్లపూడి నుంచి చినకాకాని వరకు 17.88కి.మీ పొడవున రహదారి పనులు శరవేగంగా సాగుతున్నాయి. కృష్ణా నదిపై ఐకానిక్ వంతెన పనులు వేగంగా సాగుతున్నాయి. 60శాతానికిపైగా పనులు పూర్తయ్యాయి. విజయవాడ తూర్పు వైపు నిర్మించతలపెట్టిన బైపాస్ రోడ్డుకు తుది రూపు దాదాపు సిద్ధం అయ్యింది. కృష్ణా జిల్లా పొట్టి పాడు నుంచి గుంటూరు జిల్లా ఖాజా వరకు 49.3 కిలోమీటర్ల మేర నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించారు.



సరికొత్తగా ముస్తాబైన రాజీవ్‌గాంధీ పార్కులో సందర్శకుల సందడి(ఫైల్)

ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం..

విజయవాడ వాసులను ముంపు నుంచి రక్షించేందుకు వీలుగా రక్షణ గోడలు నిర్మించారు. కనకదుర్గమ్మ వారధి నుంచి కోటి నగర్ వరకు వాల్ పనులు పూర్తి అయ్యాయి. వారధి నుంచి పద్మావతి ఘాట్ వరకూ గోడ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. రూ.500కోట్లతో చేపట్టిన కృష్ణా నది రిటైనింగ్ వాల్ పనులను, వివిధ ప్రాంతాల్లో రూ.239కోట్లతో సీవేజ్ ట్రీట్‌మెంట్ నిర్మాణం పనులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మార్చి నెలలో ప్రారంభించారు.



రిటైనింగ్ వాల్ వద్ద ఏర్పాటు చేసిన కృష్ణమ్మ జల విహారం

కాపుల అభివృద్ధి వైఎస్సార్ సీపీతోనే సాధ్యం

బందరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి చంద్రశేఖరరావు, పక్కన దుట్టా సీతారామలక్ష్మి

హనుమాన్‌జంక్షన్ రూరల్: కాపు సామాజికవర్గ సంక్షేమం, అభివృద్ధి వైఎస్సార్ సీపీతోనే సాధ్యమని ఆ పార్టీ మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు అన్నారు. స్థానిక విజయవాడ రోడ్డులోని ఎస్ఆర్ కల్యాణ మండపంలో గురువారం రాత్రి నిర్వహించిన కాపు ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆర్థికంగా వెనుకబడిన కాపు సామాజికవర్గానికి గడిచిన ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉంగుటూరు జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ సీతారామలక్ష్మి మాట్లాడుతూ వయోభారంతోనే తన తండ్రి డాక్టర్ దుట్టా రామచంద్రరావు ప్రస్తుత ఎన్నికల్లో క్రియాశీలకంగా తిరగటం లేదని, తమ పూర్తి మద్దతు గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీకే అని స్పష్టం చేశారు. దేశంలోనే గర్వించదగ్గ క్యాన్సర్ వైద్య నిపుణుడు అయిన డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును మచిలీపట్నం ఎంపీగానూ, వల్లభనేని వంశీని గన్నవరం ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలిపించాలని డాక్టర్ సీతారామలక్ష్మి కాపు కులస్తులను కోరారు. తొలుత దివంగత ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా చిత్రపటానికి డాక్టర్ సింహాద్రి, డాక్టర్ సీతారామలక్ష్మి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్ నక్కా గాంధీ, గన్నవరం ఏఎంసీ చైర్మన్ తోట కరుణ, వైస్ ఎంపీపీ చందు రమాదేవి, పీఏసీఎస్ చైర్మన్ చిన్నాల సత్యగణేష్‌బాబు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు యర్రంశెట్టి వెంకట రామాంజనేయులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు



పార్టీలో చేరిన టీడీపీ, జనసేన నాయకులతో జోగి రమేష్

పెనమలూరు: టీడీపీ, జనసేన పార్టీల నుంచి పలువురు నేతలు వైఎస్సార్ సీపీలో చేరారు. పెనమలూరు సెంటర్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జోగి రమేష్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన నేతలు పార్టీలో చేరారు. జోగి రమేష్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీలో అన్ని వర్గాల వారికి గుర్తింపుతో పాటు ప్రాధాన్యం ఉంటుందన్నారు.

వంశీ సమక్షంలో చేరిన 70 మంది యువకులు



వైఎస్సార్ సీపీలో చేరిన యువతతో వంశీమోహన్

గన్నవరం: ఉంగుటూరు మండలం పెద్ద అవుటపల్లి శివారు రామకృష్ణాపురానికి చెందిన 70 మంది యువకులు ఇందుపల్లి శ్యామ్ నేతృత్వంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరందరూ వీఎన్ పురం కాలనీలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంశీమోహన్ సమక్షంలో గురువారం పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా వంశీమోహన్ మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమ పాలనను కొనసాగించేందుకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని కోరారు. వంశీమోహన్‌ను గజమాలతో సత్కరించారు. పార్టీ నేతలు దారం దుర్గావరప్రసాద్, ముతకన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీలో గోలి వెంకట శివకుమార్‌కు అవార్డు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): విజయవాడ నగరానికి చెందిన ఫొటోగ్రాఫర్ గోలి వెంకట శివకుమార్‌కు ఫ్రాన్స్ దేశ ప్రతిష్టాత్మక అవార్డు ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫొటోగ్రాఫిక్ ఆర్ట్స్ దక్కింది. గురువారం విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ హాలులో విజయవాడ ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోలి వెంకట శివకుమార్‌కు సత్కార సభ జరిగింది. అసోసియేషన్ సభ్యులు ఫ్రాన్స్ దేశ అవార్డు గెలుచుకున్న శివకుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కమ్మిలి రవికుమార్ మాట్లాడుతూ శివకుమార్ తమ అసోసియేషన్ జీవిత కాల సభ్యుడు కావడం గర్వకారణమని సభ్యులు పేర్కొన్నారు. ఫ్రాన్స్ దేశ అవార్డు దక్కించుకుని నగరానికే వన్నె తెచ్చారన్నారు.



అవార్డు గ్రహీత శివకుమార్‌ను సత్కరిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

ఓటు వేసిన 99 ఏళ్ల అడుసుమిల్లి

ఓటర్లకు స్ఫూర్తి అని కితాబునిచ్చిన కలెక్టర్ ఢిల్లీరావు





ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకుంటున్న స్వాతంత్ర్య సమరయోధుడు అడుసుమిల్లి వేణుగోపాలరావు, హనుమారత్నం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): స్వాతంత్ర్య సమరయోధుడు, కురువృద్ధుడు అడుసుమిల్లి వేణుగోపాలరావు, ఆయన సతీమణి అడుసుమిల్లి హనుమారత్నం తమ ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకున్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో సత్యనారాయణపురానికి చెందిన అడుసుమిల్లి వేణుగోపాలరావు, అడుసుమిల్లి హనుమారత్నం దంపతులు ఓటు హక్కును వినియోగించుకోవాలన్న ఉత్సాహం ఉన్నప్పటికీ బయటకు రాలేని పరిస్థితి. భారత ఎన్నికల సంఘం 85 ఏళ్ల పైబడిన వృద్ధులు, 40శాతానికి పైగా వైకల్యం ఉన్న వికలాంగులకు హోం ఓటింగ్ అవకాశం కల్పించడంతో ఈ దంపతులు హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలో అధికారులు హోం ఓటింగ్ చేపట్టారు. ఇందులో భాగంగా వేణుగోపాలరావు ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఆదర్శంగా తీసుకోవాలి..

ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని చాటిచెప్పిన ధీరుడు.. స్వాతంత్ర్య సమరయోధుడు, అడుసుమిల్లి వేణుగోపాలరావు హోం ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకొని ఓటర్లకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. ఈ వృద్ధ దంపతులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తప్పక ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ ఢిల్లీరావు కోరారు.

మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కేంద్రంలో పదేళ్ల అధికారంలో ఉన్న బీజేపీ నేతృత్వంలోని మోదీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు అన్ని విధాలా అన్యాయం చేసిందని.. అందుకే మోదీని ఈ ఎన్నికల్లో ప్రజలు గద్దె దించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ పిలుపునిచ్చారు. నగరంలోని పాతబస్తీలో ఉన్న లెనిన్‌భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామకృష్ణ మాట్లాడారు. ప్రధాని మోదీ 2014, 2019, 2024 ఎన్నికల సందర్భంగా ప్రచారం నిమిత్తం రాష్ట్రానికి వచ్చి ఏపీ అభివృద్ధికి ఎలాంటి ప్రకటన చేయకుండా కేవలం మాయ మాటలు చెప్పి, రోడ్ షోలు చేసి వెళుతున్నారని విమర్శించారు. 2019లో తిట్టిన వారినే ఇప్పుడు పక్కన పెట్టుకుని మోదీ మాట్లాడుతున్నారని చెప్పారు. మోదీ 2014లో రాష్ట్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో జాతీయ స్థాయిలో ఎన్డీఏ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో నిర్దేశించిన ఏపీకి ప్రత్యేక హోదా, కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, రామాయపట్నం పోర్టు నిర్మాణం వంటి ఇతర విభజన హామీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కార్పొరేట్ వ్యక్తి సుజనాచౌదరి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా పోటీ చేయటం సరికాదన్నారు. విజ్ఞులైన ప్రజలు ఆలోచన చేసి ఓట్లు వేయాలన్నారు. సుజనాచౌదరి ఇచ్చే డబ్బు సంచులకు ఆశపడి విజయవాడ ప్రతిష్ఠతను మంటగలపవద్దన్నారు. ఎన్నికల సమన్వయ కమిటీ కన్వీనర్ దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెన్మెత్స దుర్గాభవాని పాల్గొన్నారు.

15న భవిష్యనిధి పెన్షన్ అదాలత్

గుంటూరుఎడ్యుకేషన్: గుంటూరు కృష్ణనగర్‌లోని భవిష్య నిధి ప్రాంతీయ కార్యాలయంలో ఈనెల 15న పెన్షన్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ ఇంద్రనీల్ ఘోష్ గురువారం తెలిపారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోని పీఎఫ్ పెన్షనర్లు వారి ఫిర్యాదులు, దర్యాప్తులను నేరుగా భవిష్యనిధి కార్యాలయంలో ఉదయం 11 నుంచి 12 గంటల వరకు జరగనున్న పెన్షన్ అదాలత్‌లో సమర్పించాలన్నారు. 0863-2344106, 2232921 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

మోసాలు, అబద్ధాల చంద్రబాబూ...

భూమిని లాగేసుకోవడమంటే ఇదే..

- టీడీపీ హయాంలో అమరావతిలో జరిగిందదే
- పేదల భూముల విస్తీర్ణం తగ్గించి పెద్దలకు కలిపేసి...
- ప్రభుత్వ ఆస్తులూ బాబు సామాజిక వర్గీయుల వరం
- తుళ్లూరు మండలం నెక్కల్లుపై ఓ లుక్కేద్దామా...

గద్దలైనా, రాబందులైనా కళేబరాలను పీక్కుతింటాయి. జీవంతో ఉన్న వాటిని తినాలంటే కష్టపడి, వేటాడి చంపిన తరువాతే ఆరగిస్తాయి. కానీ, అమరావతి రాజధాని పేరిట జరిగిన భూ దందాను పరిశీలిస్తే గద్దలు, రాబందులు మేలైనవేమో అనిపిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు విభిన్న వర్గాలకు చెందిన సన్న, చిన్నకారు రైతులను బెదిరించి, అధికారుల సహకారంతో రికార్డులు మార్చేసి భూములను లాగేసుకున్నారు. బతికుండగానే వారిని మానసికంగా, ఆర్థికంగా చంపేశారు. ఇప్పటికీ పలువురు జీవచ్ఛవాలుగా ఉన్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం నెక్కల్లు గ్రామంలో జరిగిన భూదందా వ్యవహారాలను పరిశీలిస్తే ల్యాండ్ టైట్లింగ్ యాక్టు విషయంలో టీడీపీ, దాని అను'కుల' పచ్చమీడియా ఎందుకంత రాద్ధాంతం చేస్తుందో తేటతెల్లమవుతుంది.

సాక్షి, ప్రత్యేక ప్రతినిధి: చిన్న, సన్నకారు, పేద రైతుల భూములను లాగేసుకోవడం ఎలాగో తెలుసుకోవాలంటే గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం నెక్కల్లు గ్రామాన్ని సందర్శించాలి. ప్రభుత్వ ఆస్తులను తమ ఆస్తులుగా రికార్డుల్లోకి ఎక్కించుకుని వాటినే ప్రభుత్వానికి ఇచ్చేసి లబ్ధి పొందడం ఎలాగో అవగాహనకు రావాలన్నా ఈ గ్రామాన్నే మోడల్‌గా ఎంచుకోవాలి. కానీ ఇలాంటి దుర్మార్గాలు చోటుచేసుకోవాలంటే చంద్రబాబునాయుడు అధికారంలో ఉండాలి. తిమ్మిని బమ్మిని చేయాలన్నా, నిజాన్ని అబద్ధంగా చెప్పాలన్నా, అబద్ధాన్ని నిజంగా నమ్మించాలన్నా పచ్చమీడియా తోడుగా బాబుకే సాధ్యం. తను, తన సామాజికవర్గం రియల్ వ్యాపారానికి, అడ్డదిడ్డంగా సొమ్ము చేసుకోవడానికి, నిస్సిగ్గుగా ప్రపంచ స్థాయి రాజధానిగా 'అమరావతి' ఎదుగుతుందంటూ తప్పుడు ప్రచారం సాగించిన ప్రాంతంలో ఎన్నెన్ని భూఅక్రమాలో, దుర్మార్గాలో.

నెక్కల్లుపై ఓ లుక్కేయాల్సిందే...

➡ రాజధాని అమరావతి పేరిట జరిగిన భూసమీకరణ (ల్యాండ్ పూలింగ్)లో సర్వే సమయంలోనే అనేక మోసాలు చోటుచేసుకున్నాయి. ఆయా గ్రామాల్లోని స్థానిక నాయకులు, వారి ఎమ్మెల్యే మొదలు ఆనాటి ప్రభుత్వ పెద్దల వరకు ప్రభుత్వ, ప్రైవేటు, అసైన్డ్, దేవదాయ, వక్ఫ్ ఆస్తులతోపాటు వాగులు, వంకలు, కుంటలు, చెరువులు, చేద బావులు, రోడ్లు, చివరకు శ్మశాన స్థలాలను తమ పేరిట కలిపేసుకుని లబ్ధి పొందారు.

➡ పేదలకు చెందిన ఒక ఎకరంలో రెండు నుంచి 70 సెంట్ల వరకు సర్వేలో అక్రమంగా తగ్గించేసి బాబు సామాజిక వర్గానికి చెందిన స్థానిక నాయకులు కలిపేసుకున్నారు. వారికి అప్పటి సీఆర్‌డీఏ అధికారులు, టీడీపీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, అధిష్టానం పెద్దలు తోడయ్యారు. రాజధాని నిర్మాణానికి తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరి మండలాల్లోని 29 గ్రామాల్లో వేలాది ఎకరాల భూసమీకరణ చేపట్టిన సంగతి తెలిసిందే. ల్యాండ్ పూలింగ్‌కు భూమి ఇవ్వకపోతే అది అలాగే మిగిలిపోతుంది. ఎందుకూ పనికిరాదు. ఎలాగైనా ప్రభుత్వం లాగేసుకుంటుందని బెదిరించారు. సీఆర్‌డీఏ పర్యవేక్షణలో నెక్కల్లులో జరిగిన సర్వేల్లో మోసాలు కోకొల్లలు. ఇలాంటి పరిస్థితులే ఇతర గ్రామాల్లోనూ లెక్కకు మిక్కిలి జరిగాయి.

➡ బీసీ సామాజికవర్గానికి చెందిన గుమ్మా సదాశివరావుకు సర్వే నెంబరు 157బీలో 1.41 ఎకరాలు ఉండగా 1.32 ఎకరాలు మాత్రమే ఉందని తేల్చారు. అదే సర్వే నెంబరులో గుమ్మా కాటంరాజుకు 1.41 ఎకరాలు ఉండగా 97 సెంట్లు మాత్రమే ఉందని నిర్ధారించారు. వీరిద్దరికి 2.82 ఎకరాలలో 51 సెంట్లు లేనట్లు తేల్చేశారు.

➡ అలాగే మాడపాటి వీరరాఘవయ్యకు 14 సెంట్లు, తాటి పాండురంగారావుకు 26 సెంట్లకు కోతపడింది. గుమ్మా బుల్లిబాబు, ముప్పూరి వెంకటేశ్వరరావు, మాపూరి నరసింహారావు... ఇలా నెక్కల్లుకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన దాదాపు 30కి పైగా కుటుంబాల వారికి భూ విస్తీర్ణంలో మోసం జరిగింది.

ఏదైనా అక్రమణే

➡ నెక్కల్లులోని స.నెం: 54లో నిర్మితమైన చెక్‌డ్యాంకు చెందిన 1.24 ఎకరాలు పరులపాలైంది.


నెక్కల్లు గ్రామ ముఖ ద్వారం

రావెలతోపాటు అధికారిపై కేసు, అరెస్టు

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ల్యాండ్ పూలింగ్‌లో జరిగిన అక్రమాలు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కొక్కటిగా బయటకు రావడం ఆరంభమయ్యాయి. 'సాక్షి' సాక్ష్యాలతో వెలుగులోకి తెచ్చింది. పేదల ఫిర్యాదులతో కేసులు నమోదు చేసి విచారించడంతో అనేక దురాగతాలు వెలుగుచూశాయి. టీడీపీ నాయకుడు రావెల గోపాలకృష్ణకు, ఇతరులకు తప్పుడు రికార్డులు సృష్టించి సహకరించిన అప్పటి సీఆర్‌డీఏ నెక్కల్లు డిప్యూటీ కలెక్టర్ మాధురిని పోలీసులు అరెస్టు చేశారు. వేలాది చదరపు గజాల ప్లాట్లను కేటాయించడం, రూ.5.26 లక్షల కౌలు చెల్లించడాన్ని పోలీసులు గుర్తించడంతో ఆమెకు అప్పట్లో 14 రోజులు రిమాండ్‌ను జడ్జి విధించారు.

టీడీపీ నేత రావెల గోపాలకృష్ణకు

అమరావతి రాజధాని ప్రకటనకు ముందు నెక్కల్లు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు రావెల గోపాలకృష్ణకు ఉన్న వాస్తవ భూమికి, ఆ తరువాత ఆయన ల్యాండ్ పూలింగ్‌కు ఇచ్చిన భూ విస్తీర్ణానికి చాలా తేడా ఉండటాన్ని గ్రామస్తులు రికార్డులను తొలుత పరిశీలించి తెలుసుకున్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలకు చెందిన భూముల వాస్తవ విస్తీర్ణం తగ్గి రావెలకు 3.11 ఎకరాలు ఒక ఖాతాలోనే పెరగడాన్ని గుర్తించారు. తమకు జరిగిన మోసాలను తుళ్లూరు తహసీల్దారు దృష్టికి తీసుకెళ్లడంతో పోలీస్ కేసు కూడా రావెలపై నమోదైంది. ఈయనకు అప్పటి తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ సహకారం మెండుగా ఉంది. రావెలతోపాటు ఆయన బంధువులకు, సామాజికవర్గానికి చెందిన వారికి సైతం పేదల భూమి దక్కేలా అధికారులు వ్యవహరించారు. వివిధ సర్వే నెంబర్లలోని 4.59 ఎకరాలను పేదలకు తగ్గించేసి రామినేని మల్లేశ్వరి, రామినేని సుబ్బారావు, రామినేని మురళి, కాకా రాఘవయ్య, వై.వెంకటరావులకు రాసిచ్చేశారు.

➡ స.నెం:159లోని కోమటిగుంట (చిన్నచెరువు)కు చెందిన 77 సెంట్లను పూలింగ్ కింద ఇచ్చి ప్లాట్లను పొందారు.

➡ స.నెం: 162లో కొండవాగు పరిధిలోని 93 సెంట్లను ఆక్రమించి భూ సమీకరణ కింద ఇచ్చేశారు.

➡ స.నెం: 105లో రోడ్డు (బొమ్మలరోడ్డు)ఉంది. 1.15 ఎకరాలను డి.కె.పట్టాగా పొంది పూలింగ్‌కు ఇచ్చేశారు.

➡ స.నెం: 88లో గ్రామ ఊరచెరువు ఉంది. ఇందులో 31.50 సెంట్లు చేజిక్కించుకుని పూలింగ్ కింద ఇచ్చి లబ్ధి పొందారు. ఇలాంటివి వెలుగులోకి రానివి ఉన్నాయని గ్రామస్తులు 'సాక్షి'కి వివరించారు.

➡ నెక్కల్లులో బీసీ వర్గానికి చెందిన 83 సంవత్సరాల గంగారపు రత్తమ్మ, 76 ఏళ్ల బడిగంచుల కొండమ్మ స్వయానా అక్కచెల్లెళ్లు. సర్వేనెంబరు 164డిలో ఒక్కొక్కరికి 1.10 ఎకరాలు చొప్పున ఇద్దరికి 2.20 ఎకరాలు ఉంది. సర్వే నెంబరు 163లో పదేసి సెంట్లు చొప్పున ఇరువురికి 20 సెంట్లు ఉంది. మొత్తం వెరసి 2.40 ఎకరాలలో 91 సెంట్లను సర్వే సమయంలో తగ్గించేశారు.

➡ గుమ్మా సీతారావమ్మ (80) కు స.నెం: 133లో ఎకరం ఉండగా 82 సెంట్లు, 160సిలో 56 సెంట్లకుగాను 50, 166లో రెండు సెంట్లు తగ్గించిన అధికారులు మొత్తంగా 26 సెంట్లు కోత వేశారు. భూ విస్తీర్ణం తగ్గిపోయిందనే మనోవేదనతో తన తల్లి గుండె ఆగి చనిపోయిందని గుమ్మా వెంకట్రావు వాపోయారు. బీసీ వర్గానికి చెందిన తమ మాటలు ఎవరి చెవికెక్కలేదని వాపోయారు.

➡ 80 ఏళ్ల పూజల శేషగిరిరావు కుమారుడు రామాంజనేయులుకు 127 సర్వే నెంబరులో ఎకరం పొలం ఉండగా 43 సెంట్లు మాత్రమే ఉందన్నారు. 160లో 1.10 ఎకరాలకు రెండు సెంట్లు తగ్గించేశారు. అయనకు 45 సెంట్లు లేదని స్పష్టం చేశారు. దీనిపై వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత తహసీల్దారు ద్వారా తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు (80/2020) నమోదైంది.

గ్రామేతరులకు అసైన్డ్ భూములు

➡ నెక్కలు గ్రామ పరిధిలోని నిరుపేదలకు గతంలో ఇచ్చిన అసైన్డ్ భూములను స్థానిక టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కుమ్మక్కయి ఇతర మండలాల వారికి రాసిచ్చేసి పెద్దమొత్తాలను రాబట్టుకున్నారని బాధితులు సాక్షి ఎదుట వాపోయారు.

➡ నెక్కలు స.నెం:162లో 92 సెంట్లను కాజ గ్రామానికి చెందిన సాంబయ్యకు, అదే స.నెం:లో 93 సెంట్లను పొన్నెకల్లుకు చెందిన ఎం.బ్రహ్మంకు రాసిచ్చారు.

➡ కాజకు చెందిన ఎ.సాంబశివరావుకు స.నెం: 105లో 1.1 ఎకరం, ఎ.వెంకయ్యకు స.నెం:162లో 92 సెంట్లు, శ్రీనివాసరావుకు 54/2లో 75 సెంట్లు, 76 సెంట్లు, 159లో 77 సెంట్లు, 106లో వెంకటరమణకు ఎకరం, 159లో కె.రమణకుమారికి ఎకరం, 105లో 1.15 ఎకరాలు ఆర్.శ్రీనివాసరావుకు స్థానిక టీడీపీ నాయకులు, అధికారులు కలిసి ధారాదత్తం చేశారు.

పవన్‌కల్యాణ్ పర్యటనలో రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి మృతి

హనుమాన్‌జంక్షన్‌రూరల్: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పర్యటన నేపథ్యంలో హనుమాన్‌జంక్షన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. హనుమాన్‌జంక్షన్‌లో బుధవారం నిర్వహించిన పవన్‌కల్యాణ్ పర్యటనలో బైక్‌లను నిర్లక్ష్యంగా నడుపుతూ ఫ్యాన్స్ సృష్టించిన హడావుడితో మూడు వేర్వేరు చోట్ల రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్న విషయం విదితమే. స్థానిక విజయవాడరోడ్డులోని పోలీస్‌స్టేషన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రంగన్నగూడెంకు చెందిన టీడీపీ కార్యకర్త వెనిగళ్ల శ్రీనివాసరావు(56) ను వేగంగా బైక్‌పై వచ్చిన యువకుడు ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. తొలుత ఏలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించగా, మెరుగైన చికిత్సకు విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి శ్రీనివాసరావు మృతి చెందాడు. ఈ ఘటనపై హనుమాన్‌జంక్షన్ పోలీసులు కేసు నమోదు చేశారు. మరో రెండు దుర్ఘటనల్లో గాయపడిన క్షతగాత్రుల్లోనూ ఓ యువకుడి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

మద్యం అక్రమంగా నిల్వ చేసిన టీడీపీ నాయకుల అరెస్ట్


తిరువూరులో పట్టుబడ్డ మద్యం సీసాలు, ఎస్ఈబీ అదుపులో టీడీపీ నాయకులు

తిరువూరు: ఎన్నికల్లో ఓటర్లకు పంపిణీ చేసేందుకు తెలుగుదేశం నాయకులు తెలంగాణ నుంచి అక్రమంగా తీసుకువచ్చిన మద్యాన్ని గురువారం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తిరువూరు రాజుపేటలో టీడీపీ నాయకుడు షేక్ షాహిన్ పాషా రేకుల షెడ్డులో 4,200 తెలంగాణ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపారు. మద్యం నిల్వ చేసిన టీడీపీ నాయకులు షాహిన్ పాషా, జీనుగు అశోక్, మోదుగు వెంకటేశ్వరరావులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు. గంపలగూడెం మండలం కొత్తపల్లిలో ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న వంగల నాగేశ్వరరావు నుంచి ఆరు తెలంగాణ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

భారీగా మద్యం పట్టివేత

నందిగామ: అక్రమంగా తరలిస్తున్న గోవా మద్యం సీసాలను గురువారం తెల్లవారుజామున నందిగామ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ హనీష్ తెలిపిన సమాచారం ప్రకారం చందర్లపాడుకు చెందిన తలమాల మోహన్‌రావు అనే వ్యక్తి గూడ్స్ ఆటోలో 2,850 మద్యం సీసాలను నందిగామకు తీసుకువస్తున్నాడు. స్థానిక డీవీఆర్ కాలనీ సమీపంలోకి రాగానే గుర్తించిన పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి, వాహనాన్ని సీజ్ చేశారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు టీడీపీ మద్యం తీసుకు వస్తున్నట్లు తెలుస్తోంది.



క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

లబ్బీపేట(విజయవాడతూర్పు): విద్యుత్ లైన్‌ల మరమ్మతుల నేపథ్యంలో మొగల్రాజపురం సెక్షన్, లబ్బీపేట ఉపకేంద్రం పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజినీర్ బీవీ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా పశువుల ఆస్పత్రి నుంచి డి అడ్రస్ మాల్ వరకూ ఎంజీరోడ్డుకు ఇరువైపుల, పీవీపీ మాల్ నుంచి డీవీ మానర్ హోటల్ వరకూ, వైవీరావు హాస్పటల్‌రోడ్డుకు ఇరువైపులా, జమ్మిచెట్టు సెంటర్, లబ్బీపేట, కళానికేతన్ వెనుక ప్రాంతం, రఘురామవీధుల్లో సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

ఓటు వేస్తే ఉచితంగా కంటి వైద్య పరీక్షలు



పటమట(విజయవాడతూర్పు): ఎన్నికల సంఘం పిలుపు మేరకు ఓటు హక్కుపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు తమ ఆస్పత్రి కృషి చేస్తుందని శంకర నేత్ర చికిత్సాలయ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నాదేళ్ల స్వాతి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికలు జరిగే మే 13వ తేదీ నుంచి జూన్ 20వ తేదీ వరకు ఓటు హక్కు వినియోగించుకున్న వారికి ఉచిత కంటి వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు వేలిపై సిరా ముద్ర చూపితే చాలని తెలిపారు. రోగులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తక్కువ ఖర్చుతో కంటి శుక్లాల శస్త్ర చికిత్సలు ఫ్యాకో పద్ధతి ద్వారా చేస్తామని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, వర్కింగ్ జర్నలిస్టులకు ఉన్న హెల్త్ స్కీములు తమ వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని విజయవాడ పరిసరప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆమె ఉచిత కంటి వైద్యానికి సంబంధించి రూపొందించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డాక్టర్లు రోహిత్; జరీనా, అన్నపూర్ణ, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

దక్షిణామూర్తికి విశేష పూజలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలోని దక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు నిర్వహించారు. దక్షిణామూర్తికి ఆలయ అర్చకులు పంచామృతాలతో అభిషేకాలు, విశేష అలంకరణ చేశారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈవో కెఎస్.రామరావు పాల్గొన్నారు.

తూర్పులో అవినాష్ గెలుపు ఖాయం

- రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణ
- మోడీ రోడ్‌షో అట్టర్ ప్లాప్
- ఎపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్
- అవినాష్ రోడ్ షోకు ప్రజలు బ్రహ్మరథం



వర్షంలోనూ ప్రచారం చేస్తూ ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్. చిత్రంలో ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ తదితరులు



నృత్యాలు చేస్తూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న యువతులు



రోడ్డు షోలో భాగంగా ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్, వేదికపై రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ

కృష్ణలంక/ఆటోనగర్(విజయవాడతూర్పు): ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ సీపీ తూర్పు అభ్యర్థి దేవినేని అవినాష్ గురువారం నిర్వహించిన రోడ్ షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా హారతులిస్తూ ప్రజలు స్వాగతం పలికారు. నాలుగు గంటల పాటు సాగిన రోడ్‌షోలో ఎక్కడ చూసిన జనం వేలాదిగా తరలివచ్చి మీకు మేము అండగా ఉన్నామంటూ భరోసా ఇచ్చారు. రామలింగేశ్వరనగర్‌లో ప్రారంభమైన రోడ్‌షో కృష్ణలంక భ్రమరాంబపురం వరకూ కొనసాగింది. ప్రచార వాహనంలో దేవినేని అవినాష్, పార్లమెంటు అభ్యర్థి కేశినేని శ్రీనివాస్‌లతోపాటు రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొన్నారు. ఈ రోడ్‌షో ఎన్నికల్లో గెలిచిన తర్వాత నిర్వహించే విజయోత్సవ యాత్రలా సాగింది. రోడ్‌షోకు కృష్ణానది కరకట్ట ప్రాంతాల ప్రజలతో పాటు, అన్ని వర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది.

అవినాష్ గెలుపు తథ్యం: మోపిదేవి

రోడ్‌షోలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ ర్యాలీ జరిగిన తీరు చూస్తే అవినాష్ గెలుపు తథ్యం అనే విధంగా ఉందన్నారు. ప్రతి ప్రాంతంలో ప్రజలు అవినాష్‌కి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీగా సీట్లు గెలవబోతున్నామన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులందరూ ఐదేళ్లుగా అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి సాక్షిగా గెలవబోతున్నారన్నారు. బుధవారం నిర్వహించిన ప్రధాని నరేంద్రమోదీ రోడ్‌షో అట్టర్‌ప్లాప్ అయిందని వైఎస్సార్ సీపీ విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ అన్నారు. మూడు జిల్లాల నుంచి జనాలను తరలించినా రోడ్‌షోలో కనిపించలేదన్నారు. ఎంతమంది కలిసి వచ్చిన వైఎస్ జగన్‌ను ఓడించటం కల అన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో జగన్ అత్యధిక సీట్లతో గెలవబోతున్నారన్నారు. మీ బిడ్డగా నాకు ఒక్క అవకాశం ఇవ్వండి, మీ కుటుంబంలో ఒకడిగా ఉంటూ సేవ చేసుకుంటానని దేవినేని అవినాష్ అన్నారు. జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కార్యకర్తలు, అభిమానులు తన రోడ్‌షోలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. ఎండైనా, వర్షమైనా తమ కార్యకర్తలు వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పనిచేస్తున్నారని చెప్పారు. కార్పోరేషన్ ఎన్నికల్లో మోపిదేవి వెంకట రమణ కృష్ణలంక ప్రాంతంలో ప్రచారం చేశారని, కార్పొరేటర్లు భారీ మెజారిటీతో గెలిచారన్నారు. ఇప్పుడు కూడా అదే రిపీట్ అవబోతుందని తెలిపారు.

పోలింగ్ నిర్వహణకు పటిష్ట కార్యాచరణ

– కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఈ నెల 13న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పటిష్ట కార్యాచరణతో ఏర్పాట్లు చేపట్టామని కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా వెలగపూడి రాష్ట్ర సచివాలయం నుంచి ఎన్నికలకు సంబంధించి చివరి 72 గంటల్లో చేయాల్సిన ఏర్పాట్లు, బందోబస్తు ప్రణాళిక అమలు తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు, ఐజీలు, డీఐజీలు, సీపీలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీసీకి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ పి.సంపత్‌కుమార్, అధికారులతో కలిసి హాజరయ్యారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి పలు అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా సమీక్షించారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ 13న జరిగే ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సిబ్బందికి నాణ్యమైన శిక్షణనిచ్చామని అన్నారు. భద్రత విషయంలోనూ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రతి పోలింగ్ లొకేషన్ వద్ద ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. 1,874 పోలింగ్ స్టేషన్లలో 900 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని.. 1,267 కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 544 మంది మైక్రో అబ్జర్వర్లు సేవలందిస్తారని చెప్పారు.

రిటైనింగ్ వాల్ నిర్మించిన ఘనత వైఎస్ జగన్‌దే

వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్



అవినాష్‌కు హారతులిస్తున్న మహిళలు



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని టర్లను అభ్యర్థిస్తున్న దేవినేని అవినాష్

కృష్ణలంక(విజయవాడతూర్పు): వరద ముంపు నుంచి కరకట్ట ప్రాంత వాసులకు రక్షణగా రిటైనింగ్ వాల్ నిర్మించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ అన్నారు. కృష్ణలంక ప్రాంతంలోని 16, 17, 18 డివిజన్లలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రిటైనింగ్ నిర్మించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ పాదయాత్ర ర్యాలీ నిర్వహించారు. 16వ డివిజన్‌లోని గీతానగర్ కట్ట నుంచి ప్రారంభమైన ర్యాలీ భూపేష్‌నగర్, తారకరామనగర్ కరకట్ట మీదుగా వారధి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా మహిళలు అడుగడుగునా స్వాగతం పలుకుతూ హారతులతో బ్రహ్మరథం పట్టారు. అనంతరం అవినాష్ మాట్లాడుతూ తమ కష్టాలు తెలుసుకుని కేవలం ఒక సంవత్సరం కాలంలోనే రిటైనింగ్ వాల్ నిర్మించి వరద ముంపు నుంచి కాపాడిన దేవుడు జగన్‌మోహన్‌రెడ్డి అని చెప్పారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి మళ్లీ ఆయననే సీఎం చేసుకుంటామని కరకట్ట ప్రాంత వాసులు సంతోషంగా చెబుతున్నారన్నారు. జగనన్న నాయకత్వంలో తమ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తానే చేశానని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగన్ రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఐదేళ్లలో సంక్షేమం, అభివృద్ధి రూపంలో పొందిన లబ్ధిని అందరూ గమనించారని పేర్కొన్నారు. ఎంతమంది ఏకమైనా, ఎన్ని మీడియా చానళ్లు, సోషల్ మీడియాల్లో ప్రచారం చేసిన ప్రజానీకం జగన్ వెంటనే ఉన్నారని తెలిపారు. ఆయనకే ఓట్లు వేస్తామని చెబుతున్నారన్నారు. పదేళ్లు ఒక వ్యక్తికి అవకాశం ఇస్తే నమ్మించి మోసం చేశారని వైఎస్సార్ సీపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీఎంసీ ఫ్లోర్ లీడర్, 18వ డివిజన్ కార్పొరేటర్ వెంకట సత్యనారాయణ, 16,17 డివిజన్ల కార్పొరేటర్లు ఉమ్మడిశెట్టి రాధిక, తంగిరాల రామిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకే ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు



మాట్లాడుతున్న బ్రహ్మయ్య మాదిగ

గుణదల(విజయవాడతూర్పు): ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు బహ్మయ్య మాదిగ తెలిపారు. గుణదలలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పు కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపించేందుకు జగనన్న కృషి చేశారని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రమే బడుగు, బలహీన వర్గాలు, దళితులు అభ్యున్నతి సాధించారని పేర్కొన్నారు. టీడీపీ, బీజేపీలు దళితులకు వ్యతిరేకమని చెప్పారు. బీజేపీ అధికారంలో ఉంటే మాదిగల ఉనికి కనుమరుగవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో ఇటీవల జరిగిన క్రైస్తవుల పై దాడి ఘటన దీనికి నిదర్శనమన్నారు. దళితుల పట్ల కూటమి నేతలు ఓట్ల కోసం కపట ప్రేమ నటిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని, కూటమి నేతలకు ఓటమి తప్పదని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్మూరి గరగయ్య, కొమరోల శ్రీనివాస్, మానికొండ క్రాంతి,ఉమ్మడి ధనరాజ్ పాల్గొన్నారు.

అలరించిన హరికథ

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో తాడేపల్లిగూడెంకు చెందిన భాగవతారిణి శారదా హరికథ భక్తులను అలరించింది. అమ్మవారి సన్నిధిలోని ధర్మపథం వేదికపై గురువారం సాయంత్రం పంచహారతుల సేవ అనంతరం శారదా బృందం హరికథను ఆలపించారు. భక్తులు హరికథను ఆద్యంతం ఎంతో ఆసక్తిగా వీక్షించారు.

కృష్ణాలో వార్ వన్ సైడ్

ఉమ్మడి జిల్లాలో దూసుకుపోతున్న ఫ్యాన్

- సమన్వయంతో అసెంబ్లీ అభ్యర్థుల ప్రచారం
- వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకే విజయావకాశాలు
- టీడీపీకి ప్రజా క్షేత్రంలో ఎదురుగాలి
- ఆ పార్టీలో కలిసి నడుస్తున్నా కుమ్ములాటలే

సాక్షి ప్రతినిధి, విజయవాడ:

విజయవాడ రాజకీయ చైతన్యానికి పెట్టింది పేరు. కృష్ణా నది చెంత, దుర్గమ్మ సన్నిధిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల్లో గెలుపు ధీమా కనిపిస్తోంది. మరోసారి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టే సూచనలు స్పష్టంగా గోచరిస్తున్నాయి. ఉమ్మడి కృష్ణా జిల్లా ఎన్నికల్లో వార్ వన్‌సైడ్ అన్నట్టే ఉంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చి, ప్రజల మనస్సులో నమ్మకం అనే గూడు కట్టుకున్నారు. ఇవన్నీ ఈసారి ఎన్నికల్లో విజయతీరాలకు చేర్చుతాయనే గట్టి నమ్మకం అభ్యర్థుల్లో ఉంది. టీడీపీ, జనసేన, బీజేపీల మధ్య సఖ్యత లేకపోవడంతో, ఈసారి కూడా ఎన్నికల్లో వారికి ఓటమి తప్పదనే భావనను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు.



మచిలీపట్నంలో జరిగిన మేమంతా సిద్ధం బస్సుయాత్రకు హాజరైన అశేష జనం(ఫైల్)

తూర్పు అవినాష్ అడ్డా

విజయవాడ తూర్పు నియోజకవర్గంలో ప్రజలు మార్పు కోరుకొంటున్నారు. వైఎస్సార్‌సీపీ గెలుపు నల్లేరు మీద నడకేననే ప్రచారం జరుగుతోంది. ఈసారి గెలిచేది 'దేవినేని అవినాష్' అని చెబుతున్నారు. గత ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యేగా గద్దె రామ్మోహనరావు గెలుపొందారు. గతంలో ఎంపీగా, వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన నియోజకవర్గ ప్రజలకు ఏమీ చేయలేదు. ఎన్నికల సమయంలో జిమ్మిక్కులు చేయడం, అసత్య ప్రచారాలు చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. దీనికితోడు కాల్‌మనీ, సెక్స్ రాకెట్ నడిపే వాళ్లంతా ఈయన అండ లోనే ఉంటారని ఇటీవల తేటతెల్లం అయింది. ఈ పరిణామాలన్నింటి నేపథ్యంలో ఆయనకు ఓటమి తప్పదనే భావన వ్యక్తం అవుతోంది.

జగ్గయ్యపేట 'భాను 'దే....

జగ్గయ్యపేట నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఉదయభాను మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, నిత్యం ప్రజల్లో ఉండి వారి పనులు చేసి పెట్టడం ఈయనకు ప్లస్‌గా మారింది, మాస్ నాయకుడిగా జనాల్లో పేరు తెచ్చుకున్నారు. టీడీపీ అభ్యర్థి శ్రీరాం తాతయ్య తొలి నుంచి ఎదురీదుతూనే ఉన్నారు. గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన కాలంలో నియోజకవర్గంలో ఆయన చేసిన అభివృద్ధి అంతంతమాత్రమే. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆయనతో పాటు ఆయన కుటుంబీకులు చేసిన దౌర్జన్యాలు ఆయనకు ఇబ్బందికరంగా మారాయి. ఇక్కడ టీడీపీలోనే మూడు వర్గాలున్నాయి. ఈ పరిణామాలన్నీ ఆయన ఓటమి దరి చేరుస్తున్నాయనే భావన ప్రజల్లో ఉంది.

పెనమలూరులో పాగా

పెనమలూరులో మంత్రి జోగి రమేష్ వైఎస్సార్‌సీపీ నాయకులందరినీ కలుపుకొనిపోతూ ప్రచారంలో ముందున్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నారు. టీడీపీ అభ్యర్థి బోడే ప్రసాద్ వ్యవహారశైలి మారకపోవడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు రోజు రోజుకీ దూరం అవుతున్నారు. టీడీపీ, జనసేనలోని కొన్ని వర్గాలు బోడే ప్రసాద్‌కు దూరంగా ఉంటున్నాయి. టీడీపీ ప్రచార వాహనాలకు బీజేపీ జెండాలు కట్టకపోవడం ఆ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ పరిణామాలు వైఎస్సార్‌సీపీకి కలిసొస్తున్నాయి.

కేశినేనికి 'విజయ'మే

విజయవాడ లోక్‌సభ స్థానంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కేశినేని నాని విజయ కేతనం ఎగరవేసే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. టీడీపీ అభ్యర్థి కేశినేని చిన్నికి క్షేత్ర స్థాయిలో ప్రజాదరణ లేదు. కేవలం డబ్బు మూటల ప్రామాణికంగానే ఆయనను టీడీపీ అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని ఆయన ఎన్నికల క్షేత్రంలో దీటుగా ఎదుర్కోలేక పోతున్నారు. దీనికి తోడు ఆయనకు, ఎమ్మెల్యే అభ్యర్థులకు సఖ్యత కొరవడడం మైనస్‌గా మారింది. లోక్‌సభ అభ్యర్థి కేశినేని నాని ఇప్పటికే రెండు సార్లు ఎంపీగా గెలిచిన అనుభవం, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, జగన్ ప్రజాదరణ ఇవన్నీ ఆయనకు కలిసొచ్చే అంశాలు. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా విస్తృత పరిచయాలు ఉన్నాయి. దీంతో ఎన్నికల్లో నాని గెలుపు నల్లేరు మీద నడకేనని భావిస్తున్నారు.

బందరులో పాగా ఖాయం

మచిలీపట్నం నుంచి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు వైఎస్సార్ సీపీ తరఫున ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మచిలీపట్నం పోర్టును అభివృద్ధి చేయడం, మెడికల్ కళాశాల ఏర్పాటు వైఎస్సార్‌సీపీకి కలసి రానున్న అంశాలు. వైఎస్సార్ సీపీ నుంచి పార్టీ మారి జనసేన అభ్యర్థిగా బరిలో ఉన్న వల్లభనేని బాలశౌరికి టీడీపీ, జనసేనలో వర్గపోరు ఆ పార్టీని కుంగదీస్తోంది. ఈయన సొంత పాపులారిటీ కోసం పాకులాడటం, వర్గాలుగా విడగొట్టి లబ్ధి పొందడం, విశ్వసనీయత లేకపోవడంతో ప్రజల నమ్మకాన్ని కోల్పోయారు. టీడీపీ, జనసేన కూటమిగా ఉన్నప్పటికీ టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ఎడముఖం పెడముఖంగా ఉండటం బాలశౌరికి తలనొప్పిగా మారింది.

సామాన్యుడికి మైల'వరం'

మైలవరం నియోజకవర్గంలో ఓటర్లు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు యాదవ్(సామాన్యుడు) వైపు మొగ్గు చూపుతున్నారు. ఈయన కనీసం కారు కూడా లేని సాధారణ కుటుంబానికి చెందిన వ్యక్తి. టీడీపీ సామాజిక వర్గం వారు ఆధిపత్యం ప్రదర్శించే ఈ స్థానంలో వైఎస్సార్‌సీపీ సామాన్యుడు, బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని అభ్యర్థిగా ప్రకటించడంతో ఆయనకు నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో ఉన్నబీసీ సామాజిక వర్గాలు దన్నుగా నిలుస్తున్నాయి, వైఎస్సార్‌సీపీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన వసంత కృష్ణ ప్రసాద్, పార్టీ మారి టీడీపీ తరఫున పోటీ చేస్తుండటంతో నియోజక వర్గ ఓటర్లు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. ఇవన్నీ ఈసారి ఆయన కొంప ముంచనున్నాయి.

గుడివాడలో తిరుగులేని 'నాని'

గుడివాడలో కొడాలి వెంకటేశ్వరరావు అలియాస్ (నాని) ఐదోసారి గెలుపొంది జిల్లాలో సరికొత్త రికార్డు సృష్టించేందుకు ఎదురు చూస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలు, వర్గాల ప్రజలతో ఆయనకు ఎంతో సన్నిహిత సంబంధాలున్నాయి. గుడివాడ ప్రజలు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నాని సాకారం చేయడంతో ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. టీడీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాము ఏడాది క్రితం వచ్చి గుడివాడ సీటుని తన్నుకు పోవడం రావి వెంకటేశ్వరరావు వర్గీయుల్లో తీవ్ర అసంతృప్తి రాజేసింది. రాముతో కలసి రావి వెంకటేశ్వరరావు ప్రచారం చేస్తున్నప్పటికీ లోలోన రగిలి పోతున్నారు. ఎన్ఆర్ఐ అని చెప్పుకునే ఆయన కరోనా సమయంలో గుడివాడకు ఏ చిన్న సహాయం చేయలేదు. కొడాలి నాని చేసిన అభివృద్ధి పనులు ఆయనకు ఐదోసారి జై కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.

విజయవాడ పశ్చిమాన టీడీపీ అస్తమించే...

విజయవాడ పశ్చిమ వైఎస్సార్‌సీపీకి పట్టున్న నియోజకవర్గం. ఇక్కడ ఆ పార్టీ తరఫున ముస్లిం అభ్యర్థి షేక్ ఆసిఫ్‌ను బరిలో దించారు. స్థానికుడు, మంచివాడు కావడంతో పాటు, ముస్లిం వర్గాలు అధికంగా ఉండటం ఆసిఫ్‌కు కలిసొస్తుంది, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గం అభివృద్ధి చెందటంతో పాటు పూర్తిగా రూపురేఖలు మారాయి. ఇక్కడ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గెలుపు నల్లేరు మీద నడక కానుంది. ఇక్కడ బీజేపీ నుంచి సుజనా చౌదరి పోటీ చేస్తున్నారు. స్థానికేతరుడు కావడం, ఎన్నికల ముందు రావటం, గతంలో రాజ్యసభ సభ్యునిగా , కేంద్రమంత్రిగా పనిచేసిన సమయంలో సైతం విజయవాడ అభివృద్ధి గురించి ఏనాడూ పట్టించుకొన్న దాఖలాలు లేవు. ప్రచారంలో సైతం ఆశించిన మేర స్పందన కనిపించటం లేదు. సుజనా ఓటమి ఇప్పటికే దాదాపుగా ఖరారైపోయింది.



విజయవాడ రోడ్ షోలో పాల్గొన్న సీఎం వైఎస్ జగన్, పక్కన విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థులు అవినాష్, వెలంపల్లి, ఉదయభాను(ఫైల్)



మచిలీపట్నం మేమంతా సిద్ధం బస్సు యాత్రలో ఎంపీ సింహాద్రి చంద్రశేఖర్ రావును పరిచయం చేస్తున్న సీఎం జగన్, పక్కన ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కిట్టు(ఫైల్)

'కిట్టూ'కే పట్టం

మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య (నాని) తనయుడు పేర్ని కిట్టూ ఈ సారి వైఎస్సార్‌సీపీ తరఫున బరిలో ఉన్నారు. గత ఎన్నికల్లో తండ్రి నాని గెలిచిన దగ్గర నుంచి కిట్టూ నియోజకవర్గ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండటం కలిసొచ్చే అంశం. బందరు చిరకాల వాంఛ పోర్టు పనులు శరవేగంగా సాగడం, గిలకలదిండిలో హార్బర్ నిర్మాణంతో పాటు పార్కులు, రహదారులు అభివృద్ధి వైఎస్సార్‌సీపీ గడపగడపకు మన ప్రభుత్వం పథకం ద్వారా రూ.20 కోట్ల వరకూ అభివృద్ధి పనులు చేయించారు. టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర కోవిడ్ సమయంలో పత్తా లేకపోవడం, ఆయన తీరు పట్ల టీడీపీ కిందిస్థాయి కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి ఉండటం ఆ పార్టీకి మైనస్‌గా చెప్పవచ్చు.

తిరువూరులో టీడీపీ తిరుగు టపా

తిరువూరు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు ముందంజలో ఉన్నారు. ఇక్కడ వైఎస్సార్‌సీపీకి బలమైన క్యాడర్ ఉంది. గతంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం పూర్తి అనుకూలంగా మారింది. దీంతో గెలుపు ఖాయం అనేది నియోజకవర్గంలో ఓటర్లు స్పష్టం చేస్తున్నారు. టీడీపీ అభ్యర్థికి నోటి దురుసు, టీడీపీ సామాజిక వర్గం వారితోనే సఖ్యత లేకపోవటం , వివాదాస్పద వ్యాఖ్యలు ఇవన్నీ అతన్ని పతనానికి దగ్గర చేస్తున్నాయి. దీంతో ఆయనకు ఓటమి తప్పదని టీడీపీ క్యాడరే బహిరంగంగా వ్యాఖ్యానిస్తోంది.

సెంట్రల్‌లో వెలంపల్లి దూకుడు

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాస్ ముందంజలో ఉన్నారు. నాయకులు, కార్యకర్తలను ఏకతాటిపైకి తెచ్చి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల తోడు, నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. మొదట పోటాపోటీగా ఉన్నప్పటికీ, ఇప్పుడు వంశీ బాగా పుంజుకున్నారు. ఇక్కడ టీడీపీ అభ్యర్థి బొండా ఉమా గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. దీనికితోడు, రౌడీయిజం, కాల్‌మనీ, సెక్స్ రాకెట్ వ్యవహారాలు అతనికి ప్రతిబంధకంగా మారాయి. ఈ పరిణామాలన్నీ బొండా ఉమాకు ఓటమి తప్పదనే సంకేతాలిస్తున్నాయి.

ఉప్పాలను వరించనున్న పెడన

పెడనలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఉప్పాల రమేష్ ప్రచారంలో దూసుకు పోతున్నారు. టీడీపీ అభ్యర్థిగా కాగిత కృష్ణప్రసాద్ పోటీలో ఉండగా టీడీపీలోని వర్గపోరు, జనసేన, బీజేపీ నేతలు కలిసి రాకపోవడంతో ఆ పార్టీకి తలనొప్పిగా మారింది. కూటమిలో బీజేపీ ఉండటం వల్ల టీడీపీలోని మెజారిటీ ముస్లింలు, క్రిస్టియన్లు టీడీపీకి దూరంగా ఉంటున్నారు. చివరివరకూ టికెట్ ఆశించి భంగపడ్డ బూరగడ్డ వేదవ్యాస్ ప్రచారానికి దూరంగానే ఉంటున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు రాముకు కలిసొచ్చే అంశాలు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే విధంగా రాము చేస్తున్న ప్రచారం పెడనలో వార్ వన్‌సైడ్‌గా చేసింది.

గన్నవరంలో హ్యాట్రిక్ దిశగా వంశీ

గన్నవరంలో వల్లభనేని వంశీ హ్యాట్రిక్ సాధించేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. స్థానికుడు కావడం అందరికీ అందుబాటులో ఉండటం వంశీకి కలిసొచ్చే అంశాలు. కోవిడ్ సమయంలో రూ.2 కోట్లు సొంత నిధులు వెచ్చించి బాధితులకు ఆక్సిజన్ కాన్సంట్రేటర్స్, ఆక్సిజన్ సిలిండర్లు, మందుల కిట్లు అందజేత వంటి కార్యక్రమాల ద్వారా వంశీ ఉదారత చాటుకున్నారు. టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ స్థానికేతరుడు కావడం, సొంత సామాజిక వర్గానికే ప్రాధాన్యం ఇవ్వడం, ఎస్సీ, బీసీలు దూరంగా ఉండటం ఆ పార్టీకి మైనస్‌గా మారాయి. జనసేన, బీజేపీ కలిసి రాకపోవడం వంశీ విజయం లాంఛనమే అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

కైకలూరులో కామినేని ఎదురీతే

కైకలూరులో కామినేని శ్రీనివాస్ బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగారు. 2014లో ఇదే కూటమి ఉన్నప్పుడు, ఇదే నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచి వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేశారు. ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గంలో అభివృద్ధిని గాలి కొదిలేశారు. ఇక వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ప్రస్తుత అభ్యర్థి దూలం నాగేశ్వరరావు ఐదేళ్ళ పాటు ప్రజలకు నూరు శాతం అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇదే ఆయనకు కలిసొచ్చే అంశం. సుదీర్ఘ పెండింగ్ అంశంగా మిగిలిన పెద్దింట్లమ్మ వారధిని పూర్తి చేసిన ఖ్యాతి గడించారు.

నూజివీడులో గెలుపు బాట

ఇక్కడ టీడీపీ నుంచి కొలుసు పార్థసారథి షిఫ్టయ్యారు. టీడీపీ సిట్టింగ్ ఇన్‌చార్జి ముద్దరబోయినకు హ్యాండ్ ఇచ్చి సారథికి టిక్కెట్ ఇవ్వడంతో ఆ పార్టీలో తీవ్ర రగడ రేగింది. ముద్దరబోయిన పార్టీకి రాజీనామా చేసి ఇండిపెండెంట్‌గా రంగంలోకి దిగి చివరికి ఆర్థిక ప్రలోభాలకు లొంగి మళ్ళీ టీడీపీ గూటికి చేరారు. నాన్ లోకల్ అభ్యర్థి కావడం, స్థానికంగా పరిచయాలు లేవు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మేకా వెంకట ప్రతాప అప్పారావుకు వివాద రహితుడిగా మంచి పేరు ఉంది. అవినీతికి పూర్తి దూరంగా ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు దశాబ్దాలుగా నియోజకవర్గంలో మంచి పేరు ఉన్న కుటుంబం కావడం కలిసి వచ్చే అంశం.

సింహాద్రి అడ్డా.. అవనిగడ్డ

ఇక్కడ ప్రజల మనిషిగా సిట్టింగ్ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పేరు తెచ్చుకున్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు తోడు టీడీపీ హయాంలో రైతులకు శాపంగా తీసుకొచ్చిన 22ఎ నిషేధిత భూముల సమస్య పరిష్కారం, అవనిగడ్డలో కిడ్నీ డయాలసిస్ కేంద్రం ఏర్పాటు, అవనిగడ్డ-కోడూరు రహదారి నిర్మాణం వంటి ప్రధాన సమస్యలు తీర్చగలిగారు. జనసేన అభ్యర్థిగా పోటీలో ఉన్న మండలి బుద్ధప్రసాద్‌కి గెస్ట్ నాయకుడిగా పేరుండటం, రాత్రికి రాత్రే కండువా మార్చి జనసేన అభ్యర్థిగా ఉన్న బుద్ధప్రసాద్ పట్ల కిందిస్థాయి జనసేన, టీడీపీ కార్యకర్తలు అసంతృప్తిగా ఉన్నారు. ఈ పరిణామాలన్నీ సింహాద్రి గెలుపునకు దోహదపడతాయని ప్రజలు భావిస్తున్నారు.

పామర్రులో కైలే గెలుపు పవర్

గత ఎన్నికల్లో జిల్లాలో రికార్డుస్థాయి మెజారిటీ సాధించిన ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ రెండోసారి విజయ కేతనం ఎగుర వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. గెలిచిన దగ్గర నుంచి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండటం, ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. టీడీపీ అభ్యర్థిగా వర్ల కుమార్ రాజా బరిలో ఉన్నారు. ఈయన సొంత పార్టీ నుంచే వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు. జనసేన, బీజేపీ నేతలు ప్రచారానికి దూరంగా ఉండటం, కల్పన వర్గీయులు పాల్గొనక పోవడం టీడీపీని కలవరపెడుతున్నాయి. ఇక్కడ విజయం వన్‌సైడ్‌గా కైలే అనిల్‌కుమార్ దూసుకుపోతున్నారు.

నందిగామలో 'ప్రజల నాడి' పట్టిన డాక్టర్

నందిగామలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మొండితోక జగన్ మోహనరావుకు తిరుగులేదని ఓటర్లు అంటున్నారు. నియోజక వర్గంలో ప్రతి గడపను సందర్శించడం, వారి సమస్యలు పరిష్కరించడం ద్వారా మంచి పేరు తెచ్చుకున్నారు. ఇవన్నీ ఆయనకు కలిసొచ్చే అంశాలు. టీడీపీ అభ్యర్థి తంగిరాల సౌమ్య గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో చేసిన అభివృద్ధి అంటూ ఏమీలేదు. ఓటమి తరువాత నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో లేరు. దీనికితోడు టీడీపీలో గ్రూపుల గోల ఆమెకు ఇబ్బందిగా మారింది, ఈ పరిణామాలన్నీ ఆమె గెలుపును క్లిష్టతరం చేశాయి.

ప్రజల మేలు కోరేవాడే నిజమైన నాయకుడు

జగ్గయ్యపేట నియోజకవర్గ అభ్యర్థి సామినేని ఉదయభాను

ముచ్చింతాల(పెనుగంచిప్రోలు): ప్రజల మేలు కోరుతూ ప్రభుత్వాన్ని నడిపేవాడే నిజమైన నాయకుడని వైఎస్సార్ సీపీ జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని ముచ్చింతాల గ్రామంలో గురువారం ఆయన ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఉదయభానుకు మహిళలు పెద్ద సంఖ్యలో ఎదురేగి పూలవర్షంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత, వర్గ విభేదాలు లేకుండా ప్రజలందరికీ పథకాలు అమలు చేస్తూ మేలు చేస్తున్న నాయకుడు సీఎం జగన్‌ను మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పేదలు సంతోషంగా ఉండటం చంద్రబాబుకు నచ్చదన్నారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలకు తప్ప ప్రజలకు చేసిన ఒక్క మంచి పని అయినా ఉందా అని ప్రశ్నించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేశాని, 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే బాబు ప్రజలకు నేను ఈ మంచి చేశానని చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. చంద్రబాబు అంటేనే మోసాలు, వెన్నుపోట్లు గుర్తుకు వస్తాయన్నారు. గ్రామంలో ఇళ్లు లేని



ప్రచారంలో మాట్లాడుతున్న ఉదయభాను

ప్రతి ఒక్కరికీ జగనన్న కాలనీలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు అందించామని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్న సీఎం కావాలన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావటం ఖాయమన్నారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా తనను, విజయవాడ ఎంపీగా కేశినేని నానిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కులూరి రాంబాబు, ఎంపీపీ మార్కపూడి గాంధీ, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, జిల్లా ఎస్సీసెల్ కార్యదర్శి గుజ్జర్లపూడి వడ్డీకాసులు, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మల్లెంపాటి జయరామ్, ఎంపీటీసీ సభ్యురాలు బేరోతుల నాగమణి పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగ ఉద్యమాన్ని బీజేపీకి తాకట్టుపెట్టారు

మాదిగ హక్కుల దండోరా అధ్యక్షుడు ఏడిద చంటిబాబు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఉద్యమాన్ని బీజేపీకి తాకట్టు పెట్టారని, ఆయన వలన మాదిగ జాతికి ఎటువంటి ప్రయోజనం లేదని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు ఏడిద చంటిబాబు అన్నారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దండోరా ఉద్యమం ప్రారంభమై 30 సంవత్సరాలు పూర్తయినా మాదిగలకు ఎటువంటి మేలు జరగలేదన్నారు. ఉద్యమాన్ని అడ్డుపెట్టుకొని మంద కృష్ణ కోట్లాది రూపాయలు సంపాదించారన్నారు. ఆయన మాదిగల మెస్సయ్య అనుకున్నామని, కాని మాదిగల ద్రోహి అని విమర్శించారు. ఒకసారి టీడీపీ, మరోసారి కాంగ్రెస్, ఇప్పుడు బీజేపీకి ఉద్యమాన్ని తాకట్టుపెట్టారని మండిపడ్డారు. మాదిగ మేధావులు, విద్యావంతులు మంద కృష్ణను నిలదీయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పి.చంద్రశేఖర్, ఐ.రత్నం, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమలో పచ్చ నేతల వెన్నుపోటు

- డబుల్ గేమ్ ఆడుతున్న టీడీపీ నేతలు
- కమలం గుర్తు వదిలేయండి...సైకిల్‌కు ఓటు వేయండి అంటూ ప్రచారం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ''కమలం గుర్తును వదిలేయండి... సైకిల్ గుర్తుకు మాత్రం ఓటు వేయండి'' అంటూ తెలుగుదేశం పార్టీ నేతలు పశ్చిమ నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇక్కడ కూటమిలో భాగంగా బీజేపీకి చెందిన సుజనాచౌదరికి సీటు కేటాయించారు. విజయవాడ లోక్‌సభ అభ్యర్థిగా టీడీపీ నాయకుడు కేశినేని చిన్ని పోటీ చేస్తున్నారు. ముస్లింలు ఎక్కువగా ఉన్న పశ్చిమలో బీజేపీకి ఎదురుగాలులు వీస్తుండటంతో సుజనా సంగతి మనకెందుకులే మనం బయట పడితే చాలనే ఉద్దేశంతో కేశినేని చిన్ని క్యాడర్ ఈ రకంగా ప్రచారం చేసుకుంటున్నారు.

పరస్పర ఆరోపణలు...

తెలుగుదేశం పార్టీ, బీజేపీ ఈ అంశంపై ఒకరిపై ఒకరు విరుచుకుపడుతున్నారు. ఇద్దరూ మీరు డబుల్‌గేమ్ ఆడుతున్నారంటే, కాదు మీరే డబుల్‌గేమ్



ఆడుతున్నారంటూ ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి కేశినేని చిన్ని పక్షాన ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, ఆయన కుటుంబ సభ్యులను దళిత, మైనార్టీ వర్గాలు అధికంగా ఉన్న చోట స్థానికులు బీజేపీకి మేం ఎలా ఓటు వేస్తామని నిలదీస్తున్నారు. దాంతో కేశినేని చిన్ని సోదరి బీజేపీతో మనకేం పని ఎంపీ అభ్యర్థికి సైకిల్ గుర్తుపై ఓటు వేయండంటూ ప్రచారం చేస్తూ ముందుకు సాగారు. దళిత, మైనార్టీ వర్గాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు సైతం నియోజకవర్గంలో బీజేపీతో తమకు సంబంధం లేదు, సైకిల్ గుర్తుపై మాత్రం ఓటు వేయండంటూ ఆయా డివిజన్లలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

కలిసి వెళితే భారీ నష్టం తప్పదని వేర్వేరుగా ప్రచారాలు

కమలనాథులతో కలిసి ప్రచారం నిర్వహిస్తే తెలుగుదేశం పార్టీకి భారీ నష్టం తప్పదని భావించిన నేతలు వేరువేరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇటీవల ఒక వస్త్ర దుకాణాల కాంప్లెక్స్‌లో కేశినేని చిన్ని, సుజనాచౌదరి ఇద్దరూ వేరువేరు సమయాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. దీంతో అటు క్యాడర్‌తో పాటు వ్యాపారులు సైతం ఇదేమిటీ అంటూ చెవులు కొరుక్కోవటం వినిపించింది.

మైనార్టీ నేతలపై నిఘా

తమ వెంట తిరుగుతున్న ముస్లిం మైనారిటీ నేతలు ఏం చేస్తున్నారోననే అనుమానం బీజేపీ అభ్యర్థికి కలిగినట్లు సమాచారం. దాంతో ఆయన వెంటనే తన కంపెనీల్లో పని చేస్తున్నవారిని పిలిపించి డివిజన్ల వారీగా సర్వేకు శ్రీకారం చుట్టినట్లు తెలిసింది. అదే సమయంలో ఎవరు స్వచ్ఛందంగా వచ్చారు, ఎవరు డబ్బుల కోసం వచ్చారనే కోణంలో కూడా నాయకుల తీరుపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.